




# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 209: శనివారం 28 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## పశ్చిమాసియా సంక్షోభంపై సీఎంలతో ప్రధాని భేటీ

- దేశవ్యాప్త సిద్ధతపై సమీక్ష..
- ఇంధన సరఫరాపై భరోసా

**అపోహలను నమ్మవద్దని ప్రజలకు సూచన**



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా సిద్ధతను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రాల అత్యవసర ప్రణాళికలు, సరఫరా వ్యవస్థలు, భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉండటంతో ఈ సమావేశానికి హాజరు కాలేదు. కాగా, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించి

మిగతా 3 లో



ఇంధన సరఫరాలో

## సమస్యలు

సమస్యలు పర్యవేక్షించేందుకు రాజ్‌నాథ్ నేతృత్వంలో కమిటీ

పెట్రో ధరలపై ఎక్సైజ్ సుంక్ తగ్గించిన కేంద్రం

పెట్రోల్‌పై రూ.13, డీజిల్‌పై రూ.10 తగ్గింపు

4

## అయోధ్యలో అద్భుత ఘట్టం

బాలరాముడిపై సూర్యకిరణాలతో తిలకం

తిలకించి, పులకించిన భక్తజనం

4



# పునర్విభజన సెగ

**నియోజకవర్గాల సరిహద్దుల్లో పెను మార్పులు!**

**మారనున్న మండలాల నైసర్గిక స్వరూపం**

**నేతల తలరాతలు మార్చనున్న విభజన!**

**ఏపీలో మొదలైన కొత్త నియోజకవర్గాల సందడి**

**పునర్విభజనతో యువతకు, మహిళలకు పెద్దపీట?**

**నియోజకవర్గాల మార్పులకనుగుణంగా ఇప్పటి నుంచే అధికార పార్టీ వ్యూహం.. ప్రతిపక్షాల ప్రతివ్యూహం**




**అమరావతి, పొలిటికల్‌బ్యూరో (మనసులో మాట):** పునర్విభజన ప్రక్రియతో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గఆల నైసర్గిక స్వరూపమే మారిపోతుంది. ముఖ్యంగా అధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గాలు పూర్తిగా మారనున్నాయి. 175 నియోజకవర్గాల ఓటర్లను పరిగణలోకి తీసుకుని 87 నియోజకవర్గాలను కలిపి 263 నియోజకవర్గాలు మార్చాల్సి ఉంది. మార్చే క్రమంలో మండలాలు గ్రామాలు కూడా మారతాయి. దీంతో గతంలో ఉన్న ఒక నియోజకవర్గంలో ఉన్న మండలాలు మరో నియోజకవర్గానికి మారే అవకాశం ఉంది.

మిగతా 3 లో



తెలుగు నాటక రంగానికి

## పూర్వవైభవం

**కళాకారులకు అండగా కూటమి ప్రభుత్వం**

**ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు**

**అమరావతి, మార్చి 27 (మనసులో మాట):** తెలుగు నాటక రంగానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా నాటక రంగ లోకానికి, కళాకారులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నాటకం అనేది సమాజానికి అద్దం పట్టే గొప్ప కళ అని, దాని వికాసానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తోందని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వం విస్మరించిన ప్రతిష్టాత్మక 'కందుకూరి వీరేశలింగం పంతులు' పురస్కారాలను తమ ప్రభుత్వం పునరుద్ధరించిందని మంత్రి గుర్తుచేశారు.

మిగతా 2 లో

## న్యాయంచేయకపోతే..



'మీ ఆఫీస్ ఎదుటే పెట్రోల్ పోసుకుని చనిపోతా'

జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాధితురాలి మరో వీడియో

2

## ఇంధనంపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు



**ప్రధానికి చంద్రబాబు, లోకేశ్ అభినందనలు**

**అమరావతి, మార్చి 27:** పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్ల సమయంలో నాయకత్వ పటిమ బయటపడుతుందన్నారు. క్లిష్టపరిస్థితుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరమన్నారు.



## వివాహితుడితో లివ్-ఇన్ నేరం కాదు

అలహాబాద్ హైకోర్టు తీర్పు

.. వివరాలు 4లో



తుంగభద్రలో మునిగి

## నలుగురు మృతి

పెండ్లి ఇంట విషాదం

2

## మూడ్రోజుల్లో వర్షం

తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ హెచ్చరిక

2



ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.



## రాయవరం ప్రమాదంలో బస్సు యజమాని అరెస్ట్

2

## ఆకివీడు పెద్దపేటలోని శ్రీరామనవమి వేడుకల్లో ఘర్షణ

2

## వడ్డెర సంఘాల ఏర్పాటు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం : మంత్రి సవిత వెల్లడి





# తుంగభద్రలో మునిగి నలుగురు మృతి

**కర్నూలు, మార్చి 27:** తుంగభద్ర నదిలో స్నానానికి దిగి నలుగురు మృతి చెందిన దుర్ఘటన శుక్రవారం కర్నూలు జిల్లా కోసిగి ఆర్డీఎస్ ఆనకట్ట వద్ద జరిగింది. పెండ్లి వేడుకలో పాల్గొనడానికి కర్నాటకలోని మాన్వికి చెందిన 15 మంది రెండు రోజుల క్రితం కందుకూరు గ్రామానికి వచ్చారు. వివాహం ముగిసిన తర్వాత ఈరోజు ఉదయం వారంతా సరదాగా తుంగభద్ర నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో దిగిన నలుగురు ఈత రాకపోవడంతో నీటమునిగి మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మూడ్రోజుల్లో వర్షం

**తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ హెచ్చరిక**



**అమరావతి/హైదరాబాద్,మార్చి 27 :** వేసవి భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్తను అందించింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణపై ప్రస్తుతం ఉన్న వాతావరణ ద్రోణి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మరత్వాడా నుంచి కర్ణాటక తీరం వరకు సముద్ర మట్టానికి సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ద్రోణి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీని ఫలితంగా శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే.. ఈ ఉపశమనం తాత్కాలికమేనని, వచ్చే వారం నుంచి ఎండల తీవ్రత మళ్లీ పెరిగే అవకాశం ఉందని, సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు అధికం కావచ్చని అధికారులు వెల్లడించారు.

# రాయవరం ప్రమాదంలో బస్సు యజమాని అరెస్ట్

**మార్కాపురం, మార్చి 27:** మార్కాపురం బస్సు ప్రమాద ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బస్సు యజమాని, డ్రైవర్ పి.హరికృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. రాయవరం వద్ద గురువారం ప్రైవేటు ట్రావెల్స్ బస్సు- కంకర టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 14 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. బస్సు ప్రమాద సమయంలో హరికృష్ణారెడ్డి డ్రైవింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రమాదం తర్వాత ప్రయాణికులను వదిలేసి అతడు పరారయ్యాడు. నెల్లూరుకు పారిపోతుండగా గురువారం సాయంత్రమే పామూరు శివారులో పోలీసులు అతడిని పట్టుకున్నారు. ఇవాళ సాయంత్రం మార్కాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించే అవకాశం ఉంది.

# వడ్డెర సంఘాల ఏర్పాటు

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**

**మీడియాతో మంత్రి సవిత వెల్లడి**

**అమరావతి, మార్చి 27:** నూతన వడ్డెర సొసైటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి సవిత తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. వడ్డెర్లకు ఇచ్చిన హామీలను మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారన్నారు. వడ్డెర్ల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని.. వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం సంకల్పించారని మంత్రి సవిత వెల్లడించారు. కూటమితోనే వడ్డెర్లకు ఆర్థిక, సామాజిక గుర్తింపు అని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర పండుగగా వడ్డే ఓబన్న జయంతిని నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు. మైనింగ్ లీజుల్లో రిజర్వేషన్ల కేటాయింపు, 50 శాతం సీనరేజీ మినహాయింపు చర్యలపై వడ్డెర కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితకు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు, డైరెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు వడ్డెర్లు పాలాభిషేకం చేశారు.

# ఒంటిమిట్టలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



**తలంబ్రాల ప్యాకింగ్ పనిలో మహిళలు**

**ఒంటిమిట్ట, మార్చి 27:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ శ్రీ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మీలనం నిర్వహించారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెశారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి ధ్వజారోహణం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు శ్రీమతి ఎ. ప్రశాంతి, శ్రీ ఎ. శివప్రసాద్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇకపోతే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం ఆలయంలో శుక్రవారం తలంబ్రాల ప్యాకింగ్‌ను టీటీడీ శాస్త్రోక్తంగా ప్రారంభించింది. ముత్యాల తలంబ్రాల ప్యాకింగ్ కార్యక్రమం శ్రీవారి సేవకులతో ప్రారంభించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా కల్యాణవేదిక వద్ద గల పిఏసి వద్దకు తీసుకొచ్చారు. శ్రీ సీతా రామ కళ్యాణం కోసం తలంబ్రాల తయారీకి అవసరమయ్యే పసుపు వినియోగించేందుకు మార్చి 25న పుసుపు దంచే కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడి హాలులో బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేస్తున్నారు. తలంబ్రాలతో పాటు ముత్యం, కంకణం ఉంచి 1.60 లక్షల ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. కడప, అన్నమయ్య జిల్లాల నుండి శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో సేవలందించేందుకు దాదాపు 600 మంది శ్రీవారి సేవకులు తలంబ్రాల ప్యాకెట్లను తయారు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు ప్రశాంతి, శ్రీ శివప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సూర్యఘర్ పనులను వేగవంతం చేయాలి

**సిఎండిలను ఆదేశించిన మంత్రి గొట్టిపాటి**

**అమరావతి, మార్చి 27:** రాష్ట్ర వ్యాప్తంగా ఆర్డీఎస్ఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎండీలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రణాళికాబద్ధంగా పీఎం సూర్యఘర్ కనెక్షన్లను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. డిస్కంల సీఎండీలతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిపై సీఎండీలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా అందించే పీఎం సూర్యఘర్ కనెక్షన్లను వేగవంతంగా చేపట్టాలని మంత్రి తెలిపారు. జగజ్జీవన్ రామ్ జయంతి నుంచి అంబేద్కర్ జయంతి నాటికి ప్రతీ నియోజకవర్గంలో కనీసం 2 వేల కనెక్షన్లు పూర్తి చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. వచ్చే వ్యవసాయ సీజన్‌కు పెండింగ్‌లో ఉన్న అగ్రికల్చర్ కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ ప్రమాదాలు, ట్రాన్స్‌ఫార్మర్ చోరీలను అరికట్టేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో శాఖాధికారులు, ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# న్యాయంచేయకపోతే..

**మీ ఆఫీస్ ఎదుటే పెట్రోల్ పోసుకుని చనిపోతా'**

**జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాధితురాలి మరో వీడియో**



**విజయవాడ:** జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాధితురాలు మరో వీడియో విడుదల చేశారు. ఇందులో తనకు జరిగిన అన్యాయంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను సూటిగా ప్రశ్నించారు. తనకు అన్యాయం చేసిన అరవ శ్రీధర్ దర్జాగా పార్టీ కార్యక్రమాల్లో తిరుగుతున్నాడని, ఇక జనసేన పార్టీ విచారణ జరిపి ఏం లాభమని పవన్ కళ్యాణ్‌ను నిలదీశారు. జనసేన పార్టీ సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందన్నారు. తనకు అన్యాయం జరిగిందని గత మూడు నెలలుగా చెబుతూనే ఉన్నానని, త్రిసభ్య కమిటీ వచ్చి రెండు నెలలవుతున్నా అరవ శ్రీధర్‌పై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. మీవైపు తప్పుంది కాబట్టే కమిటీ నివేదిక ఇవ్వడం లేదని, తనకు అన్యాయం చేయాలని చూస్తే జనసేన ఆఫీస్ ఎదుట పెట్రోల్ పోసుకుని చనిపోతానని హెచ్చరించారు. మీరంతా కలిసి నన్ను సక్సెస్ ఫుల్ గా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 'రేపు మీ కుటుంబాల్లో ఇలాగే జరిగితే.. మా పార్టీనే కదా అని ముడుచుకుని కూర్చుకుంటారా?, మీ అమ్మాయిలపై అత్యాచారాలు జరిగినా సరే మీరు ఇలాగే వదిలేస్తారా? అని పవన్‌ను నిలదీశారు.

# సింహాచలకొండపై వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద దారుణం

**సెక్యూరిటీ సూపర్‌వైజర్‌పై ముసుగుదొంగల దాడి**

**విశాఖపట్నం, మార్చి 27:** సింహాచలంలో దారుణం చోటు చేసుకుంది. సింహాచలం కొండపై శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద సెక్యూరిటీ సూపర్ వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణరావుపై ముసుగు ధరించిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు కర్రలతో దాడి చేశారు. కొండ దిగువన ఉన్న ఆలయ ప్రాంగణంలో ఈ ఘటన జరిగింది. కర్రలతో లక్ష్మణరావు ముఖం, తలపై బలంగా కొట్టడంతో.. అతని దవడ ఎముక విరిగి తీవ్ర రక్తస్రావం అయింది. తీవ్ర గాయాలపాలైన లక్ష్మణరావును స్థానికులు వెంటనే గోపాలపట్నంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గత పదేళ్లుగా సింహాచలం ఆలయంలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణరావుపై రెండేళ్ల క్రితం కూడా ఇదే తరహాలో దాడి జరిగినట్లు తెలుస్తోంది. తమ కుటుంబానికి ఆధారం తండ్రి మాత్రమేనని.. దేవస్థానం అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడి కుమారుడు వేడుకున్నారు. విషయం తెలిసిన వెంటనే గోపాలపట్నం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. లక్ష్మణరావుపై గంజాయి గ్యాంగ్ దాడి చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. వరుసగా దాడులు జరుగుతున్నా దేవస్థానం అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంపై ఆలయ సిబ్బందిలో తీవ్ర ఆందోళన నెలకొంది.



# తెలుగు నాటక రంగానికి పూర్వవైభవం తెస్తాం

మొదటి పేజీ తరువాయి

ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా అర్హులైన కళాకారులు, రచయితలు, సాంకేతిక నిపుణులకు మరో దఫా ఈ పురస్కారాలు అందజేస్తామని ప్రకటించారు. అలాగే, నిలిచిపోయిన నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను త్వరలోనే నిర్వహిస్తామని, అందుకు సంబంధించిన విధివిధానాలపై కసరత్తు జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కళలకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సాంప్రదాయ నాటక కళకు ఆధునిక సాంకేతికతను జోడించి నేటి తరానికి నచ్చేలా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉన్న కళాక్షేత్రాలు, ఆడిటోరియంలను అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరిస్తామని భరోసా ఇచ్చారు. నాటక పరిషత్తులను ప్రోత్సహించడం ద్వారా పౌరాణిక, చారిత్రక, జానపద కళారూపాలను పునరుద్ధరిస్తామని చెప్పారు. రంగస్థల నటుడిగా తనకు నాటక కళ పట్ల ఉన్న మక్కువను గుర్తు చేసుకుంటూ, కళాకారులను ఆర్థికంగా నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దుర్గేష్ పునరుద్ఘాటించారు.

# ఇంధనంపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు

మొదటి పేజీ తరువాయి

అనేక దేశాలు ఇంధన ధరల భారం ప్రజలపై మోపుతున్నాయి. భారత్ మాత్రం ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది. ఇది ఎన్డీయే ప్రభుత్వ ప్రజా ప్రాధాన్యానికి నిదర్శనం అని చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. పెట్రోల్, డీజిల్‌పై సుంకాలు తగ్గించిన ప్రధానికి మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలపై భారం పడకుండా ప్రధాని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌పై రూ.10, డీజిల్‌పై పూర్తిగా రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే నిరూపించుకుందని అన్నారు.

# ఆకివీడు పెద్దపేటలోని శ్రీరామనవమి వేడుకల్లో ఘర్షణ

**హరిజనపేటలో రామాలయ నిర్మాణంపై విభేదాలు**

**ఓ వర్గంపై మరో వర్గం దాడితో పలువురికి గాయాలు**

**భీమవరం, మార్చి 27:** ఆకివీడు పెద్దపేటలోని శ్రీరామనవమి వేడుకల్లో ఘర్షణ రాజుకుంది. ఓ వర్గం మరో వర్గంపై దాడి చేయడంతో జనసేన నాయకుడికి, ఇద్దరు కార్యకర్తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానిక పెద్దపేటలోని రామాలయం వద్ద శ్రీరామనవమి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు పాల్గొన్నారు. ఈ వేడుకలను పెదపేటలోని ఒక వర్గం బహిరంగంగానే వ్యతిరేకించినట్లు సమాచారం. హరిజన పేటలో రామాలయంకు వారు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారు. మరో వర్గం అనుకూలంగా ఉంది. ఈ స్థితిలో రామాలయం నిర్మాణం చేపడతామని స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఇటీవల ప్రకటించారు. ఎమ్మెల్యే అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తున్న ఒక వర్గం ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకను వ్యతిరేకించారు. అయినప్పటికీ పోలీసులు బందోబస్తు మధ్య రఘురామ కృష్ణంరాజు రామాలయంలోకి వచ్చి హారతిచ్చి కొబ్బరికాయలు కొట్టి వెళ్లిపోయారు. అయితే రఘురామకృష్ణ రాజు రాకను వ్యతిరేకించిన వర్గీయులు ఆయన రాకను అడ్డుకున్నారు. దాడికి దిగారు. ఈ దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన కొందరిపై ఎమ్మెల్యే వెళ్ళిపోగానే మరోసారి దాడి జరిగింది. ఈ దాడిలో జనసేన నాయకుడు గవర అనిల్ తీవ్రంగా గాయపడ్డారు. అతనిపై ఇనప వస్తువులు గాజు వస్తువులతో దాడి చేసినట్లు తెలుస్తోంది. మరో ఇద్దరు కార్యకర్తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే వీరందరినీ స్థానిక పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్య సహాయం అందించారు. దాడిని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. అయితే ఈ దాడి ఒక పథకం ప్రకారం ఎమ్మెల్యే పై జరగవలసిందని, తప్పిందని అక్కడ కొందరు



గుసగుసలాడుకుంటున్నట్లు సమాచారం. ఈ విషయం ఎమ్మెల్యే చెవికి చేరడంతో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కార్యకర్తల పై దాడి తనపై చేసిన ప్రయత్నం ఎలాంటి పరిస్థితుల్లో వదిలేది లేదని హెచ్చరించారు.



# ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

**కుప్పంలో పలువురికి కుట్టుమిషన్లు పంపిణీ**

చిత్తూరు, మార్చి 27: కుప్పం నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం కుప్పం టీటీడీ కల్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 30 మందికి తోపుడు బండ్లు, పలువురికి వినికిడి మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను భువనేశ్వరి వివరించారు. ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ పనిచేశారని భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి 29 సంవత్సరాలు పూర్తయిందన్నారు. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ట్రస్ట్ బాధ్యతలు తనకు అప్పగించారని అన్నారు. చంద్రబాబు అందించిన స్ఫూర్తితో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు తమ వంతు సాయం అందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే విజయవాడ, అనంతపురంలో కూడా తలసేమియా సెంటర్లు ప్రారంభిస్తామని నారా భువనేశ్వరి ప్రకటించారు.

## పశ్చిమాసియా సంక్షోభంపై
# సీఎంలతో ప్రధాని భేటీ

మొదటి పేజీ తరువాయి



ప్రస్తుత పరిస్థితులపై చర్చించిన విషయం తెలిసిందే. పార్లమెంట్‌లో కూడా ఈ అంశంపై ప్రధాని ప్రస్తావించారు. ఫిబ్రవరి 28న ప్రారంభమైన పశ్చిమాసియా ఘర్షణలు ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరా గొలుసులను ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఇంధన లభ్యతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే పెట్రోలియం, సహజవాయు మంత్రిత్వ శాఖ దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సరఫరాలు సమృద్ధిగా ఉన్నాయని స్పష్టం చేసింది. ప్రపంచ పరిస్థితులు ఎలా ఉన్నా, దేశంలో ఇంధన సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపింది. సముద్ర మార్గాల భద్రత, ఇంధన దిగుమతుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించింది. అపోహలు, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను ప్రభుత్వం కోరింది. దేశం మొత్తం సమన్వయంతో పనిచేస్తూ ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు సమాచారం.

# భర్తను చంపి పూడ్చిపెట్టిన భార్య

**నాలుగు నెలల తరవాత బయటపడ్డ హత్య**

**పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన భార్య**



**అనంతపురం, మార్చి 27:** జిల్లాలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. కల్యాణదుర్గం మండలంలోని పాతచెరువు గ్రామంలో ఓ భార్య తన భర్తను హత్య చేసి అతని మృతదేహాన్ని ఇంటి ముందే పాతిపెట్టిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడు హనుమంతుగా గుర్తించగా, నిందితురాలు అతని భార్య సుకన్యగా పోలీసులు తెలిపారు. ఈ ఘటన నాలుగు నెలల క్రితమే జరిగినప్పటికీ, తాజాగా తల్లీకూతుళ్ల మధ్య జరిగిన గొడవ కారణంగా ఈ దారుణం బయటపడింది. కుటుంబ సభ్యుల మధ్య వివాదం పెరగడంతో విషయం వెలుగులోకి వచ్చి, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని బయటకు తీసి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా.. నిందితురాలు సుకన్య స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, భర్త హనుమంతుడు అనుమానంతో తరచూ వేధించేవాడని, అందుకే అర్ధరాత్రి సమయంలో రోకలిబండతో తలపై కొట్టి హత్య చేసినట్లు సుకన్య అంగీకరించినట్లు తెలుస్తోంది. పోలీసులు ఈ కేసులో పూర్తి వివరాలను తెలుసుకొనేందుకు విచారణ కొనసాగిస్తున్నారు. భర్త హనుమంతు గొర్రెలు కాసుకుంటూ జీవనం చేసేవాడని, వీరికి ఒక కొడుకు సందీప్, ఒక కూతురు అమృత సంతానం ఉన్నారని భార్య తెలిపింది. సుకన్యకు ఎవరితోనో అక్రమ సంబంధం ఉందని, అందువల్ల భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరిగేవని సమాచారం. కొడుకు కూడా గొర్రెలు కాస్తుంటాడు. కూతురు కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నది. వీరి తండ్రిని చంపిన విషయం బయట ఎక్కడైనా చెబితే నిన్ను కూడా చంపుతానని సుకన్య తన కూతురును బెదిరించింది. అయితే ఈ అమ్మాయి తన తాతగారి ఊరు అనిమిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లడంతో, హత్య చేసిన విషయం అక్కడ చెబుతుందేమోనని నేడు కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి సుకన్య నా భర్తను చంపి పూడ్చిపెట్టినానని చెప్పి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయింది.

# పునర్విభజన సెగ

## నియోజకవర్గాల సరిహద్దుల్లో పెను మార్పులు!

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో త్వరలో పెను మార్పులు సంభవించబోతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియతో అటు పార్లమెంట్, ఇటు అసెంబ్లీ స్థానాల నైసర్గిక స్వరూపం పూర్తిగా మారిపోనుంది. జనాభా ప్రాతిపదికన పెరగనున్న స్థానాలు, మారనున్న మండలాల సరిహద్దులు అభ్యర్థుల గెలుపోటములను శాసించనున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యూహాత్మక ఎత్తుగడలు వేస్తుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో వేడెక్కిస్తోంది. దీనికి తోడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి వస్తే, ప్రస్తుత హేమాహేమీల నియోజకవర్గాలు మహిళలకు కేటాయించే అవకాశం ఉండటంతో పలువురు నేతల్లో గుబులు మొదలైంది. పాత స్వరూపం చెదిరి, కొత్త సమీకరణలు తెరపైకి రానున్న ఈ తరుణంలో.. అటు అధికార, ఇటు ప్రతిపక్ష పార్టీలు ఇప్పటి నుంచే తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి.

### మారనున్న మండలాల నైసర్గిక స్వరూపం




- నేతల తలరాతలు మార్చనున్న విభజన!
- ఏపీలో మొదలైన కొత్త నియోజకవర్గాల సందడి
- మహిళా బిల్లు ఎఫెక్ట్
- పునర్విభజనతో యువతకు, మహిళలకు పెద్దపీట?
- నియోజకవర్గాల మార్పులకనుగుణంగా ఇప్పటి నుంచే అధికార పార్టీ వ్యూహం.. ప్రతిపక్షాల ప్రతివ్యూహం




**అమరావతి, పొలిటికల్‌బ్యూరో (మనసులో మాట)**

పునర్విభజన ప్రక్రియతో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గఆల నైసర్గిక స్వరూపమే మారిపోతుంది. ముఖ్యంగా అధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గాలు పూర్తిగా మారనున్నాయి. 175 నియోజకవర్గాల ఓటర్లను పరిగణలోకి తీసుకుని 87 నియోజకవర్గాలను కలిపి 263 నియోజకవర్గాలు మార్చాల్సి ఉంది. మార్చే క్రమంలో మండలాలు గ్రామాలు కూడా మారతాయి. దీంతో గతంలో ఉన్న ఒక నియోజకవర్గంలో ఉన్న మండలాలు మరో నియోజకవర్గానికి మారే అవకాశం ఉంది. పాత నియోజకవర్గంలో కొత్త మండలాలు కలిపే అవకాశం ఉ ంది. ప్రభుత్వం దేనిని ప్రాతిపదికన తీసుకుని నియోజకవర్గాలను మార్చనుందో చూడాల్సి ఉంది. ముఖ్యంగా అధికార పార్టీకి అనుకూలంగానే నియోజకర్గాల మార్పు జరిగే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు తమకు అనుకూలంగా చేసుకున్నారు. కొన్ని నియోజకవర్గాలను తొలగించడంతోపాటుగా తమకు అనుకూలంగా లేని నియోజకవర్గాలను సామాజిక కోణంలో ఎస్సీ. ఎస్టి కిందకు వచ్చే అవిధంగా చేసుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా బలమైన నేతలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గఆలను మూర్తిగా మార్చారు. మండలాలు మార్చి వేల ఓట్లు తమకు అనుకూతంగా మారి అక్కడ గెలుపును తీసుకొస్తాయి. ఇవన్నీ అధికారంలో ఉన్న పార్టీలు తమకు అనుకూలంగా మార్చు కుంటారనేదానికి ప్రధాన ఉదాహరణ. కాగా, రాష్ట్రంలోని సుమారు 263 నియోజకవర్గాలు మారాలంటే సామాన్య విషయం కాదు. ఇవన్నీ అధికార పార్టీ కనుసన్నలలోనే మారుతాయి. ఏ పార్టీ అయినా తమకు అనుకూలంగా నియోజవకవర్గాలను మార్చుకోవాలన్న భావనలోనే ఉంటాయి. ప్రస్తుతం పార్టీమెంటు నియోజవకవర్గాలను పరిగణలోకి తీసుకుంటే ఇప్పుడు ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. ఇవి 25 నుంచి 38 వరకు పెరగనున్న నేపథ్యంలో కొత్తగా నియోజకవర్గాలు వచ్చి చేరుతాయి. అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాలు జనాభా ప్రాతిపదిన తీసుకుంటారు.

**వ్యూహాత్మక ఎత్తుగడలో అధికార పార్టీ:**

ఉదాహరణకు పల్నాడు జిల్లాను తీసుకుంటే నర్సరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో గురజాల, మాచర్ల, వినుకొండ, చిలకలూరిపేట, నర్సరావుపేట, సత్తెనపల్లి, పెదకూపాడు ఉన్నాయి. వీటిలో ఓటర్లు అధికంగా ఉన్న నియోజకవర్గాలు గురజాల, మాచర్ల, వినుకొండ ఉన్నాయి. గురజాలను పరిగణలోకి తీసుకుంటే ఈ నియోజకవర్గంలో గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ళ, మాచవరం మండలాలు ఉన్నాయి. గురజాల నియోజకవర్గం కచ్చితంగా రెండు నియోజకవర్గాలు అయ్యే అవకాశం ఉంది. గురజాల, పిడుగురాళ్ళ. అయితే వీటికి ఏ మండలాలు ఉండాయి అనే దానిపై చర్చ జరుగతోంది. గురజాల, కారంపూడి, దాచేపల్లి మండలాలు గురజాల నియోజకవర్గం చేసే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. అధికార తెలుగదేశం పార్టీకీ ఎక్కువ అనుకూలంగా ఉండే మండలాలు కారంపూడి, గురజాల, అటు..ఇటుగా దాచేపల్లి కూడా ఆధిక్యంగానే ఉంటుంది. అలాంటి తరుణంలో ఈ మండలాలలే గురజాలకు కేటాయించే అవకాశం ఎక్కఉవగా ఉంటుంది. భౌవిష్యత్తులో కూడా ప్రత్యర్థి గెలవాలంటే అదే సామాజిక వర్గం అభ్యర్థి అయిఉండాలన్న భావన కూడా వ్యక్తమవుతోంది. ఒక వేళ పిడుగురాళ్ళను కొత్త నియోజకవర్గంగా పరిగణిస్తే మాచవరం, పిడుగురాళ్ళ మండలాలలో పాటుగా ఇటు నెకరకల్లు లేదా బెల్లంకొండను కలిపే అవకాశం ఉంది. ఏ మండలాలు కలిపితే అధికారపార్టీకీ అనుకూలంగా ఉంటుందో వాటిని కలిపై అవకాశం ఉంది. దీంతో నియోజకరవర్గాల నైసర్గిక స్వరూపం మారుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

**ప్రజల అభిమానం ముందు ఏ వ్యూహాలు పనిచేయవంటోన్న వైసిపి:**

నియోజక పునర్విభజన జరగనున్న నేపథ్యంలో అధికార పార్టీ ఎన్ని వ్యూహాత్మక చర్యలు తీసుకున్నా ప్రజల అభిమానంలో అవి కొట్టుకు పోతాయన్న భావనను వైసిపి నేతలు వ్యక్తం చేస్తున్నారు. అయితే నియోజవర్గాల మార్పుకు సంబంధిత శాస్త్రీయత లేకపోతే న్యాయ స్థానాలను ఆశ్రయిస్తామని చెపుతున్నారు.

**మహిళా బిల్లుతో మహిళా ప్రాధాన్యం:**

మహిళా బిల్లు నేపథ్యంలో మహిళలకు అధిక ప్రాధాన్యం లభించే అవకాశం ఉంది. ఇప్పటికే మహిళలు అధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గాలు మహిళలకు కేటయిస్తే నేతలతలరాతలు కూడా మారుతాయి. విషయంలో నేతల తలరాతలు మారతాయోమోనన్న ఆందోళన నేతల్లో కనిపిస్తోంది. ప్రసుత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల సీట్లు కూడా గల్లంతు అయ్యే అవకాశం లేకపోలేదు. గతంలో ఉన్న నియోజకకవర్గాలు మారితే యువకులు పోటీ చేయాలన్న భావనలో ఉన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ద్వితీ-యశ్రేణి నేతలు రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం అందుతోంది.





సంపాదకీయం

# ఆందోళనకరంగా ద్రవ్యోల్బణం

పశ్చిమాసియా సంక్షోభం, ముడి చమురు ధరలు, ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు.. ఇలా అనేక అంశాలు దేశ ఆర్థిక ప్రగతికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా ధరల పెరుగుదల, చమురు అలభ్యత, రూపాయి మారకం విలువ పెరగడం వెరసి భారత జిడిపిపై తీవ్ర ప్రభావం చూపుతోంద. ద్రవ్యోల్బణానికి కూడా కారణమవుతోంది. పశ్చిమాసియా యుద్ద పరిస్థితులు ఇప్పట్లో సద్దుమణిగేలా లేవు. దీంతో ఇధంన లభ్యత ఎలా ఉంటుందో తెలియదు. ధరలు పెరగడం మాట ఎలా ఉన్నా అభ్యత అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ట్రంప్, ఇరా÷– పట్టుదలతో ఈ సంక్షోభం ఇప్పట్లో చల్లారేలా లేదు. ఈ ఏడాదికిగాను దేశ జీడీపీ వృద్ధి అంచనాలను అమెరికా బహుళజాతి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజం గోల్డ్‌మన్ సాచ్స్ మరోసారి తగ్గించింది. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియా భగ్గుమంటున్న విషయం తెలిసిందే. గల్ఫ్ దేశాల్లో ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ ఉత్పత్తికి బ్రేకులుపడ్డాయి. భారత ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. మిడిల్ ఈస్ట్ నుంచి పెద్ద ఎత్తునే వస్తున్నది. గత నెల 28 నుంచి ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ వైమానిక దాడులను ప్రారంభించాయి. అప్పట్నుంచి గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అమెరికాకు మద్దతిస్తున్నారని పొరుగు దేశాలైన కువైట్, ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఇరాక్‌లపై ఇరాన్ దాడులు చేస్తున్నది. ఆయా దేశాల్లోని చమురు, గ్యాస్ క్షేత్రాలనే లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తున్నది. దీంతో క్రూడాయిల్, సహజ వాయువు ఉత్పత్తి నిలిచిపోయింది. పైగా మిడిల్ ఈస్ట్ నుంచి భారత్, చైనా సహా ఇతర దేశాలకు జరిగే రవాణాలో కీలకమైన హొర్ముజ్ జలసంధిని కూడా ఇరాన్ మూసేసింది. ఈ పరిణామం ఒక్కసారిగా గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దారితీసింది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో ఆయా పెట్రో ఉత్పత్తుల ధరలూ పెరిగాయి. గ్యాస్ కొరత కూడా కనిపిస్తుండగా, దేశవ్యాప్తంగా చాలా హోటళ్లు, ఇతర గ్యాస్ ఆధారిత వ్యాపారాలు, పరిశ్రమలు మూతబడుతున్నదీ చూస్తూనే ఉన్నాం. ఎరువుల తయారీ కుంటుబడి వ్యవసాయ రంగం సైతం ప్రభావితం అవుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి దేశ ఆర్థిక వృద్ధిరేటు 5.9 శాతాన్ని మించి ఉండబోదని గోల్డ్‌మన్ సాచ్స్ తాజాగా అభిప్రాయపడింది. 2026లో దేశ జీడీపీ వృద్ధి 7 శాతంగా ఉండొచ్చని గతంలో గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది. అయితే ఈ నెల 13న దీన్ని 6.5 శాతానికి తగ్గించింది. ఇప్పుడు 5.9 శాతానికి కుదించింది. కేవలం 11 రోజుల్లోనే అర శాతానికి పైగా కోత పెట్టడం గమనార్హం. దీని వెనుక మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలే కారణంగా ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఇక రవాణా రంగంపైనా భారం పడుతుండగా.. పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లతో ఆయా వస్తూత్పత్తులన్నింటి ధరలూ ఎగబాకి ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. ఇది మరింత ముదిరితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాబోయే ద్రవ్య సమీక్షల్లో కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించే అవకాశాలు లేకపోలేదు. దీంతో వడ్డీరేట్లు పెరుగడం ఖాయమనే మెజారిటీ విశ్లేషకులు అంటున్నారు. అదే జరిగితే రుణ లభ్యత క్షీణించి అన్ని రంగాల్లో కార్యకలాపాలు మందగిస్తాయి. మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభావితమవుతుందని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ముడి చమురు దిగుమతుల్లో ఏర్పడిన అంతరాయం.. దేశంలో అన్నింటి ధరల్ని ఎగదోయ గలదని గోల్డ్‌మన్ సాచ్స్ హెచ్చరిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ద్రవ్యోల్బణం 4.6 శాతానికి పెరుగవచ్చని అంచనా వేస్తున్నది. గతంలో ఇది 3.9 శాతంగానే ఉండటం గమనార్హం. కాగా, హర్మూజ్ జలసంధిలో వచ్చే నెల ప్రథమార్ధం వరకు పరిస్థితులు ఇలాగే ఉంటాయన్న అభిప్రాయాన్ని గోల్డ్‌మన్ సాచ్స్ వెలిబుచ్చుతున్నది. దీంతో భారత్ జీడీపీ అంచనాలు ఇంకా తగ్గిపోయినా ఆశ్చర్యం లేదన్న సంకేతాలు వస్తున్నాయి. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలో కదలాడుతున్నది. దీంతో ఈ ఒత్తిడి ఆర్బీఐపై తప్పక ఉంటుందని, అందుకే రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు పెరిగే వీలున్నదని గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేస్తున్నది. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా రూపీ వాల్యూ దాదాపు 4 శాతం పతనమైంది. సోమవారం తొలిసారి 94 మార్కునూ దాటేసింది. నిజానికి గత ఏడాది మొత్తంగా 4.7 శాతం పతనం నమోదైంది. కానీ ఈ 3 నెలల్లోనే ఇంచుమించుగా అంతటి నష్టాలు వాటిల్లాయి. రూపాయి విలువ పడిపోయినకొద్దీ దేశంలోకి వచ్చే దిగుమతులు ఖరీదవుతాయి. చివరకు ఈ భారం వినియోగ దారులపైనే పడుతుంది. ఇక దేశీయ కరెంట్ ఖాతా లోటు జీడీపీలో ఈ సంవత్సరం 2 శాతానికి పెరుగవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థపై విదేశీ రుణ భారం పెరుగు తుందని, డాలర్ నిల్వలు పడిపోయే వీలుందని అంటున్నది. దీనికితోడు రూపాయి కనిష్ట స్థాయికి పడిపోతోంది. మారకం విలువ పడిపోవడం వివిధ రంగాలపై ప్రభావం చూపుతోంది. దీంతో రానున్న రోజుల్లో ద్రవ్యోల్బణం మరింత ఆందోళనకరంగా ఉండనుంది.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

- బాలరాముడిపై సూర్యకిరణాలతో తిలకం
- తిలకించి, పులకించిన భక్తజనం

**అయోధ్య, మార్చి 27:** శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అయోధ్యలోని భవ్య రామమందిరంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 12:00 గంటలకు అభిజిత్ ముహూర్తంలో బాలరాముడి నుదుటిపై సూర్య కిరణాలు తిలకంలా మెరిసిపోయాయి. సైన్స్, ఆధ్యాత్మికత కలబోతగా జరిగిన ఈ 'సూర్య తిలకం' వేడుకను చూసి లక్షలాది మంది భక్తులు పులకించి పోయారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం



12:00 గంటలకు ప్రారంభమై సుమారు కొన్ని నిమిషాల పాటు ఈ కాంతి తిలకం రామ్ లల్లాను ప్రకాశింపజేసింది. ఐఐటీ రూర్కీ శాస్త్రవేత్తల నేతృత్వంలో రూపొందించిన ఆ÷–టో–మెకానికల్ సిస్టమ్ ద్వారా సూర్య కిరణాలు నేరుగా విగ్రహంపై పడేలా ఎ÷–లాన్ చేశారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతటా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా భక్తులు ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించారు. సూర్య కిరణం రామ్ లల్లా నుదుటిపై పడగానే భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలతో అయోధ్య నగరం మారుమోగిపోయింది. సూర్యవంశీయుడైన శ్రీరాముడికి సూర్యభగవానుడే స్వయంగా తిలకం దిద్దినట్లుగా ఉన్న ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అద్భుతం భక్తులకు కనువిందు చేయడమే కాకుండా భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచింది.

# లాక్‌డౌన్ వార్తలు అవాస్తవం

- సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దు
- చమురు, గ్యాస్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేదు
- కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి
- ప్రజలు ప్రశాంతంగా, ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, మార్చి 27 (మనసులో మాట):** దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధిస్తారంటూ సోషల్ మీడియాలో జోరుగా సాగుతున్న ప్రచారానికి కేంద్ర ప్రభుత్వం తెరదించింది. దేశవ్యాప్త లాక్‌డౌన్ విధిస్తారన్న వార్తల్లో ఎటువంటి నిజం లేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి శుక్రవారం స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద అటువంటి ప్రతిపాదన ఏదీ లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ మేరకు ఆయన తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో క్లారిటీ ఇచ్చారు. ఇటీవల పార్లమెంటులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ కొరత వంటి సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని, అందరం సన్నద్ధంగా ఉండి కలిసికట్టుగా అధిగమించాలని పిలుపునిచ్చారు. అయితే, ఈ వ్యాఖ్యలను కొందరు తప్పుగా అన్వయించుకుంటూ, దేశంలో మళ్లీ లాక్‌డౌన్ తప్పదంటూ నెట్టింట పుకార్లు సృష్టించారు. ముఖ్యంగా ఎల్పీజీ సరఫరాపై ఆందోళనలు వ్యక్తమవడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. గ్లోబల్ పరిస్థితులు మారుతున్నప్పటికీ, ప్రధాని మోదీ నేతృత్వంలో ఇంధనం, నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు



తీసుకుంటోందని మంత్రి భరోసా ఇచ్చారు. "ప్రపంచ పరిస్థితి నిరంతరం మారుతూనే ఉంది, కానీ ప్రజల రాకపోకలపై గానీ, ఆర్థిక కార్యకలాపాలపై గానీ ఆంక్షలు విధించే ప్రణాళికలు లేవు" అని అధికారులు వివరించారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రజలు ప్రశాంతంగా, బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి హితవు పలికారు.

# వివాహితుడితో లివ్-ఇన్ నేరం కాదు

## అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు



**లక్నో, మార్చి 27:** వయోజనులైన స్త్రీ–పురుషులు పరస్పర అంగీకారంతో సహజీవనం చేయడం నేరం కాదని అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. వివాహితుడైన పురుషుడు మరో వయోజన మహిళతో కలిసి ఉన్నా, అది చట్టపరంగా నేరం కిందికి రాదని స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌కు చెందిన అనామిక, నేత్రపాల్ జంట తమ సహజీవనానికి రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించింది. ఈ కేసును విచారించిన జస్టిస్ జేజే మునీర్, జస్టిస్ తరుణ్ సక్సేనా ధర్మాసనం పిటిషనర్లకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసింది. వారిని అరెస్టు చేయవద్దని పోలీసులకు ఆదేశించింది. "సామాజిక నైతికత ఒకటి, చట్టం మరోటి. పౌరుల హక్కులను కాపాడే విషయంలో కోర్టులు సామాజిక అభిప్రాయాలకు బంధింపబడవు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇద్దరు వయోజనులు ఇష్టపూర్వకంగా కలిసి జీవిస్తే, చట్టం అడ్డుకోదని పేర్కొంది. అనామిక తల్లి ఫిర్యాదు ఆధారంగా నేత్రపాల్‌పై కేసు నమోదైనప్పటికీ, అనామిక తాను మేజర్ అని, స్వచ్ఛందంగా అతనితోనే ఉంటున్నానని పోలీసులకు తెలిపింది.

### జంటకు రక్షణ.. కుటుంబానికి హెచ్చరిక

పిటిషనర్లకు ప్రాణహాని ఉందని కోర్టుకు తెలియజేయడంతో, వారి భద్రతకు స్థానిక పోలీస్ సూపరింటెండెంట్ బాధ్యత వహించాలని ఆదేశించింది. అలాగే కుటుంబ సభ్యులు నేరుగా గానీ, ఇతర మార్గాల్లో గానీ జంటను సంప్రదించవద్దని హెచ్చరించింది. 2018లోని శక్తి వాహిని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను పాటించాలని పోలీసులకు సూచించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 8కి వాయిదా వేసింది. అప్పటివరకు జంటకు పూర్తి రక్షణ కల్పించాలని ఆదేశించింది.

# ఎరువుల కొరత లేదు

## తగినన్ని నిల్వలు ఉన్నాయి.. • లోక్‌సభలో జెపి నడ్డా వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 27:** దేశంలో ఎరువుల కొరత లేదని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని కేంద్ర మంత్రి జేపీ నడ్డా లోక్‌సబకు తెలిపారు. దేశంలో అవసరమైన నిల్వలు ఉన్నాయని అన్నారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది. దీనిపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా లోక్‌సభలో స్పందించారు. ఎరువులపై యుద్ధ ప్రభావం పడకుండా రైతుల అవసరాలకు తగ్గట్టు సరఫరా చేస్తాం అని మంత్రి హామీ



ఇచ్చారు. ముడిసరకుల దిగుమతి విషయంలో ఒక్క దేశం పైనే ఆధారపడకుండా పలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాం. ఈ విషయంలో ఇప్పటికే అనేక దేశాలతో భారత్ సుదీర్ఘకాలానికి ఒప్పందాలు చేసుకుంది. ఔషధాల తయారీ కోసం ఇతర దేశాల నుంచి ముడిసరకు దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని జేపీ నడ్డా లోక్‌సభలో వివరించారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇటీవల కేంద్ర మంత్రివర్గం సమావేశమైంది. ఇందులో నిత్యావసరాలు, ఎరువుల సరఫరా గురించి చర్చించినట్లు సమాచారం. ప్రస్తుతానికి ఖరీఫ్ సీజన్ వరకూ ఎరువులకు కొరత ఉండదు. కానీ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే.. ఎరువుల ఉత్పత్తి 0.6 నుంచి 0.9 మిలియన్ టన్నుల మేరకు తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల వాడకంలో భారత్ రెండో అతిపెద్ద దేశం. ఫెర్టిలైజర్స్ ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉంది. ఎల్ఎన్‌జీ ధరల పెరుగదల కారణంగా యూరియా ఉత్పత్తి వ్యయాలపై ప్రత్యక్ష ప్రభావం పడుతోంది. అదే సమయంలో, ఎరువులు, ముడి పదార్థాల రవాణా ఆలస్యం అవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు

## సమస్యలను పర్యవేక్షించేందుకు రాజ్‌నాథ్ నేతృత్వంలో కమిటీ

## పెట్రో ధరలపై ఎక్సైజ్ సుంక్ తగ్గించిన కేంద్రం

## పెట్రోల్‌పై రూ.13, డీజిల్‌పై రూ.10 తగ్గింపు

**న్యూఢిల్లీ,మార్చి 27 :** పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు. మరోవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కు తగ్గించింది. లీటరుకు రూ.10గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసాగు తున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పంపుల్లోనూ తగినన్ని పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు ఉన్నాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని వినియోగదారులను కోరింది. దేశంలో ఇంధన కొరతను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ ల ఎగుమతిపై సుంకాన్ని విధించింది. అయితే, వీటి ధరలను ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షిస్తామని తెలిపింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఛైర్మన్ వివేక్ చతుర్వేది ప్రకటన చేశారు. యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం, ముడి చమురు ధరలు పెరుగుదలతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నష్టాలను ఎదుర్కొంటున్నాయని వివేక్ చతుర్వేది పేర్కొన్నారు. వీటిని పూడ్చడానికే పెట్రోల్, డీజిల్‌లపై ఎక్సైజ్ డ్యూటీల్లో కోత విధించామన్నారు. వీటివల్ల వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరనప్పటికీ..



చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఊరట లభించనుందన్నారు. ఈ చర్యల వల్ల వచ్చే పదిహేను రోజుల్లో రూ. ఏడు వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుందన్నారు. మరోవైపు, ఎగుమతులను అరికట్టడానికి డీజిల్, ఏటీఎఫ్‌లపై అదనపు సుంకాలను విధించామని సీబీఐటీ ఛైర్మన్ పేర్కొన్నారు. వీటి వల్ల వచ్చే పదిహేను రోజుల్లో ప్రభుత్వానికి రూ.1500 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. దేశీయంగా డీజిల్, ఏటీఫ్‌లు అందుబాటులో ఉంచడానికే ఈ చర్యలు తీసుకున్నామన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి

| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| --- | --- | --- |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

శనివారం 19 మార్చి 2026


- నేడు ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం
- తీర్మానం ప్రవేశపెట్టనున్న సీఎం చంద్రబాబు



# అమరావతికి చట్టబద్ధత

**అమరావతి, మార్చి 27, (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి తిరుగులేని చట్టబద్ధత కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక అడుగు వేస్తోంది. ఈ నేపథ్యంలో నేడు ఉదయం 11 గంటలకు రాష్ట్ర శాసనసభ ప్రత్యేకంగా సమావేశం కానుంది. గత ఐదేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించుతూ, అమరావతిని రాష్ట్ర ఏకైక శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సభలో కీలక తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీలో సుమారు 4 గంటల పాటు అమరావతి అంశంపై సుదీర్ఘ చర్చ జరగనుంది. రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలు, గత ప్రభుత్వ హయాంలో ఎదురైన అడ్డంకులు, మరియు భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలపై ఈ చర్చ కొనసాగుతుంది. అనంతరం సభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించనుంది.

**కేంద్రానికి తీర్మానం.. చట్ట సవరణే లక్ష్యం:**
రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5(2)ను సవరించి, "కొత్త రాజధాని" అనే పదం స్థానంలో "అమరావతి"ని అధికారికంగా చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయనున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున, ఈ సవరణ బిల్లును కేంద్రం ద్వారా ఆమోదింపజేసి అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించాలని కూటమి సర్కార్ భావిస్తోంది.

**ముగ్గురు మంత్రులకు కీలక బాధ్యతలు:**
ఈ తీర్మానం ఆమోదం, కేంద్రంతో సంప్రదింపుల ప్రక్రియను సమన్వయం చేసే బాధ్యతను సీఎం చంద్రబాబు ముగ్గురు కీలక మంత్రులకు అప్పగించారు. మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్ ఈ మొత్తం ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. అమరావతికి పూర్తిస్థాయి చట్టపరమైన రక్షణ కల్పించడం ద్వారా పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని పెంచడంతో పాటు, భవిష్యత్తులో రాజధాని మార్పునకు ఆస్కారం లేకుండా చేయడమే ఈ వ్యూహం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.



వడగాల్పులు వీచే అవకాశాలు ఉన్నాయ్

## అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు జిల్లా ప్రజలకు సూచించిన కలెక్టర్**

**గుంటూరు, మార్చి 27, (మనసులో మాట):** జిల్లాలో 16 మండలాల్లో శనివారం వడగాల్పులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించిందని, ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరారు. వడగాల్పులపై శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. వడగాల్పులకు గురి కాకూడదని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసర పనులు ఉంటే మినహా ఎవరు బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. అత్యవసర పనులకు బయటకు వస్తే గొడుగు ఉపయోగించాలని, వదులు దుస్తులు ధరించాలని, తగినంత నీటిని తాగాలని సూచించారు. చిన్నారులు, వయసు మీరినవారు బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు చూడాలని చెప్పారు. డీ హైడ్రేషన్ కు గురికాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సంబంధించి అధికారులు ప్రజలకు తగు సూచనలు, సలహాలు అందించాలని ఆదేశించారు.

ఆకివీడులో రామభక్తులపై

## దాడి అత్యంత హేయం

**- బీజేపీ ఏపీ చీఫ్ పి.వి.ఎన్. మాధవ్ ఆగ్రహం**





అమరావతి: శ్రీరామనవమి ఉత్సవాల వేళ పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో రామభక్తులు, కూటమి నేతలపై జరిగిన దాడిని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ నేత పి.వి.ఎన్. మాధవ్ తీవ్రంగా ఖండించారు. హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ రోజున ఇటువంటి పాశవిక దాడికి పాల్పడటం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పెదపేటలోని రామాలయాన్ని దర్శించుకునేందుకు ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, కూటమి నేతలు, కార్యకర్తలతో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో కొందరు దుండగులు మారణాయుధాలతో వారిపై దాడికి దిగారు. ఈ దాడికి పాల్పడిన వారిని, వారికి వెనుక ఉండి సహకరించిన వారిని గుర్తించి ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని మాధవ్ డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పోలీసులు సీరియస్ గా దర్యాప్తు జరిపి, అసలు కుట్రదారులను బయటకు తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ కఠినమైన చర్యలు తీసుకోవాలని మాధవ్ విజ్ఞప్తి చేశారు. రామభక్తులపై జరిగిన ఈ దాడిని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.



## ఇది నవ భారతం..

- శత్రువుల గుండెల్లో నిదురపోయే ధురంధరుల గడ్డ భారతదేశం
- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ
- భీమవరంలో 'ధురంధర్ 2' చిత్రాన్ని కుటుంబ సభ్యులు, బిజెపి శ్రేణులతో వీక్షించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ
- థియేటర్‌లో మారుమోగిన 'భారత్ మాతా కీ జై' నినాదాలు

**అమరావతి/ భీమవరం, మార్చి 27, (మనసులో మాట):** ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ఎంతటి శక్తివంతంగా ఉందో ధురంధర్ సినిమా ప్రతిబింబించిందని, యువతలో దేశభక్తిని పెంపొందించే సినిమా అని కేంద్ర ఉక్కు, భారీపరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శుక్రవారం భీమవరం మల్టీప్లెక్స్‌లో 'ధురంధర్ 2' చిత్రాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కుటుంబ సభ్యులు, భారీ సంఖ్యలో తరలివచ్చిన బిజెపి శ్రేణులతో కలిసి వీక్షించారు. సినిమా ప్రదర్శన సమయంలో దేశభక్తిని చాటిచెప్పే సన్నివేశాలు, భారత దేశం కోసం సాహసోపేతమైన పోరాట ఘట్టాలు వచ్చినప్పుడు హాల్ అంతా ఒక్కసారిగా ఉద్వేగంతో నిండిపోయింది. కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ స్వయంగా జాతీయ జెండాను పట్టుకుని 'భారత్ మాతా కీ జై' అని నినదించగా, అక్కడున్న వందలాది మంది బిజెపి కార్యకర్తలు, నాయకులు ఆయనతో కలిసి గొంతు కలపడంతో థియేటర్ ప్రాంగణం మారుమోగిపోయింది. ప్రతి ఒక్కరిలో జాతీయ భావం ఉప్పొంగింది. కేంద్రమంత్రి కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఒక సామాన్యుడిలా సినిమా వీక్షించడం అందరినీ ఆకట్టుకుంది. హాల్ అంతా బిజెపి నాయకులు, కార్యకర్తలతో థియేటర్ కిక్కిరిసిపోయి ఒక పండుగ వాతావరణం నెలకొంది. సినిమా అనంతరం మీడియాతో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి దేశ సరిహద్దులను, జాతీయ భద్రతను కాపాడే భారత వీర జవాన్ల సాహసాన్ని దర్శకుడు ఆదిత్య ధర్ ఈ సినిమాలో అత్యంత స్ఫూర్తిదాయకంగా ఆవిష్కరించారని, రణవీర్ సింగ్, సంజయ్ దత్, మాధవన్ లాంటి నటులు ప్రాణం పోసినట్లు పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం నేడు ఎంతటి శక్తివంతంగా ఉందో ఈ సినిమా ప్రతిబింబించింది అని ఇలాంటి చిత్రాలు యువతలో దేశభక్తిని పెంపొందిస్తాయి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, డిఎన్ఆర్ కాలేజీ అసోసియేషన్ అధ్యక్షులు గోకరాజు నరసింహరాజు, సీనియర్ నాయకులు నార్ని తాతాజీ, ఈతకోట తాతాజీ, కాయిత సురేంద్ర, వబిలిశెట్టి ప్రసాద్, అడబాల శివ, షేక్ మొహద్దిన్, జిల్లాకు చెందిన బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## అమరావతి శాశ్వత రాజధాని రాష్ట్ర గౌరవానికి ప్రతీక..

▶▶ అమరావతి ప్రజలను ఆంధ్రప్రదేశ్ యువతను మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే...

▶▶ వైసిపి పార్టీ ప్రజల్లో బ్రతికి లేదు... - చంద్రబాబు లోకేష్ ల పాలన రాష్ట్రానికి వరం

▶▶ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహర ప్రసాద్



**అమరావతి,మార్చి 27, (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత కీలకమైన అంశంగా నిలిచిన రాజధాని అమరావతి విషయంలో మరో కీలక మలుపు చోటు చేసుకుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహర వర ప్రసాద్ అన్నారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధాని విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన తీరును వివరిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి విషయంలో జరిగిన పరిణామాలను ఆయన తీవ్రంగా విమర్శిస్తూ ప్రజా తీర్పు వెనుక ఉన్న అసలు కారణాలను ఆయన వెల్లడించారు.

2019లో ఇచ్చిన హామీ తరువాత మోసం.. ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసిన వైఖరి

2019 సాధారణ ఎన్నికల ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. రైతులు తమ భూములను త్యాగం చేసి, రాష్ట్ర భవిష్యత్తు కోసం అమరావతిని నిర్మించేందుకు ముందుకు వచ్చిన సందర్భంలో ఆ హామీ ఎంతో కీలకమైందని పేర్కొన్నారు.అయితే అధికారంలోకి వచ్చిన తరువాత అదే ప్రభుత్వం మూడు రాజధానుల ప్రతిపాదనతో ముందుకు రావడం ప్రజల నమ్మకానికి పెద్ద దెబ్బతీసిందని ఆయన విమర్శించారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయం కాదు .ఇది ప్రజల విశ్వాసాన్ని మోసం చేసిన ఘటన అని ఆయన వ్యాఖ్యానించారు.

రాజధాని లేని రాష్ట్రంగా అవమానం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది నిజం కాదా..అమరావతి విషయంలో తీసుకున్న అనిశ్చిత నిర్ణయాల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశవ్యాప్తంగా విమర్శలకు గురైందన్నారు. రాజధాని స్పష్టత లేకుండా రాష్ట్ర పరిపాలన సాగడం వల్ల అభివృద్ధి దెబ్బతిన్నదని, పెట్టుబడిదారులు వెనక్కి తగ్గారని, యువత భవిష్యత్తు సందిగ్ధంలో పడిందని ఆయన అభిప్రాయపడ్డారు.

రాజధాని అనేది కేవలం భవనాలు కాదు అది రాష్ట్ర గౌరవానికి ప్రతీక. అలాంటి అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం రాష్ట్రానికి అపకీర్తి తెచ్చింది అని ఆయన పేర్కొన్నారు.అమరావతి రైతుల పోరాటం చరిత్రలో నిలిచే ఉద్యమం అని, అమరావతి రైతులు, మహిళలు, యువత చేసిన నిరసనలు, దీక్షలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని ఆయన అన్నారు. వేల రోజుల పాటు కొనసాగిన ఈ ఉద్యమం ప్రజాస్వామ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.రైతులు తమ భూములను ఇచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించారు. అదే రైతులు తమ హక్కుల కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.2024 ఎన్నికలు ప్రజా తీర్పు ద్వారా స్పష్టమైన సందేశం.2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు యాదృచ్ఛికం కాదని, అది అమరావతి అంశంపై స్పష్టమైన స్పందన అని కొండారెడ్డి పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి సమాధానం ఇచ్చారని అన్నారు.ఎన్డీఏ కూటమికి మద్దతు తెలుపుతూ ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , యువ నేత నారా లోకేష్ ల పై విశ్వాసం ఉంచారని, ఇది రాష్ట్ర భవిష్యత్తు కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వ ముందడుగు అమరావతి పై చారిత్రాత్మక నిర్ణయం ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా తీర్పును గౌరవిస్తూ ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కృషి చేస్తోందని తెలిపారు.

ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిర్ణయిస్తూ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014లోని సెక్షన్ 5 ని సవరణ చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయడానికి ఇటీవల మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇది మంచి పరిణామం ఇలా చేస్తే అమరావతి రాజధాని విషయంలో ఓ చారిత్రాత్మక అంశంగా పరిగణించబడుతుంది. వైసిపి పార్టీ అధినేత జగన్ కు చురకలంకటిస్తూ ఇప్పటికైనా వైసిపి పార్టీ అధినేత ప్రస్తుత పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి మారాలని సూచించారు. ప్రజా తీర్పు వచ్చిన తరువాత కూడా ఆయన వైఖరిలో మార్పు కనిపించడంలేదన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించడం ప్రజాస్వామ్య ధర్మం. ఇప్పటికైనా అసెంబ్లీకి హాజరై అమరావతికి మద్దతు తెలపాలని. అదే ఆయన రాజకీయ భవిష్యత్తుకు మంచిది అని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంకా ప్రజల్లో ఉందనే భావన కలుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు.ముందున్న దారి అభివృద్ధి వైపు రాష్ట్రం అమరావతి రాజధాని అంశం కేవలం రాజకీయ సమస్య కాదు అది రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలు నమ్మి ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడం ప్రభుత్వ ధర్మం. అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయం ఆ దిశలో కీలక అడుగు అని ఆయన అన్నారు.అమరావతి రాజధాని అంశం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక మలుపు తీసుకుంది. గతంలో జరిగిన నిర్ణయాలు, వాటి ప్రభావం, 2024 ఎన్నికల్లో ప్రజా తీర్పు కలిసి ఒక కొత్త రాజకీయ దిశను నిర్దేశిస్తున్నాయన్నారు. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో రాష్ట్ర అభివృద్ధిపై మరింత ప్రభావం చూపి దేశ ఆర్థిక వ్యవస్థలో రాష్ట్రం ఓ మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష పదవికి కత్తురోజు రామకృష్ణ పోటీ

**- ఆవుదూడ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి**

**- జాతీయ కార్పెంటర్స్ డే సందర్భంగా కొండపల్లిలో మజ్జిగ పంపిణీ**






**కొండపల్లి, మార్చి 27, (మనసులో మాట):** దారుసిల్పుల (చెక్క పని కళాకారులు) సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడానికి తన వంతు కృషి చేస్తానని విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న కత్తురోజు రామకృష్ణ తెలిపారు. త్వరలో జరగనున్న సంఘం ఎన్నికల్లో తనకు ఆవుదూడ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేస్తున్న పొట్లూరు చిరంజీవి ఆచార్యను కూడా అదే గుర్తుపై గెలిపించాలని కోరారు.

జాతీయ కార్పెంటర్స్ డే సందర్భంగా కొండపల్లి కిల్లా రోడ్‌లోని బొమ్మల కాలనీలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెక్క పనులు చేసే దారు శిల్పులు ప్రస్తుతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రత్యేకంగా కొండపల్లిలో చెక్క పనులకు అవసరమైన తెల్లపునికి చెట్లు అందుబాటులో లేకపోవడం, అలాగే ఆర్థిక అవకాశాల కొరత కారణంగా కళాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణులకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింత అవకాశాలు కల్పించేందుకు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతామని ఆయన వెల్లడించారు.

అందరి సహకారం అవసరమని, ఏప్రిల్ 12న జరగనున్న ఎన్నికల్లో ఆవుదూడ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని రామకృష్ణ కోరారు.




# ఈ నెల 28 శనివారం మీడియా ప్రతినిధులకు ఉచిత వైద్య శిబిరం

**మీడియా ప్రతినిధులు తప్పని సరిగా ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 9 గంటలకు రావాలి**

**- జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

**పల్నాడు, మార్చి 27, (మనసులో మాట):** మీడియా ప్రతినిధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డి యం & హెచ్ ఓ. డాక్టర్ రవికుమార్ అధ్యక్షతన శనివారం ఉదయం 9 గంటలకు నరసరావుపేట లోని యూపీహెచ్సి బాబాపేట నందు జిల్లాలోని ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యుల కు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని,

ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు సమక్షంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మీడియా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులు తప్పని సరిగా ఆధార్ కార్డు / జీరాక్స్ తీసుకొని రావాలన్నారు. ఈ వైద్య శిబిరాన్ని మీడియా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**పిల్లలు సాంకేతికంగా పరిజ్ఞానం కలిగి**

# సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి



**తాడేపల్లి,,మార్చి 27, (మనసులో మాట):** పిల్లలు సాంకేతికంగా పరిజ్ఞానం కలిగి - సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సిస్టర్ విద్యా అన్నారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ లో భాగంగా శుక్రవారం తాడేపల్లి మండలం డోలస్ నగర్ ఏరియాలో సమాజ అభివృద్ధిలో పిల్లల పాత్ర అనే నినాదంతో బాల గంగాధర్ తిలక్ బాలల పార్లమెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిస్టర్ విద్యా మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో పిల్లలు అత్యంత కీలకమైన భాగస్వాములు, భవిష్యత్తు నిర్మాతలువారు తమ సృజనాత్మకత, కొత్త ఆలోచనలు, ఉత్సాహంతో సామాజిక మార్పుకు దోహద పడతారు అని విద్య, ఆరోగ్యం, సామాజిక బాధ్యత పట్ల పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా, వారు పరిణతి చెందిన పౌరులుగా ఎదిగి, సమాజ అభివృద్ధికి పునాది వేస్తారు అని భవిష్యత్తు నాయకత్వం వారిదే అందుకే పెద్దలు చెప్పారు. నేటి పిల్లలే రేపటి నాయకులు అని వారి ఆలోచనలు, నిర్ణయాలు భవిష్యత్తులో దేశం లేదా సమాజం యొక్క దిశను నిర్దేశిస్తాయని పిల్లలలో సామాజిక నైపుణ్యాలు, ఐక్యత, ఆటలు, బడి, మరియు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించే కార్యక్రమాల ద్వారా, పిల్లలు ఒకరి కొకరికి సహకారం, సమాలోచన కలిగి నేర్చుకుంటారు అని ఇవి బలమైన సమాజ నిర్మాణానికి అవసరమైన మెట్లు అని అన్నారు. తరువాత కమ్యూనిటీ ఆర్గనైజర్ అత్తోట పోతురాజు మాట్లాడుతూ ఈ రోజుల్లో పిల్లలు సాంకేతికంగా చాలా పరిజ్ఞానం కలిగి ఉండి, పాత పద్ధతులను ప్రశ్నిస్తూ కొత్త పరిష్కార మార్గాలను కనుగొనగలుగుతూన్నారని, ఇది సామాజిక, సాంకేతిక అభివృద్ధికి సహాయపడుతుంది అని అన్నారు. అలానే ఉత్సవాలు, కుటుంబ విలువలు, సంప్రదాయాల ద్వారా, పిల్లలు సమాజ సాంస్కృతిక వారసత్వాన్ని నేర్చుకుని, దానిని భవిష్యత్తు తరాలకు అందిస్తారు.

చైతన్యం మరియు సామాజిక స్పృహ కలిగి పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత వంటి సామాజిక అంశాలపై పిల్లలు అవగాహన కలిగి ఉండటం వల్ల, వారి కుటుంబాలను, చుట్టుపక్కల వారిని ప్రభావితం చేస్తారు అని సామాజిక బాధ్యత మంచి విద్యను అభ్యసించడం ద్వారా, పిల్లలు నేర్చుకున్న విషయాలను, నైపుణ్యాలను ఉపయోగించి సమస్యలను పరిష్కరించగలరు సమాజానికి విలువైన సేవలు అందించగలరు అని సంక్షిప్తంగా చెప్పాలంటే పిల్లల శారీరక, మానసిక, మరియు విద్యాపరమైన ఎదుగుదలలో సమాజం పెట్టుబడి పెట్టినప్పుడు, ఆ పిల్లలు సద్గుణవంతులుగా, బాధ్యతాయుతమైన పౌరులుగా మారి సమాజ అభివృద్ధికి తోడ్పడతారు అని భగత్ సింగ్ బాలల పార్లమెంట్ మినిస్టర్స్ చేత ప్రమాణ స్వీకారంచేయించటం జరిగినది. ఈకార్యక్రమంలో కమ్యూనిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

**పల్నాడు, మార్చి 27, (మనసులో మాట):** ఎడ్లపాడు మండలం చంగిస్ ఖాన్ పేట గ్రామ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. చెంగిస్ ఖాన్ పేట - సంక్రాంతిపాడు గ్రామాల మధ్య అటుగా వెళుతున్న ప్రత్తిపాటి పుల్లారావు ప్రమాదానికి గురి అయిన వ్యక్తులను గమనించి వారి దగ్గరకు వెళ్ళి వారికి గాయాలు ఏమైనా అయ్యాయా తెలుసుకొని వారిని పరామర్శించి, ఆ గ్రామానికి చెందిన ఆంజనేయులు అని గుర్తించి తక్షణమే హాస్పటల్ కి తన సొంత వాహనంలో వైద్యశాల కి పంపించడం జరిగింది. వెనువెంటనే హాస్పటల్ డాక్టర్ తో మాట్లాడి త్వరగా వైద్యం అందించాలని సూచించారు. వారి కుటుంబ సభ్యులకు తెలియపరిచి ధైర్యం చెప్పి నేను ఉన్నాను అని భరోసా ఇచ్చారు.

# వైభవంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం



**పల్నాడు, మార్చి 27, (మనసులో మాట):** వైభవంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. బెల్లంకొండ మండలంలోని మాచాయపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న సీతా రాముల వారి దేవస్థానం నందు శ్రీరామ నవమి సందర్భంగా గ్రామస్తులు గ్రామ పెద్దల సహకారంతో కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సీతారాముల కృపా కటాక్షాలు మండల ప్రజలపై ఉండాలని ప్రతి ఇంట శుభాలు కలగాలని రైతులు పాడిపంటలతో అభివృద్ధి మార్గంలో ఉండాలని ఆ స్వామివారిని కోరుకున్నారు. గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పురవీధులలో ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మండల ప్రజలకు పలువురు నాయకులు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పలు గ్రామాలలో, బెల్లంకొండ గ్రామంలో వేంచేసి ఉన్న బెల్లంకొండ గ్రూపు దేవస్థానాల కార్య నిర్వహణ అధికారి కోటిరెడ్డి ఆధ్వర్యంలో కోదండరామస్వామి ఆలయంలో గ్రామస్తుల సహకారంతో వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పగడాల శ్రీనివాసరావు మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.



# శ్రీ సత్తెమ్మ తల్లి వైభవం

# విశ్వాసానికి నిలువెత్తు చిహ్నం



- ▸▸ కొండపల్లిలో ఘనంగా సత్తెమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు
- ▸▸ వేలాదిగా తరలి వచ్చిన భక్తులు
- ▸▸ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నసంతర్పణ, నిర్వహణ ఏర్పాట్లు
- ▸▸ ఆకట్టుకున్న కోలాటం, భజన, సాంస్కృతిక కార్యక్రమాలు

**కొండపల్లి, మార్చి 27, (మనసులో మాట) :** ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి ప్రాంతంలో భక్తి, సంప్రదాయం, విశ్వాసం కలిసిన పవిత్ర క్షేత్రంగా నిలుస్తున్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ సత్తెమ్మ తల్లి నీమ్ ట్రీ ఖిల్లా రోడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. "భక్తి ఉన్న చోటే దేవుడు ఉంటాడు" అనే నమ్మకాన్ని మరింత బలపరుస్తూ, సత్తెమ్మ తల్లి కరుణాకటాక్షం భక్తులపై ఎల్లప్పుడూ ఉండాలని అందరూ కోరుకున్నారు.

**అర్ధశతాబ్దపు చరిత్ర అడవిలో వెలసిన ఆధ్యాత్మిక శక్తి**

ఇప్పటి పారిశ్రామిక వాతావరణానికి విరుద్ధంగా, దాదాపు 50 ఏళ్ల క్రితం ఈ ప్రాంతం విస్తారమైన దట్టమైన అటవీ ప్రాంతంగా ఉండేది. మానవ సంచారం చాలా తక్కువగా ఉండగా, వన్యప్రాణులు విరివిగా సంచరించే ఈ ప్రాంతంలో జీవనోపాధి కోసం వచ్చిన ప్రజలకు ఒక దైవిక ఆధారం అవసరమైంది. ఆ సమయానికే అడవిలో వెలసిన సత్తెమ్మ తల్లి భక్తులకు ధైర్యాన్నిచ్చే దేవతగా నిలిచింది. అమ్మవారిని భక్తితో పూజిస్తే ఎటువంటి ప్రమాదం సంభవించిందని, క్రూర మృగాల నుండి రక్షణ లభిస్తుందని స్థానికులు నమ్ముతారు. ఈ విశ్వాసం తరతరాలుగా కొనసాగుతూ, అమ్మవారిని గ్రామదేవతగా స్థాపించింది.

**అమ్మవారి విశిష్టత**

శ్రీ సత్తెమ్మ తల్లి భక్తుల కోరికలు తీర్చే దైవంగా ప్రసిద్ధి చెందింది. భయాలను తొలగించే శక్తి, కష్టకాలంలో ధైర్యం నింపే అమ్మవారు, గ్రామ ప్రజల ఆరాధ్య దేవతగా నిలిచిన మహిమ.. ఇటువంటి లక్షణాలతో ఆమె భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. అడవిలో వెలసిన చిన్న దేవస్థానం నుంచి వేలాది మంది భక్తులను ఆకర్షించే ఆధ్యాత్మిక క్షేత్రంగా ఎదిగిన శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయం, భక్తి సంప్రదాయానికి నిదర్శనం. కాలక్రమేణా ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో అడవులు తగ్గిపోయినా, అమ్మవారి మహిమ మాత్రం మరింత విస్తరించింది. ప్రస్తుతం ఆలయం ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండి నిత్య పూజలు కొనసాగుతున్నాయి.

**ట్రస్టు ఏర్పాటు సేవా కార్యక్రమాలకు శ్రీకారం**

భక్తుల సహకారంతో 2024లో శ్రీ సత్తెమ్మ తల్లి నీమ్ ట్రీ ఖిల్లా రోడ్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయబడింది. ఈ ట్రస్టుకు చైర్మన్‌గా కె. సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా కే నాగేశ్వరరావు, సభ్యులుగా ఎస్ సుధాకర్, ఎండి అలీ, ఎం నరసింహారావు, శంకరరావు, పూర్ణ తదితరులు సేవలందిస్తున్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో 2024 సంవత్సరంలో అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ట నాటి నుండి ఆలయ అభివృద్ధి పనులు, నిత్య పూజా కార్యక్రమాలు, భక్తులకు సౌకర్యాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ట్రస్టు సభ్యుల సేవాభావం, భక్తుల విశ్వాసం కలిసివచ్చి ఈ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నాయి.

**ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా..**

విగ్రహ పునఃప్రతిష్ట జరిగిన నాటి నుండి ప్రతి సంవత్సరం మార్చి 27న ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది కూడా మార్చి 27 శుక్రవారం నాడు జరిగిన ద్వితీయ వార్షికోత్సవం విశేషంగా ఆకట్టుకుంది. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అమ్మవారి అలంకరణ, భజన బృందాల గానాలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కోలాటం నిర్వాహకురాలు శ్వేత ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన కోలాటం, భక్తులను అలరించాయి. వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రస్టు సభ్యులు సమగ్ర ఏర్పాట్లు చేశారు. సుమారు 6,500 మంది భక్తులకు అన్నసంతర్పణ జరిగినట్లు ట్రస్టు చైర్మన్ కే సత్యనారాయణ తెలిపారు.



KANCHARLA

# మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం




## భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణం

# పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుని దంపతులు



**నర్సీపట్నం , మార్చి 27 (మనసులో మాట) :** నర్సీపట్నంలోని వెలమ వీధి రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి, వారి కోడలు దివ్యశ్రీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ పండుగ సందర్భంగా ప్రజలందరికీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన కుటుంబం తరపున శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.



రామాలయంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రామాలయంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న కాంతమ్మ అనే మహిళను స్పీకర్ దంపతులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే రామాలయ కమిటీ సభ్యులను, ఆలయానికి విరాళాలు అందించిన దాతలను కూడా వారు సత్కరించారు. శ్రీరామనవమి వేడుకలతో పాటు నర్సీపట్నంలో వైభవంగా జరగనున్న మరిడమ్మ పండుగ గురించి కూడా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రస్తావించారు. హైదరాబాద్, ముంబై లేదా దుబాయ్, అమెరికా వంటి దేశ విదేశాల్లో ఎక్కడ ఉన్నా.. కుటుంబ సభ్యులు, అల్లుళ్లు, కోడళ్లు అంతా ఈ పండుగకు నర్సీపట్నం రావడం ఇక్కడి ఆనవాయితీ అని ఆయన గుర్తుచేశారు. 31, 1వ తేదీల్లో జరిగే ఈ భారీ జాతరకు బంధువులందరినీ ఫోన్లు చేసి మరీ పిలవాలని, మూడు రోజుల పాటు కుటుంబమంతా ఆనందంగా గడపాలని ఆయన ప్రజలను కోరారు. ఈ పండుగకు నర్సీపట్నంలో సుమారు లక్ష నుంచి రెండు లక్షల మంది వరకు వస్తారని అంచనా వేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా రాత్రివేళ మహిళలు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని, క్రమశిక్షణతో అమ్మవారిని దర్శించుకోవాలని ఆయన సూచించారు.


కంచర్ల మీడియా గ్రూప్ అధినేత, సినీ నిర్మాత,ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్


# కంచర్ల అచ్చుతరావు సేవలు ఆదర్శనీయం

- అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్ట్ సుకుమార్ కు కంచర్ల ఆర్థిక సహాయం అందజేత
- మరోసారి దాతృత్వం చాటి ప్రశంసలు అందుకుంటున్న అచ్చుతరావు



**విశాఖపట్నం , మార్చి 27 (మనసులో మాట) :** జర్నలిస్ట్ ల పాలిట అశాకిరణంగా పేరొందిన ప్రముఖ సినీ నిర్మాత, వ్యాపారవేత్త, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్, కంచర్ల మీడియా గ్రూప్ అధినేత కంచర్ల అచ్చుతరావు సేవలు ప్రశంసలు అందుకుంటున్నాయి. సేవాతత్వం కలిగిన కంచర్ల మరోసారి దాతృత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో బాదపడుతున్న ఆరిలోవ కు చెందిన సుకుమార్ అనే వ్యక్తి కి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి "ఆపద్బాం ధవుడు"గా నిలిచి కంచర్ల అచ్చుతరావు మానవత్వాన్ని ప్రతిబింబించారు. సుకుమార్ పరిస్థితి గురించి సమాచారం తెలుసుకున్న వెంటనే కంచర్ల స్పందించి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఆర్థిక సహాయం అందించి తన సహృదయాన్ని చాటుకున్నారు. ఎదుటి వారి ఇబ్బందులు తనవనే భావించి స్పందించడం కంచర్ల ప్రత్యేకత గా నిలుస్తుం ది. సేవాభావంతో ముందుకు సాగి అంకితభావం తో ఉన్నవా రు సమాజంలో చాలా అరుదు. అలాంటి కోవకు చెందిన కంచర్ల అచ్చుత రావు సహృద యులు. అత్యవసర అవసర సమయాలలో వెంటనే స్పందించే కంచర్ల వంటి వ్యక్తులు ఉండటం జర్నలిస్ట్ ల అదృష్టంగా భావిస్తున్నారు.

కష్టాల్లో ఉన్నవారికి చేయూతనిచ్చే మనసు ఉన్నప్పుడే సమాజం ముందుకు సాగుతుందని కంచర్ల మరోసారి నిరూపించారు. కష్ట కాలంలో ఎన్నో కుటుంబాలను అదుకుంటున్న గొప్ప మనుసున్న కంచర్ల అచ్చుతరావు దాతృత్వాని కి సర్వత్రా అభినందనలు వ్యక్తం అవుతున్నాయి.

# మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తితో కేంద్రానికి చంద్రబాబు లేఖ

**- మొక్కజొన్న రైతులకు భారీ ఊరట దిశగా కీలక ప్రయత్నం**



**శ్రీకాకుళం , మార్చి 27 (మనసులో మాట) :** రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను గమనించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా వెంటనే చర్యలు చేపట్టారు. 2025-26 రబీ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4.83 లక్షల హెక్టార్లలో సాగు జరిగి 37లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి నమోదైనప్పటికీ, మార్కెట్ ధరలు కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని మంత్రి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర అవసరాల నిమిత్తం రైతులు తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని వివరించిన మంత్రి, ఈ పరిస్థితుల్లో తక్షణమే కేంద్రం జోక్యం అవసరమని ముఖ్యమంత్రి కి స్పష్టం చేశారు. రైతులకు న్యాయమైన ధర కల్పించాలనే లక్ష్యంతో ధర లోపం చెల్లింపు (పిడీపీఎస్ స్కీం) ను మార్కె ట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎమ్ ఐ ఎస్) ద్వారా అమలు చేయాలని, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు 100% నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించేలా చేయాలని, అలాగే ప్రస్తుత 25% పరిమితిని 100% ఉత్పత్తికి విస్తరించి, జూన్ 2026 వరకు పథకాన్ని కొనసాగించాలని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి లేఖ రాసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.





## పొలిటికల్ సైన్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన నీలిమ

**దేవరావల్లి , మార్చి 27 (మనసులో మాట) :** దేవరాపల్లికి చెందిన యువతి సిరపరపు భాగ్య నాగశ్రీ నీలిమ ఎంఏ పొలిటికల్ సైన్స్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రా యూనివర్శిటీలో 91, 92వ సంయుక్త స్నాతకోత్సవంలో భాగంగా బుధవారం జరిగిన వేడుకల్లో వైస్ చాన్సలర్ రాజశేఖర్ చేతులు మీదుగా ఎంఏ పట్టాతో పాటు గోల్డ్ మెడల్ ను ఆమెకు అందజేశారు. అలాగే బసవరాజు వెంకటరత్నం అవార్డు, గంటి మోహన చంద్ర బాలయోగి ధర్మ నిధి ఉపన్యాసం అవార్డులను ఆమె అందుకున్నారు. ఆమె తండ్రి ప్రసాదరావు చోడవరం ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తుండగా, తల్లి జ్యోతి గృహిణి. ప్రతిష్టాత్మక అవార్డులతో పాటు గోల్డ్ మెడల్ సాధించడం పట్ల కొప్పుల వెలమ కార్పోరేషన్ రాష్ట్ర మాజీ డైరక్టర్ డా. వరదపురెడ్డి సింహాచలంనాయుడు, మండల విద్యావేత్తలు, నాయుకులు, కుటుంబసభ్యులు నీలిమను అభినందించారు.

## పి4 సర్వేపై నాలుగు మండలాల అధికారులుతో సమావేశం అయిన సుందరపు విజయ్ కుమార్

**అచ్యుతాపురం , మార్చి 27 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం ఎస్టీబిఎల్ లో గల ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నివాసంలో పి4 సర్వేపై నియోజకవర్గంలో గల నాలుగు మండలాల మండలాభివృద్ధి అధికారులతో గురువారం సమావేశమైన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 31న పి4పై సీఎం రివ్యూ కారణంగా నియోజకవర్గ ప్రగతిని తెలియజేయడానికి సమాచారాన్ని సేకరించడానికై మండలాభివృద్ధి అధికారులతో నాలుగు మండలాల్లో ఎన్ని బంగారు కుటుంబాల వివరాలు సేకరించారో సమాచారం అడిగి



తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

**పార్వతీపురం , మార్చి 27 (మనసులో మాట) :** మారుమూల గ్రామాలకు సైతం రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం నుంచి వల్లరిగుడబ రోడ్డు 0/0కిలోమీటరు నుంచి 10/4 కిలోమీటరు వరకు నాబార్డు ఆర్డిఎఫ్ నిధులు రూ. 2కోట్లతో అభివృద్ధి పరచడానికి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఈ పనులు నాణ్యతగా చేపట్టాలన్నారు. గుమ్ములు, గోతులుగా ఉన్న ఈ రహదారి వల్ల ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి ఉండదన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి రహదారి వేయడమే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆ దిశగా కూటమి ప్రభుత్వం పార్వతీపురం నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రోడ్లు సక్రంగా లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ ఇబ్బందులు తీరాయని అన్నారు. ప్రతి గ్రామానికి కనెక్టివిటి రోడ్లు వేయడానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఆదిశగా రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరగని రోడ్డు పనులు మా కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్నాయని, ఆ రోడ్లమీద వైసిపి నాయకులు, కార్యకర్తలు రవాణా సాగిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్లు



సక్రమంగా లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలో వేస్తున్న రోడ్లను చూసి వైసిపి నాయకులు ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేయడం తగదని అన్నారు. ఊసరవెల్లి మాదిరి జగన్మోహన్ రెడ్డి వ్యవహరించి మా అధినాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద లేనిపోని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిలా కుటుంబాలను వదులుకోకుండా మిగతా సభ్యులంతా హాయిగా ఉండాలని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు, ఎపిఆర్ సి డైరెక్టర్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టావు వెంకటనాయుడు, బోను చంటి టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆర్అండ్ బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా అనకాపల్లి లో సీతారాముల కళ్యాణ మహోత్సవం

**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 27 (మనసులో మాట) :** అనకాపల్లి లో పలు సీతారాముల ఆలయాలలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన సీతరాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవం గా నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్ లోని చిన్నబజార్ లో కొలువైన శ్రీ సీతారామ ఆలయంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకువచ్చిన స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు జరిపారు. అనంతరం స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేసి పురవీదులలో ఊరేగింపు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని పురష్కరించుకొని అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి భీమరశెట్టి రాంకీ, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మల్ల సురేంద్ర తదితరులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, కర్పూరం దండలు, పూలదండలు సమర్పించారు. కుప్పిలి బాజీ కామరాజు భాగ్యలక్ష్మి దంపతులు చే కళ్యాణం మహోత్సవం ఘనంగా జరిపారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం



శ్రీ సాయి నాట్యమండలి శిరీష ర్యాలీ శిష్యబృంధం చే జానపద నృత్య ప్రదర్శన, తిమ్మాపాత్రుని చక్రవర్తి ఆధ్వర్యంలో అన్నమాచార్య వాగ్దేయ వరదాయని బృంద సభ్యులుచే సంకీర్తనలు, కోలాట కాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత కమిటీ గౌరవాధ్యక్షులు, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ కొణతాల జగన్నాధరావు నాయుడు, అధ్యక్షులు నారాయణరావు మాస్టారు, కార్యదర్శి సిరస పల్లి సూరిబాబు, కోశాధికారి దాసి రెడ్డి వెంకటేశ్వరరావు, సత్తి వాడ దుర్గారావు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ తిమ్మాపాత్రుని వెంకటేష్, కార్యదర్శి సిరసపల్లి రాజు, కోశాధికారి పాముల ప్రసాద్, ఆలయ కన్వీనర్ కుంచ చిన్న, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. వాడవాడలా సీతారాముల ఆలయాలలో స్వామివార్ల కళ్యాణ మహోత్సవం అనకాపల్లి లో గౌరీసంఘం, పెదరామ స్వామి దేవస్థానం, చిన్నరామస్వామి దేవస్థానం, ఆర్ టిసి కాంప్లెక్స్ రోడ్ లోని రామాలయం, చేపలు బజారు వద్ద రామాలయం, నెయ్యాల వీధి రామాలయాలలో శ్రీ సీతారాములకళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి . కాగా ఈ వేడుకలకు పలువురు పట్టణ ప్రముఖులు హాజరై పూజలు జరిపారు. అలాగే రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర, కృష్ణకుమారి దంపతులు పాల్గొని పూజలు జరిపారు. అనంతరం సురేంద్ర శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

## రామతీర్థంలో భక్తుల రామనామ స్మరణతో మార్మోగిన క్షేత్రం



**నెల్లిమర్ల , మార్చి 27 (మనసులో మాట) :** విజయనగరం జిల్లాలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీరామనవమి వేడుకలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సీతారాముల కల్యాణోత్సవం భక్తుల కోలాహలం నడుమ శుక్రవారం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**అభిజిత్ లగ్నంలో దివ్య కల్యాణం**

దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కల్యాణ మండపంపై, మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణాన్ని పురోహితులు వేదమంత్రాల సాక్షిగా జరిపించారు. ఈ దివ్య ఘట్టాన్ని వీక్షించేందుకు జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా "జై శ్రీరామ్" నినాదాలతో మారుమోగింది.

**ప్రభుత్వ లాంఛనాలతో పట్టువస్త్రాల సమర్పణ**

రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అలాగే శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ దంపతులు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి దంపతులు కూడా స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



**హాజరైన ప్రముఖులు**

ఈ వేడుకలో ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఎమ్మెల్సీ సురేష్ బాబు, జిల్లా ఎస్పీ దామోదర్ దంపతులు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, కూటమి నాయకులు కంది చంద్రశేఖరరావు, పతివాడ తమ్మి నాయుడు, సువ్వాడ వనజాక్షి, గేదెల రాజారావు, పతివాడ గోవిందరావు, తాడ్డి సత్య నారాయణ, మరియు వైసిపి నాయకులు అంబళ్ల శ్రీరాములు నాయుడు, సముద్రపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

**భక్తులకు ముత్యాల తలంబ్రాలు వంపిణీ, అన్నదానం**

దేవాదాయశాఖ కల్యాణానికి విచ్చేసిన భక్తులకు కౌంటర్లు ఏర్పాటు చేసి ముత్యాతలంబ్రాలు పంపిణీచేసింది. అలాగే ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాదం అందించారు.

**ఇక్కడ రామయ్యకు ఏడాదికి రెండుసార్లు పెళ్లి**

రామతీర్థం క్షేత్రంలో ఒక అరుదైన సంప్రదాయం కొనసాగుతోంది. ఇక్కడ సీతారాములకు ఏడాదికి రెండుసార్లు కల్యాణ ఉ



త్సవాలు నిర్వహిస్తారు. శ్రీరామనవమి (చైత్ర శుద్ధ నవమి) రోజున కల్యాణం పగటిపూట అత్యంత వైభవంగా జరుగుతుంది. భీష్మ ఏకాదశి (మాఘ శుద్ధ ఏకాదశి) ఈ రోజున జరిగే వేడుకను 'తిరుకల్యాణ మహోత్సవం' లేదా 'దేవుని పెళ్లి' అని పిలుస్తారు. విశేషమే మిటంటే, ఈ కల్యాణం రాత్రి పూట జరుగుతుంది. వందల ఏళ్ల నాటి ఆచారం: ఈ ప్రాంత ప్రజలకు రామతీర్థం రామయ్యపై అచంచలమైన విశ్వాసం. ఇక్కడ 'దేవుని పెళ్లి' (భీష్మ ఏకాదశి కల్యాణం) జరిగిన తర్వాతే, భక్తులు తమ ఇళ్లలో జరిగే శుభకార్యాలకు లేదా వివాహాలకు ముహూర్తాలు నిశ్చయించుకుంటారు. ఈ ఆచారం ఇక్కడ వందల ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతోంది.

**శ్రీరామనవమి ఉత్సవాలకు రూ.20 లక్షలు నిధులు మంజూరు**

ఎమ్మెల్యే లోకం నాగమాధవి చొరవతో శ్రీరామనవమి ఉత్సవాలకు ప్రభుత్వం రూ.20 లక్షలు నిధులు మంజూరు చేసింది. ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## నేడు అనకాపల్లిలో మెగా వైద్య శిబిరం..నిర్వాహకులు అల్లక రాజు



**అనకాపల్లి రూరల్ , మార్చి 27 (మనసులో మాట) :** ఈనెల 28 న అనకాపల్లి పట్టణం గాంధీ నగరం లో మెగా వైద్య శిబిరం అలాగే రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జిల్లా మాతృ భూమి సేవ సంఘం, ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు అల్లక రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం అనకాపల్లి గాంధీనగరం వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీ గోప అప్పలాచార్యులు చక్రవర్తి గారి మంగళసన పూర్వక ఆధ్వర్యంలో సంయుక్త స్కూల్ ప్రాంగణంలో కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉదయం 8 గంటల నుంచి జరుగు రక్తదాన శిబిరం లో యువకులు పాల్గొని రక్తదానం చేయగలరని ఆశిస్తూ ఆహ్వానం పలుకుతున్నారు . అలాగే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ వైద్య శిబిరంలో అపోలో హాస్పిటల్ నుంచి గుండె వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు,ఎముకల వైద్య నిపుణులు , నరాల వైద్య నిపుణులు,స్త్రీల మరియు క్యాన్సర్ వైద్య నిపుణులు పాల్గొని బి.పి, మధుమేహం, ఈసీజీ, క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. మరిన్ని సమాచారం కోసం ఈ నంబర్ కు సంప్రదించాలని ఆయన కోరారు.9866770224 మనం ఇచ్చే రక్తం 3 ప్రాణాలను కాపాడుతుంది అని యువత ఎందుకు రావాలని ఆయన కోరారు. అలాగే వైద్య శిబిరంలో ప్రజలు పాల్గొని సేవలు పొందాలని కోరాలి.

## 29న బిజెపి ఆధ్వర్యంలో ప్రశిక్షణ కార్యక్రమాలు



**కె.కోటపాడు , మార్చి 27 (మనసులో మాట) :** ఈనెల 29న భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేన్దయాల్ ఉపాధ్యాయ బిజెపి ప్రచక్షణా కార్యక్రమం జరగనుందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు సరగడం సన్యాస నాయుడు తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా కరపత్రాల ప్రజలను ఆయన పంపిణీ చేశారు.29న కోటపాడు మండలం బత్తివానిపాలెం బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లో బిజెపి కిసాన్ మోర్చా మరియు ఆర్ఎస్ఎస్, బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. 28వ తేదీ రాత్రి పార్టీ కార్యవర్గ సభ్యులందరూ పాట పాడు మండల కేంద్రాన్ని చేరుకుని అనంతరం 29వ తేదీ తెల్లవారు జామున యోగా శిక్షణ, ప్రముఖుల ప్రసంగాలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నము భోజన విరామం అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని సరగడం సన్యాసి నాయుడు తెలిపారు.

## సహ ఉద్యోగి అకాల మరణం తో ఆ కుటుంబానికి అండగా ఉద్యోగ సంఘం



**జియ్యమ్మవలస , మార్చి 27 (మనసులో మాట) :** ఉమ్మడి విజయనగరం జిల్లాలో 108 పైలెట్ గా విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన ఎ. గిరిప్రసాద్ కుటుంబానికి ఉమ్మడి విజయనగరం జిల్లా ఉద్యోగులు అండగా నిలచారు.

ఆ కుటుంబానికి తాము ఉన్నామని ధైర్యం చెపుతూ ఉద్యోగ సంఘం తరపున 61 వేల ఎనిమిది వందల రూపాయలు ఆర్థిక సహాయం శుక్రవారం అందించారు. దీనిలో విజయనగరం జిల్లా అధ్యక్షులు వేమలి అప్పలనాయుడు, పార్వతిపురం మన్యం జిల్లా జనరల్ సెక్రటరీ తెర్లి వెంకటరమణ మరియు విజయనగరం జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాలు చూపిన ఆదరణ ఇచ్చిన భరోసకు ఆ బాధిత కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## వాడవాడలా వైభవంగా..శ్రీరామనవమి వేడుకలు

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 27 :** జిల్లా కేంద్రమైన విజయనగరం పట్టణంలో శ్రీరామ నవమి వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక ఉడా కాలనీ పాల్ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో వందలాదిమంది భక్తుల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు. కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ సీతారాముల విగ్రహాలను చూడముచ్చటగా అలంకరించి వేదికపై ఉంచారు. పురోహితులు పెరువల్లి ప్రభాకర శర్మ ఆధ్వర్యంలో ఋత్విక్కులు వేదమంత్రాలతో శాస్త్ర యుక్తంగా సీతారాముల కల్యాణ క్రతువును నిర్వహించారు. శ్రీరామ నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులకు విందు భోజనాలను ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది. పాల్ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టి.డి.పి.నాయ కుడు నమ్మి చిట్టిబాబు, కమిటీ ప్రతినిధులు కె.నాయుడు, ఎన్.అప్పలనాయుడు, పప్పు విశ్వనాథం, కరక మహేష్, పి.దేవుడు, ఆర్.అప్పల నాయుడు,ఎం.ఎస్.ఎన్.మూర్తి, రాజబాబు, కిరణ్ లతో పాటు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. శ్రీరామ నవమి మహోత్సవాలు పట్టణంలోని మఠంవీధి వేణు గోపాలస్వామిమఠం (ఉత్తరాదిమఠం)లో వైభవంగా జరుగుతున్నాయి. ఈసందర్భంగా చైత్రశుద్ధనవమి అభిజిత్‌లగ్నంలో యం.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యం లో శ్రీసీతారాములకళ్యాణమహోత్సవాన్ని వేదపండితులు గరిమెళ్ళ శేషు శర్మ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోట,పిఎస్ ఆర్ కాలనీ, గుమ్చిప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి శ్రీస్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి కానుకలు సమర్పించుకున్నారు. కళ్యాణసమయంలో డా.కందాళ ఆండాళ్ పద్మప్రియ శ్రీరామునిస్తుతిస్తూ కీర్తనలు గానం చేసారు. శనివారం శ్రీస్వామివారి పట్టాభిషేకం, డా.మం డపాక శారదచే భక్తిపాటల కార్యక్రమం జరుగు తుందని నిర్వాహకులుతెలిపారు. ఇదిలావుం డగా..పట్టణంలోని శంకరమఠం అద్వైతసభ-ఉపనిషద్విహార్ ఆధ్వర్యంలో శ్రీరామనవమిసందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు సీతారాం,అర్చకులు పాకలమూర్తిశర్మ ఘనంగా నిర్వహించిన



ఈకార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు నేమాని భద్రాద్రి రామం,కార్యదర్శి ప్రాతారాజేశ్వరరావు ,సభ్యులు,భక్తులు పాల్గొని సీతారామచంద్రులకళ్యాణంతిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక హుకుంపేటలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'చిన్న శ్రీను సోల్జర్స్' ఉపాధ్యక్షుడు తోట వాసు ఆలయ కమిటీకి అన్నదాన కార్యక్రమం నిమిత్తం 5వేల రూపాయల విరాళాన్ని అందజేశారు .తోట వాసు తన అన్నయ్య, ప్రముఖ నాయకులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), వదిన మజ్జి పుష్పాంజలి, వారి కుమార్తె (చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు) సిరమ్మ, మరి యు అల్లుడు (నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు) ప్రదీప్ నాయుడు పేరు మీద స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. వారి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, లోకకల్యాణం జరగాలని కోరుతూ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని ఉడాకాలనీ పాల్ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్ నగర్ కమ్యూనిటి హాలులో శ్రీరామనవమివేడుకలలో భాగంగా శుక్రవారం సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. పురోహితులు పెరువల్లిప్రభాకర్ శర్మ పర్యవేక్షణలో రుత్విక్కులు శాస్త్రోక్తంగా జరిపారు. ఈకార్యక్రమంలో కమిటి ప్రతినిధులు కె.నాయుడు,ఎన్.అప్పలనాయుడు, పప్పువిశ్వనాథం, కరకమహేష్, పి.దేముడు, ఎంఎస ఎన్.మూర్తి, రాజబాబు, టిడిపినాయకుడు నమ్మిచిట్టిబాబు పాల్గొన్నారు. పరిసరప్రాంతాలనుండి భక్తులువిచ్చేసి శ్రీసీతారాములను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

**పార్వతీపురం ,మార్చి 27 (మనసులో మాట) :** ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు ఉండాలని, ప్రజలకు సేవ చేసేందుకు నాకు మరింత శక్తిసామర్థ్యాలు ఇవ్వాలని ఆ శ్రీరాములు వారిని వేడుకున్నానని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం పట్టణం పాతబస్టాండ్లో ఎంతో చరిత్ర కలిగిన శ్రీరాములవారి ఆలయాన్ని ఆయన సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీరాములువారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.





అనంతరం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. పార్వతీపురం నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు నాకు శక్తిసామర్థ్యాలు ఇవ్వాలని, నియోజకవర్గ ప్రజలంతా సస్యశ్యామలంగా ఉండాలని, అందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కల్పించాలని ఆ భగవంతున్ని వేడుకున్నానన్నారు. మరోసారి ప్రజలందరికీ పేరుపేరునా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల ఉత్సవాలు

**జియ్యమ్మవలస , మార్చి 27 (మనసులో మాట) :** జియమ్మవలస మండలంలో శ్రీ రామ నవమి సందర్భంగా వాడవాడలా ఘనంగా పూజలు ..సీతా రాముల కళ్యాణాలు శుక్రవారంజరిగాయి. శ్రీసీతారాముల విగ్రహాలను మేళ తాళాలు, శ్రీరామ్ భజనలు తో పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు .జియ్యమ్మ వలస, చినమేరంగి గవరమ్మపేట, బి జే.పురం. డంగ భద్ర, అల్లువాడ, వెంకటరాజా పురం,పెదబుడ్డిడి వంటి గ్రామల్లో శ్రీ రామ మందిరాలు. శ్రీ సాయి మంది రాల్లో భక్త జనంతో కిక్కిరిసి పోయింది.అందరూ భక్తి శ్రద్దలతో పూజాలు నిర్వహించారు. శ్రీ రాముని పట్టాభిషే కం సీతారామ కళ్యాణం





నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ప్రతీ గ్రామం లో పండగలా జరుపుకున్నారు.డంగభద్ర లొ పురోహితులకు సన్మానం.శ్రీ రామ నవమి సందర్భంగా పురోహితులకు జియ్యమ్మ మండలం డంగభద్ర గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా సత్కరించి సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగి భుజంగ రావు ఆ గ్రామ పెద్దలు. పురోహితులైన యర్ల ధనంజయ శాస్త్రి, విశ్వనాధ శాస్త్రిలను ఘనంగా సన్మానించారు.

## దుప్పుతురు గ్రామ ప్రజలను భయాందోళన గురి చేస్తున్న ఎపిఐఐసి బ్రాండిక్స్ అధికారులు

**అచ్యుతాపురం , మార్చి 27 (మనసులో మాట):** దుప్పితూరు గ్రామంలో ఏపీఐఐసి, బ్రాండిక్స్, వారు గ్రామం మధ్యలో ప్రహరీ చుట్టూ ఉన్న నిర్వాసితులు ,ప్రజలను కాళీ చెయ్యాలి అని రోజు గ్రామ ప్రజలను భయాందోళన గురిచేస్తున్నారు అని ప్రజలు అన్నారు, మిషన్లతో చేస్తున్న పనులు అడగించేందుకు దుప్పుతూరు గ్రామ ప్రజలు బ్రాండిక్స్ లోపల ఉన్న అమ్మవారి గుడి వద్ద గ్రామ ప్రజలు భారీగా వెళ్లి పనులు అడ్డగించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం గ్రామ ప్రజలు మరియు సర్పంచ్, దేశంశెట్టి శంకరరావు ఇతర పార్టీ నాయకులు , పిఏసీఎస్ అధ్యక్షులు దేశంశెట్టి వెంకటరమణ, మాజీ సర్పంచ్ దేశంశెట్టి పైడియ్యానాయుడు,గ్రామ పెద్దలు దేశంశెట్టి పైడియ్య నాయుడు



(తాతీయ్యలు ) దేశంశెట్టి ఈశ్వరరావు, మాజీ పిపిసిఎస్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, శెట్టి కాసుబాబు, ప్రగడ రాజు,దేశంశెట్టి కాసు బాబు,ప్రగడ ఈశ్వరరావు రావి కాసుబాబు,దేశంశెట్టి అప్పల నాయుడు, ప్రగడ కొండలరావు, ప్రగడ ఈశ్వరరావు, మాడెం సూరి అప్పారావు తదితరులు బారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ రామనవమి వేడుకలు

- కనులపండువగా సీతారాముల కళ్యాణం
- భారీగా అన్నసమారాధన కార్యక్రమాలు
- హోరెత్తించిన మహిళల కోలాటాలు
- సందడి వాతావరణంలో గ్రామీణ పల్లెలు

**దేవరాపల్లి , మార్చి 27 (మనసులో మాట) :** మండలంలో అన్ని గ్రామాలలోని ఉన్న రామాలయాలలో శుక్రవారం అత్యంత వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నిచోట్ల సీతారాముల కళ్యాణం కనుల పండువగా జరిగింది. స్వామివారికి ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే వేలాదిగా తరలివచ్చిన భక్తుల మధ్య, వేద పండితుల మంత్రోచ్చారణలతో అభిషేకాలు, అర్చనలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా భారీ అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. పలు గ్రామాలలో డి జె పాటలకు మహిళలు వేసిన కోలాటాలు హోరెత్తించాయి. మండల కేంద్రంలోని దేవరాపల్లి రామాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, భాస్కరరావు సీతా రాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఎం అలమండ గ్రామంలో సర్పంచ్ దాడి జగన్, లతా దంపతులు, మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీ,



శంకర్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పోతల నాయుడు, కృష్ణవేణి దంపతులు స్వామివారి కళ్యాణోత్సవం లో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవ నిర్వహణకు పోతల నాయుడు, కృష్ణవేణి దంపతులు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఏ. కొత్తపల్లి గ్రామంలో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీ, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని అన్ని గ్రామాలలోని రామాలయాలు సందడి వాతావరణంలో కళకళలాడాయి. ఈ సందర్భంగా పలు గ్రామాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## గంజాయి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### ఆదివాసీలు దూరంగా ఉండాలి : రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

**పాడేరు ( టౌన్ ) , మార్చి 27 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు షెడ్యూల్ జిల్లాలో గంజాయి, మరక ద్రవ్యాలు విలయతాండవం చేస్తున్నది. యువకులు, విద్యార్థులు, అమాయక ఆదివాసులు గంజాయి ,నాటు సారా మహమ్మారి బారిన పడుతున్నారని పూర్తి స్థాయిలో నివారించేందుకు ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక, విద్యార్థి, మహిళా, ఆదివాసీ, ప్రజా సంఘాలు ,స్వచ్ఛంధసంస్థలు సమష్టి కృషితో గంజాయి, మరక ద్రవ్యాలు వ్యతిరేకంగా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చారు.పాడేరు జిల్లా కేంద్రంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ధర్మన్నపడాల్, గిరిజన సమాఖ్య



జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు నాగేశ్వరావు, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజులలో గంజాయి నివారిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆచరణలో సాధ్యం కాలేదని ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి నాటుసారా విపరీతంగా పెరిగిపోయిందని యువకులు, విద్యార్థులు, అమాయక ఆదివాసులు గంజాయి, మారకద్రవ్యాల మహమ్మారి బారిన పడుతున్నారని చదువుకున్న ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం తదితర సమస్యలు తాండవించడం వలన గంజాయి నిర్మూలన సాధ్యం కాలేదని రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆదివాసులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదివాసి ప్రాంతంలో 100% ఉద్యోగ నియామక చట్టం చేసి ఆదివాసి ఉద్యోగాలు మొత్తం ఆదివాసులతో భర్తీ చేయాలని ప్రభుత్వం వంద రోజుల్లో గంజాయి నిర్మూలన చేస్తారన్న మాట ఉత్తే మాటలకే పరిమయిందని వీటికి సంబంధించి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గంజాయినిర్మూలకు విస్తృతంగా ప్రచారం సంతల్లో గ్రామాల్లో విద్యాసంస్థల్లో సెమినార్స్ సదస్సులు నిర్వహించి విస్తృతంగ ప్రచారం నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు రాజు నిరుద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భాను సిహెచ్ రావు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చిన్నారావ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు దాసు వాలంటరీ సంఘం నాయకులు సత్యారావు డెల్లాపల్లి హీల్స్ సొసైటీ అధ్యక్షులు బొంజు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 2న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి : సీపీఎం

**అచ్యుతాపురం , మార్చి 27 (మనసులో మాట) :** అచ్చుతాపురం మండలంలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, నిర్వాసితుల కష్టాలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 2న అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వర రావు మాట్లాడుతూ, మండలంలోని పేదలు సాగు చేసుకుంటున్న వెదురువాడ సర్వే నెంబర్ ఇతర ప్రాంతాల పేదల భూములకు తక్షణమే రీ-సర్వే నిర్వహించి, సాగుదారులకు హక్కులు కల్పించాలని , దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఇనాం భూములను జిరాయితీ భూములుగా మార్చి, లబ్ధిదారులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని, ఎస్సీ జెడ్ నిర్వాసితులకు పెండింగ్ సమస్యలు మేజర్ సన్స్ కు ఇంటి స్థలాలు ఇవ్వాలని బార్క్ ప్రాజెక్టు వల్ల నివాసాలు, జీవనోపాధి కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి. వారికి రావలసిన నష్టపరిహారం, పునరావాస ప్యాకేజీలను తక్షణమే పరిష్కరించాలి. కాలుష్య కోరల్లో చిక్కుకున్న దుప్పితురు, చినపూడి గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, గ్రామస్తులకు అన్ని వసతులతో కూడిన పునరావాసం కల్పించాలి. పూడిమడక జెట్టి నిర్మాణం: మత్స్యకారుల చిరకాల స్వప్నమైన పూడిమడక జెట్టి నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలి.రోడ్డు నిర్వాసితులకు న్యాయంరోడ్డు విస్తరణలో ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ



స్థలాలు కేటాయించి, నష్టపరిహారం చెల్లించాలి. వీటితోపాటు మండలంలో పింఛన్లు రేషన్ కార్డులు ఇంటి స్థలాలు ఇంటి నిర్మాణంకు స్కీము లో ఇవ్వాలని ప్రభుత్వాలు మారుతు న్నా అచ్చుతాపురం మండల ప్రజల సమస్యలు మాత్రం కాగితాలకే పరిమితమవుతున్నాయని వారు విమర్శించారు. ఈ ప్రజా వ్యతిరేక ధోరణిని నిరసిస్తూ, హక్కుల సాధన కోసం ఏప్రిల్ 2న జరిగే కలెక్టరేట్ ముట్టడికి బాధితులు, సామాన్య ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఎం కోరు తోంది. ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్యుతాపురం కన్వీనర్ ఆర్ రాము ,కె సోమనాయుడు, మైలపల్లి అప్పారావు, మైలపల్లి దానప్ప తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి

**చీడికాడ , మార్చి 27 (మనసులో మాట) :** మండలంలో శ్రీరామనవమి పండుగను మండల వాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ప్రతి గ్రామంలోనూ గ్రామస్తులు రామాలయానికి వెళ్లి రాములవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో అడివి అగ్రహారం విలువలస వరహాపురం తునివలస బైలపూడి గ్రామాల్లో సీతరాముల కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయాల వద్ద గ్రామస్తుల



సహకారాలతో అన్నా సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## రోలుగుంటలో 7,8,9, తరగతి విద్యార్థులకు ఉచిత ఐఐటి మరియు నీట్ కోచింగ్ ప్రవేశ పరీక్ష



**రోలుగుంట , మార్చి 27 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలంలో చుట్టుపక్కల గ్రామాల్లో చదువుతున్న 7, 8, 9 తరగతి విద్యార్థులకు శుభవార్త. ఢిల్లీలో అత్యున్నత స్థానంలో ఉన్న ఫిజిక్స్ వాలా (5 కోట్ల మంది విద్యార్థులు), సమర్పణ, వేద విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 29న ఆదివారం శ్రీ విజ్ఞాన్ స్కూల్లో ఉచిత ఐఐటి, నీట్ , కోచింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.సమర్పణ ఫౌండర్, ఐపీఎస్ అధికారి కిల్లాడ సత్యనారాయణ, ఓ బి సి జాతీయ అధ్యక్షుడు పోతల ప్రసాద్ నాయుడు (వేద విద్యా డైరెక్టర్) సమక్షంలో పరీక్ష జరుగుతుంది. మధ్యాహ్నం 2 గంటలకు విద్యార్థులు హాజరు కావాలి. పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి న 50 మంది విద్యార్థులకు పూర్తిగా ఉచిత కోచింగ్ అందిస్తారు.మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు సూచించారు. మరిన్ని వివరాలకు చెవ్వాకుల భాస్కరరావు (9640121024) .

## ప్రముఖ న్యాయవాది తమ్మన్న శెట్టికి పలువురు నివాళి



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 27 :** ప్రముఖ న్యాయవాది, ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, సమాజ హితవాది కోలగట్ల తమ్మన్న శెట్టి మృతికి పలువురు సంతాపం తెలిపారు. బుధవారం ఆత్మహత్య చేసుకున్న విషయం పాఠకులకు విధితమే!..మాజీ డిప్యూటీ స్పీకర్, వైసిపి కీలకనేత కోలగట్ల వీరబద్రస్వామికి సోదరుడు అయిన తమ్మన్న శెట్టి అకాలమరణంతో తన సహచర లాయర్లు, అడ్డకేట్లు ప్రగాఢ సంతాపం తెలిపారు. పలు స్వచ్ఛంధ సంస్థలతో సన్నిహిత సాంగత్యం కలిగిన తమ్మన్న శెట్టి స్వతహాగా స్నేహశీలుడు. వైసిపి పార్టీ విజయానికి ఇతోధికంగా శ్రమించారు. తన తమ్ముని గెలుపుబాట కోసం అహర్నిశలు శ్రమించ డమే కాకుండా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహ రించారు. ఆధ్యాత్మిక సేవారంగాల్లో కూడా తరుచూ పాల్గొంటూ అందరి మన్ననలను పొందారు. అతని మృతిపట్ల వైసిపి నేత మజ్జిశ్రీనివాసరావు(చిన్నశ్రీను), బొత్స సత్యనారాయణలతో పాటు వైసిపి నేతలు సంతాపం ప్రకటించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పే రు. వారి మరణాంతరం పోస్ట్‌మార్టం కోసం ఆసు పత్రికి తరలించారు. ఫ్యానుకు తాడుకట్టి ఉరిపోసు కుని మరణించారని ప్రధమ సమాచారం రావడంతో టూటూన్ పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్ళేరు. కోలగట్ల స్వామి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశారు.

## ఎమ్మెల్సీల చేతుల మీదుగా "ఎన్నికల కమిషన్ పనితీరు" ఆవిష్కరణ



**కంచరపాలెం , మార్చి 27 (మనసులో మాట) :** జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి రచించిన ఎన్నికల కమిషన్ పనితీరు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ఉండాలన్న పుస్తకాన్ని వైసిపి శాసన మండల సభ్యులు ఆవిష్కరించారు. శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను పరామర్శించేందుకు విజయనగరం విచ్చేసిన శాసన మండలి అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ రంజిత్ భాష, ఎమ్మెల్సీలు విక్రాంత్ బాబు, టి.రామచంద్ర రెడ్డి,పి.సూర్య నారాయణరాజు చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజి శుక్రవారం మీడియాకు తెలిపారు. స్వాతంత్ర ఎన్నికల కమిషన్ ను ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా మార్చి వేసిందో రచయిత బ్రహ్మారెడ్డి తన పుస్తకములో చక్కగా వివరించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకమని ఆయన సూచించారు.

## గిరిజనులను అవమానించిన ఎమ్మెల్యే బెందళం అశోక్ రాజీనామా చేయాలి

**- ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ. అశోక్**




**జియ్యమ్మవలస , మార్చి 27 (మనసులో మాట) :** ఆదివాసి గిరిజన నాయకులను, గిరిజన ప్రజలను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన ఇచ్చాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బెందళం అశోక్ తక్షణమే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గిరిజనులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ. అశోక్ తీవ్రంగా డిమాండ్ చేశారు. శుక్రవారం కురుపాం నియోజకవర్గ పరిధిలోని టెకరకండి గ్రామం వద్ద మన్యం జిల్లా ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు, సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని వినతి పత్రం ఇవ్వడానికి ఆదివాసి జేఏసీ ప్రతినిధులు జి. అప్పన్న, ఎస్. జగన్నాథ్ తదితరులు ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లిన సందర్భంలో వారిపై ఎమ్మెల్యే అసభ్య పదజాలంతో మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రజల సమస్యలు వినాల్సిన ప్రజాప్రతినిధి ఇలాంటి ప్రవర్తన చూపడం గిరిజన సమాజాన్ని అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే తన పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు కోల్పోయారని పేర్కొన్నారు. వెంటనే రాజీనామా చేసి గిరిజన నాయకులు, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే గిరిజనుల సమస్యలపై చర్చించేందుకు వచ్చిన ప్రతినిధులను అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.డిమాండ్లను పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే రాస్తారోకోలు, ధర్నాలు, ముట్టడిలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన, ప్రజా సంఘం నాయకులు సిదరపు అప్పారావు, లక్ష్మణరావు, సన్యాసిరావు, ఎం. రమణ, సీతారాం,మండంగి శ్రీను,కె. గంగు నాయుడు, ఎన్ వై నాయుడు, ఇందిరా, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం





**నక్కపల్లి , మార్చి 27 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలో వెలిసిన సీతారాముల ఆలయంలో ఉదయం నుంచి విశేష పూజలు అభిషేకాల అనంతరం స్వామి వారి ప్రసాదు వితరణ కావించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై సీతారాముల ఉత్సవ విగ్రహాలను అలంకరించి వేదమంత్రాలతో అత్యంత వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం రామాలయ వద్ద దాతల సహకారంతో భారీ ఎత్తున అన్నదాన సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పేకేటి రాజారావు. సర్పంచి పొడగట్ల వెంకటేశ్వరరావు. ఎంపీటీసీ బచ్చల రాజు. మాజీ పిఎసిఎస్ చైర్మన్ పొడగట్ల పాపారావు. తుమ్మల లక్ష్మణరావు,కోలపాటి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా శ్రీ రామనవమి వేడుకలు





**కోటవురట్ల , మార్చి 27 (మనసులో మాట) :** కోటవురట్ల మండలంలో వాడవాడలా శ్రీరామనవమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్ర దాయ బద్ధంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో గల రామాలయానికి ఆయా గ్రామస్తులు వెళ్లి సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కోటవురట్ల ,కైలాస పట్నం, పాములవాక తంగేడు, జల్లూరు, లింగాపురం, కే వెంకటాపురం తదితర గ్రామాల్లో రామాలయాలను అందంగా అలంకరించారు. ముందుగా సీతారామ చంద్రులను పలు గ్రామాల్లో పల్లకిలో ఊరేగించి తిరువీధి సేవ నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణాన్ని తిలకించిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎం ఎస్ సి డి ఎస్ రాజు,మండల టీడీపీ అధ్యక్షుడు లింగన్నాయుడు, వైస్ ఎంపీపీ సీతారామరాజు, జడ్పిటిసి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా రిజిస్టర్ చెన్నా నర్సింహమూర్తిని సన్మానించిన కొప్పిశెట్టి




**నక్కపల్లి , మార్చి 27 (మనసులో మాట) :** పాడేరు జిల్లా రిజిస్టర్ చెన్నా నర్సింహమూర్తిని పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ శుక్రవారం సన్మానించారు. నక్కపల్లి సబ్ రిజిస్టర్ గా పనిచేస్తూ పాడేరు జిల్లా రిజిస్టర్ గా పదోన్నతి పై వెళ్లిన చెన్నా నర్సింహమూర్తి శుక్రవారం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ కలిశారు. నక్కపల్లి సబ్ రిజిస్టర్ గా వాళ్ళ సేవలు అందిస్తూ పదోన్నతి పై జిల్లా రిజిస్టర్ గా వెళ్లడం ఆనందదాయకం అయిందని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు, పచ్చిపులుసు నాగేశ్వరరావు, మొండి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## మెగా సిండికేట్ ఆధ్వర్యంలో ఘనంగా రాంచరణ్ జన్మదిన వేడుకలు




**పాయకరావుపేట , మార్చి 27 (మనసులో మాట) :** పాయకరావుపేట ఎస్‌విసి దియేటర్ లో శుక్రవారం మెగా పవర్ స్టార్,గ్లోబల్ స్టార్ రాంచరణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మెగా సిండికేట్ సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన రాంచరణ్ జన్మదిన వేడుకల కార్యక్రమంలో బర్త్డే కేక్ కట్ చేసి అనందంలో పాలు పంచుకున్నారు. ప్రస్తుతం పెద్ది చలనచిత్ర షూటింగ్ లో రాంచరణ్ బిజీగా ఉన్నారు. రాంచరణ్ పుట్టినరోజు సందర్భంగా మెగా సిండికేట్ సభ్యులు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గెడ్డం చైతన్య,రాజా రమేష్, ఇంజరపు సూరిబాబు, ఇంజరపు నరసింహమూర్తి,చిరుకూరి పేర్రాజు, పెంకే శ్రీను,సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ చెక్ పోస్ట్ కార్మికుని మృతి

**- పరిహారం కై సిఐటియు డిమాండ్**
**- మైనింగ్ కార్మికులకు భద్రత, కనీస వేతనాలు అమలు పై యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి**




**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 27 (మనసులో మాట) :** మామిడిపాలెం ఏఎంఆర్ మైనింగ్ చెక్ పోస్ట్ లో మొబైల్ స్క్వాడ్ లో విధులు నిర్వహిస్తూ శుక్రవారం ప్రమాదవశాత్తు మృతి చెందిన ముప్పిడి రామిరెడ్డి కి నష్టపరిహారం చెల్లింపు కై సిఐటియు డిమాండ్ చేసింది. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి లో ఉన్న రామిరెడ్డి మృదేహాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి ఆర్.శంకర్రావు, ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్ తదితరులు పరిశీలించారు. అనంతరం మృతుని బంధువులతో మాట్లాడి ఏఎంఆర్ మైనింగ్ చెక్ పోస్ట్ యాజమాన్యం వెంటనే బాధితుల కుటుంబానికి 50 లక్షలు ఇవ్వాలని, గాయపడిన మరో కార్మికుడు జగదీష్ కు మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ మైనింగ్ చెక్‌పోస్ట్ లో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర అభద్రతాభావంలో ఉన్నారని, వీరితో రోజుకు 12 గంటల వరకు పనిచేయించు కోవడం జరుగుతు ఒదన్నారు. పిఎఫ్,ఈఎస్ ఐ కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ప్రాణాలకు తెగించి రేయంబవళ్ళు మైనింగ్ ప్రాంతాలను చెక్ చేయడంతో పాటు నిత్యం ప్రమాదాలు గురవుతున్న ఎటువంటి ఇన్సూరెన్స్ సౌకర్యం లేదన్నారు.వీరందరికీ కనీస వేతనాలు అమలు కావడం లేదని, పనిగంటలు అదనంగా చేయి ంచుకోవడంతో వీరు తీవ్ర అభద్రతాభావంతో ఉన్నా రన్నారు. వెంటనే ప్రభుత్వం,లేబర్ అధికారులు ఈ చెక్ పోస్టులను తనిఖీ చేసి కార్మికులకు భద్రత కల్పిం చాలని, కనీస వేతనాలు, పని గంటలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కనుల పండుగగా సీతారాముల కల్యాణం

**- వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 27 :** విజయనగరం జిల్లాలోని చారిత్రాత్మక పుణ్యక్షేత్రం రామతీర్థం నీలాచల కొండవద్ద వెలసిన సీతారామచంద్ర స్వామివారి సన్నిధిలో శ్రీరామనవమి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. 'ఉత్తర అయోధ్య'గా పేరుగాంచిన ఈ క్షేత్రంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎం.ఎస్. ఎం.ఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కుటుంబ సమేతంగా హాజరై, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుంచే వేలాదిగా తరలివచ్చిన భక్తుల మధ్య, వేద పండితుల మంత్రోచ్చారణలతో అభిషేకాలు, అర్చనలు శాస్త్రోక్తంగా జరిగాయి. అనంతరం నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తులకు కనులపండువగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రీరామనవమి పర్వదినం సమాజానికి ధర్మం, న్యాయం, సత్యం వంటి విలువలను గుర్తు చేస్తుందని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం మరియు కల్యాణ వీక్షణ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, మాట్లాడుతూ – శ్రీరామ కల్యాణాన్ని తిలకించేం దుకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులు సులభంగా దర్శనం చేసుకొనే విధంగా క్యూలైన్లు ఏర్పాటు చేయుడంతోపాటు, జేబు, గొలుసు దొంగతనాలు జరగకుండాను, ట్రాఫిక్ రెగ్యులేట్ చేసే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు డీఎస్పీ, సిఐలను నియమించామన్నారు.

ఈ ఆధ్యాత్మిక వేడుకలో నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగమాధవి దంపతులు, ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులు నాయుడు, పెనుమత్స సూర్యనారాయణ రాజు, సింహాచలం దేవస్థానం ఈవో జల్లేపల్లి వెంకటరావు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## శృంగవరపుకోటలో శ్రీరామనవమి కళ్యాణం ఉత్సవ వేడుకలు



**శృంగవరపుకోట , మార్చి 27 (మనసులో మాట) :** స్థానిక శృంగవరపుకోట గాంధీ బొమ్మ జంక్షన్ సమీపంలో గల పెద్దవీధి రామాలయంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది... ఈ ఆలయానికి ఎన్నో ఏళ్ళ చరిత్ర ఉంది... ఈ ఆలయానికి సుమారు 27 సంవత్సరాల క్రితం మాజీ ఎంపీ టి సుబ్బిరామి రెడ్డి సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలను బహుకరించారు..ప్రస్తుత ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ మెంబర్ గా ఉన్నప్పుడు ఈ ఆలయం నిర్మాణానికి సుమారు 25 లక్షల గ్రాంట్ రిలీజ్ చేశారు.. ఆ డబ్బుతో ఈ రామాలయాన్ని కొత్తగా నిర్మించడం జరిగింది..ఈ ఆలయం లో జరిగే ఆ సీతారాముల కల్యాణానికి స్థానిక భక్తులు భారీగా తరలివచ్చారు.. ఈ కళ్యాణంలో నూతన వధూవరులు ఐదు జంటలు పాల్గొని కళ్యాణం జరిపించు కున్నారు శృంగవరపుకోటలో ప్రఖ్యాత పేరుగాంచిన పూజారి శర్మ పంతులు సీతమ్మ తల్లికి మంగళసూత్రం అలంకరించి నూతన వధూవరులచే బాసికాలు కట్టించి ఈ కళ్యాణాన్ని కనుల పండుగగా జరిపించారు.. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపించడం వలన భక్తులు సీతారాముల దర్శనం చేసుకొని కళ్యాణాన్ని వీక్షించి భోజనాలు చేశారు.ఈ సీతారాముల కల్యాణ మహోత్సవానికి శృంగవరపుకోట మాజీ సర్పంచ్ అంబటి లక్ష్మి, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ నానిగిరి రమణజి, ఎంపీటీసీ మోపాడగౌరీ, వార్డు మెంబర్ చెప్పాడ శేషగిరిరావు, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అబ్బురపరిచిన కోలాటం పోటీలు



**కె కోటపాడు , మార్చి 27 (మనసులో మాట) :** సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కోలాటం పోటీలు నిర్వహించడం సంప్రదాయబద్ధంగా వస్తున్నదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్ అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా పైడం పేట గ్రామంలో సీతారాముల కళ్యాణం ఉత్సవం రొంగలి మహేష్ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం అతి వైభవంగా జరిగింది. దీనిని పురస్కరించుకొని భారీ ఎత్తున కోలాటం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 12 గ్రూపులు పాల్గొన్నాయి. ఏ పోటీల్లో పాల్గొన్న ప్రతి గ్రూప్ కి నగదు పురస్కారాన్ని అందించారు. రాత్రి 8 గంటల నుండి పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభతో పైడం పేట కళకళలాడింది.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## తోటలూరులో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు..అన్నసమారాధన కార్యక్రమం



**కొయ్యూరు , మార్చి 27 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం తోటలూరు గ్రామంలో శ్రీరామ నవమి పండుగను గ్రామస్థులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని శ్రీరాముడిని దర్శించుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. హారతులు, భజనలు నిర్వహించి శ్రీరాముని కీర్తనలు ఆలపించారు. అదేవిధంగా భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేసి, వచ్చిన వారికి ప్రసాదంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ



**దేవరాపల్లి , మార్చి 27 (మనసులో మాట) :** మండలంలోని కాశీపురం గ్రామంలో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్య నిపుణుడు న్యూరో ఫిజీషియన్ బొడ్డు దేముడు బాబు ఆర్థిక సహాయంతో 48 మంది మహిళా కోలాట సభ్యురాళ్ల కు చీరల పంపిణీ చేశారు. సీతారాముల కళ్యాణం అనంతరం వీరికి ఈ చీరలు కాశీపురం సర్పంచి ఆదిరెడ్డి వరలక్ష్మి, బండారు దేముడు నాయుడు, బొడ్డు గోవింద, లక్ష్మి దంపతులు ఈ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి గ్రామశాఖ అధ్యక్షుడిని పరామర్శించిన చిక్కాల రామారావు



**పాయకరావుపేట , మార్చి 27 (మనసులో మాట) :** ఇటీవల సర్జరీ చేయించుకొని ఇంటివద్ద చికిత్స పొందుతున్న పాయకరావుపేట మండలం మాసాహెబ్ పేట వైసీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొంతం దొరబాబును వైసిపి రాష్ట్ర కార్యదర్శి,పెందుర్తి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు గెడ్డమూరి శ్రీనివాస రావు,ఉప సర్పంచ్ గంటా సూర్య నారాయణ,గంటా నాగేశ్వరరావు, చెక్కల నాగ చక్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**డుంబ్రిగుడ , మార్చి 27 (మనసులో మాట) :** మండలంలో శ్రీరామ నవమి వేడుకలను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ప్రత్యేక పూజలను నిర్వహించారు. కించుమండు సంతబయలులోని మూడు రోజులపాటు జరిగే శ్రీరామ నవమి వేడుకల మహోత్సవాలను పురస్కరిం చుకుని షిరిడి సాయి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మోహన్రావు, లచ్చన్న, మోహన రావు, బుల్లిబాబు ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు అనం తరం మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన కార్య క్రమాన్ని నిర్వహించారు. అరమలో కనుల పండుగగా శ్రీరామ నవమి వేడుకలను గిరిజనులు చేపట్టారు.

## వెన్నెలపాలెంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**పరవాడ , మార్చి 27 (మనసులో మాట) :** పరవాడ మండలం వెన్నెల పాలెం గ్రామంలో స్థానిక రామాలయం వద్ద శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురోహితుని వేదమంత్రోచ్ఛరణలతో వేడుకగా జరిపించారు. శ్రీరామనవమి వేడుకలలో విశిష్ట అతిథులుగా తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాధవీ లత దంపతులు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి, యువనేత బండారు అప్పలనాయుడు డా. నందిని వేదశ్రీ దంపతులు,వినయ్ కుమార్ స్రవంతి దంపతులు సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని వారి చేతుల మీదగా కళ్యాణ మహోత్సవం జరిపించి సీతారాముల దివ్య ఆశీస్సులను పొందారు. అధిక సంఖ్యలో ప్రజలు భక్తులు సీతారాముల కళ్యాణమహోత్సవాన్ని కనులారా వీక్షించి సీతారాములవారిని దర్శించుకున్నారు.

# జలగలగడ్డ గ్రామస్తులుకు అల్లూరి జిల్లా కలెక్టర్ హామీ

**చింతపల్లి , మార్చి 27 (మనసులో మాట) :** కొర్రు బయలు గ్రామం నుండి జలగల గెడ్డ గ్రామానికి రహదారి నిర్మాణ విషయంలో కొర్రు బయలు గ్రామానికి చెందిన భూములు కోల్పోతున్న తమకు అన్ని విధాల న్యాయం చేస్తామని అల్లూరి జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని కొర్రు బయలు భూ బాధిత మహిళలు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ జలగల గెడ్డ గ్రామనికి రహదారి సౌకర్యం కల్పించాలని దీక్షలు చేస్తున్న జలగల గెడ్డ గ్రామస్తులు, పట్టా భూమిలో వృక్ష సంపద కోల్పోతున్నామని, వాటికి నష్టపరిహారం చెల్లించాలని పట్టుబడుతున్న కొర్రు బయలు గ్రామానికి చెందిన తమతో అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ వద్ద సమావేశం నిర్వహించారన్నారు. ఈ క్రమంలో జలగల గెడ్డ గ్రామానికి రహదారి నిర్మాణ విషయంలో ఆ గ్రామస్తుల కు తామేమి వ్యతిరేకం కాదని, తమ భూములు, పట్టా భూములలో ఉన్న జీవనాధారమైన వృక్ష సంపద కోల్పోతున్నామని, తమకు నష్టపరిహారం చెల్లించాలన్నదే తమ న్యాయమైన డిమాండ్ తప్ప, రహదారి నిర్మాణానికి గాని, అభివృద్ధి పనులకు తామేమి అడ్డంకులం కలెక్టర్ కు విన్నవించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో స్పందించిన కలెక్టర్ భూములు కోల్పోతున్న తమకు ప్రత్యామ్నా యంగా భూములు ఏర్పాటు చేస్తామని, కాఫీ, మిరియా లు సాగు నష్ట పరిహారం చెల్లిస్తామని, కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పిస్తామని, అన్ని విధాలుగా న్యాయం చేస్తామని కలెక్టర్



హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రహదారి నిర్మాణ విషయంలో స్థానిక రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించకుండానే తప్పుడు ఎండార్స్మెంట్ ఇచ్చారని బాధితులు ఆరోపించారు. దీనిపై సమగ్రమైన విచారణ చేపట్టి నిర్ధారణ జరిగితే వారిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని జెసి ని కలెక్టర్ ఆదేశించారన్నారు. తమకు (భూ భాదితులకు) భూములు సర్వే చేపట్టి ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలు జారీ చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అటవీ, రెవెన్యూ శాఖల అధికారులను ఆదేశించా రన్నారు. కొర్రు బయలు ఘటనలో కేసులో ఉన్న నాన్ ట్రైబల్ కు కొంత వెసులు బాటు కల్పించాలని పోలీసులను ఆదేశించా రన్నారు. రెండు గ్రామాల మధ్య నెలకొన్న సమస్య పరిష్కారానికి కృషి చేసిన కలెక్టర్, జెసి, ఆర్డీవోలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి తిరుమణి శ్రీపూజా, ఆర్డివో లోకేశ్వర రావు, పలువురు అధికారులు ఉన్నట్లు గురువారం వారు తెలిపారు

## నియోజకవర్గంలోని సీతారామ దేవాలయాలను దర్శించిన అనకాపల్లి జనసేన ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ

**అనకాపల్లి టౌన్ , మార్చి 27 (మనసులో మాట) :** జగతికి ఆదర్శం సీతారాముల దాంపత్యం.. రాముని గుడి లేని ఊరు లేదు. రాముని గుడి లేని ఊరు ఊరే కాదు అని పెద్దలేనివారు. దానికి ప్రధాన కారణం మాన వాళి మనుగడకు రామాయణ ఇతిహాసమే మార్గ దర్శం. అందుకనే కళ్యాణ దంపతులు సీతారాముల కళ్యాణాన్ని శ్రీరామనవమిని పురస్కరించుకొని ప్రతి వీధిలోను ప్రతి ఊరిలోనూ అత్యంత వైభవంగా జరుపుకుంటాం అందులో భాగంగా నేడు శ్రీరామనవమి సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి భీమరిశెట్టి రామ్ కి వివిధ ప్రాంతాల్లో కశింకోట కనకమహాలక్ష్మి వీధి, కస్పా వీధి, ,





అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద, అనకాపల్లి వేల్పుల వీధి లో, అనకాపల్లి చిన్న బజారు మెయిన్ రోడ్ లో, రింగ్ రోడ్ లో గల నెయ్యిల వీధిలో జరుగుతున్న శ్రీశ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాల కు కమిటీ ఆహ్వానాల మేరకు వెళ్లి సీతారాములను దర్శించుకున్నారు. ప్రతి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుం భంతో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు ఎన్వేద థెరప్యూటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భారీ విరాళం

### వెల్లడించిన ఏయూ మాజీ రిజిస్టర్ ఉమామహేశ్వరరావు

**కంచరపాలెం , మార్చి 27 (మనసులో మాట) :** నగరంలోని లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు ఎన్వేద థెరప్యూటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భారీ విరాళం అందజేసినట్టు ఏయూ మాజీ విసి, లయన్స్ జిల్లా గవర్నర్ (2000-2001), లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు వెల్లడించారు. రోగులకు ప్రయోజనం చేకూర్చేందుకు, హాస్పిటల్ క్లినికల్ లాబ్ ను అభివృద్ధి చేయడానికి ఆటోమేటెడ్ బయోకెమిస్ట్రీ ఎనలైజర్, యూరిన్ ఎనలైజర్ కొనుగోలు కొరకు ఎన్వేద థెరప్యూటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భారత సంస్థ డైరక్టర్ లయన్ సిఎన్ఎస్పి కృష్ణారావు, లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ ఉమామహేశ్వరరావు ద్వారా రూ.4,59, 000లను కంపెనీ సామాజిక బాధ్యతగా విరాళంగా అందించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉమామహేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ఎన్వేద థెరప్యూటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనేది కొత్త అణువులు, ఔషధాలపై పరిశోధనలో నిమగ్నమైన ఒక సంస్థ అన్నారు. ఈ సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ, డాక్టర్ విశ్వ తేజ కొల్లూరు విశాఖ



వాస్తవ్యులు అని తెలిపారు. ఒక గొప్ప కార్యానికి ఎన్వేద థెరప్యూటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తరపున విరాళం అందించిన సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ విశ్వ తేజ కొల్లూరుకి, విశ్వ తేజ తండ్రి లయన్ సిఎన్ఎస్పి కృష్ణారావుకి హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారంతో మరిన్ని సదుపాయాలు హాస్పిటల్ కి కల్పించి రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయటానికి ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన వెల్లడించారు.

## భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణం

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 27 :** స్థానిక మఠం వీధిలో గల శ్రీవేణుగోపాల స్వామి ఉత్తరాది మఠంలో మంత్రిప్రగడ సుబ్రహ్మణ్యం నిర్వహణలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. గన్నవరపు శేషశర్మ ప్రధాన అర్చకత్వంలో హృషీకేశాచార్య అర్చకత్వం లో కల్యాణం జరిపించగా... రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ కె.ఎ. పద్మ ప్రియ బృందం కల్యాణానికి సంబంధించిన కీర్తనలు పాడగా భానుహర్ష వయొలిన్ పై, మహేశ్వర రావు, శ్రీధామ మృదంగంపై సహకరించారు. మహారాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల డోలు విద్వాంసులు ఎ.శ్రీనివాసులు పర్యవేక్షణలో నాదస్వర బృందం ఊరేగింపుతో కల్యాణం సశాస్త్రీయంగా జరిగింది. జమ్మి భీమసేనారావు కల్యాణం



లో రాములవారి పక్షాన నిలిచారు. ధవళ సుబ్బారావు, పి వి. ఎల్ సుబ్బారావు, ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు డాక్టర్ మండపాక రవి ఈ కల్యాణం లో ప్రాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.. శనివారం ఉదయం పట్టాభిషేక మహోత్సవం ఉంటుందని పద్మావతి శారద బృందం గాత్రకచేరి ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు..

## జీవీఎంసీ కమిషనర్ స్పందించి ఫుడ్ కోర్ట్ తెరిపించాలి..పండగ పూట కూడా పస్తులే :చిరు వ్యాపారులు

**కంచరపాలెం , మార్చి 27 (మనసులో మాట) :** తమకు జీవనోపాధి కల్పించిన ఫుడ్ కోర్ట్ ను తిరిగి తెరిపించాలని చిరు వ్యాపారులు జీవీఎంసీ కమిషనర్ ను కోరుతున్నారు. సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారుల రిలే నిరాహార దీక్ష శుక్రవారం కి మూడో రోజుకు చేరుకుంది. పండగ పూట కూడా తమకు పస్తులే అంటూ దీక్ష శిబిరంలో చిరు వ్యాపారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ సెప్టెంబరు 19, 2025న ఫుడ్ కోర్ట్ ను జీవీఎంసీ అధికారులు తొలగిం చారని తెలిపారు. దీంతో అనేకమంది స్ట్రీట్ వెండర్స్ కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. నేటితో



సుమారు ఆరు నెలలు కావడంతో తామంతా ఉపాధి లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇప్పటికే ముగ్గురు చిరు వ్యాపారులు చనిపోయారన్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి తొలగించిన షాపులను తిరిగి యధా స్థానంలో కొనసాగించి ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసి తమకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నిరాహార దీక్షలో అసోసియేషన్ కార్యదర్శి ఎం.లలిత కుమారి, సభ్యులు దుంగ శ్రీను, బొగ్గు శ్యామ్ ,లక్ష్మీ, అధిక సంఖ్యలో చిరు వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## 29న జరిగే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి సభలో జయప్రదం చేయండి

**కంచరపాలెం , మార్చి 27 (మనసులో మాట) :** ఈ నెల 29న జరిగే స్వాతంత్ర్యోద్యమ విప్లవ వీరులు భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి సభ ను జయప్రదం చేయాల్సిందిగా నాస్తిక సమాజం జిల్లా నాయకులు ఎంఎన్ బుద్ధ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అల్లిపురంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు అల్లిపురం, సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ మార్క్సిస్ట్ రచయిత డాక్టర్ సిఎన్ క్షేత్రపాల్ రెడ్డి భగత్ సింగ్ వర్ధంతి సభ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ దృష్టి లో స్వాతంత్రం అనేది కేవలం విదేశీ పాలకుల నిష్క్రమణ కాదని, అన్ని రకాల దోపిడీ పీడనల కు ముగింపు పలికి దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించడమని తెలిపారు. అలాగే దేశీయ దోపిడీ వర్గాలఆధిపత్యం కూడా అంతమ వ్వాలని భగత్ సింగ్ స్పష్టంగా చెప్పారని తెలిపారు. కే ఎన్ పి ఎస్ నాయకులు మిస్కా కృష్ణయ్య మాట్లాడుతూ భగత్ సింగ్ తన జీవితకాలంలో కొనసాగించిన పోరాటాలను రచనల ద్వారా



అందించారని,వాటిలో నేను ఎందుకునాస్తికుడను అనే రచన 1926వ సంవత్సరంలో రాశారని గుర్తు చేశారు. ఆ రచన చేసి ఈ ఏడాదికి వంద ఏళ్ళు పూర్తి అయిందన్నారు.ప్రముఖ భౌతిక వాది రాంప్రభు మాట్లాడుతూ ఈ సభలో ఉదయం కార్యక్రమా నికి భౌతిక వాది రాంప్రభు స్వాగతం పలుకుతారని, ఎంఎన్ బుద్ధ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. "స్వాతంత్రోద్యమంలో భగత్సింగ్ కృషి -నేటి ఆవశ్యకత"అనే అంశంపై తెలంగాణవిద్యావంతుల వేదిక నాయ కులు అంబటి నాగయ్య మాట్లాడుతారని, "భగత్ సింగ్ దృక్ప థంలో సామ్రాజ్య వాదం- యుద్ధాలు" అనే అంశంపై విశ్రాంత ఆచార్యులు డాక్టర్ కే విజయకుమార్ ఉపన్యసిస్తారని తెలిపారు.మధ్యాహ్నం కార్యక్రమానికి ఆం.ప్ర.ప్రజానాట్యమండలి నాయకులు ఎన్. అప్పారావు స్వాగతం పలుకుతారని, కే ఎన్ పి ఎస్ నాయకులు మిస్కా కృష్ణయ్య అధ్యక్షత వహిస్తారన్నారు. ప్రగతిశీల వాదులందరూ సభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో దళిత సంఘం నాయకులు కొత్తపల్లి వెంకటరమణ, నాస్తిక సమాజం సభ్యులు బి.సుధాకర్, కె.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రధాని గా ఉండడం ప్రజల అదృష్టం : కోసూరి శ్రీను

**నక్కపల్లి , మార్చి 27 (మనసులో మాట) :** పెట్రోల్ డీజిల్ ధరల తగ్గింపు పై ప్రధాని నిర్ణయం చాలా హర్షించదగ్గ విషయం అని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరి శ్రీనివాసరావు అన్నారు. మండల బిజెపి కార్యాలయం లో శుక్రవారం స్థానిక విలేకరులతో శ్రీనివాస రావు మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్ పై ప్రధాని నరేంద్ర మోడీ సుంకాలను తగ్గించడం భారతదేశం గర్వించదగ్గ విషయమని, ఇటువంటి విపత్కర యుద్ధ సమయంలో చాలా దేశాలు ఆయిల్ పై రేట్లు పెంచి కొన్ని దేశాలలో సప్లై కూడా చేయలేని స్థితిలో ఉన్నాయి కానీ ఆ నేపథ్యంలో ఇటువంటి నిర్ణయం తీసు కోవడం ప్రపంచం మెచ్చుకునే నాయకుడు ప్రధాని అని అన్నారు. మధ్యతరగతి సాధారణ వ్యక్తులపై భారంపడకూడదని ఆలోచనతో



సుంకాలను తగ్గించారు అని చెప్పారు.

ప్రభుత్వంపై ఎంత భారం పడినా భారతదేశంలోని మధ్యతరగతి ప్రజలపై భారం పడకూడదు దేశంలోని ప్రజలు ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో రేట్లు తగ్గించడం పట్ల బిజెపి పార్టీ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. పరిపాలించే నాయకుడు మోదీ అయితే దేశం భారతదేశంలో ఉంటుందని మరొక్కసారి ఈ విషయంలో రుజువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి నానాజీ, బీజేపీ సీనియర్ నాయకులు కొలనాటి అప్పారావు, నున్న జ్యోతిబసు, బంగారి శివ తదితరులు పాల్గొన్నారు.

# పోలిపల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు

### - కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**నెల్లిమర్ల , మార్చి 27 (మనసులో మాట) :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలోని శ్రీ రామాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు బంగార్రాజుకు స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి స్వామివారి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో నిర్వహించే అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా





ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరాముని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ,గ్రామ పార్టీ అధ్యక్షులు పతివాడ పెద్ద శంకర్, గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అశోక్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : భారత్ ఆదివాసీ పార్టీ



**చింతవల్లి , మార్చి 27 (మనసులో మాట) :** ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందలం అశోక్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొట్టడం రాజబాబు డిమాండ్ చేసారు.బెంతి ఒరియా కులాన్ని గిరిజన జాబితాలో కలుపొద్దని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందలం అశోక్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన ఆదివాసీ నాయకులు హుందాగా, మర్యాదగా మాట్లాడుతున్నా సమయంలో ఒక ఆదివాసీ యువకుడిపై వ్రాయలేని భాషను ఉపయోగిస్తూ,ఆఫ్ నాలెడ్జ్ పీపుల్, బాస్టర్డ్ అంటూ ఎమ్మెల్యే అశోక్ తిట్టడం బాధాకరం.అదే భాషను లేదా అంతేకంటే ఎక్కువ కూడా ఆదివాసీలు ఉపయోగించగలరు,కానీ ఆదివాసీలు సభ్యతతో మెలిగారు.అదే భాషను ఆదివాసీలు ఉపయోగించి ఉంటే ఆ ఎమ్మెల్యే మొఖం ఎక్కడ పెట్టుకొనేవాడని,ఆదివాసీలపై దళితులపై సామాన్యంగా కన్నెర్రజేసిన,కోపంతో చూసిన,తిట్టిన, కొట్టిన,పరుష పదజాలం ఉపయోగించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టవచ్చు.ఈ ఎమ్మెల్యేపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ సుమోటాగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుపెట్టి కఠినంగా శిక్షించాలని, క్రమశిక్షణకు మారుపేరు అని చెప్పుకొనే చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే అశోక్ ను తెలుగుదేశంపార్టీ నుండి సస్పెండ్ చేయా లని, పార్టీలకుఅతీతంగా ఆదివాసీ రాజకీయ నాయకు లు, ఆదివాసీ సంఘాలు స్పందించాలని ఆయన కోరారు.

## అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం



**రాంబిల్లి , మార్చి 27 (మనసులో మాట) :** మండలం లోని శ్రీరామనవమి ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. రాంబిల్లి, గోకివాడ, కట్టుబోలు దిమిలి, తెరువుపల్లి లాలంకోడూరు, హరిపురం గ్రామాల్లో సీతారామ కళ్యాణం ఉదయం 10:30 గంటల నుండి ప్రారంభమయ్యాయి. భక్తులు కళ్యాణంలో అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. రాంబిల్లి ఎంపీపీ గొట్టిముక్కల శిరీష సిన్ని బాబు ఆధ్వర్యంలో భద్రాచలం సీతారాములతలంబరాలను గ్రామాల్లో కళ్యాణానికి అందజేశారు. గోకివాడ గ్రామంలో సర్పంచ్ నీరు కొండ శారద వెంకట సూర్యనారాయణ కళ్యాణంలో పాల్గొన్నారు గ్రామ పెద్దలు భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బి.కింతాడ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తుకు అంతరాయం నేడు



**దేవరాపల్లి , మార్చి 27 (మనసులో మాట) :** మండలంలోని బోయిలకింతాడ సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మెయింటెనెన్స్ పనుల్లో భాగంగా చెట్ల తొలగింపు చేపడుతున్నందున శనివారం నాలుగు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఏఈ కర్రి శంకరరావు శుక్రవారం తెలిపారు. ములకలాపల్లి, వేచలం, కొత్తపెంట, ఎన్.జి.నగరం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వ్యవసాయ మోటార్ల వినియో గానికి కరెంట్ ఉండదని పేర్కొన్నారు. వినియో గదారులు సహకరించాలని కోరారు.

## 31న సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**డుంబ్రిగుడ , మార్చి 27 (మనసులో మాట) :** మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఈనెల 31న సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించనున్నామని ఏపీవో సంగంనాయుడు తెలిపారు.మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో జరుగుతున్న 26వ విడత సామాజిక తనిఖీని నిర్వహిస్తున్నా మన్నారు. 2024 నుంచి 31 03 2025వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై ప్రజా వేదికను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధి శ్రామికులు హాజరు కావాలని ఆయన కోరారు.

# చింతచెట్టు నుంచి జారిపడిన గిరిజనుడు మృతి



**చింతపల్లి , మార్చి 27 (మనసులో మాట) :** సీతారామరాజు జిల్లా చింతపల్లి.రోజువారీ కూలి పనులతో కుటుంబాన్ని పోషిస్తున్న గిరిజనుడు ఒక్క క్షణం లోనే ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబం అంధకారంలోకి జారిపోయింది. మండలంలోని వాముగడ్డ గ్రామంలో జరిగిన ఈ విషాద ఘటన స్థానికులను కలచివేసింది. చౌడుపల్లి పంచాయతీ పరిధిలోని బయలుకించంగి (ఆనందం వీధి) గ్రామానికి చెందిన వంతల మహాదేవ్ (41) జీవనోపాధి కోసం చింతపండు సేకరించేందుకు వాముగడ్డలో ఒక చెట్టు కొనుగోలు చేసి ఎక్కాడు. అయితే ప్రమాదవశాత్తు కాలుజారి ఎత్తు నుండి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటనను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ గాయాలు తీవ్రంగా ఉండటంతో మహాదేవ్ ప్రాణాలు నిలవలేదు. వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలోనే ఆయన తుది శ్వాస విడిచారు. మహాదేవ్ మరణంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక, సామాజిక సంక్షోభంలో పడింది. భార్యతో పాటు నలుగురు చిన్న పిల్లలు ఉన్న ఈ కుటుంబానికి ఆయన ఒక్కరే ఆధారం. రోజూ కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్న మహాదేవ్ లేకుండా ఇప్పుడు వారి బ్రతుకుతెరువు ప్రశ్నార్థకంగా మారింది. గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుడి ఇంటి వద్ద విలపిస్తున్న భార్య, పిల్లలను చూసి గ్రామస్థులు కూడా కన్నీరు ఆపుకోలేకపోతున్నారు. ఆనందం వీధి అంతా శోకసంద్రంగా మారింది. గ్రామస్థులు, బంధువులు ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని, పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.



## సాలాపువానిపాలెం లో ఘనంగా సీతారాముల కళ్యాణం



**పరవాడ , మార్చి 27 (మనసులో మాట) :** పరవాడ మండలం సాలాపువానిపాలెంలో శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం సీతారాముల ఆలయంలో భక్తుల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ రామ నవమి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, సంప్రదాయబద్ధంగా మాదంశెట్టి గణేష్ శ్రీమతి శ్రావణి దంపతులు, మరియు శీరంశెట్టి బాలు శ్రీమతి రేణుక దంపతులచే శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం పూలతో అలంకరణ చేసి, భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 84వ కార్పొరేటర్ మాదంశెట్టి నీలబాబు. సాలాపు మోహన్ రావు ( అధ్యక్షులు శ్రీ సీతారాముల సేవా సంఘం) గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## గరికపాటి నరసింహారావుపై కేసు నమోదు చేసి జైలుకు పంపాలి..నిరసనలో భీమ్ సేన్ నేత రవి సిద్ధార్థ



**కంచరపాలెం , మార్చి 27 (మనసులో మాట) :** పాఠశాల పిల్లల భోజనంపై అనుచితంగా మాట్లాడిన ప్రవచనకర్త గరికపాటి నరసింహారావుపై కేసు నమోదు చేసి జైలుకు పంపాలని భీమ్ సేన్ నాయకులు రవి సిద్ధార్థ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం డాబా గార్డెన్స్, ఎల్ఐసి బిల్డింగ్ సమీపంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గరికిపాటి వ్యాఖ్యలపై నిరసనగా భీమ్సేన ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో భీమ్ సేన రవి సిద్ధార్థ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం గరికపాటి వద్దనడం దేశద్రోహమే కింద వస్తుందన్నారు. గరికపాటి నరసింహారావు చేసే రాజ్యాంగ వ్యతిరేక ప్రవచనాలను తక్షణమే రద్దు చేయాలన్నారు. అలాగే గరికపాటిని దేశ బహిష్కరణ చేసి, ఆయనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసనలో భీమ్సేన్ సభ్యులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మాలింగవలస లో వడగండ్ల వాన



**అనంతగిరి , మార్చి 27 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న మాలింగ వలస లో భారీ వర్షంతో పాటు వడగల్లు పోతా బీభత్సం సృష్టించింది మధ్యాహ్నము సమయంలో ఒక్కసారిగా వాతావరణం మార్పు చెంది గాలివేగంతో భారీ వర్షం వడగల్లు పడడంతో కొద్ది నిమిషాల్లోనే ప్రాంతమంతా వడగల్లు కారణంగా నేలంతా తెల్లగా మారిపోయింది వడగల్లు పడడంతో ఆయా గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు వడగల్లు పరిమాణం పెద్దగా ఉండడంతో బయటకు మేతకు వెళ్లిన పశువులు మేకలకు ప్రాణహాని జరుగుతుందేమో అని పలువురు రైతులు ఆందోళన చెందమన్నారు దీంతో పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయాయి అకాల వర్షంతో పాటు వడగల్లు కురవడంతో అరటి మామిడి జీడి మామిడి చింత పంట పొలాలు తీవ్రంగా నష్టపోయామని పలువురు ఆవేదన చెందుతున్నారు వడగల్లు వాన కురిసే సమయంలో బయట పనులకు వెళ్లినటువంటి వ్యక్తులు అప్రమత్తంగా సురక్షిత ప్రాంతానికి చేరుకోవడంతో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని గ్రామస్తులు తెలిపారు

## పులి సంచరిస్తుంది..ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**రంపచోడవరం , మార్చి 27 (మనసులో మాట) :** మన్యం ప్రాంతంలో పులి సంచరిస్తుంది.. పొలాల్లో, అటవీ ప్రాంత సమీపంలో ఉన్న పశువులను వేటాడి చంపుతుంది. సమీప గ్రామాలలో ప్రజలు పొలాల్లోకి వెళుతున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో పెద్దపులి సంచరిస్తుంది..శుక్రవారం దేవిపట్నం మండలంలో కొత్త వీధి గ్రామ సమీపంలో మూడు గేదె దూడలపై ఒక ఆవుపై పులి దాడి చేసి చంపడంతో ప్రజలు భయాందోళన చెందారు.పులి సంచారంతో అధికారులు రంగంలోకి దిగారు..అటవీశాఖ అధికారులు పులి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్న, రాత్రి సమయంలో పులి సంచారం పై ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## వాడవాడలా రాములవారి కళ్యాణ వేడుకలు



**అచ్యుతాపురం,మార్చి 27 (మనసులో మాట) :** మోసయ్యపేట రామాలయంలో కళ్యాణంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు శ్రీ సీతారాముల వారి కళ్యాణం కొమ్మోజి ఈశ్వరరావు సతీసమేతంగా కళ్యాణం వేద పండితుల పలువురు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా జరిగింది అనంతరం అన్న సమారాధన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ పుర్రె శ్రీనివాస్ యాదవ్, పుర్రె రాజు యాదవ్, రవి యాదవ్, కొవెూజీ రమణ పలువురు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు. అలాగే నరేంద్రపురంలో రావి శోభన్ బాబు దంపతులు సీతారాముల కళ్యాణం లో పాల్గొన్నారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. దీంతో ఎక్కడ చూసినా రాములోరి పెళ్లి వేడుకలు మండలంలో అన్నిచోట్ల ఘనంగా జరిగాయి.



# గుర్తు తెలియని కారు ఢీకొట్టి పరారీ

**- ముగ్గురికి గాయాలు,విరిగిన మహిళ చేయి**



**కొయ్యూరు , మార్చి 27 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రామరాజుపాలెం వంతెన వద్ద టర్నింగ్ పాయింట్‌లో ఘాట్ పై నుంచి వస్తున్న గుర్తుతెలియని కారు, కేడీపేట వైపు వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తున్న రెండు బైక్‌లను ఢీకొట్టి ఆపకుండా పరారైంది.ఈ ప్రమాదంలో చింతపల్లి మండలం తప్పలమామిడి గ్రామం, ఎర్రబొమ్మల పంచాయతీకి చెందిన తాంబెల సురేష్ (23), ముప్వల మంగుడు (28), తంబెలి సాంబా (24) గాయపడ్డారు. అలాగే గూడెం మండలం ఎర్రచెరువులు గ్రామం, లక్కవరపుపేట పంచాయతీకి చెందిన లోచెల మంగకుమారి (33) తీవ్రంగా గాయపడి ఎడమ చేయి విరిగినట్లు సమాచారం.ప్రమాదం అనంతరం కారు డ్రైవర్ ఆపకుండా పారిపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## వైభవంగా చిన్నవీధి లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**- స్వామి వారిని దర్శించుకున్న బిజెపి నేత ముత్యాల వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు**



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 27 (మనసులో మాట) :** అనకాపల్లి చిన్నవీధి లోని శ్రీ సీతారాముల దేవాలయం లో శుక్రవారం శ్రీరామ నవమి సందర్బంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే మెయిన్ రోడ్డు లోని శ్రీ సీతారాముల దేవాలయం, విజయరామరాజు పేట, అనకాపల్లి మండలంలోని కొప్పాక, కెఎన్ఆర్ పేట సీతారాముల దేవాలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ రామనవమి వేడుకలను పురష్కరించుకొని పలు సీతారాముల ఆలయాల ను ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్), బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు తదితరులు సందర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా ఆలయ ప్రతినిధులు, ప్రధాన అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరావు, అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండువుగా శ్రీ సీతారామ కళ్యాణం



**కంచరపాలెం,మార్చి 27 (మనసులో మాట) :** శ్రీరామ నవమి సందర్భంగా నగర పరిధి హైవేలో గల పంజాబ్ హోటల్ జంక్షన్ వద్ద వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో శ్రీసీతారామకళ్యాణోత్సవం శుక్రవారం కన్నుల పండువుగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వరహాగిరి సిరి మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తులు సమక్షం లో,జైశ్రీరామ్ నినాదాలు తో, వేదపండితుల మంత్రోచ్ఛ రణలమధ్య శ్రీసీతారామ కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. సమీపగ్రామాలునుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవం తిలకించి పునీతులైనారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అర్చకులు కామేష్ పంతు లు, వరాహగిరి శ్రీను పంతులు సమక్షంలో జరిగిన ఈ కళ్యాణ మహోత్సవంలో జనసేన పార్టీ నాయకురాలు పసుపులేటి ఉషా కిరణ్, 53 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు నీరుకొండ దివాకర్, అలాగే టిడిపి సీనియర్ నాయకులు పొ లమరిశెట్టి శ్రీనివాసరావు, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్య క్రమం అనంతరం నిర్వహించిన అన్న సమారాధన లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## పోర్టు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు



**కంచరపాలెం , మార్చి 27 (మనసులో మాట) :** నగరంలోని అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో పోర్టు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోర్ట్ కళావాణి స్టేడియం వద్ద శుక్రవారం ఉదయం శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాకర్స్ శ్రీ రామ సంకీర్తన చేసి భక్తులకు పానకాలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. ప్రసాదరావు, కార్యదర్శి జి.పి.ఆర్. విట్టల్, కోశాధికారి ఆర్. కృష్ణారావు మరియు ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, వాకర్స్ పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## రామయ్య కళ్యాణానికి ఎమ్మెల్సీ "బొత్స" పట్టు వస్త్రాలు సమర్పణ



**నెల్లిమర్ల , మార్చి 27 (మనసులో మాట) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి కుటుంబ సభ్యులతో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ,ఝాన్సీలక్ష్మి, యువజన నాయకులు బొత్స సందీప్, బొత్స అనూష రామతీర్థంలో నిర్వహించే సీతారాముల కళ్యాణం కి వచ్చి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కుటుంబానికి ఆలయ అర్చకులు, అధికార్లు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీరామచంద్రుని కృపాకటాక్ష వీక్షణలు రాష్ట్ర ప్రజలపై ప్రసరించాలని, ప్రతి ఇంటా శాంతి, సౌభాగ్యం, సుభిక్షం వెల్లివిరియాలని ఆ స్వామి వారిని కోరుకున్నాన న్నారు. వారితో పాటు హాజరైన మరి కొంతమంది ప్రముఖులు :సురేష్ బాబు, అంబళ్ల శ్రీరాములు నాయుడు, సముద్రపు రామారావు హాజరయ్యారు.



## సన్ గ్రీన్ సంస్థ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం

### పాల్గొన్న విఎంఆర్‌డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం , మార్చి 27 (మనసులో మాట) :** విశాఖపట్నం నగరంలోని పాండురంగ స్వామి వీధిలో సన్ గ్రీన్ సంస్థ డాక్టర్ కె.శృతి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకలో విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ విశిష్ట అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు... అర్చక స్వాముల వేద మంత్రో చ్చారణల మధ్య సీతారాముల కళ్యాణ వేడుక అత్యంత వైభవంగా సాగింది. సన్ గ్రీన్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ కె. శృతి వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ని సాదరంగా ఆహ్వానించి, పూజా కార్యక్రమాల్లో భాగస్వాములను చేశారు. అనంతరం నిర్వాహకులు చైర్మన్ ని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు..ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్, శృతి లు మాట్లాడుతూ.. సమాజ హితం కోసం,లోక కళ్యాణం కోసం నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశేషమైనవని కొని



యాడారు. నగర ప్రజలందరికీ ఆయన శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ రామయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సన్ గ్రీన్ సంస్థ ప్రతినిధులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రహదారి పై గోతులు పూడ్చండి

### - సిపిఎం పార్టీ కొమరాడ మండల కన్వీనర్ కొల్లి సాంబమూర్తి డిమాండ్

**జియ్యమ్మవలస , మార్చి 27 (మనసులో మాట) :** ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ కూనేరు గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఏర్పడ్డ భారీ గోయి పూడ్చక పోవడం వలన అనేక ప్రమాదాలు గురవుతున్నాయని సి.పి.ఎం.ప్రతినిధి కె. సాంబమూర్తి తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన మాట్లాడుతూ ఈ గోయిని పూడ్చమని రోడ్లు భవనాల శాఖ అధికారులకి పిర్యాదు చేశామన్నారు.దీనిపై సంబంధిత అధికారి ఈ నెలాఖరు లోగా పూడ్చుతామని హామీ ఇచ్చినా నేటి వరకూ ఎటువంటి స్పందన లేదన్నారు.అందుకు నిరసనగా 30వ తేదీన కూనేరు వద్ద



అంతరాష్ట్ర రహదారి పై పెద్ద ఎత్తున ఆందోళన రాస్తారోకో చేపడుతామని తెలియజేసారు. ఈ గోయి రోజు రోజు కు పెద్దది అయి నీరు చేరడంతో అటు వాహనదారులు, ప్రయా ణికులు ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు.

## తామరంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**మాకవరపాలెం , మార్చి 27 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలం తామరం గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఉదయం నుంచే గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీ సీతారాముల దర్శనం చేసుకుని, హారతులు సమర్పించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన కళ్యాణోత్సవం అందరినీ భక్తి పరవశంలో ముంచెత్తింది. ఈ కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకుడు కోసూరు శ్రీను ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సమన్వయంతో నిర్వహించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమా





ల్లో ఎల్లప్పుడూ ముందుండే కోసూరు శ్రీను, ఈ ఉత్సవాలను కూడా ఎంతో శ్రద్ధతో, సేవాభావంతో నిర్వహించడం విశేషం. భక్తులకు అన్నదానం నిర్వహించి, వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయాలు కల్పించారు.

గ్రామ ప్రజలు కలిసికట్టుగా పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయడం గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. భక్తి భావంతో నిండిన ఈ శ్రీరామనవమి వేడుకలు తామరం గ్రామంలో సర్వత్రా ప్రశంసలు పొందుతూ, ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. గ్రామంలో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ నిర్వహించిన ఈ వేడుకలు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

## మండలంలో పలు గ్రామాలలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

**అచ్చుతాపురం , మార్చి 27 (మనసులో మాట) :** మండలంలో మేజర పంచాయితీ అయినా హరిపాలెం లో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు హైదరాబాదు వారిచే నాటిక ప్రదర్శించడం జరిగింది. అలాగే మండలం లో దుప్పుతురులో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక ఘనంగా నిర్వహిం చారు అలాగే మండల పరిధిలో గల అచ్యుతాపురం లో గల రామాలయంలో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బొందల శ్యామ్ సతి సమేతంగా శ్రీ సీతారాముల కళ్యాణంతో పాల్గొన్నారు తదుపరి అన్నదానం కూడా చేశారు అలాగే ను, తంతడి, రాజన్న పాలెం, దోసూరు, మడతూరు ,చీమలపల్లి, ఆవ సోమవారం, దుప్పెర్ల, రావిపాలెం, అప్పన్న



పాలెం, రామన్నపాలెం, భోగాపురం, జంగులూరు, మార్టూరు, గురజా పాలెం, దిబ్బపాలెం, మోటూరు పాలెం, పిట్లపాలెం, పూడిమడక పల్లిపేటలో గల రామాలయాల్లో అన్నదానం కళ్యాణం అయిన గ్రామాలు నాయకులు ప్రజలు పాల్గొని నవమి కళ్యాణమును భక్తిశ్రద్ధలతో మహిళలు పురుషులు జరుపుకున్నారు అలాగే పెదపాడు, జగన్నాపేట, కాజీపాలెంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు పీలా తులసీరామ్ ఆధ్వర్యంలో కళ్యాణం ఘనంగా జరిగింది. దీంతో మండలంలో అన్ని పంచాయితీ పరిధిలో నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు శ్రీ సీతారాముల తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు ఆయా గ్రామాల ప్రజలు వచ్చి తీర్చుకున్నారు.

## కన్నుల పండువుగా శ్రీ సీతారామ కళ్యాణం



**ఎస్.రాయవరం, మార్చి 27 (మనసులో మాట):** శ్రీరామనవమి సందర్భంగా ఎస్.రాయవరం మండలంలోనిపలు గ్రామాల్లోని రామాలయాల్లో శ్రీసీతారామకళ్యాణోత్సవం శుక్రవారం కన్నులపండువుగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులు సమక్షంలో,జైశ్రీరామ్ నినాదాలు తో, వేదపండితుల మంత్రోచ్ఛరణలమధ్య శ్రీసీతారామ కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు .తిమ్మాపురం లోని శ్రీరమాసత్య దేవసమేత సీతారామస్వామి వారి ఆలయంలో స్వామివారికళ్యాణం భక్తులు సమక్షంలో భక్తిశ్రద్ధలుతో నిర్వహించారు .సమీప గ్రామాలు నుండి భక్తులుతరలివచ్చారు. గుడివాడగ్రామంలో జరిగిన కళ్యాణోత్సవంలో మాజీశాసన సభ్యుడు కంబాలజోగులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. దార్లపూడి, రామయ్య పట్నం, గోకులపాడు, పెనుగొల్లు, వొమ్మవరం, ఎస్. రాయవరం,సైతారుపేట,పెద్ద ఉప్పలం,సర్వసిద్ధి తదితర గ్రామాల్లో శ్రీసీతారామకళ్యాణం ఘనంగా నిర్వహించారు. పలుగ్రామాలు అన్నసమారాధన నిర్వహించారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం జయప్రదం చేయండి

**అచ్యుతాపురం , మార్చి 27 (మనసులో మాట) :** పీపుల్స్ హెల్త్ సొసైటీ, ప్రజా ఆరోగ్య వేదిక, మోసయ్యపేట యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఈనెల 28 శనివారం ఉదయం 9 గంటల నుండి అచ్యుతాపురం మండలం మోసయ్య పేట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల వద్ద జరుగుతుంది.ఈ శిబిరంలో బిపి,షుగర్, థైరాయిడ్, నేత్ర పరీక్ష ,ఈసీజీ స్త్రీలకు గర్భాయ ముఖద్వార క్యాన్సర్ పరీక్ష వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వబడతాయి కావున మండలంలో ఉన్న మహిళలు వృద్ధులు పిల్లలు కార్మికులు ప్రజలందరూ పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మోసయ్యపేట సర్పంచ్ పంచ దారల పైడిరాజు గౌరీ సేవా సంఘం అధ్యక్షులు ఎల్లపు వెంకటరావు మోసయ్యపేట యూత్ పుర్రె రాజు, దేవర కృష్ణ, దూళి వెంకు నాయుడు, దేవర శివ, కెవిపిఎస్ నాయకులు కడారి అప్పారావు, కాసులమ్మ సిఐటియూ నాయకులు ఆర్ రాము, కె సోము నాయుడు, ఐద్వా నాయకులు ఆర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## నాతవరంలో శ్రీరామనవమి సందర్భంగా జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్





**నాతవరం , మార్చి 27 (మనసులో మాట) :** నాతవరం మండలం నాతవరం గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా గ్రామ పెద్దల సమక్షంలో వారి సహకారంతో, 14 సంవత్సరాలలోపు బాల బాలికల కోసం జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ జిల్లాస్థాయి పోటీలలో: బాలికల విభాగంలో: 1. గోపాలపట్నం – మొదటి స్థానం, 2. నాతవరం గవర్నమెంట్ హైస్కూల్ – ద్వితీయ స్థానం, 3. శాంతినికేతన్ స్కూల్ – తృతీయ స్థానం...బాలుర విభాగంలో: 1. గోపాలపట్నం – మొదటి స్థానం, 2. చోడవరం – ద్వితీయ స్థానం, 3. కేడీపేట – తృతీయ స్థానం...నాతవరం ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు పి ఏ సి ఎస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం , మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్ ,మండల ఐ.టిడిపి కన్వీనర్ శెట్టి గోపి,మండల రైతు అధ్యక్షులు జీవిరెడ్డి రాజుబాబు,ఇటంశెట్టి సీతారాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు పైల సూరిబాబు, మాజీ మండల యూత్ అధ్యక్షులు శెట్టి లోవ,గ్రామ నాయకులు శెట్టి నాయుడు పినిరెడ్డి పండు,గొల్లు లోవరాజు,చింతకాయల శ్రీను తదితరులకు క్రీడాకారుల తరఫున మరియు జిల్లా క్రీడా సంఘం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన ఎస్.ఐ తారకేశ్వరరావు. ఈకార్యక్రమంలో బాల్ బ్యాట్మెంటన్ జాతీయ క్రీడాకారులు, స్టార్ ఆఫ్ ఇండియా ఇండియన్ రైల్వేస్ ప్లేయర్ పి. రమణగ, విశాఖపట్నం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



## ఆరిలోవలో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

**ఆరిలోవ, మార్చి 27 (మనసులో మాట) :** శ్రీరామనవమి సందర్భంగా ఆరిలోవ ఎర్ని దుర్గ నగర్లో ఉన్నటువంటి రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ ఏమ్ ఏమ్ ఎన్ పరశురామరాజు గారు హాజరయ్యారు. ఈ కళ్యాణ మహోత్సవంలో బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ శ్రీ తిప్పనబోయిన కోటేశ్వరరావు దంపతులు పాల్గొని సీతమ్మ తల్లి తరఫున కన్యాదానం చేయడంతో పాటు హోమం నిర్వహించారు.

## అడవిలో ఉన్న రాములోరి కళ్యాణం చూడాల్సిందే

**రంపచోడవరం , మార్చి 27 (మనసులో మాట) :** అసలే దట్టమైన అడవి, ఆ అడవిలో కొండలు, ఆ కొండపై రాములవారి గుడి, ఆలయానికి సాధారణ రోజుల్లో వెళ్లాలంటే ఏమోగానీ, రాములోరి కళ్యాణానికి మాత్రం కచ్చితంగా వెళ్లాలని గిరిజనులంతా ఎంత కష్టమైనా భరించి నడక మార్గంలో ఆలయానికి చేరుకుంటారు. ప్రస్తుతం అటవీ మార్గంలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో పెద్ద ఎత్తున బందోబస్తు అక్కడ కొనసాగుతుంది. ఇలాంటి తరుణంలో ఇప్పటివరకు ఈ 20 వేల మందికి పైగా గిరిజనులు అడవి కొండల్లో ఉన్న రామాలయంకు చేరుకుంటున్నారు.

**ఇంతకీ అడవి ఎక్కడుంది..? ఆ రామాలయ చరిత్ర ఏంటి ఒకసారి క్లుప్తంగా చూద్దాం..**

గోదావరి జిల్లాలకు సంబంధించి పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం శివారు కొండపై సీతారాముల కళ్యాణం ఘనంగా



జరుగుతుంది. నిజానికి దట్టమైన అటవీ ప్రాంతంలో ఈరామదుర్గం రామాలయం మనకి దర్శనమిస్తుంది. సాధారణ రోజుల్లో ఎలా ఉన్నా రాములోరి కళ్యాణం రోజు మాత్రం నియోజకవర్గమే కాదు చుట్టుపక్కల గ్రామ ప్రజల గిరిపుత్రులు సైతం పెద్ద ఎత్తున రామదుర్గం కొండపైకి చేరుకుంటారు, అయితే అటవీ మార్గం గుండా ఎన్నో వాగులు వంకలు దాటుతూ కిలోమీటర్ల పొడవైన నడక మార్గంలో ఆలయానికి చేరుకుంటూ ఉంటారు. పతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించడమే కాకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కళ్యాణం నిర్వహిస్తూ ఉంటారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఒకరోజు ముందుగానే ఈ ఆలయానికి చేరుకుని ఇక్కడ రాత్రంతా నిద్ర చేస్తారు.ఉదయం 10 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరంలోగే కార్యక్రమానికి 20,000. వేల మంది కళ్యాణానికి హాజరయ్యారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు సకల సౌకర్యాలు కల్పించామన్నారు. దేవీపట్నం పోలీస్ శాఖ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్ అంతరాయం రాకుండా తగిన ఏర్పాట్లను చేశారు.







## వాడవాడలా నవమి వేడుకలు



**కె.కోటపాడు , మార్చి 27 (మనసులో మాట) :** గ్రామ గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. మండల కేంద్రం కోటపాడు శ్రీ గణేశా లక్ష్మీ సహిత కోదండ రామాలయంలో మాజీ సర్పంచ్ దోకల లక్ష్మీనరసింహమూర్తి గ్రామ ప్రజల సహాయ సహకారాలతో శ్రీరాముల వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. అలాగే మేజర్ పంచాయితీ చౌడువాడ, కింతాడ, ఏ కోడూరు, పైడం పేట మండలంలో అన్ని గ్రామాలల్లో గల సీతారాముల ఆలయంలో కళ్యాణం అత్యంత వైభవంగా జరిగాయి. మధ్యాహ్నం భార్య అన్న సమారాధన కార్యక్రమాలు జరిగాయి. దేనిని పురస్కరించుకొని మండల కేంద్రం కోటపాడు రామాలయం లో సీతారాముల పల్లకి సేవ కన్నుల పండుగగా మేళ తాళాలతో , కోలాటం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పల్లకి సేవ జరిగింది.



KANCHARLA

మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

శనివారం 19 మార్చి 2026






- ప్రపంచ రంగస్థల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- తెలుగు నాటక రంగ వికాసానికి కూటమి ప్రభుత్వ కార్యాచరణ సిద్ధం చేస్తోందన్న మంత్రి దుర్గేష్
- నాటకం అనేది సమాజానికి అద్దం పట్టే కళ... ఈ కళాకారుల ప్రతిభను గుర్తించి, వారిని ఆర్థికంగా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్న మంత్రి కందుల దుర్గేష్

## తెలుగు నాటక రంగానికి

# గత వైభవం తెస్తాం

**- మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం, (మనసులో మాట) మార్చి 27 :** ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ తెలుగు నాటక రంగ లోకానికి, కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నాటక రంగాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలుగు నాటక రంగానికి పూర్వ వైభవం తీసుకువచ్చేలా కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తోందని, త్వరలోనే ఇందుకు సంబంధించిన విధివిధానాలను ప్రకటిస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన ప్రతిష్టాత్మక 'కందుకూరి వీరేశలింగం పంతులు' పురస్కారాలను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించిందని, ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా ఒక పర్యాయం అర్హులైన కళాకారులకు, రచయితలకు, సాంకేతిక నిపుణులకు అందజేసిందని ఆయన గుర్తుచేశారు. త్వరలోనే మరో దఫా కందుకూరి పురస్కారాలు అందిస్తామని స్పష్టం చేశారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఆ దిశగా కసరత్తు మొదలైందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్వయంగా కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో కళలకు, కళాకారులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. నాటకం అనేది కేవలం వినోదం మాత్రమే కాదని, అది సామాజిక మార్పుకు ఒక శక్తివంతమైన ఉత్ప్రేరకమని అభివర్ణించారు. భూత, భవిష్యత్, వర్తమానాలకు వారధిగా నిలిచే ఏకైక కళారూపం నాటకమని కొనియాడారు. రంగస్థల నటుడిగా ఇటీవల తాను ప్రదర్శించిన బాలచంద్రుడి, వీరపాండ్య కట్టబొమ్మన ఏకాపాత్రాభినయ పాత్రలను మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ, నవరసాలను పండించే నాటక కళ పట్ల తనకున్న మక్కువను చాటుకున్నారు. ప్రతిభ గల కళాకారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు. సాంప్రదాయ నాటక కళకు ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా నేటి తరానికి నచ్చేలా నాటకాలను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉన్న కళాక్షేత్రాలను, ఆడిటోరియంలను అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరించాలని భావిస్తున్నామని, తద్వారా కళాకారులకు మెరుగైన వేదికలు, ప్రేక్షకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాటక పరిషత్తులను ప్రోత్సహించడం ద్వారా మరుగున పడిపోతున్న పౌరాణిక, చారిత్రక, జానపద నాటకాలను, కళారూపాలను పునరుద్ధరించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నాటకం అనేది సమాజానికి అద్దం పట్టే కళ అని పేర్కొంటూ వరల్డ్ థియేటర్ డే సందర్భంగా ఈ కళాకారుల ప్రతిభను గుర్తించి, వారిని ఆర్థికంగా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.



### పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చడమే

## కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- కాకినాడ సిటీ శాసన సభ్యుడు వనమాడి కొండబాబు**

**కాకినాడ (మనసులో మాట) మార్చి 27..** పేద వాడి సొత ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ అడుగులు వేస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. హౌసింగ్ అధికారులతో కలిసి పటవల, గురజానపల్లి, కొమరగిరి హౌసింగ్ లేవట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పేద వాడి సొంత ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ అడుగులు వేస్తుందని, పేదవాడికి మంజూరు చేసిన పటవల, గురజానపల్లి కొమరగిరి, ప్రాంతాల హౌసింగ్ లేవట్ల నందు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి గృహ నిర్మాణానికి హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేయడం జరుగుతుందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్. వి. వి. సత్యనారాయణ, డి ఈ ఈ సత్యనారాయణ రెడ్డి, రమణ, టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## రామ నామం మధురం.. రామ నామం పవిత్రం

**నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు - ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం, (మనసులో మాట) మార్చి 27 :** రామ నామం మధురం.. రామ నామం పవిత్రమైనదని, ఆ తారక మంత్రం మీ జీవితంలో సుఖశాంతులను నింపాలని కోరుకుంటున్నానని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్యే అంజిబాబు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు..ధర్మం కోసం నిలబడిన ఆదర్శ మూర్తి, అన్యాయాన్ని ఎదిరించిన అసమాన వీరుడు శ్రీరాముడు అని, ఆ శ్రీరాముని ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటు న్నానని, రామ అంటే రమ్యమైనవాడు .. లోకాభిరాముడు అని అన్నారు. ఆ సత్యవ్రతుని ఆశీస్సులతో మీ ఇల్లు ఆనంద నిలయం కావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

## శ్రీరాముడు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మానికి ప్రతీక

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన శ్రీరామ నవమి వేడుకలకు హాజరు**




**రాజమహేంద్రవరం, (మనసులో మాట) మార్చి 27 :** శ్రీరామ నవమి సందర్భంగా రాజమహేంద్రవరం నగరంలోని పలు రామాలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న రామాలయాలను సందర్శించి దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు. అలాగే జాంపేట పోలీసు క్వార్టర్స్ రామాలయంలో జరిగిన శ్రీరాముని కళ్యాణాని హాజరయ్యారు. జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ దంపతులు పీటలపై కూర్చోగా వారితో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ, అపర్ణ శ్రీరాముడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీరాముడు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మానికి ప్రతీక అని అన్నారు. శ్రీరాముడు తండ్రి మాట కోసం రాజ్యాన్ని వదిలి అరణ్యవాసం చేసిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడని, ఆయన జీవితం త్యాగం, న్యాయం, ధర్మం, నిజాయితీకి నిదర్శనమని పేర్కొన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రీరాముని ఆదర్శాలను అనుసరించి జీవిస్తే సమాజంలో అనేక సమస్యలు తీరిపోతాయని అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా, సౌభ్రాతృత్వంతో జీవించాలని, సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం పెరగాలని శ్రీరామ నవమి పండుగ మనకు సందేశం ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాలంటే శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణుడు చూపిన కుటుంబ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. నగరంలో ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని, దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు అవసరమైన సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రం, నగరం అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**శ్రీ సీత రామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవశితో పులకించిన శ్రీ రామగిరి**



**పోలవరం జిల్లా, (మనసులో మాట) మార్చి 27..** అభిజిత్ లగ్నం లో సీతమ్మ అమ్మవారిని కళ్యాణం ఆడిన అందాల రాముడు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్వరణ్ రాజ్, ఏ ఎస్పీ హేమంత్. కుటుంబ సమేతం గా శ్రీరాముల వారి కళ్యాణ వేడుకలు వీక్షించిన అధికారులు. భద్రాచలం తర్వాత మహిమాన్వితమైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీరామగిరి. రామలక్ష్మణులు స్వయంగా వెలిసిన పురాతన దేవాలయం. సీతాదేవిని మాతంగి మహర్షి చే ప్రతిష్టించబడిన ఆలయం. దక్షిణముఖంగా వెలసిన సీతా రామ లక్ష్మణ ఆంజనేయ సమేత ఆలయం. రామాయణంలో శబరికి, జటాయువు కి మోక్షం ఇచ్చిన శ్రీరాముడు.

# హిందువులు ఐక్యంగా ఉంటేనే అనుకున్నది సాధిస్తాం

- ధర్మాచరణతోనే ధన్యత పొందుతామని గ్రహించాలి
- 2014కి ముందు ఒక లెక్క తర్వాత మరోలెక్క అన్నట్లుగా పాలన
- శ్రీరామ శోభా యాత్ర ప్రారంభ సభలో శివ స్వామి
- హాజరైన ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మాజీ ఎంపీ భరత్, అనుశ్రీ సత్యనారాయణ తదితరులు
- పురవీధులగుండా వేలాదిమందితో కోలాహలంగా భారీ బైక్ ర్యాలీ








**రాజమహేంద్రవరం, (మనసులో మాట) మార్చి 27 :** కులాల పరంగా, వర్గాల పరంగా విడిపోకుండా హిందువులంతా ఐక్యంగా ఉంటేనే అనుకున్నది సాధించుకోగలమని శివ స్వామి అన్నారు. దేశంలో 2014కి ముందు ఒక రకమైన పాలన సాగితే, 2014తర్వాత దేశంలో మరోలెక్కన పాలన చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అందుకే హిందువులు మరింత సంఘటితమై మన హక్కులు సాధించుకోవావాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీరామ నవమి సందర్బంగా శ్రీరామ ఉత్సవ సమితి పక్షాన సాయంత్రం శోభాయాత్ర పేరుతొ వేలాదిమందితో భారీ బైక్ ర్యాలీ జరిగింది. ఈసందర్భంగా ముందుగా పుష్కర్ ఘాట్ లో సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం బహిరంగ సభ ఏర్పాటుచేశారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న శివ స్వామి మాట్లాడుతూ గోదావరి తీరంలో కాషాయజెండాల రెపరెపలతో శోభాయాత్ర కన్నులపండువగా ఉందనిఅన్నారు. స్వాతంత్ర్యం వచ్చినపుడు మన దేశ జనాభా 30కోట్లు ఉంటె, పశు సంపద 48కోట్లు ఉండేదని, ఇప్పుడు దేశ జనాభా 145కోట్లు ఉంటె, పశుసంపద 20కోట్లకు పడిపోయిందని ఆయన విచారం వ్యక్తంచేసారు.

నేపాల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక బర్మా, వంటివన్నీ కలిపి అఖండ భారత్ విశాల భూభాగంతో ఉండేదని, ఆయా దేశాలు వేరుపడడం వలన ప్రస్తుతం భూభాగం సగానికి పడిపోయిందని ఆయన గణాంకాలతో వివరించారు. ఇక 1970నుంచి ఇప్పటివరకు దేవదాయ శాఖ ఆధీనంలోని లక్ష ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని శివస్వామి తెలిపారు. ఈ లక్ష ఎకరాలు ఉంటె లక్షకోట్లు బ్యాంకులో డిపాజిట్ చేసి ప్రభుత్వాలను మనమే శాసించేవాళ్లమని ఆయన విశ్లేషించారు. మక్కాయాత్రకు ఏవిధంగా సబ్సిడీ ఇస్తున్నారో, కాశీ, చార్ ధామ్, మానస సరోవర్ యాత్రలకు కూడా సబ్సిడీ సాధించుకోడానికి ఐక్యంగా సాగే ఇలాంటి శోభాయాత్ర వేదిక కాగలదని ఆయన అన్నారు. ఐక్యంగా ఉండడంతో పాటు ధర్మాచరణతో వ్యవహరించాలని, అప్పుడే ధన్యత లభిస్తుందని శివ స్వామి అన్నారు. మనం ఏది చేస్తే అదే వస్తుందని, కర్మ ఎవరినీ వదిలిపెట్టదని కుటుంబాన్ని వెంటాడుతుందని గమనించాలన్నారు. కామక్రోధ లోభ మదమాత్సర్యాలకు దూరంగా ఉండాలని శివ స్వామి సూచించారు.

బయ్యా వాసు మాట్లాడుతూ ఇలా శోభాయాత్రలో పాల్గొనడమే కాకుండా సంఘటిత శక్తిగా ఉండాలని ధర్మాచరణతో నడుచుకోవాలని సూచించారు. శ్రీ రామ ఉత్సవ సమితి అధ్యక్షుడు పతివాడ రామరాజు అధ్యక్షత వహిస్తూ, గత ఐదేళ్లుగా నిర్వహిస్తున్న శ్రీరామ శోభాయాత్రకు ప్రతియేటా స్పందన పెరుగుతోందని అన్నారు. నూజిళ్ల శ్రీనివాస్, శ్రీరామ శోభాయాత్ర స్వీయ గీతాన్ని ఆలపించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, టీడీపీ నాయకుడు డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, జనసేన సిటీ ఇంచార్జి అనుశ్రీ సత్యనారాయణ, ఆర్ ఎస్ ఎస్ ప్రాంత కార్యకారిణి ఓలేటి సత్యనారాయణ, జిల్లా బిజెపి అధ్యక్షుడు ఫిక్కి నాగేంద్ర, బిజెపి నాయకులు బొమ్ముల దత్తు, ఉత్సవ సమితి కార్యదర్శి యడ్లపల్లి అయ్యప్ప, కోశాధికారి తాడోజు సాయి,



## సఖి నివాస్ పథకం ద్వారా ఏపీలో మరిన్ని మహిళా వసతి గృహాలు ఏర్పాటు

### ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం...

**కాకినాడ (మనసులో మాట) మార్చి 27..** సఖి నివాస్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత చదువులు, శిక్షణ, ఉద్యోగాల రిత్యా గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు వలస వస్తున్న మహిళలకు అన్ని వసతులతో, భద్రతకు పెద్దపీట వేస్తూ మరిన్ని వసతి గృహాలు ఏర్పాటుకు కేంద్రం సుముఖంగా ఉందని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సావిత్రి ఠాకూర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో మహిళా వసతి గృహాలు పనితీరు, కేటాయించిన నిధులు, కొత్త ప్రతిపాదనలపై శుక్రవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి బదులిచ్చారు. సఖి నివాస్ పథకం ద్వారా ఏపీలో వివిధ ప్రాంతాల్లో ప్రస్తుతం 23 మహిళా వసతి గృహాలు అందుబాటులో ఉండగా , గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతిపాదనల మేరకు కొత్తగా మరో 30 వసతి గృహాల ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. మహిళా వసతి గృహాల్లో నిరంతరం సిసి టీవీలతో నిఘా, త్రాగునీరు, వైఫై కనెక్టివిటీ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. సఖి నివాస్ పథకాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కేంద్ర మంత్రిత్వ శాఖ నిరంతరం పర్యవేక్షించడంతో పాటు, రాష్ట్రాలతో వర్చువల్ గా సమావేశాలు, ఫీల్డ్ విజిట్లు, డిజిటల్ సమీక్షల ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి వివరించారు.

## దాడి అమానుషం



**ఆకివీడు, (మనసులో మాట) మార్చి 27..** హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే శ్రీరామ నవమి రోజున, ఆకివీడులో రామాలయంలో పూజలో పాల్గొనేందుకు వెళ్లిన గౌరవ శాసనసభ ఉప సభాపతి రఘురాం కృష్ణంరాజు పై, ఆయన అనుచరులపై, అలాగే జనసేన నాయకులపై దుండగులు ఆకివీడు లో ఆయుధాలతో దాడి చేయడాన్ని ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్, విష్ణుకుమార్ రాజు తీవ్రంగా ఖండిచారు. పండుగ రోజు, ఆలయం సమీపంలో ఈ విధమైన దాడి జరగడం వెనుక కుట్ర కోణం కంచితంగా ఉంటుందని ఈ ఘటనను అత్యంత తీవ్రమైనదిగా పరిగణించి, దాడి వెనుక ఉన్న వారిని గుర్తించి, పూర్తిస్థాయి విచారణ జరిపి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు ఈ దాడిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందమన్నారు.

# అపర భద్రాద్రిలో ఘనంగా కోదండరామ కళ్యాణం

### - పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే







**పెదపూడి, (మనసులో మాట) మార్చి 27;** యావత్తు భారతదేశంలోని అపర భద్రాద్రి గా ప్రసిద్ధి చెందిన పెదపూడి మండలం గొల్లలమామిడాడ లో కోదండ రామచంద్రమూర్తి దివ్య కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు స్వామి వారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. మంచి ముత్యాలు తలంబ్రాలుగా కర్పూర దివిటెల మధ్య స్వామి కళ్యాణం ఇక్కడ ప్రత్యేకత. ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త ద్వారంపూడి శ్రీ రామ మురళీకృష్ణ శ్రీనివాస్ రెడ్డి మేన దంపతులు యజ్ఞకర్తలుగా ఆలయ అర్చకులు రేజేటి వెంకట కూర్మ రంగనాథ ఆచార్యులు రేజేటి వెంకట నరసింహాచార్యులు, ఆరవెల్లి సుందర వీర రఘురామాచార్యులు, విజయ కృష్ణశర్మ తదితర పండితులు కోదండ రామచంద్ర మూర్తి దివ్య కళ్యాణాన్ని మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో పెదపూడి ఎస్సై తులసి రామ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి సుమారు లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున మజ్జిగ, మంచినీరు, బెల్లం పానకం, చిన్నారులకు పాలు బిస్కెట్లు పోటాపోటీగా పంపిణీ చేశారు. ద్వారంపూడి యువ రాజారెడ్డి దంపతులు, మేడపాటి అమ్మిరెడ్డి, ద్వారంపూడి చింతపండు వెంకటరెడ్డి, నల్లమిల్లి గంగిరెడ్డి తదితరులు మంచి ముత్యాలను, తారకమంత్ర తలంబ్రాలను, కోటి కోటి తలంబ్రాలను స్వామి వారి కళ్యాణ వేడుకల్లో సమర్పించారు. లోక కళ్యాణార్థం ప్రతి ఏటా కోదండ రామచంద్రమూర్తి దివ్య కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త ద్వారంపూడి శ్రీరామ మురళీకృష్ణ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అనేక మంది దంపతులు తమ తమ పిల్లలను స్వామివారికి సమర్పించి, అనంతరం వేలం ద్వారా స్వామివారి నుండి తిరిగి తమ తమ పిల్లలను సేకరించారు. వివాహ సంతాన ప్రాప్తికి కోదండ రామచంద్రమూర్తి అత్యంత ప్రసిద్ధి. ఇక్కడ కళ్యాణ తలంబ్రాలు స్వీకరించుట ద్వారా వివాహం, సంతాన ప్రతి కూడా లభిస్తుంది భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. కళ్యాణ అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో స్వామివారి గ్రామోత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహించారు.

### వైసిపి కార్యాలయంలో అంగరంగ వైభవంగా

# శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం

**- మాజీ ఎంపీ మార్గాని భరత్ దంపతుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో, రమణీయంగా జరిగిన కళ్యాణ క్రతువు**

**- విశేషంగా హాజరైన ప్రముఖులు, పార్టీ శ్రేణులు, భక్తులు తీర్థ, ప్రసాదాలు స్వీకరణ**



రాజమహేంద్రవరం, శ్రీరామ పర్వదినం సందర్భంగా మార్గాని ఎస్టేట్ మైదానంలో శుక్రవారం వైఎస్ఆర్సిపి జాతీయ అధికారి ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, మోనా దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా జరిగింది. ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ సీతారాముల దేవతామూర్తుల ప్రతిమలను నూతన వస్త్రాలతో, పూలమాలలతో ఆభరణాలతో శ్రీ రాములో రి కళ్యాణం వేద పండితుల మంత్రోచరణలతో అత్యంత రమణీయంగా జరిగింది. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి రాజకీయ పార్టీలకతీతంగా ప్రముఖులు, వైఎస్ఆర్సిపి శ్రేణులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున విచ్చేశారు. కళ్యాణోత్సవ వేదిక వద్ద అహుతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మాజీ ఎంపీ భరత్ షామియా నాలు , మంచినీరు , మజ్జిగ సౌకర్యం ఏర్పాటు చేశారు.ప్రతి ఏటా మార్గాని,భరత్ దంపతులు , నాగేశ్వరరావు దంపతులు రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించడం ఆనవాయితీ. శ్రీ పరాభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి పర్వదినాన శ్రీ సీతారామ కళ్యాణాన్ని భద్రాదిలో సీతారాముల కళ్యాణం మహోత్సవ ముహూర్తం పాటింపుగా ఇక్కడ కూడా వేద పండితులు సుమారు ఉదయం 11. 55 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ క్రతువు ను ఆధ్యాత్మికత జై ఉట్టి పడేలా జై శ్రీరామ్ నామస్మరణ మధ్య ప్రారంభించారు. సుమారు రెండు గంటల పాటు సాగిన కళ్యాణ క్రతువు ఆధ్యాంతము అత్యంత రమణీయంగా జరిగింది. వేదపండితులు కళ్యాణ మహోత్సవాన్ని ప్రారంభిస్తూ శ్రీ పరాభవ నామ సంవత్సరం అధర్మానికి పరాభవమని కళ్యాణ వేడుకను కన్నుల పండుగ నిర్వహిస్తూనే సీతారాముల పుణ్య దంపతుల ఆదర్శ భావాలను, ధర్మాలను, మానవ జన్మ విశిష్టత, స్త్రీ ,పురుషుల , కుటుంబ అనుబంధాలను, విపులీకరిస్తూ చేసిన వ్యాఖ్యానం ఆహుతలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి వైసీపీ ప్రజా ప్రతినిధులు చిర్ల జగ్గిరెడ్డి, కవురు శ్రీనివాస్,రౌతు సూర్యప్రకాశరావు, గన్నవరపు శ్రీనివాసరావు, శ్రీమతి మేడపాటి షర్మిల రెడ్డి, చందన నాగేశ్వర్ దంపతులు, ఆకుల వీర్రాజు, డాక్టర్ గూడూరి రాధిక పలువురు ప్రముఖులు శ్రీ సీతారాముల వారిని దర్శించుకుని ఆశీర్వచనాలు స్వీకరించారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ సీతారాములు కు పట్టువస్త్రాలను సమర్పించిన డాక్టర్ వెలగావెంకటకృష్ణారావు



**కోటనందూరు(మనసులో మాట) మార్చి 27..** కోటనందూరు మండలం లో శ్రీరామనవమి వేడుకలు వాడ వాడాలా ఘనంగా నిర్వహించారు శ్రీ సీతారాములు దేవాలయం నందు శ్రీరామనవమిని పర్వదినం ను పురస్కరించుకొని శుక్రవారం ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం కు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, యువ నాయకుడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు కుటుంబ సమేతంగా శ్రీరాములుకు, సీతమ్మవారికి పట్టు వస్త్రాలను కోటనందూరు శివాలయంలో సీతారాములవారికి, అలాగే గ్రామంలో గల చిన్న రామాలయము, పెద్ద రామాలయం, పాత కొట్టాం లో గల రామాలయానికి శ్రీరామనవమి నీ పురస్కరించుకొని సీతారాములకు పట్టు వస్త్రాలను తీసుకుని రాగా, ఆలయ ప్రధాన అర్చకులు ,ఆలయ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి,భాజా భజంత్రీలతో స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సమేతంగా శ్రీరాములుకు, సీతమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారి ఫల, పుష్ప,తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం శ్రీ సీతారాములు కళ్యాణం ముత్యాల తలంబ్రాలతో అయ్యవార్లు హాజరైన ఆశేష భక్తజనసందోహం మధ్య అంగరంగ వైభవోపేతంగా, కన్నులు పండువుగా నిర్వహించారు.

ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శ్రీరాముని జన్మదిన నవమి రోజున శ్రీ సీతారాములు కళ్యాణం జరగడం ప్రపంచానికి ఎంతో పుణ్య ఫలం అని,శ్రీ సీతారాములు కళ్యాణం ను వీక్షించిన భక్తులకు ఎన్నో జన్మల పుణ్యఫలం అని తెలిపారు. శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఐశ్వర్యసంపదలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు మాట్లాడుతూ ప్రజలందరికి ముందుగా శ్రీరామనవమి పర్వదినం శుభాకాంక్షలు తెలుపుతూ,శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఐశ్వర్యసంపదలతో ఉండాలని ఆకాంక్షించారు.

# గెద్దనాపల్లిలో మొదలైన మహిళా భజన పరిషత్ పోటీలు

**కొత్తపేట రామాలయంలో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం - 4రోజులపాటు సాగనున్న భజన పోటీలు**



**కిర్లంపూడి (మనసులో మాట) మార్చి 27..** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో కొత్తపేట రామాలయ 5 వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మహిళా భజన పరిషత్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలు 4 రోజులు సాగుతాయని,5 వ రోజు ఈ నెల 31 న భజన పోటీల్లో విజేతలగా నిలిచినవారికి బహుమతులు ప్రధానం చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా వన్నెపూడి గ్రామానికి చెందిన నంది అవార్డు గ్రహీత పి ఎస్ రామకృష్ణ వ్యవహారిస్తారని ఆలయ కమిటీ తెలిపింది.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కుమార్,గ్రామ పెద్దలు పంతం సత్య నాగేంద్ర ప్రసాద్,పంతం సురేష్,ఆలయ కమిటీ సభ్యులు సీతాల కొండబాబు,ఆకుల వెంకటేశ్వర రావు,జ్యోతుల దొరబాబు,నాము నాగేశ్వరరావు, ఆకుల సత్యనారాయణ,సాపిరెడ్డి దొరబాబు,ఆకుల సురేష్,ఆకుల నవీన్,ఇనకోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు







## మాజీ మంత్రి కన్నబాబుతో అంబటి భేటి

**కాకినాడ (మనసులో మాట) మార్చి 27..** మాజీ మంత్రి ఉమ్మడి విశాఖపట్నం విజయనగరం జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబును మాజీ మంత్రి అంబటి రాంబాబు మర్యాద పూర్వకంగా కలిశారు.భవిష్యత్ రాజకీయాలపై ఇరువురు నేతలు కొంతసేపు చర్చించినారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం మాజీ ఎంపి వంగా గీతావిశ్వనాధ్, రాష్ట్రం మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ జమ్మల మడక నాగమణి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి సందర్భంగా వివిధ ఆలయాలను సందర్శించిన అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు



**అనపర్తి (మనసులో మాట) మార్చి 27:** పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామం కోదండ రామాలయంను సందర్శించిన అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మిదంపతులు. పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామం నెయ్యల వీధి పల్లీల రామాలయంను, బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామం కాలవ వీధి రామాలయంను, కర్రి శివ వీరి వెంకట సత్యనారాయణ రెడ్డి మరియు పద్మావతి దంపతులు ఆధ్వర్యంలో జరిగిన సీతారాముల కళ్యాణం, బలబద్రపురం, పీర రామచంద్రపురం, పాలమూరు తదితర గ్రామాల రామాలయాలు దర్శించుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి విస్తృత ప్రచారం



**యానాం (మనసులో మాట) మార్చి 27:** కేంద్ర పాలిత ప్రాంతమైన యానంలో ఎన్నికల ప్రచారాలు ఊపందుకున్నాయి. జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస అశోక్ శుక్రవారం స్థానిక అబ్దుల్ కలాం నగర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తోపాటు, కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్ధాని దినేష్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యానం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని అశోక్ కోరారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**అమలాపురం (మనసులోమాట) మార్చి 27:** అమలాపురం లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పచ్చి గోల జనార్ధన రావు కళ్యాణ మండపంలో శ్రీ సీతారామ కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.శుక్రవారం వానపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు శాస్త్రోక్తముగా అత్యంత వైభవంగా భక్తులకు కళ్యాణ ఘట్టాలను కనులకు కట్టినట్టుగా కనువిందు చేసే విధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని సేకరించారు. ఆయా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు సంఘ గౌరవాధ్యక్షుడు యెండూరి వేంకట్రామయ్య, అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధికారి కొమ్మూరి ప్రసాద్, ఉత్సవ కమిటీ చైర్మన్ అప్పన వీరన్న కో చైర్మన్ లు పచ్చిగోళ్ళ సోమరాజు, నూలు శ్రీనివాసు తదితరులు వారి వారి సేవలు అందించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే నెహ్రూతో ఎమ్మెల్యే పంతం నానాజీ



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 27..** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని జగ్గంపేట నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవాల్లోనూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ జగ్గంపేట ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తో కలిసి పాల్గొన్నారు. శుక్రవారం జగ్గంపేట, కిర్లంపూడి మండలంలోని రామాలయాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా జగ్గంపేట మండలం ఇర్రిపాక, కిర్లంపూడి మండలం బూరుగుపూడి, భూపాలపట్నం, గెద్దనాపల్లి, జగపతినగరం గ్రామాలలో సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గెద్దనాపల్లి, పిఠాపురం నియోజవర్గంలోని బి కొత్తూరు గ్రామాల్లో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తో కలిసి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గ స్థాయి కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్లను ఈ సందర్భంగా నేతలు పరిశీలించారు. నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే నెహ్రూ కోరారు.



# రామచంద్రపురంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

## - పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 27..** జగ్గంపేట నియోజకవర్గం రామచంద్రపురం గ్రామంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీరాముడి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ చిన్నాన్న తుమ్మలపల్లి చిట్టి బాబు వారి సతీమణి కుమారి పీటలపై కూర్చొని పూజ కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం ధర్మం మరియు న్యాయ మార్గంలో నడవాలంటే శ్రీరాముడి ఆలోచనలు ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అధికారంలో ఉన్న వారు ప్రజల సంక్షేమాన్ని విస్మరించి స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్న ఈ పరిస్థితుల్లో, ధర్మ పరిరక్షణ కోసం జనసేన పార్టీ బలంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. జనసేన పార్టీ ఎప్పుడూ సామాజిక న్యాయం, పారదర్శక పాలన, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కట్టుబడి ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలకు నిజమైన ప్రతినిధిగా జనసేన పార్టీ నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, జనసేన పార్టీ స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి సాయి చందు, ఎంపీటీసీ బండారు ప్రసాద్, స్థానిక జనసైనికులు, నాయకులు, యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# మస్కట్ దేశంలో ఇబ్బందులకు గురవుతున్న ఇద్దరు మహిళలను స్వదేశానికి రప్పించిన మైగ్రేషన్ అధికారులు





**అమలాపురం(మనసులోమాట) మార్చి 27:** మస్కట్ దేశానికి వెళ్లి వివిధ కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు మహిళలను జిల్లా మైగ్రేషన్ అధికారులు స్వదేశానికి రప్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గన్నవరం మండలం నరేంద్రపురం గ్రామానికి చెందిన బీర శేషారత్నం, అలాగే పోతవరం గ్రామానికి చెందిన గుమ్మల్ల శ్రీలక్ష్మిని జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల చొరవతో సురక్షితంగా భారతదేశానికి తీసుకొచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. కుటుంబ పోషణ నిమిత్తం బీర శేషారత్నం ఆగస్టు 2025లో మస్కట్‌కు వెళ్లారు. అక్కడ తీవ్రమైన పని ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాల వల్ల షుగర్ స్థాయి అధికమై ఆరోగ్యం క్షీణించింది. ఈ సమయంలో కాలికి తీవ్రమైన గాయం కావడంతో పరిస్థితి మరింత విషమించింది. పని చేయలేని స్థితికి చేరుకున్న ఆమెను యజమానులు సంబంధిత కార్యాలయానికి అప్పగించారు. ఆమెను పంపిన ఏజెంట్‌ను సంప్రదించగా, భారతదేశానికి పంపేందుకు నిరాకరించారు. తెలిసిన వారి సూచన మేరకు జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కెసిఎం ను సంప్రదించగా, అధికారులు ఏజెంట్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించి ఆమెను సురక్షితంగా స్వదేశానికి చేరవేశారు. అలాగే గుమ్మల్ల శ్రీలక్ష్మి సెప్టెంబర్ 2025లో నాగమణి అనే ఏజెంట్ ద్వారా మస్కట్‌కు వెళ్లారు. మొదట ఒక ఇంటిలో పనికి పెట్టినప్పటికీ, పని నచ్చకపోవడంతో తిరిగి ఏజెంట్‌కు అప్పగించారు. అనంతరం మరొక ఇంటిలో మానసిక సమస్యలున్న బాలుడిని చూసుకోవడం గృహపనులు చేయడం కోసం పనిచేయాల్సి వచ్చింది. అక్కడ ఆమెకు శారీరక, మానసిక ఇబ్బందులు కలిగాయి. తిరిగి ఏజెంట్‌ను ఆశ్రయించగా, ఇంటికి పంపాలంటే రూ.2 లక్షలు చెల్లించాలని ఒత్తిడి చేశారు.

ఈ పరిస్థితుల్లో తెలిసిన వారి సలహాతో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సంప్రదించగా, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు ఏజెంట్‌తో సమన్వయం చేసి సమస్యను పరిష్కరించి ఆమెను సురక్షితంగా భారతదేశానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కేంద్ర నోడల్ అధికారి టి. నిశాంతి, సమన్వయకర్త గోళ్ళ రమేష్ మాట్లాడుతూ విదేశాలకు వెళ్లే వారు తప్పనిసరిగా గుర్తింపు పొందిన ఏజెంట్ల ద్వారా మాత్రమే వెళ్లాలని సూచించారు. వలసదారులకు అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియాల సత్తిబాబు, షేక్ బీబీ సఫియా తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఉచిత కంటి వైద్య శిబిరం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలకు అనుసంధానం

## - కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 27..** స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా బంగారు కుటుంబాలు మార్గదర్శకంతో కాకినాడ నగర నియోజకవర్గంలో ఆరోగ్య సేవలకు మరింత ప్రాధాన్యత ఇస్తూ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దృష్టి ఐ హాస్పిటల్, రెటినా కేర్ ఆధ్వర్యంలో సహకారంతో ఈ శిబిరం డైరీ ఫామ్ సెంటర్ వద్ద ఉన్న సూకాలమ్మ గుడి సమీపంలోని కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా, ఆర్థికంగా బలంగా ఉండేలా బంగారు కుటుంబాలు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అందులో భాగంగానే ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలను వారి వద్దకే తీసుకెళ్లే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం దిశగా ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. దృష్టి ఐ కేర్ వారు బంగారు కుటుంబంలో భాగంగా ముందుకు వచ్చి ప్రజలకు ఉచితమైన కంటి వైద్య సేవలను అందించడం అభినందనీయమన్నారు. అవసరమైన వర్క్ కూడా ఉచితంగానే కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగానే చేయడం జరుగుతుందన్నారు.



దృష్టి ఐ కేర్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ ఎన్. మాధురి శిబిరంలో పాల్గొని వచ్చిన ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగానే వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు..

ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎ న్ . వి . వి . న త్య నా రా య ంణ, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, సి వి ఏ పిబ్బంద సభ్యులు ఎం . దివ్య రాణి (యువ నిపుణురాలు), బి .జె సుష్మ, వి సూర్య కుమారి, పి . దేవిక, ఎన్ సాయి పూజ మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత, టిడిపి నగర అధ్యక్షులు మలిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రౌతులపూడి లో ఘనంగా సీతారాముల కళ్యాణం

## ములగపూడి లో పట్టు వస్త్రాలు సమర్పించిన తమరాల సత్యనారాయణ



**రౌతులపూడి, (మనసులో మాట) మర్చి 27:** సీతారాముల కళ్యాణం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో కన్నుల పండుగగా నిర్వహించారు. ములగపూడి గ్రామంలో శ్రీరామగిరిపై ఉన్నా రాములవారి కి తెలుగుదేశం పార్టీ రౌతులపూడి మండల అధ్యక్షుడు ములకపూడి సర్పంచ్ సతీసమితంగా పట్టు వస్త్రా సమర్పించారు. బలరాంపురం గ్రామంలో పొన్నాడ శ్రీనివాస్ ప్రసన్న దంపతులు చేతుల మీదుగా కళ్యాణం జరిపించారు. కళ్యాణం అనంతరం భారీ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణం లో మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించారు అనంతరం తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాడవాడలా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## జార్జిపేటలో కన్నుల పండువగా పుష్పాభిషేకం - గ్రామాల్లో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 27:** శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. పవిత్ర శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వాడవాడలా ఉన్న రామాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అశేష భక్తజనం నడుమ సీతారాముల వారిని గ్రామాల్లో గ్రామోత్సవం నిర్వహించి స్వామివారి కల్యాణాలను వైభవంగా జరిపించారు. అనంతరం అన్నసమారాధనలు చేసారు. ప్రధానంగా జార్జిపేటలో వేంచేసియున్న శ్రీ సీతారామ చంద్రమూర్తిస్వామివారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు సుదర్శనం సత్య వెంకట ఫణికుమార్ స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పుష్పాలతో సీతారాములకు పుష్పాభిషేకం కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు పానకం పంపిణీ చేసి, విసినకర్రలు అందజేసారు. జార్జిపేట పరిసర ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. అదేవిధంగా పిల్లంక రామాలయంలో వెంకన్నబాబు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పోలేకుర్రు, పి.మల్లవరం, ఇంజరం, చొల్లంగి, జి.వేమవరం, కోరంగి, గాడిమొగ తదితర గ్రామాలలో నవమి వేడుకలు ఘనంగా నిర్వహించడంతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

# తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 27..** కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఈనెల 29వ తేదీ ఆదివారం జరగనున్న తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ తన అనుచరులతో పరిశీలించారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం జగ్గంపేట మెయిన్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద,పాత పోలీస్ స్టేషన్ గ్రౌండ్, ఆర్టీసీ కాంప్లెక్స్, మెయిన్ రోడ్ వద్ద నిర్వహించనున్న ఏర్పాట్ల పై పరిశీలించారు. ఎమ్మెల్యే నెహ ఏర్పాట్లకు సంబంధించి టీడీపీ నాయకులకు పలు సూచనల చేశారు. ఈయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# నిత్య కృషీవలుడు నరసింహరాజు

- విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రామికులు నరసింహరాజు ..
- డిఎన్నార్ కళాశాల అధ్యక్షులు నరసింహరాజు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మార్నింగ్ కాఫీ క్లబ్

**భీమవరం, (మనసులో మాట) మార్చి 27 :** 30 ఏళ్లుగా డిఎన్నార్ కళాశాల అభివృద్ధికి కృషి చేసి నాక్, నాక్ డబుల్ ప్లస్, కళాశాల స్థాయిని దేశంలోనే చాటి చెప్పిన మహోన్నత కృషి వలుడు నరసింహరాజు అని మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్,పిఆర్ఓ భట్టిప్రోలు శ్రీనివాసరావు అన్నారు. భీమవరం డిఎన్నార్ కళాశాల అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహరాజు పుట్టినరోజు సందర్భంగా వారికి మార్నింగ్ కాఫీ క్లబ్ తరుపున శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. వారు మాట్లాడుతూ డిఎన్నార్ కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రామికునిగా పని చేసే వ్యక్తి నరసింహరాజు అని, ఆయన మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. సభ్యులు జూలూరి రాజా తన కవితతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో తటవర్తి బదరి, బొడ్డు వాసు, గాదె నాగేశ్వరావు, పులవర్తి రామకృష్ణ పున్నని కన్నయ్య కురిశెట్టి శ్రీనివాస అప్పారావు,కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## - పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్




**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 27..** జగ్గంపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవాలు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు , జగంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ జగ్గంపేటలోని పలు కాలనీలలో రామ కోవెల వద్ద నిర్వహించిన సీతారాముల కల్యాణం కనులారా తిలకించి అక్కడ నుండి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ ఉత్సవాల్లో పాల్గొని సీతారాములను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పీటలపై కూర్చున్న దంపతులకు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ సంస్థాపన కోసం అవతరించిన ఆదర్శమూర్తి శ్రీరామచంద్రుడు అని ఆయనను ఆదర్శంగా తీసుకుని ఇప్పటికీ హిందువులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని సీతారాముల కల్యాణం సందర్భంగా ఆ ఆదర్శ దంపతుల దివ్య ఆశీస్సులతో ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నానని నియోజవర్గ ప్రజలందరికీ "శ్రీరామనవమి" శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి



**కొత్తపేట మనసులో మాట మార్చి 27..** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సీతారాముల దివ్య కళ్యాణ మహోత్సవంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి గోపాలపురం, రావులపాలెం ఊబలంక గ్రామాలలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి ఆశీస్సులు పొందారు. శ్రీరామనవమి పర్వదినం మనకు ధర్మం, నిజాయితీ, న్యాయం అనే విలువలను గుర్తుచేస్తుందని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని సీతారాముల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పవర్ స్టార్ రామ్ పుట్టినరోజు వేడుకలు



**ముమ్మిడివరం (మనసులో మాట )మార్చి 27..** ఘనంగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ జన్మదిన వేడుకలు ముమ్మిడివరం కాపు కళ్యాణ మండపం వద్ద ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బాబు కళ్యాణ్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రిలో పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోదాసి పుండరీష్, కర్ర దుర్గాప్రసాద్, ర్యాలీ వంశీ ,వీర శ్రీనివాస్ పెద్దిరెడ్డి సర్వేష్, బాణాల అజయ్, పాయసం సాయి ,వక్కపట్ల గణేష్, పెన్నాడ తేజ, గాలి దేవర ముఖేష్, కొప్పిశెట్టి బాబి, ఇతర మెగా అభిమానులు పాల్గొన్నారు.

# నేటి నుండి కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న కళ్యాణ మహోత్సవాలు

- ఏడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న వాడపల్లి వెంకన్న కళ్యాణమహోత్సవాలు.
- భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు



**కొత్తపేట మనసులో మాట మార్చి 27** .. కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలకు ఆలయ లో ఏర్పాట్లు పూర్తి. కల్యాణోత్సవాలు చైత్ర శుద్ధ దశమి నుండి బహుళ పాడ్యమి వరకు జరగనున్నాయి. గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు తరలి రానుండటంతో,భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అన్ని ఏర్పాట్లను ఆలయ పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావులు పర్యవేక్షిస్తున్నారు. కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఇప్పటికే సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వామి కళ్యాణోత్సవాలు మార్చి 28 శనివారం నుండి ఏప్రిల్ మూడవ వరకు నిర్వహించనున్నారు. 28 న అంకురార్పణ, 29 న ధ్వజారోహణం, కళ్యాణం, రథోత్సవం, 30న పొన్నవాహనంపై గ్రామోత్సవం, 31న సదస్యం, ఏప్రిల్ 1న జల విహారోత్సవం, 2న చక్రస్నానం, 3న పుష్పోత్సవం జరిగిందని. ఆలయాన్ని అందంగా పుష్పమాలతో అందంగా తీర్చిదిద్దారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**కాకినాడ (మనసులో మాట ) మార్చి 27..** కాకినాడ సూర్యారావు పేట లో ఉన్న దేవాదాయ శాఖ శ్రీ సీతరామచంద్రమూర్తి ఆలయంలో సీతారాములు కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ నాగ సుబ్రహ్మణ్యం, ఆలయ ఆచార్యులు దార్లపూడి శ్రీనివాస మాట్లాడుతూ స్వామివారి కల్యాణోత్సవములు వ్యవస్థాపక ధర్మకర్త పైడా రామకృష్ణారావు ఆధ్వర్యంలో, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆశీస్సులతో ఘనంగా జరిగాయని తెలిపారు. సీతారాముల కల్యాణాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని. సీతారాముల యొక్క కళ్యాణ కథను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. పదునాలుగు సంవత్సరములు అరణ్యవాసము, రావణ సంహారము తరువాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగినదని ప్రజల విశ్వాసము. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది. ఈ చైత్ర శుద్ధ నవమి నాడు తెలంగాణాలో గల భద్రాచలమందు సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారని వచ్చిన భక్తులకు వివరించారు.

# గ్రామీణ ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ

## - అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం



**కాజులూరు (మనసులో మాట) మార్చి 27..** మన భారతీయ సంస్కృతిలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ప్రత్యేక స్థానం ఉంది. ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో జరిగే ఈ పవిత్ర వేడుక గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుంది. ఈ వేడుక కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమమే కాకుండా, గ్రామ ప్రజల ఐక్యతను, సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే ఒక గొప్ప పండుగగా నిలుస్తుంది. శుక్రవారం రామాలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణ ఉట్టిబడింది . మండలంలోని ప్రధానంగా మండల కేంద్రమైన కాజులూరు శీల మంజేరు గొల్లపాలెం ఆర్యవటం జగన్నాథగిరి పెనుమళ్ళ అయితపూడి దుగ్గదురు కుయ్యేరు బంధనపూడి కోలంక పల్లిపాలెం తదితర గ్రామాల్లోఆలయ ప్రాంగణాలను అత్యంత శోభాయామానంగా అలంకరించారు . తెలుగుదనం ఉట్టిపడే విధంగా కొబ్బరి ఆకులతో పందిళ్ళు అలంకరించి మామిడి తోరణాలు మామిడికాయలతో ఆలయ ప్రాంగణం అలంకరించడంతో పాటు ఆధునిక విద్యుత్తు వెలుగులతో కూడిన బల్బులు అమర్చడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణాలు మంగళవాయిద్యాల మధ్య రామనామ స్వనంతో వాతావరణం మార్మోగిపోతుంది. భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, సీతారాముల కల్యాణాన్ని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య సీతమ్మవారిని, శ్రీరాముడిని పెళ్లి కొడుకు-పెళ్లి కూతురుగా అలంకరించి కళ్యాణం నిర్వహించడం ఎంతో ఆహ్లాదకరంగా జరిగింది

ఈ మహోత్సవంలో స్థానిక ప్రజల సహకారం ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది . ప్రతి ఒక్కరూ తమ వంతుగా సేవలందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళలు రంగవల్లులు వేసి, పూలతో దేవాలయాన్ని అలంకరించారు. యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. పెద్దలు ఆచార సంప్రదాయాలను కచ్చితంగా పాటిస్తూ కార్యక్రమాన్ని నడిపించారు. అన్నదానాలు ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. గ్రామమంతా కలిసి వేలాది మంది భక్తులకు భోజన సదుపాయాన్ని కల్పించడం గొప్ప సేవగా భావించేటితో వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదానం చేయడం ద్వారా పుణ్యం లభిస్తుందని నమ్మకంతో భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు అందించారు. వేడి వేడి ప్రసాదాలు, పులిహోర, చక్కెర పొంగలి వంటి వంటకాలు అందరికీ వడ్డించడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ విధంగా సీతారాముల కల్యాణ మహోత్సవం గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంపొందిస్తూ, మన సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేస్తుంది. భక్తి, ఐక్యత, సేవా భావం కలిసిన ఈ మహోత్సవం ప్రతి ఒక్కరి హృదయంలో నిలిచిపోయే అనుభూతిని కలిగించాయి. ఇలాంటి పండుగలు మన సంస్కృతిని కాపాడటమే కాకుండా, తరతరాలకు ఆధ్యాత్మిక విలువలను అందించడంలో కీలక పాత్ర పోషించాయి.

# గోకవరంలో అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం





**గోకవరం (మనసులో మాట), మార్చి 27 :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం గోకవరం మండలంలోని పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా శ్రీ రాములోరి కల్యాణం వేడుకలు నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆ ప్రాంతాలు మారుమ్రోగేయి. శ్రీరాముడు మర్యాద పురుషోత్తముడు, సకల గుణాభి దేవుడు అయోధ్యపతి దశరథుని పుత్రునిగా ఈప్రుధ్వి మండలాన్ని ఏలిన జగదబి దేవుడు శ్రీరాముడు రామ అని శబ్దాన్ని నోరారా పకికితే చాలు సకల పాపాలు పోతాయని పురాణప్రసిద్ది శ్రీరాముని కల్యాణం అందరకీ పర్వదిన వేడుకలన్నారు. మర్యాద పురుషోత్తముడైన శ్రీరామచంద్రమూర్తి జన్మ తిదిని పురస్కరించుకుని భారతదేశం అంతటా సీతారాముల కళ్యాణం జరుపుకోవడం సనాతన సాంప్రదాయం అన్నారు. గోకవరంలోని సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో గీతామందిరం వద్ద తోట నాని అశ్విని దంపతులు పీటలపై కూర్చిని సీతా రాముల కళ్యాణం చేశారు. అలాగే దాసరి వారి రామాలయం లో సంద్రు శివాజీ లక్ష్మీ దంపతులు, అచ్చయ్యపేటలోని బొమ్మల రామాలయం వద్ద దొంతల వెంకటేష్ శ్రీదేవి దంపతులు, శ్రీ రామా సత్యనారాయణ స్వామి భద్రాది రాముని ఆలయం వద్ద గట్టు అప్పన్న లోవ కుమారి దంపతులు పీటలపై కూర్చిని సీతా రాముల కళ్యాణం నిర్వహించారు. అలాగే ఆర్యవైశ్యుల రామాలయం వద్ద వాకచర్ల సురేష్ లక్ష్మీ ప్రియ దంపతులు, అత్తిం కార్తీక్ వాసవి దేవి, శ్రీమన్నారాయణ సాయి లక్ష్మి దంపతులు, బత్తుల సూర్య హారిక, ప్రకాష్ సత్య మణి శ్రీ స్వప్న, పవన్ ధనలక్ష్మి దంపతులు, సన్నిధి జానకి రామయ్య సూర్యలక్ష్మి దంపతులు, కొత్త ఆనంద్ వెంకటలక్ష్మి దంపతులు, గాధంశెట్టి శ్రీనివాస్ విజయలక్ష్మి, గౌరీ శంకర్ శిరీష దంపతులు, ముమ్మిడివరపు రాజేష్ సత్య దుర్గా దంపతులు, కటకం సూరిబాబు రత్నావతి దంపతులు, అనంతపల్లి దుర్గాప్రసాద్ లక్ష్మీ దంపతులు, పినిశెట్టి సాయి కిరణ్ లక్ష్మీప్రసన్న దంపతులు, కేదార్ శెట్టి సత్య కామేశ్వరరావు వీరమణి దంపతులు, పసుమర్తి నాగ పండు మణి దంపతులు పీటలపై కూర్చిని సీతా రాముల కళ్యాణం చేశారు. అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాముల కళ్యాణాన్ని తిలకించి పులకించారు. అనంతరం స్వామివారి పానకాన్ని స్వీకరించారు



# ఘనంగా రామ్ చరణ్ పుట్టిన రోజు వేడుకలు

**అమలాపురం (మనసులోమాట) మార్చి 27:** సినీ హీరో రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలను అమలాపురంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమాలు, సేవా కేంద్రాల్లో మెగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈదరపల్లిలోని ఎస్కే ఓల్డేజ్ హోమ్‌లో కేక్ కట్ చేసారు, 50 మంది వృద్ధులకు అన్నదానం నిర్వహించి, బట్టలు పంపిణీ చేశారు. అలాగే హరి మనో వికాస కేంద్రంలో ను కేక్ కటింగ్ చేసి, 30 మంది మానసిక వికలాంగులకు అన్నదానం చేసి, వారి తో పాటు ఆనందాన్ని పంచుకున్నారు.

కార్యక్రమంలో చిరంజీవి యువత నాయకులు నల్లా చిట్టిబాబు, యేడిద శ్రీను, నల్లా నాయుడు, ఆర్‌డీఎస్ ప్రసాద్, నల్లా చిన్ని, పోలిశెట్టి రాము, పెద్ద మల్లు మణికంఠ, కాసిరెడ్డి చినబాబు, నల్లా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నవమి ఉత్సవాలకు ప్రభుత్వ నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం

## సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్...



**రంపచోడవరం మనసులో మాట) మార్చి 27..** పోలవరం జిల్లా వి.ఆర్.పురం మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరామగిరి దేవస్థానంలో జరగనున్న ప్రభుత్వం దేవదాయ శాఖ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భద్రాచలం తర్వాత రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీరామగిరి క్షేత్రానికి, నవమి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం అత్యంత బాధాకరమని అయన అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఆలయాన్ని నిర్లక్ష్యం చేయడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. ఈ పవిత్ర ఉత్సవాల్లో ప్రభుత్వం తరపున జిల్లా ఇన్చార్జి మంత్రి, మరియు స్థానిక ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించాలని అయన డిమాండ్ చేశారు. తద్వారా ఈ ప్రాంత ప్రాముఖ్యతను ప్రభుత్వం గుర్తించి నట్లవుతుందని తెలిపారు. శుక్రవారం జరిగే వేడుకలకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, చలువ పందెళ్లు, క్యూ లైన్లు మరియు వైద్య సదుపాయాలు యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని ఆయన అన్నారు. దేవస్థానం అధికారులు, రెవెన్యూ పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ పుణ్యక్షేత్ర అభివృద్ధికి సహకరించాలని పిలుపు నిచ్చారు.



# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

## - దేవాలయ వ్రత పురోహితులు ఘన సన్మానం

**కాకినాడ (మనసులో మాట) మార్చి 27..** కాకినాడ జిల్లా శ్రీరామ నవమి సందర్భంగా కాకినాడ శ్రీరామ్ నగర్ భానుగుడిలో కొలువైన శ్రీ సీతారామ మందిరంలో సీతారామ కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. 42వ సంవత్సరముల నుంచి దేవాలయం పురోహితులుగా సేవ చేస్తూ ఆ దేవదేవుని కృపకు పాత్రులైన పురోహిత్ రేచెట్టి నరసింహాచార్యులు వారి కుమారులు రేచిట్టి వేణుగోపాలచార్యులు గ్రామీణ వైద్య నాయకులు జన విజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా అధ్యక్షులు కొమ్మన తాతారావు సిహెచ్ వి శాస్త్రి విన్నకోట వెంకటేష్ కొమ్మన సతీష్ లు పురోహితులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు భక్తిశ్రద్ధలతో కనులారా సీతారామ కళ్యాణం వీక్షించటం జరిగింది. వచ్చిన భక్తులకు బెల్లం పానకం తీర్థప్రసాదాలు వితరణ జరిగింది. అధిక సంఖ్యలో చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణవరంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**కిర్లంపూడి (మనసులో మాట) మార్చి 27..** చూడముచ్చటైన సీతారాముల కల్యాణ వేళ శ్రీరామ నవమి సందర్భంగా కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామమంతా కోలాహలంగా భక్తి పారవశ్యంలో మునిగి తేలింది. కృష్ణవరం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో బొదిరెడ్ల సుబ్బారావు,ఉమా మహేశ్వరి దంపతులచే సీతారాముల కల్యాణం అర్చక స్వాములు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ సీతారాముల కల్యాణాన్ని వీక్షించి ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదానాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా బొదిరెడ్ల సుబ్బారావు మాట్లాడుతూ సీతారాములోరి కృపా కటాక్షాలతో గ్రామమంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ది రంపయర్రంపాలెం గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**గోకవరం (మనసులో మాట), మార్చి 27 :** గోకవరం మండలం రంపయర్రంపాలెం జడ్పీ హైస్కూల్లో ఆవరణలో శుక్రవారం ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షులుగా పెదరెడ్ల రాజు (విద్యాశాఖ), ప్రధాన కార్యదర్శిగా నవనాసి చలపతిరావు ( స్టేట్ బ్యాంక్), ఆర్థిక కార్యదర్శిగా నందం వెంకటేశ్వరరావు ( విద్యాశాఖ), గౌరవాధ్యక్షుడిగా వేమన వెంకటరమణ (రిటైర్డ్ టీచర్ ), గౌరవ సలహాదారుగా వంగలపూడి వెంకటేశ్వరరావు (రిటైర్డ్ జిహెచ్ఎం ), ఉపాధ్యక్షులుగా మాదాసు సీతారామచంద్రమూర్తి (జిహెచ్ఎం ), మహిళా కార్యదర్శిగా కర్రి కుమారి (రెవెన్యూ డిపార్ట్మెంట్ ), జాయింట్ సెక్రటరీగా కొమ్మన నాగేశ్వరరావు (విద్యా శాఖ ), కార్యదర్శులుగా కొరవాటి అప్పన్న బాబు (కోపరేటివ్ సొసైటీ ), కురం శ్రీనివాస్ (రెవెన్యూ శాఖ), పెదిరెడ్ల పార్థసారథి (విద్యాశాఖ), చిక్కం సతీష్ బాబు, అన్ని బోయిన సీతారం (పోలీస్ శాఖ) (విద్యాశాఖ) లను ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కమిటీ తీసుకున్న నిర్ణయాలలో గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ని గవర్నమెంట్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ అసోసియేషన్ గా పేరు మార్పు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొరుసు చందర్రావు ఆర్టీసీ ఎంప్లాయ్ ఇటీవల డిపో క్లర్క్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించారు

# మల్లంపేటలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

## పంచలోహ విగ్రహాలను మల్లంపేట రామాలయానికి అందజేసిన లాలం రవితేజ భాగ్యశ్రీ దంపతులు.



**రౌతులపూడి, (మనసులో మాట ) మార్చి 27 :** మండల వ్యాప్తంగా వాడవాడలా శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మల్లంపేట రామాలయంలో పండితులు సీతారాములను పట్టు వస్త్రాలను ధరింపజేశారు. ఉత్సవమూర్తులను పూలమాలలతో అలంకరింపజేశారు. అనంతరం పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులకు రామతీర్థం పంచిపెట్టారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. సీతారాముల తలంబ్రాలను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో తీసుకెళ్లారు. అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరినట్లు పండితులు తెలిపారు. శ్రీరామ్ రెడ్డి శ్రీను, బంగారు స్వామి నాయుడు, రెడ్డి రామకృష్ణ, రాయపు రెడ్డి కన్నబాబు, గ్రామ పెద్దలు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# భారత్‌లో బయట పడ్డ రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబులు

## 80 ఏళ్ల క్రితం నుంచి పేలకుండా ఉన్న బాంబులు...

**కాకినాడ (మనసులో మాట) మార్చి 27...** ప్రస్తుతం ప్రపంచమంతా యుద్ధ వాతావరణంలో ఉంది. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికాల మధ్య ఉన్న పరిస్థితులు అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా భారత్‌లో రెండో ప్రపంచ యుద్ధ సమయానికి చెందిన రెంబు బాంబులు బయటపడ్డాయి.ఝార్ఖండ్ రాష్ట్రం లోని తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలో ఉన్న బహరాగోరా ప్రాంతంలో సంచలన ఘటన వెలుగులోకి వచ్చింది. స్వర్ణరేఖ నది ఒడ్డున ఇసుక తవ్వకాల సమయంలో భారీ ఇనుప వస్తువులు బయటపడ్డాయి. మొదట ఇవి సాధారణ స్క్రాప్ అనుకున్నారు. అయితే దగ్గరగా పరిశీలించగా అవి రెండో ప్రపంచ యుద్ధ కాలానికి చెందిన భారీ బాంబులని గుర్తించారు. ఒక్కో బాంబు సుమారు 227 కిలోల బరువు కలిగి ఉంది. దాదాపు 80 సంవత్సరాలుగా ఇసుకలో పాతుకుపోయి ఉన్నప్పటికీ అవి ఇంకా పేలని స్థితిలోనే ఉండటం అధికారులు ఆందోళనకు గురిచేసింది.ఈ విషయం తెలిసిన వెంటనే అధికారులు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. ప్రమాదం తలెత్తకుండా ప్రజలను దూరంగా తరలించారు. అనంతరం భారత సైన్యానికి చెందిన బాంబు నిర్వీర్య దళాన్ని అక్కడికి పిలిచారు. ప్రత్యేక జాగ్రత్తలతో సైనికులు ఆ రెండు బాంబులను పరిశీలించి సురక్షితంగా డిఫ్యూస్ (నిర్వీర్యం) చేశారు. నిపుణుల ప్రకారం ఆ బాంబులు




పేలితే చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర నష్టం కలిగేది. బాంబుల పై ఉన్న గుర్తులను పరిశీలించిన నిపుణులు వాటిని ఏ ఎన్- ఎం 64 మోడల్ గా గుర్తించారు. ఇవి అమెరికాలో తయారైన వైమానిక బాంబులు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో యుద్ధ విమానాల ద్వారా లక్ష్య ప్రాంతాలపై విసిరేలా వీటిని తయారు చేశారు. బాంబులపై మేడ్ ఇన్ యు ఎస్ ఏ అనే గుర్తులు కూడా కనిపించాయి. ఏదో కారణంతో అవి అప్పట్లో పేలకుండా నదిలో పడిపోయి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.ఈ బాంబులు అక్కడికి ఎలా చేరాయనే ప్రశ్న ప్రస్తుతం అందరిలోనూ చర్చనీయాంశంగా మారింది. అధికారిక పత్రాలు ఇప్పటివరకు లభించకపోయినా ఒక అంచనా మాత్రం ఉంది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా, బ్రిటన్ దేశాల విమానాలు భారత్ తూర్పు ప్రాంతాల్లోని ఎయిర్‌బేస్‌లను ఉపయోగించేవి. అక్కడి నుంచి బర్మా (ప్రస్తుత మయన్మార్), చైనా ప్రాంతాలకు వెళ్లేవి. ఆ సమయంలో ఏదైనా విమానం ప్రమాదానికి గురై ఉండవచ్చు లేదా సాంకేతిక లోపంతో బాంబులు పడిపోయి ఉండవచ్చు. కాలక్రమంలో అవి నది ఇసుకలో పాతుకుపోయి ఇప్పుడు బయటపడ్డాయి.1939 నుంచి 1945 వరకు సాగిన రెండో ప్రపంచ యుద్ధం మానవ చరిత్రలో అత్యంత విధ్వంసకరమైన యుద్ధంగా గుర్తింపు పొందింది. ఈ యుద్ధం ప్రధానంగా యూరప్, ఆసియా, ఆఫ్రికా, అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్ర ప్రాంతాల్లో జరిగింది. జర్మనీ, ఇటలీ, జపాన్ దేశాలు ఒకవైపు ఉండగా బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్ వంటి దేశాలు మరోవైపు పోరాడాయి. ఆసియా ప్రాంతంలో ముఖ్యంగా చైనా, ఫిలిప్పీన్స్, జపాన్, బర్మా ప్రాంతాలు యుద్ధ ప్రభావాన్ని తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఆ సమయంలో భారత తూర్పు ప్రాంతాలు మిత్రదేశాల సైనిక కార్యకలాపాలకు ముఖ్య కేంద్రాలుగా పనిచేశాయి. అందుకే ఇప్పటికీ ఒడిశా, ఝార్ఖండ్, ఈశాన్య రాష్ట్రాల అడవుల్లో అప్పటి యుద్ధానికి సంబంధించిన పేలని బాంబులు లేదా విమాన అవశేషాలు అప్పుడప్పుడు బయట పడుతుంటాయి.



## రాష్ట్రంలో 3000 కోట్ల బకాయిలు... పేరుకుపోయాయి

### - ఆస్పత్రుల ఆగ్రహం...
### - ఏప్రిల్ 1 నుంచి వైద్య సేవలు నిలిపివేతకు హెచ్చరిక...

**కాకినాడ (మనసులో మాట) మార్చి 27..** ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ ( ఏ ఎస్ హెచ్ ఏ ) రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేసింది. డా. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ఆస్పత్రులకు చెల్లించాల్సిన బకాయిలు భారీగా పెరగడం, పలుమార్లు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, ప్యాకేజ్ రేట్లను సవరించకపోవడం వంటి సమస్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.సుమారు 2600 కోట్లుగా ఉన్న బకాయిలు ప్రస్తుతం 3000 కోట్లకు పైగా పెరిగాయని ఏ ఎస్ హెచ్ ఏ వెల్లడించింది. పునరావృతంగా చర్చలు జరిగినప్పటికీ ఎటువంటి స్పష్టమైన నిర్ణయాలు తీసుకోకపోవడం, మీటింగ్ మినిట్స్ విడుదల చేయకపోవడం, ప్రతిపాదనలకు సమాధానం ఇవ్వకపోవడం తీవ్ర నిరాశకు గురి చేస్తోందని పేర్కొంది.ఇప్పటికే ఆస్పత్రుల నిర్వహణ. వ్యయాల మానవ వనరులు, ఔషధాలు, వినియోగ సామగ్రి, మౌలిక వసతుల గణనీయంగా పెరిగిన నేపథ్యంలో పాత ప్యాకేజ్ రేట్లతో సేవలు అందించడం ఆర్థికంగా అసాధ్యమైందని స్పష్టం చేసింది. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ( యుహెచ్సి ) అమలు కోసం కేటాయించిన సుమారు 4000 కోట్లు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో సరిపోవని ఏ ఎస్ హెచ్ ఏ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో సమస్యలకు తక్షణ పరిష్కారం చూపకపోతే 2026 ఏప్రిల్ 1 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రులు డా. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద సేవలను నిలిపివేయాల్సి వస్తుందని స్పష్టంగా హెచ్చరించింది. ఏ ఎస్ హెచ్ ఏ ప్రధాన డిమాండ్లు మేరకు 3000 కోట్లకు పైగా ఉన్న బకాయిలను తక్షణం విడుదల చేయాలి. ప్రస్తుత ఖర్చులకు అనుగుణంగా ప్యాకేజ్ రేట్లను సవరించాలి. యు హెచ్ సి అమలుకు స్పష్టమైన రోడ్‌మ్యాప్ మరియు తగిన నిధులు కేటాయించాలి. పారదర్శకమైన, సమయపాలిత చెల్లింపు విధానం అమలు చేయాలి. మీటింగ్ మినిట్స్ మరియు అధికారిక సమాధానాలను వెంటనే విడుదల చేయాలి. ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించాలంటే ప్రభుత్వం తక్షణమే నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని ఏ ఎస్ హెచ్ ఏ విజ్ఞప్తి చేసింది.

# ఏఆర్సెలార్ మిట్టల్ భళి... విశాఖ స్టీల్ బలి

## సిఐటీయుసి రాష్ట ప్రధాన కార్యదర్శి సి.హెచ్. నరసింగరావు

**కాకినాడ (మనసులో మాట) మార్చి 27..** అనకాపల్లి నక్కపల్లి దగ్గర 'ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ ఇండియా' కంపెనీ శంకుస్థాపన (మార్చి 23) ఆర్భాటంగా జరిగింది.2029 నాటికి 8.2 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని స్టీల్‌ప్లాంట్ ప్రారంభిస్తుందని ప్రకటించారు. రూ.1.5 లక్షల కోట్లతో 24 మి.మె.టన్నుల ఉత్పత్తికి పెంచి లక్ష మందికి ఉపాధి కల్పిస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు.మిట్టల్ యాజమాన్యంతో ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ముచ్చట్లు అందరూ వీడియోలో చూశాం. నక్కపల్లి దగ్గర స్వాధీనం చేసుకున్న రెండు వేల ఎకరాల్లో 24 మి.ట ఉత్పత్తి చేయడం ప్రపంచ వింత అవుతుంది.




నక్కపల్లిలో స్టీల్‌ప్లాంట్ ప్రారంభించి 20 వేల ఎకరాల భూమి ఉన్న విశాఖ స్టీల్‌ను కబ్జా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిట్టల్‌తో కుట్ర చేస్తున్నాయి. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని సిక్ ప్లాంట్‌గా మారుస్తున్నాయి. ఏ పరిశ్రమలు అభివృద్ధి కావాలన్నా ప్రభుత్వ విధానాలే మూలం.ప్రైవేటీకరణ పేరుతో దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాన్ని మోడీ, చంద్రబాబు జోడీ అమలు చేస్తున్నది. అందులో భాగంగా ఆర్సెలార్ మిట్టల్,జపాన్ నిప్పన్ ద్వయానికి సుమారు రూ.25 వేల కోట్ల రాష్ట్ర సంపదను హారతి పళ్లెంలో పెట్టి సమర్పించడం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ద్రోహం చేయడమే.

భూములను చౌకగా ఇవ్వడం,ఎన్.ఎం.డి.సి నుంచి గనులు ఇప్పించడం, నక్కపల్లి పోర్టును మిట్టల్‌కు కట్టబెట్టడం,విశాఖ స్టీల్‌కు విశాఖ ప్రజలకు నీరందించే ఏలేరు కాలువ నుంచి 30 యం.జి.డి ల నీటిని మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు మళ్లించడం, 30 సంవత్సరాలు జీఎస్టీని రద్దు చేయడం, అన్నిటి కంటే ముఖ్యంగా యూనిట్ విద్యుత్తుకు ఒక్క రూపాయి వసూలు చేయడం ఏ విధంగా సబబు అవుతుందని సి ఐ టీ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హిచ్ నరసింగ రావు ప్రశ్నించారు .మరో వైపున 35 సంవత్సరాల నుంచి సమర్థవంతంగా నడుస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులను కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చిసాధించకపోవడం ఘోరం అని ఆరోపణలు ఉన్నాయి.

విశాఖ స్టీల్‌కు సొంత గనులు ఉంటే దేశంలోనే నెంబర్ వన్ స్టీల్ అవుతుంది.విశాఖ స్టీల్ నాణ్యత వల్ల విశాఖ స్టీల్ ఒక్కటే వరుసగా నాలుగు సంవత్సరాలు విదేశీ ఎగుమతులు చేసి లాభాలు ఆర్జించింది.కానీ 2021లో విశాఖ స్టీల్‌ను నూరు శాతం ప్రైవేట్‌కు అమ్మాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినప్పటి నుంచి ఎగుమతులు ఆగిపోయాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 2021లో కోక్ ఓవెన్ డిపార్ట్‌మెంట్‌లో నిర్మించాల్సిన ఆరవ బ్యాటరీని ఇంతవరకు నిర్మించలేదు. మిగిలిన ఐదు బ్యాటరీలలో నిర్వహణ సక్రమంగా లేక రోజుకు 420 పుషింగ్‌ల సామర్థ్యం ఉన్న కోక్ ఓవెన్ బ్యాటరీలు బలహీనమై 280 పుషింగ్‌లకు ఉత్పత్తి పడిపోయింది.

కోక్ ఓవెన్ గ్యాస్ తగ్గడంతో మొత్తం మిల్స్ ఫర్నిష్‌లో ఉత్పత్తి 70 శాతానికి తగ్గింది.ఈ కారణంగా స్టీల్ రాడ్లు తయారు చేయలేక బిలెట్ల రూపంలో అమ్మడం వల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టపోతున్నది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు లేక ఇనుప ఖనిజాన్ని మార్కెట్లో అత్యధిక ధరలకు కొనడంతో ముడి ఖనిజం కొనుగోలు వ్యయం 74 శాతానికి పెరిగింది. సెయిల్‌లో ముడి ఖనిజం కొనుగోలు వ్యయం 48 శాతంగా వుంది.

విశాఖ స్టీల్‌ప్లాంట్ అప్పులపై వడ్డీ రేటు 10 శాతం చెల్లిస్తోంది. సెయిల్‌కు 3.4 శాతం వడ్డీ రేటుగా ఉంది. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం కావాలని విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై వేసిన భారాలు. 2025-26న కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్ సుమారు రూ.1,800 కోట్లు నష్టాలు భరించింది. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం ద్వారా ప్యాకేజి ఇప్పించి లాభాల్లోకి తెప్పించామని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికవర్గం పై తీవ్రంగా దాడి కొనసాగుతోంది. పనిచేస్తున్న వారిని పూర్తిగా నిరుత్సాహ పర్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది.

పర్మినెంట్ కార్మికుల నియామకాలు గత ఆరేళ్ల నుంచి లేవు. సుమారు 50 శాతం మందిని ఉద్యోగాల నుంచి రిటైర్మెంట్, వి.ఆర్.ఎస్ పేరుతో యాజమాన్యం బయటికి నెట్టివేసింది.

ప్లాంట్‌లో ముగ్గురు కార్మికులు పని చేయాల్సిన మూడు యంత్రాలను ఒకే కార్మికుడు నడుపు తున్నాడు. అయినా బయోమెట్రిక్ పద్ధతితో ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా గైర్హాజరు వేస్తున్నారు.

ఆరు వేల మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులను యాజమాన్యం అక్రమ పద్ధతిలో తొలగించింది. నోటీసులు ఇవ్వకుండా,నష్టపరిహారం చెల్లించకుండా బయోమెట్రిక్ నుంచి పేర్లు తొలగించి మెయిన్ గేట్ నుంచి పనుల్లోకి రాకుండా నిలిపివేశారు. మాట్లాడితే చార్జిషీట్లు,వార్నింగ్ లెటర్లుఇస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఎమర్జెన్సీ వాతావరణం నెలకొంది. అసలు జీతాల్లో సగం జీతాలే చెల్లిస్తున్నారు.

కార్మికవర్గ ఆర్థిక మూలాలను కేంద్ర ప్రభుత్వం కావాలని దెబ్బతీసింది.పొగ పెట్టి పొమ్మన్నట్లుగా ఉన్న జీతాలు, హెచ్.ఆర్.ఎ, బోనస్,ఇన్సెంటివ్,లీవ్ జీతాలు, లోన్లు గత ఐదేళ్ల నుంచి పూర్తిగా కార్మికులకు చెల్లించకుండా నిలిపివేసింది.

అన్ని ప్రభుత్వ రంగాలకు వేతన ఒప్పందాలు జరిగినా, విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 2017 జనవరి 1వ తేదీ నుంచి అమలు కావాల్సిన వేతన ఒప్పందం ఆగిపోయింది. దీనివల్ల పర్మినెంట్ కార్మికులు,ఆఫీసర్లు,కాంట్రాక్ట్ వర్కర్లు సగం జీతాలకే పనిచేస్తున్నారు. ఇప్పుడు పని చేస్తున్న కార్మికులు, ఆఫీసర్లను తొలగించి తక్కువ వేతనాలకు కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రైవేటు వారికి అప్పగించడానికే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలుచేస్తున్నదిని ఆరోపించారు. ప్రైవేట్ యాజమాన్యాలకు లాభాలు రావాలంటే ఉన్న కార్మికులను తొలగించాలి అనే విధానాన్ని కేంద్రం అమలుచేస్తున్నది.

అందు కోసమే ప్రైవేటీకరించే ముందు ఈ పద్ధతులన్నీ కేంద్ర ప్రభుత్వం పథకం ప్రకారం అమలుచేస్తున్నది. ఎన్ని ఇబ్బందులున్నా విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి తగ్గకుండా విశాఖ స్టీల్‌ను కాపాడుకోవడానికి కార్మికవర్గం తీవ్రంగా కృషి చేస్తున్నది. కాని ఉత్పత్తి కంటే కార్మికులను తొలగించడమే ముఖ్యమని ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నది. ఈ తప్పుడు పద్ధతులు ఆపి కార్మిక హక్కులను అమలు చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత ఉందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు అన్నారు.





## ఏలేశ్వరంలో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి యాత్ర...

**ఏలేశ్వరం (మనసులో మాట ) మార్చి 27..** ఏలేశ్వరంగ్రామ శివారు లింగంపర్తి రోడ్ లో సత్తమ్మతల్లి గుడి వద్ద నుండి డొక్కా సీతమ్మ సేవాసమితి సభ్యులు మెల్లిపాక నాగేంద్ర ఆధ్వర్యంలో శ్రీరామ నవమి యాత్ర శుక్రవారం ప్రారంభమైంది. ఈ యాత్ర యాత్రలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు,వాసవి క్లబ్ సభ్యులు,ఆర్ఎస్ఎస్ సభ్యులు,దయానంద సేవ ఆశ్రమ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా శ్రీరామనవమి రోజు బైకులతో ర్యాలీగా నవమి యాత్ర చేయడం జరుగు తుందని,సత్తమ్మ తల్లి గుడి వద్ద నుండి లింగంపర్తి, ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్, పురవీధుల గుండా ఈ యాత్ర కొనసాగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో గోవిందు,గట్టెం వెంకట రమణ,సిరి ఫుడ్ కృష్ణ,పిరాట్ల రవి,పాబోలు దేవి,పాదుర్తి సురేష్, ప్రగళ్లపాటి కామేష్,కటకం కిరీటి తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాల బాలికల చట్టాలపై కళాజాతర కార్యక్రమం



**అయినవిల్లి మనసులోమాట మార్చి 27..** కేంద్ర ప్రభుత్వం బాలికల రక్షణకై నిర్వహించే భేటీ బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాల వద్ద నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో అయినవిల్లి మండలం నేదునూరు పెదపేట అంగన్వాడి కార్యాలయం వద్ద శుక్రవారం ఈ కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మైనర్ బాలికలకు పెళ్లిళ్ల చేయడం వలన వచ్చే అనార్థాలు తద్వారా వారి ఆరోగ్యం పట్ల వచ్చే నష్టాలు బాలబాలికలు వారి చట్టాలు ఇలా పలు అంశాలపై వారు బాలబాలికలకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేదునూరు పెద పేట అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ జయవాని అంగన్వాడి కార్యకర్త బూల చిట్టి తల్లి ఆశా కార్యకర్త ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జగన్మోహిని కేశవస్వామి కళ్యాణం



**కొత్తపేట మనసు లో మాట మార్చి 27 ..** ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి కళ్యాణాన్ని శుక్రవారం వైభవం నిర్వహించారు. ఆలయ కళ్యాణ మండపం విద్యుత్ దీపాలంకరణ పూలమాలలతో అందంగా నా కల్యాణ మండపంలో లో స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. తొలతగా మంగళ వాయిద్యాలతో పల్లకిపై గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయాన్ని కళ్యాణ సందర్భంగా విద్యుత్ దీపాలంకరణలతో చలువ పందిరిల పూలమాలు అందంగా ఆలయాన్ని తీసిదించారు. నిర్వహించారు. శ్రీనివాసుల వెంకటాచార్యులు, పెద్ద పండిట్ ఫణి అవధాని, శేషు,ఆధ్వర్యంలో కళ్యాణాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. ఆలయ చైర్మన్ నాగేశ్వరరావు, ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి భక్తులకు అసౌకర్యం ఉలగకుండా తగు ఏర్పాటు చేశారు. కళ్యాణ్ సమయంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను బహుకరించారు.సోమయాజులు కళ్యాణాన్ని వ్యాఖ్యానించారు. గ్రామస్తులు పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవటంలో హెల్పింగ్ హేండ్స్ ముందంజ



**కాజులూరు (మనసులో మాట) మార్చి 27..** ఆపదలలో ఉన్న పేదలను ఆదుకోవటంలో హెల్పింగ్హాండ్స్ స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమైనవని కాకినాడ ప్రియా హోటల్ మెనేజ్మెంట్ కళాశాల అధినేత తాడి నరేంద్రకుమార్ అన్నారు. కరప మండలం ఉప్పలంకకు చెందిన తొమ్మిదేళ్ళ చిన్నారి కర్రి దుర్గాబవాని పుట్టుకతోనే పాదాలు వెనుకకు మెలితిరిగి ఉండటంతో నడచేందుకు వీలులేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది. పాదాలు సరిచేసేందుకు రూ నాలుగు లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. విషయం తెలసుకున్న ఆర్యవటంకు చెందిన హెల్పింగేహేండ్స్ సంస్థ ప్రధాన కార్యదర్శి అనసూరి శ్రావని హైద్రాబాద్కు చెందిన ఆర్ఎక్స్-100 సిమిమా హీరో కార్తికేయ తండ్రి, సంస్థ చైర్మన్ జి విఠల్ రెడ్డిని సంప్రదించగా రూ లక్ష ఆర్థిక సహకారం అందజేసారు. హెల్పింగ్హాండ్స్ సంస్థ సభ్యులు సమకూర్చిన మరో రూ.40 వేలు మొత్తాన్ని కలిపి చెక్కుల రూపంలో శుక్రవారం కైరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారికి సభ్యులు అందజేసారు. ఈ సందర్భంగా ప్రియా హోటల్ మెనేజ్మెంట్ కళాశాల అధినేత తాడి నరేంద్రకుమార్ మాట్లాడుతూ చిన్నారి ఆపరేషన్కు అవసరమైన మరికొంత మెత్తాని తమ కళాశాల తరపున సమకూర్చనున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో హెల్పింగ్హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు కె సూర్యకుమారి, జడా రామతులసి, సునీత, ఉమామహేశ్వరి, సుష్మ, వరలక్ష్మి, శ్రీను, హర్ష, శివ, నరేష్, ఉదయశ్రీ, మంగలక్ష్మి, దుర్గాశ్యామల, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిడసన మెట్ట లో నూతన శ్రీ రామాలయం ప్రారంభం

### - పాల్గొన్న ఎం ఎల్ సి తోట



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) మార్చి 27..** కపిలేశ్వరపురం మండలం నిడసన మెట్ట గ్రామంలో శుక్రవారం శ్రీ సీత కోదండరారామ నూతన ఆలయ ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎం ఎల్ సి తోట త్రిమూర్తులు పాల్గొన్నారు.మండపేట పుర పాలక సంఘం మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గ రాణి పాల్గొన్నారు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కపిలేశ్వరపురం జడ్పీటీసీ నిడసనమెట్ట అబ్బు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దూలం వెంకన్న బాబు, మాజీ ఏ ఏం సి చైర్మన్ నక్క సింహాచలం , వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# భక్తి పారవశ్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం

## - భక్తులతో కిక్కిరిసిన ఇన్నీస్ పేట పాత రామాలయం

**రాజమహేంద్రవరం, మార్చి 27:** శ్రీరామనవమి సందర్భంగా ఇన్నీస్ పేట లోని పాత రామాలయంలో శ్రీ సీతారాముల దివ్య కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించబడింది. ఈ వేడుకలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి, భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయం పరిసరాలు భజనలు, మంగళ వాయిద్యాలు, రామనామ స్మరణలతో మారుమోగాయి.
ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. పూజారులు శాస్త్రోక్తంగా నిర్వహించిన సీతారాముల కల్యాణం కార్యక్రమం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. వేద మంత్రోచ్చారణల మధ్య సీతాదేవి, శ్రీరాముల వివాహ ఘట్టాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించగా, ఆ దృశ్యాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానికులు కలిసి వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వచ్చిన భక్తులకు ప్రసాదం అందజేశారు. భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొని, శ్రీరాముని కటాక్షం పొందాలని ప్రార్థించారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ పాల్గొనడం వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాజమహేంద్రవరం నగరంలోని పలు వార్డుల్లో కూడా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రతి వీధిలో రామనామ స్మరణ, భజనలు, హారతులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా ఆలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్ల మురళి, మెరపల శ్యామ్ లరావు, కొల్లి కృష్ణ, దీపు, నాగేశ్వరరావు, శ్యామ్, గణేష్, మురళి, సత్తిపండు, మణికంఠ, బి. శ్రీను, బాష్కర్, వీర్రాజు, దొంగల రాము, వెంకటేశ్వరరావు, సాయి తదితరులు పాల్గొని, కార్యక్రమ విజయవంతానికి సహకరించారు. పాత రామాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తి, భక్తజన కలబోత తో అద్భుతంగా సాగి, నగరంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింత పెంచింది.

# బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు

## - కొత్తపేట డిఎస్పి మురళీమోహన్ రావు, హైవే పిడి కృష్ణమూర్తి



**ఆలమూరు, మనసులో మాట మార్చి 27** జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ రావు, జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ బి కృష్ణమూర్తి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ నుండి మడికి వరకు 216 (ఏ) జాతీయ రహదారిపై ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను వారు క్షేత్రస్థాయిలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జీ నరేష్ తో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా జొన్నాడ – కోటిపల్లి ఏటు గట్టు వద్ద, జొన్నాడ ఆంజనేయస్వామి వారి ఆలయం, మూలస్థాన అగ్రహారం సెంటర్, చొప్పెల్ల లాకులు, చెముడులంక, మడికి మొత్తం ఆరు బ్లాక్ స్పాట్లను గుర్తించారు. ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలలో గల కారణాలు, నివారణా చర్యలపై చర్చించారు. జంక్షన్లు, ముఖ్యంగా జాతీయ రహదారితో స్థానిక రహదారులు కలిసే ప్రదేశాల్లో ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇలాంటి చోట్ల ప్రమాద నివారణా చర్యలను తీసుకోవాల్సి ఉందన్నారు. అలాగే జాతీయ రహదారుల జంక్షన్ల వద్ద సెంటర్ లైటింగ్ పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. ముఖ్యంగా జొన్నాడ ఏటిగట్టు వద్ద ప్రమాదాలను నివారించేందుకు అవసరం మేరకు రెండు రోడ్ల మధ్య మార్గాన్ని మూసివేయాలని, లేదా దానికి తగిన ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా సెంటర్ లైటింగ్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారిపై ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు తగిన ప్రణాళికను రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల టీం లీడర్ ఏ శ్రీనివాసు, ప్రాజెక్ట్ మేనేజర్ కే బాలసుబ్రమణ్యం, రూట్ మేనేజర్ పి రమేష్, టోల్ మేనేజర్ కె వి వి ఎస్ ఎన్ రెడ్డి, పోలీస్, హైవే సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు బజారు విషయం లో అఖిలభారత రైతు కూలీ సంఘం వాదన హాస్యాస్పదం...

## - మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు




**కాకినాడ (మనసులో మాట) మార్చి 27..** దళారుల అక్రమాలకు అడ్డాగా ఉన్న రైతు బజారు దందాలను అరికట్టాలని, నిజమైన రైతులకు న్యాయం చెయ్యాలని, వినియోగదారుల హక్కులను పరిరక్షించాలని కోరుతూ రైతు బజారును ప్రక్షాళన చేయాలని ఒక పవిత్రమైన ఉద్దేశంతో గత 20 సంవత్సరాలుగా ప్రజల పక్షాన, రైతులు పక్షాన పోరాడుతుంటే సహకరించవలిసిన అఖిలభారత రైతు కూలీ సంఘం సభ్యులు నాకు వ్యతిరేకంగా ధర్నా చేయడం చాలా హాస్యాస్పదంగా ఉందని 93 బీసీ కులాల అధ్యక్షుడు, రైతు బజారును ప్రక్షాళన చేయమని కోరిన ఫిర్యాదు దారుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బాబు అన్నారు.

కాకినాడలో భాస్కర్ గణేష్ బాబు పత్రిక ప్రకటన విడుదల చేస్తూ కమ్యూనిస్ట్ భావజాలం ఉన్న రైతు కూలీ సంఘం అంటే తనకు చాలా గౌరవమని, గత మూడు దశాబ్దాలుగా 93 బీసీ కులాల ఐక్య వేదిక కమ్యూనిస్ట్ తరహాలో నిస్వార్ధంగా ప్రజా ఉద్యమాలు చేయడం ప్రజలందరికి తెలుసనీ సందర్భంగా అన్నారు. అయితే కాకినాడ రైతు బజారు ప్రక్షాళన విషయంలో నష్టపోతున్న రైతులు పక్షాన పోరాటం చేయకుండా కొంతమంది దళారులకు వత్తాసు పలకడం చాలా హాస్యాస్పదంగా ఉన్నదని ఈ ధోరణి వలన ప్రజలకు, రైతులకు తప్పుడు సంకేతం వెళ్తుందని, ఇది రైతు కూలీ సంఘం లక్ష్యాలకు కూడా విరుద్ధమని భాస్కర్ అన్నారు. రైతు బజారు ప్రక్షాళన కోసం, రైతుల ముసుగులో అక్రమంగా లక్షలాది రూపాయిలు అవినీతి వ్యాపార దందా చేస్తున్న దళారులను తొలగించాలని ఒక ప్రజా సంబంధమైన ఫిర్యాదును నేను ప్రభుత్వ అధికారులకు ఇస్తే దానిలో వాస్తవం ఉన్నదని గ్రహించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపడుతున్న సమయంలో ఇటువంటి ధర్నాలు చేయడం వెనుక దళారులు ఉండొచ్చన్న అనుమానం వ్యక్తం అవుతుందని భాస్కర్ అన్నారు. నిజంగా నష్టపోతున్న రైతుల పక్షాన పోరాటం చెయ్యాలంటే రైతు కూలీ సంఘం సభ్యులు కూడా తన ఉద్యమానికి మద్దత్తు ఇచ్చి రైతు పక్షపాతి అని నిరూపించుకోవాలని కోరారు. ఏదిఏమైనా రైతు బజారును ప్రక్షాళన చేయమని ప్రభుత్వానికి, ఉన్నత అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని తప్పకుండా తన ఫిర్యాదులో ఉన్న అంశాలను అధికారులు పరిశీలించి నిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటారు తప్ప నా సొంత నిర్ణయాలకు అనుగుణంగా లేదా దళారుల ముసుగులో చేయిస్తున్న ధర్నాల ఒత్తిడికి తలొగ్గి చర్యలు తీసుకోరని మాకిరెడ్డి భాస్కర్ అన్నారు. కొంతమంది దళారుల మాటలు విని రైతుల పక్షాన ఉండవల్సిన రైతు కూలీ సంఘం సభ్యులు రైతులకు వ్యతిరేకంగా ధర్నాలు చేస్తుంటే వారి సంఘం ఉనికికే ప్రమాదమని భాస్కర్ అన్నారు. ఇప్పటికైనా రైతు కూలీ సంఘం నాయకులు వాస్తవాలు తెలుసుకుని తాను చేస్తున్న పోరాటానికి సహకరించి రైతులకు, వినియోగదారులకు న్యాయం చేయాలని కోరుతూ కబ్జాదారుల అక్రమణలో ఉన్న ప్రభుత్వ స్థలానికి మోక్షం కలిగించడంలో రైతు కూలీ సంఘం సభ్యులు సహకరించాలని మాకిరెడ్డి భాస్కర్ గణేష్ కోరారు.

## ధనకొండని బాంబులతో పెళచేస్తున్న వారి పై

# అధికారుల చర్యలు ఏవి...?

## - జిల్లా కలెక్టర్, మండల తహసీల్దార్ లు ఏమీ చేస్తున్నారు...



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 27..** ఎర్రవరం రెవిన్యూ సీపీఎఫ్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్నా ప్రభుత్వ ధనకొండను సర్వే నెంబర్ 366 లో 42.65 సెంట్లు భూమిని బాంబు బ్లాస్టింగ్ తో పేల్చి ఆక్రమించు కుంటున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త బిక్కవోలు గ్రామానికి చెందిన పల్ల వెంకటరెడ్డి పై తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా పార్టీ గిరిజన సంఘం నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఏలేశ్వరం మండలం ఎర్రవరం రెవిన్యూ పరిధిలో హైవే రూట్ చేరి ఉన్న పూర్వం ఘన చరిత్ర కలిగిన ప్రభుత్వ ధనకొండను బాంబులు తో పెట్టి బ్లాస్టింగ్ చేస్తున్నా పల్ల వెంకటరెడ్డివ్యక్తి పై ఏలేశ్వరం మండల తాసిల్దార్ గానీ కాకినాడ జిల్లా కలెక్టర్ కానీ జిల్లా మైనింగ్ అధికారులు కానీ ఎర్రవరం పంచాయతీ సెక్రెటరీ గానీ ఏ చర్య తీసుకోవటం లేదు. ఈ విషయం ఏలేశ్వరం మండల తాసిల్దారు కి జిల్లా కలెక్టర్ కి పిర్యాదు జేసి నప్పటికీ నేటికీ కూడా పట్టించుకోలేదని వారు ఆరోపించారు. యధావిధిగా ప్రముఖ పారిశ్రామికవేత్త బిక్కవోలు గ్రామానికి చెందిన పల్లా వెంకటరెడ్డి ధనకొండ పక్కన సర్వే నెంబర్.392. లో 10. ఎకరాల 70 సెంట్లు భూమిని కొనుగోలు చేసి ప్రక్కన ఉన్న ధనకొండ ను బాంబు బ్లాస్టింగ్ పెట్టి పేల్చివేసి రాత్రి సమయంలో ఎకరం సుమారుగా ఆక్రమించి తన సొంత భూమిలో కలుపుకొని ప్లాట్ చేసుకొంటూన్నాడు. ఈ విషయం తవ్వుతున్న ప్రోక్లైన్ మిషన్లు తో సహా ఫోటోలు తీసి ఏలేశ్వరం మండల తాసిల్దార్ కి పెట్టినప్పటికీ కనీసం బాంబు బ్లాస్టింగ్ని నిలుపుదల చేయించలేక పోయారు. రాత్రి సమయంలో పళ్ళ వెంకటరెడ్డి బాంబు బ్లాస్టింగ్ పెట్టి ప్రభుత్వ కొండను తవ్వుతూ ఉంటే ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. తక్షణం బాంబు బ్లాస్టింగ్ నిలుపుదల చేసి జిల్లా స్పెషల్ సర్వే జరిపించి కొండ చుట్టూ ఫినిషింగ్ వేయించి ఆక్రమించిన భూమిని స్వాధీనం చేసుకునే వరకు అచ్చట ఏటువంటి పనులు చేయకుండా తగిన చర్యలు తీసుకుని ఘన చరిత్ర కలిగిన పూర్వ ప్రభుత్వ ధనకొండను రక్షించాలని సిపిఐ ఎంఎల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు విజ్ఞప్తి చేసారు . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గండేటి పెదనాగమని గిరిజన సంఘం నాయకులు సోమల కుశల మాడెం బాబురావు వల్లి కొండలరావు కందుల క్రాంతి కుమార్ కందుల కృపా ప్రసాద్ పడాల తాతారావు పాల్గొన్నారు.

# రహదారి ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట మనసులో మాట మార్చి 27 ..** రావులపాలెంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు డి.ఎస్.పి సుంకర మురళీమోహన్, హైవే పిడి బి కృష్ణమూర్తి, ఆర్ అండ్ బి డి ఈ రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఎమ్మార్వో ముక్తేశ్వరరావు రావులపాలెం పంచాయతీ సెక్రటరీ దుర్గాప్రసాద్ తదితర అధికార బృందంతో రావులపాలెం ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలన్నారు. రహదారి ఆక్రమణలను తొలగించాలన్నారు. సర్వీస్ రోడ్లను వెడల్పు చేసి, డ్రెయిన్లు నిర్మించి సౌకర్యవంతంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ను కూడా తరలించాల్సి ఉందన్నారు. ప్రమాదాల నివారణ కు తగిన విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం రహదారి ఆక్రమణలను అధికారులతో కల్సి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి,గుత్తుల రాంబాబు,చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి బాలాజీ,కొప్పిశెట్టి ప్రసాద్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సముద్ర తాబేళ్ల సంరక్షణ మనందరి బాధ్యత

## - ఫారెస్ట్ రేంజర్ ఎస్.ఎస్.ఆర్ వరప్రసాద్





**తాళ్ళరేవు (మనసులో మాట) మార్చి 27:** ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తాళ్ళరేవు మండలం హోప్ ఐలాండ్ నందు ఆలివ్ రెడ్లీ సముద్ర తాబేళ్ల పిల్లల విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బధిర పాఠశాల, కాకినాడ విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫారెస్ట్ రేంజర్ ఎస్.ఎస్.ఆర్ వరప్రసాద్ మాట్లాడుతూ సముద్ర తాబేళ్లు ప్రకృతి సమతుల్యతకు అత్యంత ముఖ్యమైన భాగం అన్నారు. వీటి సంరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర అపూర్వమైనదని మనం తీసుకునే చిన్నచిన్న చర్యలే ఈ విలువైన జీవజాల భవిష్యత్తును రక్షించగలవని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్, కాకినాడ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ బధిర విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం ద్వారా ఈ కార్యక్రమానికి మరింత గొప్పతనం వచ్చిందన్నారు. వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు కూడా ప్రకృతి ప్రేమను, జీవ వైవిధ్యంపై అవగాహనను అనుభవాత్మకంగా అందించడం ద్వారా సమాన అవకాశాల సందేశం స్పష్టంగా ప్రతిఫలించిందని తెలిపారు. యూనియన్ బ్యాంక్, బానుగుడి శాఖ మేనేజర్ సుభద్ర మాట్లాడుతూ, ప్రకృతి సంరక్షణలో సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావాలన్నారు. బ్యాంక్ తరఫున ఇలాంటి పర్యావరణ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మా మద్దతు కొనసాగుతుందని తెలిపారు. కాజులూరు మండలం విద్యాశాఖాధికారి డి. డేవిడ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, సంరక్షణ బాధ్యతలను పెంపొందించడం ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు వారికి జీవవైవిధ్యంపై లోతైన అవగాహనను కలిగిస్తాయన్నారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె. ధనుంజయ రావు ఆలివ్ రెడ్లీ తాబేళ్ల ప్రత్యేకతను, వాటి జీవన చక్రాన్ని, సంరక్షణ అవసరాన్ని వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బధిర పాఠశాల విద్యార్థులు, యూనియన్ బ్యాంక్ సిబ్బంది కలిపి మొత్తం 64 మంది పాల్గొన్నారు. సెక్షన్ ఆఫీసర్ ఎస్ వీరభద్రరావు, ఉపాధ్యాయులు జి.వి.వి సత్యనారాయణ, ఎ.వి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి పరిరక్షణలో ప్రతి చిన్న అడుగు, భవిష్యత్తు తరాలకు ఒక అమూల్యమైన కానుక అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# కన్నుల పండుగ గా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

**మండపేట (మనసులో మాట ) మార్చి 27..** మండపేట కలువ పువ్వు సెంటర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువైన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమం లో వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ బోడా వీర్రాజు నాగరత్నం, రీజియన్ చైర్మన్ సంకా సీత రాజరాజేశ్వరి కుమార్ బాబు దంపతులు ప్రధాన యాజమాన్య దంపతులు గా వ్యవహరించి కళ్యాణం నిర్వహించారు. అధ్యక్షురాలు బాదం సూర్యప్రకాష్ లక్ష్మీ కుమారి దంపతులు , జోన్ చైర్మన్స్ పెరుమాళ్ళ మహాలక్ష్మి రాంబాబు దంపతులు, నార్కెడిమిల్లి నాగబాబు నాగజ్యోతి దంపతులు,కాళ్ళకూరి శాంతి శకుంతల కమల్ దంపతులు,వాకచర్ల వీర వెంకట సత్యనారాయణ వాసంతి దంపతులు ,పోతల రాజేష్ పార్వతి దంపతులు శ్రీ సీతారామచంద్రుల కళ్యాణం లో పాల్గొన్నారు. స్వామివారి కల్యాణాన్ని భక్తులు తిలకించారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ ఈవో శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ వాకచర్ల గుప్తా, బీజేపీ సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, ఆలయ ధర్మ కర్త కోన ఉష నున్న దుర్గా ప్రసాద్, బండారు సతీష్,మోరం బాలాజీ, దుర్గ, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా విజయ దుర్గా పిఠాధిపతులు గాడ్ ఆశీర్వాదం తీసుకున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు



**అనపర్తి (మనసులో మాట) మార్చి 27:** హైదరాబాద్ జే ఆర్ సి జూబ్లీ హిల్స్ కన్వెన్షన్ లో ఏప్రిల్ 2 వ తేదీన జరగబోయే అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ నల్లమిల్లి సనాతని పాణ్యం శాసనసభ్యురాలు, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి వెంకటరెడ్డి దంపతుల కుమారుడు, జనార్దన్ రెడ్డి ల వివాహ వేడుకకు హాజరు కావాలని విజయ దుర్గా పిఠాధిపతులు గాడ్ ని కోరుతూ శుభలేఖను అందించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు.

# అమలాపురం పెట్రోల్ బంక్ లలో నో స్టాక్ బోర్డులు

## - అయోమయంలో వాహనదారులు



**అమలాపురం(మనసులో మాట) మార్చి 27 :** ఇరాన్ –ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం నేపథ్యంలో ఒకపక్క గ్యాస్ పెట్రోల్ కొరత వస్తుందనే ప్రచారంతో అధికారులు గ్యాస్ పెట్రోల్ డీలర్లను అప్రమత్తం చేసినప్పటికీ పెట్రోల్ కొరత సృష్టించుతున్నారనే అనుమానసలు తేటతెలమవుతున్నాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురంలో పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ లేదని నో స్టాక్ బోర్డు పెట్టారు. దీంతో వాహనదారుల్లో అయోమయ పరిస్థితులునెలకొన్నాయి. పెట్రోల్ బంక్ యజమానులను పెట్రోల్ ఎప్పుడు వస్తుందని వాహనదారులు అడుగుతున్నా వారు సరైన సమాధానం చెప్పడం లేదని వాహనదారులు వాపోతున్నారు. కొన్ని బంకుల్లో ఇదే అదునుగా పెట్రోల్ ఉన్నప్పటికీ నో స్టాక్ బోర్డు పెడుతున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. దీనిపై ప్రభుత్వాధికారులు వెంటనే పెట్రోల్ బంకులు తనిఖీలు చేసి నిజంగా పెట్రోల్ కొరత సృష్టించిన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# కనకాల పేటలో ఘనంగా సీతారాముల కళ్యాణం



**యానాం (మనసులో మాట) మార్చి 27:** కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. కనకాల పేట రామాలయంలో సర్వాంగా సుందరంగా ముస్తాబు చేసిన ఆలయలో శుక్రవారశీ సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండుగగా జరిపించారు. కనకాల వెంకటరావు శిరీష దంపతులచే స్వామివారి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు. ఈ సందర్భంగా భక్తులకు పరమ పవిత్రమైన పానకం ప్రసాదాన్ని అందజేశారు. పలు ఆలయాల వద్ద భజన ఏకాహం కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే పలు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

# శ్రీరామ శోభా యాత్ర



## పురవీధులగుండావేలాదిమందితో

# కోలాహలంగా భారీ బైక్ ర్యాలీ

-హాజరైన ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మాజీ ఎంపీ భరత్, అనుశ్రీ సత్యనారాయణ తదితరులు













# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

## రాయలసీమ

| | |
|---|---|
| కర్నూలు | అనంతపురం |
| చిత్తూరు | కడప |

శనివారం 19 మార్చి 2026





## అనంతపురంలో ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ ఆధ్వర్యంలో





# ఘనంగా ఆత్మనిర్భర్ భారత్ ఉత్సవం

**విజయవాడలోని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కెవిఐసి) రాష్ట్ర కార్యాలయం వారు నిర్వహించిన శిక్షణ పూర్తి చేసుకున్న**

**మొత్తం 430 మంది సాంప్రదాయ చేతివృత్తి కళాకారుల లబ్ధిదారులకు పనిముట్లు/పరికరాల పంపిణీ**

**భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీకి చెందిన కేవీఐసి ఛైర్మన్ మనోజ్ కుమార్**

**అనంతపురం స్పెషల్ కరెస్పాండెంట్**

**అనంతపురం, మార్చి 27 ( మనసులో మాట) :** అనంతపురం నగరంలోని న్యూటౌన్‌లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గ్రామొద్యోగ్ వికాస్ యోజన (+వ్) కింద, విజయవాడలోని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కెవిఐసి) రాష్ట్ర కార్యాలయం వారు నిర్వహించిన శిక్షణ పూర్తి చేసుకున్న మొత్తం 430 మంది సాంప్రదాయ చేతివృత్తి కళాకారుల లబ్ధిదారులకు పనిముట్లు/పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీకి చెందిన కేవీఐసి ఛైర్మన్ మనోజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేవీఐసి ఛైర్మన్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. అనంతపురంలో ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి) ఆధ్వర్యంలో 'ఆత్మనిర్భర్ భారత్' ఉత్సవం ఘనంగా నిర్వహించబడిందన్నారు. 'వోకల్ ఫర్ లోకల్', 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' మరియు 'వికసిత్ భారత్' సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది కేవలం రాజకీయ కార్యక్రమం కాదు, మన సంస్కృతిని మరియు స్వయంశక్తిని చాటిచెప్పే ఉత్సవం అని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనేకమంది చేతివృత్తుల కళాకారులకు ఆధునిక యంత్రాలు మరియు పనిముట్లను పంపిణీ చేశామన్నారు. ఉపకరణాలు పొందని వారు తమ వివరాలను కార్యాలయంలో సమర్పించాలని, శిక్షణ అనంతరం ప్రతి ఒక్కరికీ ఆధునిక పనిముట్లు అందజేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. గత 11 ఏళ్లలో ఖాదీ ఉత్పత్తుల విక్రయాలు గణనీయంగా పెరిగాయని, గతంలో 30-32 వేల కోట్లుగా ఉన్న అమ్మకాలు, ప్రస్తుతం 1.70 లక్షల కోట్లకు చేరడం విశేషమన్నారు. ఖాదీ కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదు, అది ఒక ఉద్యమం మరియు ఒక గొప్ప ఆలోచన అని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వారసత్వమైన ఖాదీని గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 11 ఏళ్లలో ఎంతో ఉన్నత స్థానానికి తీసుకెళ్లారని కొనియాడారు. ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, వడ్రంగులు మరియు కుమ్మరి వంటి సంప్రదాయ వృత్తుల వారికి ప్రభుత్వం శిక్షణ మరియు పనిముట్లు (ఎశీశ్రీనిఈం) అందజేస్తోందని చెప్పారు. వారికి శిక్షణతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలు, ఎగ్జిబిషన్లు, ఆన్‌లైన్ విక్రయాలు మరియు ావీజుఈా పథకం ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉద్యోగాల కోసం బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వారి ఇంటి వద్దే ఉపాధి పొందేలా పటిష్టమైన వ్యవస్థను ప్రధాని రూపొందించారని ఆయన అన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో తమ బృందం దేశవ్యాప్తంగా పర్యటిస్తోందని, నిన్న ఛత్తీస్‌గఢ్‌లో, అంతకుముందు గుజరాత్, మహారాష్ట్ర, హర్యానా, అస్సాం, కేరళ వంటి రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. అనంతపురంలో సుమారు 500 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు మరియు ఇతర పనిముట్లు పంపిణీ చేశామని, మిషన్లు అందని మహిళలకు తదుపరి విడతలో ఖచ్చితంగా అందజేస్తామని, భవిష్యత్తులో పిండి గిరణి (ఖీశ్రీశిబతీ ఎఱశ్రీశ్రీ) వంటి యంత్రాలను కూడా అందిస్తామన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని, ప్రతి భారతీయుడిని స్వయంశక్తివంతుడిగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. యువత కేవలం ఉద్యోగాల కోసం వెతకడమే కాకుండా, ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (ావీజుఈా) ద్వారా 50 లక్షల వరకు రుణం మరియు 35 శాతం వరకు సబ్సిడీ పొందే అవకాశం ఉందని వివరించారు. అతిగా మొబైల్ వాడకానికి దూరంగా ఉండాలని, సంతోషంగా ఉంటూ ఇతరులను నవ్వించాలన్నారు. చివరగా 'భారత్ మాతా కీ జై' మరియు 'జై శ్రీరామ్' నినాదాలతో ప్రసంగాన్ని ముగించారు. ఈ సందర్భంగా 430 మంది సాంప్రదాయ చేతివృత్తి కళాకారుల లబ్ధిదారులకు 414 పనిముట్లు/పరికరాలను కేవీఐసి ఛైర్మన్ పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు.



### కొలమాసనపల్లిలో ఘనంగా

## శ్రీరామ నవమి వేడుకలు

**పూజల్లో పాల్గొన్న పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**

పలమనేరు మార్చి 27( మనసులో మాట) : పలమనేరులో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని గంటావూరు గంగమ్మ ఆలయంలో, శ్రీ రాముని ఆలయాల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా పలమనేరు మండలం కొలమాసన పల్లిలో వెలసి యుండు వైకుంఠ రామాలయం నందు నిర్వహించిన శ్రీరామనవమి పూజలకు ఆయన హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం తెలియజేశారు. అనంతరం జరిగిన పూజలతో పాటు సీతారామ కళ్యాణోత్సవంలోసైతం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో రాణించాలని ఆ దేవుని కృప మనందరికీ కలగాలని కోరుకున్నారు. ఈ పూజా కార్యక్రమాలలో పలమనేరు పట్టణ,గంగవరం నాయకులతో పాటు మండల నాయకులు నాగరాజు రెడ్డి, గణేష్,వెంకట ముని రెడ్డి, సెల్వ రాజు, జగదీష్ నాయుడు, రామ్మూర్తి నాయుడు,నరేష్ రెడ్డి, మంజులమ్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

### పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని శ్రీ కోదండ రామాలయంలో

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**ముఖ్య అతిథులుగాజిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్, ఆయన సతీమణి హేమ జగదీష్**





**అనంతపురం, మార్చి 27 ( మనసులో మాట) :** అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్, ఆయన సతీమణి శ్రీమతి హేమ జగదీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా... స్వామి వార్ల పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు దేవతా మూర్తులకు సమర్పించారు. ఎస్పీ దంపతుల చేతుల మీదుగా శ్రీ సీతారాముల వారికి కళ్యాణం జరిపారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతంగా జీవించాలని ఎస్పీ దంపతులు శ్రీ సీతారాముల స్వామి వార్లను వేడుకున్నారు. శ్రీ సీతారాముల వారి కళ్యాణం తర్వాత భారీ ఎత్తున జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి శ్రీ అశ్విన్ మణిదీప్ గారు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వరరెడ్డి, మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, డిటిసి డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, సి.ఐ లు ధరణీకిశోర్, హేమంత్ కుమార్, జయపాల్ రెడ్డి, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, రాముడు, జిల్లా పోలీసు కార్యాలయం బి సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, సూర్యకుమార్, లక్ష్మినారాయణ, సరోజ, శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్ , నాగరాజు, లింగమయ్య, పలువురు ఆర్ ఎస్ ఐ లు, రిటైర్డ్ పోలీసు అధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





### కవి,శిల్పి జక్కన్నకు చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య వారిచే

## జీవన సాఫల్య పురస్కారం

పలమనేరు మార్చి 27( మనసులో మాట) : పలమనేరు నియోజకవర్గంలోని పెద్దపంజాణి మండలం నేలపల్లి గ్రామానికి చెందిన కవి చిత్రకారుడు, రాష్ట్ర ప్రభుత్వ హంస పురస్కార గ్రహీత, శిల్పి జక్కన్న ( తొండవాని పురుషోత్తమాచార్య) కి మార్చి 29వ తేదీ ఆదివారం సాయంత్రం పలమనేరులో జరిగే సాహిత్య కార్యక్రమంలో జీవన సాఫల్య పురస్కారాన్ని అందచేయనున్నట్టు ఉమ్మడి చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య సమన్వయకర్తలు సాకం నాగరాజ, పలమనేరు బాలాజీ, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.తులసీనాథం నాయుడు, శ్రీమతి పుష్ప ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సాహిత్య శిల్పకళ చిత్రకళా రంగాలలో ఆరు దశాబ్దాల కు పైగా నిర్విరామంగా కృషి చేస్తున్న జక్కన్న గారి కృషిని గుర్తించి గౌరవిస్తూ వారికి జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహిత్యాభిమానులు, కళాభిమానులు పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.వివరాలకు 9440012969 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

# మంచి ఆరోగ్యాన్ని అందిచడమే మా ప్రభుత్వ లక్ష్యం

- 2700 కోట్లతో వాటర్ గ్రిడ్ ఏర్పాటు
- నియోజకవర్గంలో 8.72 కోట్లతో 52 విలేజ్ క్లినిక్, అర్బన్ హెల్త్ సెంటర్ ల ఏర్పాటు
- పట్టణంలో ఎమ్మెల్యే చేతుల పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, భూమి పూజ





**పలమనేరు మార్చి 27 ( మనసులో మాట) :** పేద ప్రజలందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ పరిధిలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించడంతో పాటు భూమి పూజ చేపట్టారు. అందులో భాగంగా తొలుత పట్టణ సమీపంలోని సిల్క్ ఫార్మ్ వద్ద నూతన బోరు మోటర్ ను, రాధా బంగ్లా ప్రాంతంలో, గంటావూరు ప్రాంతంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తూ ట్రాన్స్ఫార్మర్ లను, గంటావూరు కాలనీ నందు 91 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా జూనియర్ కళాశాల వద్ద వాటర్ సంపు ఏర్పాటుకు, బాపూజీ ఉద్యానవనంలో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... పేదలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలో విలేజ్ క్లినికులతో పాటు అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయించడం జరుగుతున్నదన్నారు.వీటి ద్వారా ప్రజలకు 70 రకాల వైద్య పరీక్షలను చేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. పలమనేరు నియోజకవర్గంలో 8.72 కోట్లతో 52 విలేజ్ క్లినిక్, అర్బన్ హెల్త్ సెంటర్ ల ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలియజేశా రు. ఇక పల్లెలతో పాటు పట్టణంలోనూ ఇంటింటికి తాగునీటిని అందించేందుకు రూ.2600 కోట్లతో వాటర్ గ్రిడ్ అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. దీని ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని ప్రతి ఇంటికి అందించడం జరుగుతుందన్నారు. వీటితోపాటు పట్టణంలో అన్ని మౌలిక సదుపాయాలను అంచలంచలుగా పూర్తి చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. త్వరలో పట్టణంలో 3.5 కోట్లతో రోడ్లను ఏర్పాటు చేయనున్నామని అందులో ప్రధానంగా గంటావూరు ప్రాంతంలో అధిక శాతం ఖర్చు చేసునట్లు తెలిపారు. కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాల్లో పలమనేరు ఆర్డిఓ భవాని, అడిషనల్ డిఎం అండ్ హెచ్ వో వెంకట ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఎన్. వీ రమణా రెడ్డి, ట్రాన్స్ కో ఏడి జీవన్ కుమార్ రెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, ఏఎంసీ చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ దిలీప్ కుమార్, కూటమి నాయకులు కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా, నాగరాజు, శ్రీధర్, మదన్, దీపిక కృష్ణమూర్తి, కిరణ్, బీఆర్సి కుమార్,సుధాకర్, శ్రీనివాసులు, సురేష్,లోకేష్, గంటా ఊరు వెంకటరమణ, పర్వీన్, విజయ్, మండల నాయకులు నాగరాజు రెడ్డి, జగదీష్ నాయడు, వెంకట ముని రెడ్డి, గంగవరం నాయకులు సోమశేఖర్ గౌడ్, గిరిధర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయొద్దని కోరుతూ...

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి ఆయన నివాసం లో ఎఐఎస్‌బి వినతి

**కడప, మార్చి 27( మనసులో మాట):** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయొద్దని కోరుతూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఎఐఎస్‌బి) ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, క్రీడా మరియు యువజన సేవల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి ఆయన నివాసం లో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐఎస్‌బి జాతీయ కన్వీనర్ జయవర్ధన్, రాష్ట్ర అధ్యక్షుడు సగిలి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి తీసుకువచ్చే ముఖ్యమైన వనరులని తెలిపారు. వాటిని ప్రైవేటీకరణ చేయడం వల్ల విద్య ఖరీదు పెరిగి సాధారణ ప్రజలకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యను వ్యాపారంగా మార్చకుండా ప్రజాహిత దృక్పథంతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే సౌకర్యాలు, మౌలిక వసతులు మెరుగుపరచి, ఖాళీ పోస్టులను భర్తీ చేసి విద్యా ప్రమాణాలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌బి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచిర్యాల నేడు ఎల్లో అలర్ట్ జారీ !



**మంచిర్యాల, (మనసులో మాట) మార్చి 27:** తెలంగాణలోని పలు జిల్లాల్లో శుక్రవారం ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షాలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిచింది. రాష్ట్రంలోని ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా జనగామ, సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, మేడ్చల్, న్ణ, ఔ+ూ, వీదీచీ=, మంచిర్యాల, నిర్మల్, ఛీగ్దీ, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాలతోపాటు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో తెలుగుదేశం యువ నాయకుడు సూర్య నారాయణ వయసు మృతి



**కడప జిల్లా, మార్చి 27 (మనసులో మాట):** రోడ్డు ప్రమాదంలో మైదుకూరు పట్టణానికి చెందిన తెలుగుదేశం యువ నాయకుడు సూర్య నారాయణ వయసు (42 )మృతి.. ద్విచక్ర వాహనం పై గురువారం సాయంత్రం కొడుకు నారాయణ ను పాఠశాల లో వదిలేందుకు వెళ్తూ అదుపు తప్పి ప్రమాదం.. ప్రమాదం లో ఇరువురు కి తీవ్ర గాయాలు కావడం తో 108వాహనం లో రిమ్స్ కు తరలింపు.. మెరుగైన చికిత్స నిమిత్తం హోలిస్టిక్ ఆసుపత్రి కి తరలించిన బంధువులు.. రాత్రి పరిస్థితి విషమించి తండ్రి సూర్య నారాయణ మృతి.. కొడుకు నారాయణ కు చికిత్స అందిస్తున్న వైద్యులు.. చిన్న వయసులో మృతి చెందటం తో కుటుంబం లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.

## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన డాక్టర్ మురుగన్



**పలమనేరు మార్చి 27( మనసులో మాట):** శ్రీరామనవమి పండుగ సందర్భంగా గంటా ఊరు బీసీ కాలనీలో ఉన్న శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానం నకు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి రావడంతో ఆయనకు శ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించారు. అనంతరం మహిళలచే కోలాటాలతో స్వాగతం తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ తిరుపతి గంగమ్మ తల్లిని, దర్శించుకోవడం జరిగింది. అనంతరం మారెమ్మ తల్లిని కూడా దర్శించుకోవడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురుగన్ విలేకరులతో మాట్లాడుతూ.... పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి గంగమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఆ గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎమ్మెల్యేకు నిండుగా ఉండాలని కోరారు. అనంతరం ఆలయం ముందర బాణాసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురుగన్, ఆర్డీవో భవాని, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఏఈ స్నేహప్రియ, సబ్ యూనిట్ అధికారి జయశంకర్, సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్మీ బాలాజీ, ఏఎంసీ చైర్మన్ రాజన్న,గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కుట్టి, గిరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజ్, దీపికా కృష్ణమూర్తి, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు,ఖాజా,బిఆర్సి కుమార్, కిరణ్, సుధాకర్, భాస్కర్ యాదవ్, లోకేష్, గంట ఊరు వెంకటరమణ, మదన్, గిరిధర్ గోపాల్, ఏఎంసి వైస్ చైర్మన్ దిలీప్, గంగవరం అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, విజయ్ కుమార్, మురళీకృష్ణ, మంజు నాథ్, టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కొరకు సలహాలు సూచనలు ఇవ్వండి అంతే తప్ప సుద్దపూస మాటలతో విలువను తగ్గించుకోవద్దు

### - పార్టీ కార్యాలయం నందు కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి



**కడప, మార్చి 27( మనసులో మాట):** జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పత్రిక సమావేశం నిర్వహించిన కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రామ సుబ్బారెడ్డి మీరు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ , మంత్రిగా పనిచేశారు. మైలవరం జలాశయం గేట్లు మరమ్మత్తుల కొరకు ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగింది. పనులు ప్రారంభం కొరకు జలాశయంలోని నీటిని పంట కాలువల ద్వారా విడుదల చేయడం జరిగింది.పనులు ప్రారంభించే సమయంలో ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో నిర్లక్ష్యానికి గురై కూటమి ప్రభుత్వంలో వేసిన రోడ్డు ద్వారా వచ్చి నీ రాజకీయ పబ్బం కొరకు మైలవరం జలాశయం దగ్గర ఏదో మాట్లాడడం నీకే చెల్లు. మీ ప్రభుత్వం మాదిరి జలాశయం గేట్లు మరమ్మతులు చేయకుండా అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయినట్లు మైలవరం జలాశయం గేట్లు కూడా కొట్టుకుపోతే మీకు సంతోషంగా ఉంటదా. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల నుండి రైతులకు GNSS కాల్వ ద్వారా ప్రతి సంవత్సరం మూడు దఫాలుగా నీళ్లు ఇచ్చినా ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది. ఐదు సంవత్సరాల మీ వైసిపి పాలనలో జిఎన్ఎస్ఎస్ కాల ద్వారా మీరు ఎన్నిసార్లు నీళ్ళు తెప్పించారు. ప్రజలలో కనుమరుగైతారని ఉద్దేశంతో ఏదో మీడియా ముందుకు వచ్చి మాట్లాడడం కాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేను మా బాబాయ్ జమ్మలమడుగు నియోజకవర్గ శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగులో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంటే కళ్ళు ఉండి చూడలేకపోతున్నావా రామసుబ్బారెడ్డి.గత ప్రభుత్వంలో ఒక్క రోడ్డు అన్నా వేశారా మీరు అధికారంలో ఉన్నప్పుడు నోరు మెదపని రామసుబ్బారెడ్డి అధికారం పోతేనే మీ నోరు తెరుస్తున్నారే ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పగలనక రాత్రనగా కష్టపడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ లాగా పరుగులు పెట్టిస్తుంటే వైసిపి నాయకులు చూసి ఓర్వలేకపోతున్నారు. ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి మీ నేత జగన్ ను అడిగి తెలుసుకో వైసీపీ పాలనలో మైలవరం జలాశయం చుట్టూ సమస్యలు ఉన్న పట్టించుకోలేదు. వర్షాకాలంలో మైలవరం గేట్లు వద్ద కట్ట నేర్రే చీలి నీళ్ళు రోడ్ల పైకి వచ్చాయి. పోలీస్ స్టేషన్ ఎదురుగా రోడ్డుమీదికి నీళ్లు వచ్చి ప్రజల ఇబ్బందులు మీరు మీ అధినేత ఏమైనా పట్టించుకున్నారా. ఇలా మాట్లాడడం ఈ ప్రాంతవాసులు అన్ని గమనిస్తున్నారు. ఇప్పుడు అక్కడ రోడ్డు ఎలా ఉన్నాయో నిన్న మీ కళ్ళతో చూశారు కదా ఇకనైనా అభివృద్ధికి సహకరించండి. అభివృద్ధి కొరకు సలహాలు సూచనలు ఇవ్వండి అంతే తప్ప సుద్దపూస మాటలు మాట్లాడి నియోజకవర్గంలో విలువను తగ్గించుకోవద్దు మేము మా నాయకుడు ముఖ్యమంత్రి ఎవరు నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లోకి శరవేగంగా కూటమి ప్రభుత్వం దూసుకుపోతుంది. రాష్ట్రంలో కేంద్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ ను ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అభివృద్ధిని సంక్షేమాన్ని ఆపలేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి గారు నాయకులు, ద్వారకానాథ్ రెడ్డి, ఓబులేసు, బాలుడు,శంకర్, జాకీర్, ఫిలిప్, గుర్రప్ప పాల్గొన్నారు.

## సీతారామ,పోలేరమ్మ ఆలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**నెల్లూరు /గూడూరు (మనసులో మాట )మార్చి 27:** నెల్లూరు జిల్లా గూడూరు మండలం కందలి గ్రామం ఎస్సీ కాలనీలో తాళ్లూరు రమణయ్య నాయుడు అండ్ సిద్దమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరపున టీడీపీ నేత ప్రసాద్ నాయుడు దాతృత్వంతో 50 లక్షల రూపాయలను వెచ్చించి నూతనంగా నిర్మించిన సీతారామాలయం, ఎస్టీ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పోలేరమ్మ ఆలయాలను శ్రీరామనవమి సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, పెంచలకోన ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ తానంకి నానాజీ తదితరులు హాజరై ఆలయాలను ప్రారంభించి సీతారాముల మరియు పోలేరమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు వారికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.శ్రీరామనవమి ప్రత్యేక పూజలు అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రచారానికి వచ్చినప్పుడు స్థానిక ప్రజలు రామాలయం,పోలేరమ్మ దేవాలయం నిర్మించాలని కోరారని తెలిపారు.గెలిచిన వెంటనే స్థానిక నాయకులు ప్రసాద్ నాయుడుని సంప్రదించగా ఆయన వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన తాళ్లూరు రమణయ్య నాయుడు అండ్ సిద్ధమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరపున 70 లక్షల రూపాయలతో శ్రీరామ మందిరం, పోలేరమ్మ ఆలయాలను నిర్మించారని తెలిపారు.స్థానిక పేదలు ఇంటి స్థలాలు కావాలని తెలియజేసారని అర్హులైన వారందరికీ తప్పక ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని,అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరు ప్రసాద్ నాయుడు, బొల్లినేని రాజేంద్రప్రసాద్ నాయుడు, తుమ్మల విజయభాస్కర్ నాయుడు, తాళ్లూరు రవీంద్రనాయుడు, తాళ్లూరు సాయిప్రసాద్ నాయుడు,మండల టీడీపీ అధ్యక్షులు నాయకులు వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, రాఘవరెడ్డి, భాస్కర్ నాయుడు, పెంచలయ్య, మస్తాన్ నాయుడు, సురేంద్ర, వైయస్సార్ ఇంకా పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.శ్రీరాములవారి ఆలయ నూతన నిర్మాణం మరియు శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో శ్రీకాళహస్తి వాస్తవ్యులు ఆలయ అర్చకులు తంగిరాల లక్ష్మీనారాయణ ఆలయంలో సీతారాములకు మూడు రోజులపాటు ప్రత్యేక పూజలను నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట నూతన నిర్మాణ కుంభాభిషేకం, ప్రయాహనిక దీక్ష, విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తితో కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ

### - మొక్కజొన్న రైతులకు భారీ ఊరట దిశగా కీలక ప్రయత్నం

**అమరావతి, మార్చి 27 (మనసులో మాట):** రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను గమనించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా వెంటనే చర్యలు చేపట్టారు. 2025-26 రబీ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4.83 లక్షల హెక్టార్లలో సాగు జరిగి 37 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి నమోదైనప్పటికీ, మార్కెట్ ధరలు కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని మంత్రి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర అవసరాల నిమిత్తం రైతులు తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని వివరించిన మంత్రి, ఈ పరిస్థితుల్లో తక్షణమే కేంద్రం జోక్యం అవసరమని ముఖ్యమంత్రి కి స్పష్టం చేశారు. రైతులకు న్యాయమైన ధర కల్పించాలనే లక్ష్యంతో ధర లోపం చెల్లింపు (పిడీపీఎస్ స్కీం) ను మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎమ్ ఐ ఎస్) ద్వారా అమలు చేయాలని, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు 100% నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించేలా చేయాలని, అలాగే ప్రస్తుత 25% పరిమితిని 100% ఉత్పత్తికి విస్తరించి, జూన్ 2026 వరకు పథకాన్ని కొనసాగించాలని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి లేఖ రాసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఘనంగా కార్పెంటర్స్ దినోత్సవం

**పలమనేరు మార్చి 27( మనసులో మాట):** గంగవరం మండలంలోని నడింపల్లి గ్రామంలో ఉన్న బుద్ధి మాధ్యం పిల్ల పాఠశాలలో శుక్రవారం ఘనంగా కార్పెంటర్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పెంటర్స్ డే ప్రెసిడెంట్ బాబా జాన్ మాట్లాడుతూ... పలమనేరు పట్టణంలో 120 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా ఏపీ ఐ సి. సి ఇండస్ట్రియల్ ఎస్టేట్లో తమకు స్థలాలు కూటమి ప్రభుత్వం కేటాయిస్తే తామందరం అక్కడికి వెళ్లి జీవనోపాధి చేసుకుంటూ అక్కడ నివసిస్తామన్నారు. అనంతరం బుద్ధి మాధ్యం పాఠశాలలోని పిల్లలకు కార్పెంటర్స్ డే సందర్భంగా వారికి ఒక్కరోజు భోజనం వసతి కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజా, అశోక్, రమేష్, మహేష్, బ్రహ్మయ్య, మునియప్ప, చిన్నబ్బా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**సర్వేపల్లి మార్చి 27( మనసులో మాట):** శ్రీరామనవమి సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గంలో తోటపల్లి గూడూరు ముత్తుకూరు వెంకటాచలం పొదలకూరు మనుబోలు మండలంలోని పలు రామాలయాలలో శ్రీరాముని కళ్యాణం మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ మామిడాల శ్రీనివాసులు కుటుంబ సమేతంగా సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గిరి కృష్ణ, తెలుగు యువత మండల అధ్యక్షులు రాగాల శివకృష్ణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పసుపులేటి గోవిందయ్య, తొండమనాటి వెంకటాద్రి, చెంగయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్వామివారికి ఆలయ చైర్మన్ మామిడాల శ్రీనివాసులు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే పొట్టి లోని కోదండ రామస్వామి ఆలయంలో కూడా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టెంపాడు సాగునీటి సంఘం అధ్యక్షులు పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మామిడిపూడిలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అలాగే పంటపాలెంలో నీ శ్రీ పోతన రామస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో కృష్ణపట్నం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డిలు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అలాగే పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆలపాక పద్మ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఎంపీటీసీ సభ్యులు రావి విజయకుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు చెంగారెడ్డి కుటుంబ సభ్యులతో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు గ్రామాలలో ఉన్న సీతారాముల ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా వారం రోజులు పాటు ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని పలువురు తెలిపారు.

## జనసేన చలివేంద్రం ప్రారంభం



**సర్వేపల్లి మార్చి 27( మనసులో మాట):** సర్వేపల్లి జనసేనాని బొబ్బేపల్లి సురేష్ నాయుడు ముత్తుకూరు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు మంచినీటి చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపంతో ప్రజలు అల్లాడిపోతూ గుక్కెడు మంచినీళ్లు కావాలంటే కొనుక్కొని తాగేటువంటి పరిస్థితి నెలకొందన్నారు. పారిశ్రామికంగా ఆర్థికంగా బలంగా ఉన్నటువంటి మండలం ముత్తుకూరు మండలం వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కంపెనీలలో ఉద్యోగాలు చేసుకుంటూ విపరీతంగా రాకపోకలు జరిగే ప్రాంతం అని తెలిపారు. ఈ వేసవిలో మంచినీటికి ఇబ్బంది లేకుండా మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శ్రీరామనవమి సందర్భంగా డొక్కా సీతమ్మ ఆంధ్రుల అన్నపూర్ణమ్మ పేరు మీద మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతోపాటు శ్రీరాములవారికి ఎంతో ప్రీతికరమైనటువంటి పానకాన్ని పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీరామనవమి హిందువులందరూ కలిసి చేసుకునే పండగ అయితే జనసేన పార్టీ శ్రేణులు మెగాస్టార్ అభిమానులు రామ్ చరణ్ గారి భక్తులు రాంచరణ్ పుట్టినరోజు సందర్భంగా ముత్తుకూరు మండల జనసేన పార్టీ యూత్ బోలా అశోక్ దగ్గోలు సుమన్ గిరిజన కాలనీ నందు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు షేక్ రహీం, వెంకటాచలం మండల నాయకులు పినిశెట్టి మహేష్, సందూరి శ్రీహరి, పోట్లూరు సుబ్రహ్మణ్యం, కావాలి మస్తాన్, పల్లాల శీను, గుడి సీనయ్య, ఆరేదుల రామయ్య పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సోమిరెడ్డి అవినీతికి అడ్డాగా సర్వేపల్లి - కాకాణి



**సర్వేపల్లి (మనసులో మాట) మార్చి 27..** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి అవినీతి అడ్డాగా సర్వేపల్లి నియోజకవర్గం మారిందనీ మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు.

సర్వేపల్లి నియోజకవర్గంలోనీ వెంకటాచలం మండలం కాకుదురు పరిధిలో గొలగమూడి రోడ్ లో అక్రమంగా నిర్వహిస్తున్న పశువుల సంతను అడ్డుకునేందుకు గోవర్ధన్ రెడ్డిశుక్రవారం చలో గొలగమూడి రోడ్డు పిలుపునిచ్చారు .చలో గొలగమూడి కార్యక్రమం పిలుపుతో సంత నిర్వాహకులు సంత ఖాళీ చేసి, పలాయనం చిత్తగించి వెళ్లిపోయారు.

ఒక్క పిలుపుతో "చలో గొలగమూడి రోడ్" కార్యక్రమానికి గో సంరక్షకులు, భారీగా స్థానిక ప్రజలు, వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. గొలగమూడి రోడ్డులో నిర్వహించే సంతకు ఎటువంటి నియమాలను పాటించకుండా, ఒక ప్రైవేట్ స్థలంలో సంత పెట్టి, నెలకు సుమారు 10 లక్షల రూపాయలు సోమిరెడ్డి వసూళ్ళు చేసి దోచుకుంటున్నాడు. ఈ సంత కేవలం వ్యాపారం కోసమే కాకుండా, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది,ఇక్కడికి తీసుకొచ్చిన ఆవులు, గేదెలను అక్రమంగా చెన్నై పరిసరాల్లోని స్లాటర్ హౌస్‌లకు (గోవధశాలలకు) తరలించడం అత్యంత దౌర్భాగ్యం, దురదృష్టకరం అన్నారు. సోమిరెడ్డి ధన దాహానికి ఏది అతీతం కాదు అన్నట్టు వ్యవహరిస్తూ, గోవులను ప్రేమించే ఎంతో మంది మనోభావాలను గాయపరుస్తూ వట్టిపోయిన ఆవులు,గేదెలు, ఎద్దులను తీసుకొచ్చి ఇక్కడ ఉంచి, బేరమాడి చెన్నై ప్రక్కన ఉన్నటువంటి స్లాటర్ హౌసెస్(గోవధశాలలకు) కి తరలిస్తున్నారు.ప్రభుత్వఅనుమతులు లేకుండా, స్థానిక పంచాయతీకి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా,గొలగ మూడి రోడ్డులో భారీ ఎత్తున పశువుల సంత నిర్వహిస్తున్నారు.సంత నిర్వహించాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి,పంచాయతీ ద్వారా బహిరంగ వేలం నిర్వహించాలి, వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించాలి.

గతంలో మేము మనుబోలు మండల కేంద్రంలో సంతకు పాట నిర్వహించి, తద్వారా వచ్చిన 18 నుండి 32 లక్షల రూపాయలను పంచాయతీ నిధుల్లో జమ చేసి గ్రామానికి తాగునీటికి, ఇతర అవసరాలకు వినియోగించాం

సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి గ్రావెల్, ఇసుక, బూడిద దోపిడీతో పాటు రైల్వే , ప్రభుత్వ భూముల ఆక్రమణలు యథేచ్ఛగా సాగిస్తున్నాడ న్నారు. ఇరిగేషన్ పనుల పేరుతో దొంగ బిల్లులు సృష్టించి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు

జాతీయ రహదారి పక్కనే ఇంత అరాచకం జరుగుతుంటే జిల్లా అధికార యంత్రాంగం ఏం చేస్తోంది,జిల్లా పరిపాలనా అధికారిగా కలెక్టర్ ఈ అక్రమ సంతపై ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేద న్నారు .ఎవరు ఈ అక్రమ సంతను పట్టించుకోకపోవడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చలో గొలగమూడి కార్యక్రమానికి పిలుపునిచ్చాం వెంకటాచలం పోలీసులే దగ్గరుండి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ ఈ అక్రమ సంతలో ఒక్కో పశువుకు ఇంత అని వసూలు చేస్తూ నిర్వాహకులకు సహకరించడం దారుణం అన్నారు.

దొంగలు.. దొంగలు ఊళ్ళు పంచుకున్నట్టు పోలీస్, రెవెన్యూ , పంచాయతీ అధికారులు అందరూ కలిసి కుమ్మక్కై, ప్రజల సొమ్మును దోచుకుంటూ సోమిరెడ్డి అప్పగిస్తున్నారు. ఈ సంతలో విక్రయించే పశువులను స్థానిక అవసరాల కోసం కాకుండా, అక్రమంగా కసాయి అంగళ్లకు ,గోవధశాలలకు తరలిస్తున్నారు. గోప్రేమికులు అని చెప్పుకునే వారు ఇక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను ఎందుకు పట్టించుకోవడం లేదో,దాని వెనుకున్న ఆంతర్యమేమిటో బోధపడటం లేదు

సంత నిర్వాహకులు ప్రతి నెలా వసూలు చేసి 10 లక్షల రూపాయలు సోమిరెడ్డికి ఇస్తే, 5 లక్షల రూపాయలు నేరుగా సోమిరెడ్డి జేబులో వేసుకుని, గోవులను వధించిన డబ్బుతో 3 లక్షల రూపాయలు సోమిరెడ్డి కార్యాలయ నిర్వహణ ఖర్చుల కోసం, సిబ్బంది జీతాల కోసం ఇస్తున్నాడు మరో 2 లక్షల రూపాయలు కార్యకర్తలకు పంపిణీ చేస్తున్నామని .. వారికి ఇచ్చే డబ్బుల్లో కూడా భర్తను కోల్పోయిన మహిళ పేరు మీద నెలకు 25 వేల రూపాయలు రాసి, ఆ డబ్బును కూడా సోమిరెడ్డి అనుచరులు దరిద్రపుగొట్టుగాళ్లు దుర్మార్గంగా తినేస్తున్నారు .విధవరాలు సొమ్మును తినడానికి వీళ్ళకి మనసు ఎలా ఒప్పిందో అర్థం కావడం లేదు

అనధికారికంగా నిర్వహిస్తున్న ఈ సంత భూమి ఎవరిది? అనుమతి ఎవరు ఇచ్చారు? అనే అంశాలపై కలెక్టర్, ఎస్పీ , పంచాయతీ అధికారులు విచారణ జరిపి బాధ్యులందరిపై చర్యలు చేపట్టాల న్నారు.ఇప్పటివరకు ఇక్కడి నుండి ఎన్ని గోవులను గోవధశాలలకు తరలించారో, విచారణ జరిపి నిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నాం

మీరు చేసిన పాపాలను శిశుపాలుడి తప్పుల్లా లెక్కిస్తున్నాం". వీటన్నిటి మీద విచారణ జరిగిన రోజు భూమి యజమాని బయటకు వస్తాడు, సంత నిర్వహిస్తున్న వ్యక్తిని పట్టుకుంటే ఎవరెవరికి ఎంతెంత డబ్బులు ఇచ్చాడో, బుర్రకథ చెప్పినట్టు చెబుతాడు అని తెలిపారు

సర్వేపల్లి నియోజకవర్గంలో ఇన్ని అనైతిక కార్యక్రమాలు చేస్తూ,ప్రజల మనోభావాలకు విరుద్ధంగా దోపిడీ జరుగుతుంటే లక్షలు..కోట్ల రూపాయలు దోచుకుంటుంటే, అధికారులు మిన్నకుండిపోయి, పట్టీ పట్టనట్టు వ్యవహరించడం సమంజసం కాదు కూటమి నాయకులు అహంకారంతో, బలు పెక్కి కొవ్వుతో, ఇష్టా రీతిగా వ్యవహరిస్తున్నారు. మాకు అధికారం ఉంది, మేము ఏది చేసినా చెల్లుబాటు అవుతుంది, పోలీసులు మాకు అండగా ఉన్నారు, రక్షిస్తారుఅనే ధీమాతో పరిధులు దాటి వయసుతో సంబంధం లేకుండా అచ్చోసిన ఆంబోతులు లాగా కూటమి నాయకులు వ్యవహరిస్తున్నారు

జిల్లాలో కానీ, సర్వేపల్లి నియోజకవర్గంలో ఎక్కడైనా అనైతిక, అసాంఘిక కార్యక్రమాలు జరిగితే కచ్చితంగా వాటిని ప్రశ్నిస్తాం, ఎదుర్కొంటాం, అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతాం అని తెలిపారు.

స్థానికులు ఫిర్యాదు మేరకు చలో గొలగమూడి కార్యక్రమానికి పిలుపునిచ్చాం, ఇక్కడికి వస్తే చుట్టూ డేరాలు కట్టి దర్జాగా సంత నిర్వహించారు, మేము వస్తున్నామని తెలిసి ఇక్కడ నుండి గోవులను తరలించేశారు . కూటమి నాయకులకు భయం లేదు,భక్తి లేదు దేవుడు ఏమిచేస్తాడులే మనం దోచుకుంటుంటే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు,కాకుటూరు శివాలయం భూములకు సంబంధించి లేఅవుట్ వేసిన యజమాని దగ్గర సోమిరెడ్డి ముడుపులు తీసుకున్నాడు

సోమిరెడ్డి శివాలయం భూములకు సంబంధించి ముడుపులు తీసుకోలేదని ప్రమాణం చేయమంటే తోక ముడిచి తప్పించుకుంటున్నాడు

సోమిరెడ్డి కాకుటూరు శివాలయం భూముల విషయంలో డబ్బులు తీసుకోలేదని ఎందుకు ప్రమాణం చేయడం లేదు సోమిరెడ్డి అవినీతిలో పుట్టి, అవినీతిలో పెరిగి, అవినీతిలో మునిగితేలే వ్యక్తి. నిద్రలేస్తే సంస్కారవంతున్ని అని చెప్పుకునే సోమిరెడ్డి గొలగమూడి రోడ్డులో ఎటువంటి అనుమతులు లేకుండా సంత నిర్వహిస్తూ, ప్రజలకు చెందాల్సిన డబ్బును దోచుకుంటూ, గోవధ లాంటి కార్యక్రమాలకు పాల్పడేటటు వంటి వాడు సంస్కారవంతుడా.. సంస్కారహీనుడా అని సర్వేపల్లి ప్రజలే చెప్పాలి అని తెలిపారు. గోవులను రక్షించుకోవాలి ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు అడ్డుకోవాలి, చలో గొలగమూడి రోడ్డు కార్యక్రమానికి పిలుపునిస్తే ఇంత పెద్ద తరలివచ్చిన స్థానిక ప్రజలు వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకట శేషయ్య,మండల కన్వీనర్ కొనిదన మోహన్నాయుడు, భాస్కర్ నాయుడు , మందకృష్ణ ఏలి బోయిన వెంకటేశ్వర్లు మనోజ్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ఒక్కొక్క కుటుంబానికి 30 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**పలమనేరు మార్చి 27( మనసులో మాట)..** బస్సు ,టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి 30 లక్షలు ఎక్స్ గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం అందించాలని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డివి మునిరత్నం, జిల్లా అధ్యక్షురాలు రత్నమ్మ, జిల్లా గౌరవ అధ్యక్షులు మణి డిమాండ్ చేశారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేరు పట్టణంలో గల కార్యాలయం నందు సరస్వతి అధ్యక్షతన జరిగిన సంఘటనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..... బస్సు యాజమాన్యం నాసిరకం బస్సు నడిపినందువల్లే ఇటువంటి ఘోరమైన ప్రమాదం జరిగిందని అలాంటి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ఇప్పటికే చాలావరకు బస్సు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు చూసామన్నారు. ఈ ప్రమాదాలకు కారణం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వైఫల్యాలే కారణమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎవరో దళారులు వచ్చి వాహనాల పేపర్లు చూపిస్తే వాటిని చూసి అన్ని సక్రమంగా ఉన్నాయని గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అలవాటైపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక వాహనాలు సీజింగ్ స్టేజీలో కూడా రోడ్డుపైన తిరుగుతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ మృతులకు సంతాపం వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం స్పందించి మృతుల కుటుంబానికి ఎక్స్గ్రేషియా తో పాటు ఉద్యోగం, ఐదు ఎకరాలు వ్యవసాయ భూమి , క్షతగాత్రులకు మెరుగైన వైద్యం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం సుబ్రహ్మణ్యం, ఆనంద్, శివన్న, అమానుల్లా, నారాయణ శెట్టి, శాంతమ్మ, సూర శ్రీనివాసులు, శ్రీనివాసులు రెడ్డి, పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పండుగ సందర్భంగా

# పానకం పెసులు పంపిణీ



**పలమనేరు, మార్చి 27( మనసులో మాట )..:** శ్రీరామనవమి పండుగ సందర్భంగా పాతపేట తాలూకా కచేరి వీధి నందు శ్రీ రామభక్తులు ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఘనంగా పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెరుమాళ్ సుబ్బారెడ్డి, కాణిపాక దేవస్థానం బోర్డు నెంబర్ చీఫ్ గెస్ట్ గా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ ముబారక్,పలమనేరు టౌన్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, స్టేట్ కౌన్సిల్ నెంబర్ శరవణ కుమార్, బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ శక్తి ప్రసాద్, బిజెపి కార్యకర్తలు రామభక్తులు తదితరులు పాల్గొన్నారు

# కమనీయం సీతారాముల కళ్యాణం

## - ఎగువ గొట్టివీడులో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు





గాలివీడు (రాయచోటి): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం ఎగువ గొట్టివీడు గ్రామంలోని శ్రీరామాలయ దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, కమనీయంగా జరిగింది. బలిజ సంఘం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ఈ పవిత్ర కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించిన ఆయన, గ్రామస్తులతో కలిసి వేడుకలో భాగస్వాములయ్యారు.

రైతులు సుభిక్షంగా ఉండాలి: సుగవాసి ప్రసాద్ బాబు

ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. సీతారాముల కరుణా కటాక్షాలతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయ సంప్రదాయాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సమాజంలో ఐక్యత, శాంతి మరియు సత్సంస్కారం పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ నాయుడు, సుగవాసి శ్రీనివాసులు, గంగాధర్, నరసింహ, దామోదర, కుమార్, చరణ్, రామనాథ, రవి, రాజా, శివ, ఆనంద్, సురేష్, వెంకటగిరిశీను, సుధాకర్, వెంకటసుబ్బయ్య, వెంకటేష్, అశోక్, ప్రకాష్, మహేష్, చలపతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

# స్వయం సహాయక గ్రూపు సభ్యులకు ఈ సైకిల్ ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పలమనేరు మార్చి 27( మనసులో మాట )..** వీ. కోట మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో స్వయం సహాయక గ్రూపు సభ్యులకు ఈ- సైకిళ్ళను పంపిణి చేపట్టి చెత్త సేకరణ ఆటోలను జెండా ఊపి ప్రారంభించిన పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి మహిళా భాగస్వామ్యం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.మహిళలు సామాజిక, ఆర్థిక, విద్య అన్ని రంగాల్లో రాణించాలని ఇంటికో మహిళా పారిశ్రామిక వేత్తను చేయాలన్నదే నేడు బాబు లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. ఆర్థికంగా సామాజికంగా పురుషులతో సమానంగా మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తేనే దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని, మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. దాంతోపాటు ప్రతి మహిళ ఓ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే నేడు చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకొని విరివిగా రుణాలు సైతం అందిస్తున్నామన్నారు. కాబట్టి మహిళలు సామాజిక,ఆర్థిక,రాజకీయ మరియు విద్యా రంగాలలో పురుషులకు ధీటుగా రాణించాలని ఆయన సూచించారు. మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే రాష్ట్ర, దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వమైనా సుస్థిరంగా ఉన్నపుడే అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని ఎ విషయాన్ని ప్రజలు గుర్తించాల న్నారు. రాబోయే ఎన్నికల్లో సైతం కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలబడి అభివృద్ధి,సంక్షేమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేర్ హౌస్ కమిటీ సభ్యులు రంగనాథ్, ఇరిగేషన్ డైరెక్టర్ గజేంద్ర, మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాజన్న, వైస్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఎంపిడివో వెంకటేశ్వర్ రావ్, సీనియర్ నాయకులు రామచంద్ర నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, చౌడప్ప, ధీరజ్,గజేంద్ర, శభరీష్, మైనారిటీ నాయకులు అక్మల్, గౌస్, బీజేపీ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర నదిలో స్నానానికి దిగి

# నలుగురు మృతి



**కర్నూలు, మార్చి 27( మనసులో మాట ) :** కర్నూలు జిల్లా కోసిగి ఆర్డీఎస్ ఆనకట్ట వద్ద తుంగభద్ర నదిలో స్నానానికి దిగి, నలుగురు మృతి చెందారు. పెళ్లి వేడుకలో పాల్గొనేందుకు కర్ణాటకలోని మాన్వికి చెందిన 15 మంది 2 రోజుల క్రితం కందుకూరు గ్రామానికి వచ్చారు. వివాహం ముగిసిన తర్వాత శుక్రవారం ఉదయం తుంగభద్ర నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. ఈత రాక నలుగురు నీటమునిగి ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారని సమాచారం

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శనివారం 28 మార్చ్ 2026


# నటుడు రాహుల్ రామకృష్ణ సోదరుడి మృతి

**పారాక్వాట్ గడ్డి మందుతో విషాదం**

**తక్షణమే నిషేధించాలని ప్రభుత్వాలకు విన్నపం**

**సోషల్ మీడియా వేదికగా నటుడి ఆవేదన**



**హైదరాబాద్, మార్చి 27 (మనసులో మాట):** ప్రముఖ నటుడు రాహుల్ రామకృష్ణ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. పారాక్వాట్ అనే ప్రమాదకర గడ్డి మందు ప్రభావంతో ఆయన సోదరుడు మరణించారు. ఈ విషాద వార్తను రాహుల్ రామకృష్ణ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. పారాక్వాట్ వంటి ప్రాణాంతక రసాయనాలు మార్కెట్ లో సులభంగా అందుబాటులో ఉండటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషం వల్ల సంభవించే మరణాలను చూసి వైద్యులు సైతం దిగ్భ్రాంతి చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు రాహుల్ రామకృష్ణ పీఎంఓ, తెలంగాణ సీఎంఓ కార్యాలయాలకు బహిరంగ విన్నపం చేశారు. పారాక్వాట్ కు విరుగుడు లేకపోవడం వల్ల అది శరీరంలోకి వెళ్లిన వెంటనే ఊపిరితిత్తులు, కిడ్నీలు, కాలేయాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ అవసరాల పేరుతో ఈ విషం మార్కెట్లలోనే కాకుండా ఈ కామర్స్ సైట్లలో కూడా విచ్చలవిడిగా దొరుకుతోందని, దీనిని ఆత్మహత్యలకు ఎక్కువగా వాడుతున్నారని వివరించారు. మరిన్ని ప్రాణాలు పోకుండా ఈ ప్రాణాంతక మందును తక్షణమే నిషేధించాలని కోరారు. ఇప్పటికే పలు దేశాల్లో నిషేధానికి గురైన ఈ రసాయనంపై భారత్ లో కూడా ఆంక్షలు విధించాలనే డిమాండ్ కు నెటిజన్ల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది.

**మిథిలా మండపంలో కన్నుల పండువగా వేడుక**

**పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం దంపతులు**









# కమనీయం.. సీతారాముల కల్యాణం

**రామనామంతో మార్మోగిన భద్రాద్రి**

**భారీగా హాజరైన భక్తులు, పలువురు ప్రముఖుల రాక**





**భద్రాచలం, మార్చి 27 (మనసులో మాట):**

రామ నవమి సందర్భంగా భద్రాచలంలో సీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో రఘురాముడి కల్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున స్వామి వారికి సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సతీమణి గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

**ప్రముఖుల హాజరు**

ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్ కు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్ కు తిరిగి పయనమయ్యారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. తొలి విడతలో 351 కోట్ల రూపాయలతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

**అంగరంగ వైభవంగా వేడుక**

రామ నవమి సందర్భంగా మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా సీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు.

**సర్వాంగ సుందరంగా ముస్తాబు**

భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. రామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు.

# తెలంగాణలో ఫుల్ గా పెట్రో నిల్వలు!

- అవసరానికి మించి అందుబాటులో ఇంధనం
- గణాంకాలను వెల్లడించిన రాష్ట్ర ప్రభుత్వం
- వదంతులు నమ్మవద్దని ప్రజలకు భరోసా
- బంకుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదు

**హైదరాబాద్, మార్చి 27 (మనసులో మాట):** తెలంగాణ రాష్ట్రంలో ఇంధన సరఫరాకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేస్తూ ప్రభుత్వం తాజా నివేదికను విడుదల చేసింది. మార్చి 27వ తేదీ నాటి అధికారిక గణాంకాల ప్రకారం రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు డిమాండ్ కంటే అత్యధికంగా అందుబాటులో ఉన్నాయని స్పష్టమైంది. సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ అవసరమయ్యే ఇంధన పరిమాణం కంటే మార్చి 26వ తేదీన జరిగిన సరఫరా దాదాపు రెండింతలు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది రవాణా రంగం, సామాన్య వినియోగదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం.

**పెట్రోల్ నిల్వలు పుష్కలం**

పెట్రోల్ వినియోగాన్ని పరిశీలిస్తే రాష్ట్రంలో రోజువారీ సగటు సరఫరా 5,883 కిలో లీటర్లుగా ఉంటుంది. అయితే మార్చి 26వ తేదీ నాటికి ఏకంగా 16,609 కిలో లీటర్ల పెట్రోల్ ను సరఫరా చేశారు. అంటే సాధారణ డిమాండ్ కంటే 182 శాతం అధికంగా పెట్రోల్ అందుబాటులో ఉంది. అదేవిధంగా రవాణా, వ్యవసాయ రంగాలకు అత్యంత కీలకమైన డీజిల్ సరఫరా కూడా ఆశాజనకంగా ఉంది. రోజువారీ సగటు అవసరం 7,348 కిలో లీటర్లు కాగా ప్రభుత్వం ఏకంగా 19,580 కిలో లీటర్లను సరఫరా చేసింది. ఇది సాధారణ డిమాండ్ కంటే 167 శాతం ఎక్కువ.

**వదంతులు నమ్మవద్దు**

మొత్తంగా చూస్తే రాష్ట్రవ్యాప్తంగా ఇంధన అవసరాలు తీర్చడానికి అవసరమైన సగటు 13,231 కిలో లీటర్లు అయితే ప్రస్తుతం సరఫరా అవుతున్న పరిమాణం 36,189 కిలో లీటర్లుగా నమోదైంది. ఈ గణాంకాలను బట్టి చూస్తే రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని, సరఫరా వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉందని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని, ఇంధనం కోసం కంగారుపడి బంకుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదని ఈ నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా ఇంధన సరఫరాలో ఎక్కడా అంతరాయం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.





# కేంద్ర జల శకి శాఖ కార్యదర్శితో కలెక్టర్ భేటీ

**జల వనరుల అభివృద్ధిపై చర్చ.. హనుమకొండలో మర్యాదపూర్వక కలయిక**

**హనుమకొండ, మార్చి 27 (మనసులో మాట):** భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వీఎల్ కాంతా రావు ఐఏఎస్ ను హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ భేటీలో జిల్లాలోని జల వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణ అంశాలపై వారు ప్రధానంగా చర్చించారు. నీటి వనరుల మెరుగైన వినియోగం, భవిష్యత్తు అవసరాల కోసం చేపట్టాల్సిన చర్యల గురించి వారు అభిప్రాయాలను పంచుకున్నారు. జిల్లాలో అమలవుతున్న వివిధ జల సంరక్షణ పథకాల పురోగతిని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఆదోనిలో రామయ్య కల్యాణ వైభవం

## పురాతన ఆలయంలో వేడుకలు..భక్తుల సందడి.. ఘనంగా రథోత్సవం

**ఆదోని, మార్చి 27 (మనసులో మాట):** రామ నవమిని పురస్కరించుకుని ఆదోని పట్టణం విక్టోరియా పేటలో వెలసిన అతి పురాతనమైన రామ దేవాలయంలో శుక్రవారం సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా సాగింది. పండితులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఆలయ నిర్వాహకులు సీతారామ కల్యాణాన్ని జరిపించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణ మహోత్సవం అనంతరం సీతారామ రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాల మధ్య రథోత్సవం సాగింది. పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం.. కూలిన వేదిక!

## ఎంఎల్ ఏ వీరేశంకు తప్పిన ముప్పు.. నిర్వాహకులపై భక్తుల ఆగ్రహం

**నల్లగొండ, మార్చి 27 (మనసులో మాట):** ప్రభుత్వ విప్, ఎంఎల్ ఏ వేముల వీరేశంకు తృటిలో ప్రమాదం తప్పింది. కేతేపల్లి మండలం బండపాలెంలో రామ నవమి వేడుకల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదిక అకస్మాత్తుగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రభుత్వ విప్, ఎంఎల్ ఏ వేముల వీరేశం దంపతులు ఈ వేడుకల్లో పాల్గొని వెళ్లిన కొద్దిసేపటికే ఈ ప్రమాదం జరిగింది. సీతారాముల కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఇలాంటి సమయంలో వేదిక కూలడంతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ఈ అపశ్రుతి జరిగిందంటూ తీవ్రంగా విమర్శించారు. భక్తుల భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారని మండిపడ్డారు.

# గొల్లపల్లి వేడుకల్లో కేటీఆర్

## కల్యాణోత్సవంలో పాల్గొన్న బీఆర్ ఎస్ నేత.. ప్రజల నుంచి ఘన స్వాగతం

**రాజన్న సిరిసిల్ల, మార్చి 27 (మనసులో మాట):** రామ నవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. సంప్రదాయబద్ధంగా పండితులు కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. ఈ వేడుకల్లో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్ కు ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఖమ్మం - బస్తర్ కారిడార్ ను నాలుగు వరుసలుగా మార్చాలి

## కేంద్రానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విజ్ఞప్తి

## తెలంగాణ, ఛత్తీస్ గఢ్ మధ్య పెరగనున్న అనుసంధానం

## కొత్తగూడెం కేంద్రంగా పారిశ్రామికాభివృద్ధికి బాటలు

## భద్రత, రవాణా పరంగా అత్యంత కీలకం




**న్యూఢిల్లీ, మార్చి 27 (మనసులో మాట):** తెలంగాణ, మధ్య భారతానికి వ్యూహాత్మక జీవనాధారమైన ఖమ్మం – బస్తర్ కారిడార్‌ను వెంటనే నాలుగు వరుసల రహదారిగా విస్తరించాలని బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కోరారు. తూర్పు తెలంగాణతో పాటు దానిని ఆనుకుని ఉన్న ప్రాంతాలలో రవాణా, భద్రత, ఆర్థికాభివృద్ధిపై ఈ రహదారి తీవ్ర చూపుతుందని ఆయన వివరించారు. హై స్పీడ్ కారిడార్ల ద్వారా హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు రహదారి బాగున్నప్పటికీ, ఖమ్మం వెలుపల ఉన్న కొత్తగూడెం, భద్రాచలం, ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతాల అనుసంధానం నిర్లక్ష్యానికి గురైందని రాజ్యసభలో జీరో అవర్ సందర్భంగా రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

### పారిశ్రామిక వెన్నెముకకు ఊతం

ఈ కారిడార్ కేవలం ఒక రహదారి మాత్రమే కాదని, ఇది తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే వ్యూహాత్మక మార్గమని ఎంపీ పేర్కొన్నారు. ఈ నెట్‌వర్క్‌కు కొత్తగూడెం కేంద్ర బిందువుగా మారుతుందని ఆయన వివరించారు. సింగరేణి బొగ్గు క్షేత్రాలు, థర్మల్ విద్యుత్ ప్లాంట్లు, ప్రధాన పరిశ్రమలకు నిలయమైన కొత్తగూడెం, పాల్వంచలు తెలంగాణ పారిశ్రామిక, ఇంధన వెన్నెముకగా ఉన్నాయని రవిచంద్ర గుర్తు చేశారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఖమ్మం దాటిన తర్వాత రహదారి మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో వాహనాలు తరచూ ట్రాఫిక్ రద్దీలో చిక్కుకుంటున్నాయని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

### త్రిరాష్ట్ర లాజిస్టిక్స్ కేంద్రం

ఖమ్మం – కొత్తగూడెం – భద్రాచలం – బస్తర్ మార్గాన్ని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేస్తే కొత్తగూడెం త్రిరాష్ట్ర లాజిస్టిక్స్ కేంద్రంగా రూపుదాలుస్తుందని ఎంపీ వద్దిరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. దీనివల్ల రాష్ట్రాల మధ్య బొగ్గు, ఖనిజాలు, అటవీ ఉత్పత్తులు, పారిశ్రామిక వస్తువుల రవాణా సులభతరం అవుతుందన్నారు. ఈ రహదారి గిరిజన, వెనుకబడిన ప్రాంతాల గుండా వెళ్తుందని, అనుసంధానాన్ని పెంచడం ద్వారా ఆయా వర్గాలను ప్రధాన ఆర్థిక వ్యవస్థలో ఏకీకృతం చేయవచ్చని తెలిపారు. దీనివల్ల విద్య, వైద్యం, మార్కెట్ సౌకర్యాలు మెరుగుపడతాయని వివరించారు.

### భద్రతకు వ్యూహాత్మక అవసరం

బస్తర్, సుక్మా వంటి నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కేవలం అభివృద్ధి కోసం మాత్రమే కాదని, అది భద్రతా దళాలకు, పరిపాలనకు, స్థిరత్వానికి ఒక వ్యూహాత్మక అవసరమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఈ కారిడార్ హైదరాబాద్ నుంచి బస్తర్ మధ్య ప్రత్యక్ష ఆర్థిక, మానవతా జీవనాడిగా మారుతుందన్నారు. ఇప్పటికే ఖమ్మం వరకు పటిష్టమైన రహదారులు ఉన్నాయని, లోపించిన ఈ కీలక అనుసంధానాన్ని పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరుతాయని అభిప్రాయపడ్డారు. ఈ రహదారి ప్రాముఖ్యతను గుర్తించి కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

# రంగంలోకి తెలంగాణ ఆడబిడ్డ.. కవిత కొత్త పార్టీ!

- ఏప్రిల్ 25న పార్టీ పేరు, జెండా వెల్లడి
- మేడ్చల్ వేదికగా రాజకీయ రంగప్రవేశం
- యువత, మహిళల సాధికారతే లక్ష్యం
- రామ నవమి సాక్షిగా కీలక నిర్ణయం





**నిజామాబాద్, మార్చి 27 (మనసులో మాట):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీని ప్రకటిస్తామని చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ఆవిష్కరిస్తామన్నారు. శ్రీరామ నవమి పర్వదినం మంచి రోజు కావడంతో నేడు ఈ ప్రకటన చేస్తున్నట్లు తెలిపారు. యువత, మహిళలకు తమ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. ఇన్నాళ్లూ మగవారు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారని, తెలంగాణ ఆడబిడ్డగా తాను పార్టీ పెడితే ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారని వ్యాఖ్యానించారు.

### జయశంకర్ బాటలో..

కొత్త పార్టీపై గత కొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ కవిత కీలక వివరాలు వెల్లడించారు. అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని, ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. పార్టీకి జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక మహిళగా ఈ పార్టీని పెడుతున్నట్లు వివరించారు. బీసీ బిల్లు సాధించడం తమతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తమతో కలిసి రావాలని కోరారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని సూచించారు. నిజామాబాద్ బిడ్డగా ఇక్కడ తీసుకున్న ఏ నిర్ణయమైనా సఫలమైందని గుర్తుచేశారు.

### ఇంటి పార్టీగా ఎదుగుతాం

నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామని, ప్రజల అవస్థలు చూశాకే కొత్త పార్టీ అవసరం అనిపించిందని కవిత అన్నారు. అందరూ మెచ్చేలా సర్వోదయ తెలంగాణ రావాలని ఆకాంక్షించారు. తమది ఎవరికీ బీ పార్టీ కాదని, నంబర్ వన్ పార్టీగా ఎదుగుతామని స్పష్టం చేశారు. తమది 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోందని చెప్పారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడని, రైల్వే ఓవర్ బ్రిడ్జిల జాప్యానికి కారణం ఆయనేనని విమర్శించారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తానని, గల్లీలో పని చేస్తానని స్పష్టం చేశారు.

# జుంటుపల్లిలో వైభవంగా రామయ్య కల్యాణం

## పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**యాలాల, మార్చి 27 (మనసులో మాట):** రామ నవమి సందర్భంగా తాండూర్ నియోజకవర్గం యాలాల మండలం జుంటుపల్లిలో సీత సహిత రామచంద్ర మూర్తి కల్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. పట్నం మహేందర్ రెడ్డి స్వామివారికి అర్చన చేయించి మొక్కులు తీర్చుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటు లేకుండా మంచినీరు, రవాణా వంటి అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. రామచంద్రుడి కృపా కటాక్షాలతో తాండూర్ నియోజకవర్గ ప్రజలు అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో తులతూగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణ వేడుకను కనులవిందుగా తిలకించారు.

# ఆ గురువు ఇక లేరు.. కేసీఆర్ ప్రగాఢ సంతాపం

## జగిత్యాలకు చెందిన ప్రముఖ చరిత్రకారుడు జైశెట్టి రమణయ్య మృతి



**హైదరాబాద్, మార్చి 27 (మనసులో మాట):** తనకు చదువు చెప్పిన గురువు, జగిత్యాలకు చెందిన ప్రముఖ చరిత్రకారుడు, రిటైర్డ్ లెక్చరర్ డా. జైశెట్టి రమణయ్య మరణం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా తనకు గురువుగా, అత్యంత ఆత్మీయుడైన రమణయ్యతో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ స్మరించుకున్నారు. రమణయ్య సిద్దిపేటలో లెక్చరర్ గా పనిచేస్తున్న సమయంలో, తను ఇంటర్మీడియట్ విద్యార్థిగా తన దగ్గర విద్యనభ్యసించిన సందర్భాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వారి మరణంతో శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రమణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. 1971 లో సిద్దిపేటలో జూనియర్., డిగ్రీ కాలేజీలో హిస్టరీ లెక్చరర్ గా జైశెట్టి రమణయ్య పని చేశారు. చిన్న వయసులోనే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన అరుదైన వ్యక్తిగా, జగిత్యాలలో మొట్టమొదట డాక్టరేట్ పొందిన పరిశోధన విద్యార్థిగా వారికి పేరున్నది. "సౌత్ ఇండియా టెంపుల్స్" అనే పరిశోధనాత్మక గ్రంథాన్ని సమర్పించి జైశెట్టి రమణయ్య పీహెచ్డీ డాక్టర్ పట్టాను పొందారు.

# ఇల్లంతకుంటలో కన్నులపండువగా కల్యాణం

- భద్రాద్రి తర్వాత రెండో అతిపెద్ద వేడుకగా గుర్తింపు
- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దంపతులు
- ముత్యాల తలంబ్రాలతో మెరిసిన కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌస్ ఆలం
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం.. రామనామంతో మార్మోగిన ఆలయం





**ఇల్లంతకుంట, మార్చి 27 (మనసులో మాట):** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామి వారి కల్యాణ మహోత్సవం శుక్రవారం కనుల పండువగా సాగింది. భద్రాచలం తర్వాత రెండో అతిపెద్ద కల్యాణ మహోత్సవంగా గుర్తింపు పొందిన ఈ వేడుకను తిలకించేందుకు కరీంనగర్ తో పాటు వరంగల్, హనుమకొండ వంటి ఇతర జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. వేద మంత్రోచ్ఛారణలు, తాళాలు, తప్పట్ల మధ్య కల్యాణం అంగరంగ వైభవంగా ముగిసింది. రాష్ట్ర బీసీ, రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, పూలమాలలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఆధ్యాత్మిక శోభ

అర్చకుల వేద మంత్రాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో కల్యాణ ఘట్టం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఆలయ ప్రాంగణమంతా భక్తుల రామనామ స్మరణతో మార్మోగింది. మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ పవిత్ర వేడుకను భక్తిశ్రద్ధలతో వీక్షించారు. వేలాది మంది భక్తులు క్యూ లైన్లలో నిలబడి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ ఉత్సవంలో భాగంగా జరిగిన ఈ కల్యాణ ఘట్టాలు భక్తులను ఎంతగానో పరవశింపజేశాయి.

### పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశాలతో అధికార యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని షామియానాలు, చలువ పందిళ్లు, భారీకేడ్లు, కార్పెట్లు ఏర్పాటు చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, తాగునీటి వసతి కల్పించగా, మంత్రి పొన్నం ప్రభాకర్ ఉచిత మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పర్యవేక్షణలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు వాహనాల పార్కింగ్ కు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, ఏసీపీ మాధవి, దేవస్థానం ఈఓ సుధాకర్, పలువురు ప్రజాప్రతినిధులు, సీఐలు, ఎస్ ఐలు పాల్గొన్నారు.

# ప్రాణాంతక గడ్డి మందును నిషేధించండి

- కేంద్రానికి కడియం కావ్య డిమాండ్
- ఆరోగ్యం, పర్యావరణానికి పారాక్వాట్ అత్యంత ప్రమాదకరం
- ఆత్మహత్యలకు ఆయుధంగా మారుతున్న వైనం
- లోక్ సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ కడియం కావ్య
- వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్రానికి విన్నపం



**న్యూఢిల్లీ, మార్చి 27 (మనసులో మాట):** దేశవ్యాప్తంగా తీవ్ర ఆరోగ్య, పర్యావరణ ప్రమాదాలకు కారణమవుతున్న పారాక్వాట్ డైక్లోరైడ్ అనే అత్యంత ప్రమాదకర గడ్డి మందుపై తక్షణమే పూర్తి నిషేధం విధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని లోక్ సభలో డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్ జీరో అవర్ లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. పారాక్వాట్ డైక్లోరైడ్ వినియోగం వల్ల నేల, నీరు, ఇసుక తీవ్రంగా కాలుష్యం అవుతున్నాయని, దీని ప్రభావం వ్యవసాయ వ్యవస్థలపై తీవ్రమవుతోందని స్పష్టం చేశారు. ఇది కేవలం పర్యావరణానికే కాకుండా ప్రజల ఆరోగ్యానికి కూడా ప్రాణాంతక ముప్పుగా మారిందని హెచ్చరించారు. అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే ఈ రసాయనం గ్రామీణ ప్రాంతాల్లో ఆత్మహత్యలకు మరణాయుధంగా మారిందని ఎంపీ పేర్కొన్నారు. పారాక్వాట్ సేవించిన సందర్భాల్లో దాదాపు 100 శాతం మరణాలు సంభవిస్తున్నాయని, దీనికి ఇప్పటివరకు సమర్థవంతమైన విరుగుడు మందు లేకపోవడం పరిస్థితిని మరింత విషమం చేస్తోందని అన్నారు. తెలంగాణలోని వరంగల్ సహా పలు జిల్లాల్లో ఇది ఆత్మహత్యలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రమాదకర సాధనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, పర్యావరణం, సామాన్య ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పారాక్వాట్ డైక్లోరైడ్ తయారీ, విక్రయం, వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాలని కేంద్రాన్ని కోరారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఏ) తెలంగాణ సహా పలువురు వైద్య నిపుణులు, ప్రజాప్రతినిధులు కూడా ఇదే అంశంపై ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తూ నిషేధం కోసం ఒత్తిడి తెస్తున్నారని ఎంపీ గుర్తుచేశారు. ప్రమాదకర రసాయనాలకు బదులుగా సురక్షిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

# మంత్రి జూపల్లికి అంతర్జాతీయ 'శాంతి' పురస్కారం

- బౌద్ధ వారసత్వ పరిరక్షణకు దక్కిన ప్రపంచ గుర్తింపు
- బుద్ధవనం ఇక 'వరల్డ్ పీస్ సెంటర్'
- 22 దేశాల ప్రతినిధుల సమక్షంలో పురస్కార ప్రదానం



**హైదరాబాద్, మార్చి 27 (మనసులో మాట):** విద్వేషాలు, విభేదాలతో సతమతమవుతున్న ఆధునిక ప్రపంచానికి గౌతమ బుద్ధుని కరుణ, అహింసలే మార్గదర్శకాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని హరిత ప్లాజాలో జరిగిన అంతర్జాతీయ బౌద్ధ శాంతి సదస్సు 2026లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బౌద్ధ వారసత్వ పరిరక్షణ, ప్రపంచ శాంతి స్థాపనలో, అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడిలో మంత్రి చూపుతున్న చొరవను గుర్తిస్తూ ఇంటర్నేషనల్ ఇంటర్ ఛేంజ్ డెవలప్ మెంట్ అసోసియేషన్ ఆయనకు ప్రతిష్టాత్మకమైన 'గ్రాండ్ ప్రైజ్ ఫర్ కాంట్రిబ్యూషన్ టు వరల్డ్ పీస్' అవార్డును ప్రదానం చేసింది. అసోసియేషన్ అధ్యక్షుడు మున్ యోంగ్ జో ఈ పురస్కారాన్ని అందజేస్తూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నవారికి ఆసరాగా నిలుస్తూ మానవ విలువల కోసం కృషి చేస్తున్న మంత్రి సేవలను కొనియాడారు. ఈ అవార్డు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న శాంతి, అహింస విలువలకు లభించిన గుర్తింపు అని మంత్రి తెలిపారు.

### బౌద్ధ వైభవానికి నిలయం

తెలంగాణ గడ్డ వేల ఏళ్లుగా బౌద్ధ వైభవానికి నిలయమని మంత్రి గుర్తుచేశారు. కృష్ణా నదీ తీరాన ఆచార్య నాగార్జునుడు మాధ్యమిక వాదాన్ని, శూన్యతా సిద్ధాంతాన్ని ప్రవచించి ఈ ప్రాంతాన్ని విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఫణిగిరి, నేలకొండపల్లి, ధూళికట్ట, కోటిలింగాల వంటి చారిత్రక ప్రదేశాలు కేవలం పురావస్తు కేంద్రాలు మాత్రమే కావని, అవి మన మహోజ్వల నాగరికతకు సజీవ సాక్ష్యాలని అభివర్ణించారు. ఈ చారిత్రక క్షేత్రాల సంరక్షణ, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమగ్ర బౌద్ధ పర్యాటక వలయాన్ని రూపుదిద్దుతూ యాత్రికులకు ప్రపంచ స్థాయి అనుభవం కల్పించనున్నట్లు వెల్లడించారు.

### గ్లోబల్ పీస్ సెంటర్ గా బుద్ధవనం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక చిత్రపటంలో అగ్రగామిగా నిలబెడతామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. నాగార్జున సాగర్ వద్ద 274 ఎకరాల్లో నిర్మించిన బుద్ధవనం ఇకపై గ్లోబల్ పీస్ సెంటర్ గా విరాజిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుద్ధవనం ప్రాజెక్ట్ నిర్వహించిన ఈ సదస్సు ప్రపంచ శాంతి దిశగా కొత్త పుంతలు తొక్కుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీలంక బౌద్ధ శాసన మంత్రి ప్రొఫెసర్ హినిదుమ సునీల్ సేనెవి, వియత్నాం ప్రతినిధి డాక్టర్ తిచ్ నాత్ తు, బుద్ధవనం ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ మల్లేపల్లి లక్ష్మయ్య, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, సదస్సు కోఆర్డినేటర్ శివనాగి రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు 22 దేశాల నుంచి వచ్చిన 150 మంది ప్రతినిధులు ఈ వేడుకలో భాగస్వాములయ్యారు.

# దత్తత గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల 'స్వచ్ఛ' సేవ

- కల్వకూర్, మల్కాపూర్ లో పరిశుభ్రత కార్యక్రమాలు
- ప్రజల్లో అవగాహన కల్పించిన తారా కళాశాల వాలంటీర్లు
- ఆరోగ్యవంతమైన సమాజం కోసం స్వచ్ఛత ముఖ్యం



**సంగారెడ్డి, మార్చి 27 (మనసులో మాట):** తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో దత్తత గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శీతాకాల శిబిరాల్లో భాగంగా స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. కల్వకూర్, అంగడిపేట గ్రామాల్లో 90 మంది విద్యార్థులతో, మల్కాపూర్ గ్రామంలో 45 మంది బాలికలతో కొనసాగుతున్న శిబిరాల మూడవ రోజున స్వచ్ఛత సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించారు.

### ఆలయాల శుభ్రం



రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్వకూర్ గ్రామంలోని కాశీ విశ్వేశ్వర ఆలయం, పరిసర ప్రాంతాలను విద్యార్థులు శుభ్రపరిచారు. చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి దేవాలయం పరిసరాలను పర్వదినానికి అనుగుణంగా పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. అలాగే మల్కాపూర్ గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల పరిసరాలను విద్యార్థులు శుభ్రం చేసి పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. స్వచ్ఛమైన పరిసరాల ద్వారా అంటువ్యాధులను నివారించవచ్చని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత కీలకమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ

పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛత ఎంతో దోహదపడుతుందని, కకాలుష్యాన్ని తగ్గించడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని ప్రిన్సిపాల్ వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాల ద్వారా గ్రామాల్లో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వాలంటీర్లు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ్ కుమార్, డాక్టర్ వాణి పాల్గొన్నారు. కల్వకూర్ లో ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి మల్లేష్, సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు. మల్కాపూర్ లో ఉన్నత పాఠశాల హేచ్ ఎం యాదగిరి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్, ఉపసర్పంచ్ లు, గ్రామ పెద్దలు విద్యార్థులకు మద్దతు అందించారు.

# రాయవరం బస్సు ప్రమాద కేసులో యజమాని అరెస్ట్

- నెల్లూరుకు పారిపోతుండగా పట్టుకున్న పోలీసులు
- ప్రమాద సమయంలో డ్రైవింగ్ సీటులో హరికృష్ణారెడ్డే
- 14 మంది మృతికి కారణమైన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు
- నిందితుడిని మార్కాపురం పోలీస్ స్టేషన్ కు తరలింపు

**మార్కాపురం, మార్చి 27 (మనసులో మాట):** మార్కాపురం బస్సు ప్రమాద ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బస్సు యజమాని, డ్రైవర్ పి. హరికృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. రాయవరం వద్ద గురువారం ప్రైవేటు ట్రావెల్స్ బస్సు - కంకర టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 14 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. బస్సు ప్రమాద సమయంలో హరికృష్ణారెడ్డి డ్రైవింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రయాణికులను గాలికొదిలేసి హరికృష్ణారెడ్డి పరారయ్యాడు. నెల్లూరుకు పారిపోతుండగా గురువారం సాయంత్రమే పామూరు శివారులో పోలీసులు అతడిని పట్టుకున్నారు. నేడు సాయంత్రం మార్కాపురం పోలీస్ స్టేషన్ కు తరలించే అవకాశం ఉంది.

# వరంగల్ రైల్వే ట్రాక్ పై గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

- కాజీపేట - వరంగల్ మధ్య విషాదం
- ఏపీ ఎక్స్ ప్రెస్ కింద పడి ప్రాణాలు వదిలిన వైనం
- మృతుడి ఆచూకీ కోసం పోలీసుల ఆరా
- ఒంటిపై పచ్చబొట్టు తప్ప మరే ఆధారాలు లేవు

**వరంగల్, మార్చి 27 (మనసులో మాట):** కాజీపేట – వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ పై గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి ఏపీ ఎక్స్ ప్రెస్ కింద పడి మృతి చెందాడు. రైలు కింద పడటంతో తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు క్రీమ్ కలర్ ఫార్మల్ ప్యాంట్, యాష్ లేదా బ్లూ కలర్ ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడు. సుమారు 5 అడుగుల 6 అంగుళాల ఎత్తు, ఎరుపు వర్ణం, నల్లని తల వెంట్రుకలు, గడ్డం, మీసాలు కలిగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కుడి చేతి పైన ఇంగ్లీష్ లో పచ్చబొట్టు తప్ప మరే ఇతర ఆధారాలు లభించలేదు. రైల్వే అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచి దర్యాప్తు చేపట్టారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు 9701747014, 8712658627 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

# దామరగిద్దలో రాముడికి కాలే యాదయ్య పూజలు

- ప్రజలందరిపై రాముడి ఆశీస్సులు ఉండాలి
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేక ప్రార్థనలు



**చేవెళ్ల, మార్చి 27 (మనసులో మాట):** రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మండల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద గ్రామంలో వెలసిన సీతారామచంద్రస్వామి ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోక కల్యాణం కోసం రాముడు చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలందరిపై సీతారాముల ఆశీస్సులు ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

# రామ్ దేవుని గుట్టపై రామయ్య కల్యాణం

- వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్ పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ దంపతులు



**నారాయణపేట, మార్చి 27 (మనసులో మాట):** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న రామ్ దేవుని గుట్టపై శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో జిల్లా ఎస్ పీ డాక్టర్ వినీత్ ఐ పీ ఎస్ తమ దంపతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ధార్మిక విలువలు నెలకొనాలని ఎస్ పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. కల్యాణ మహోత్సవం ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు.

# హయత్ నగర్ లో సీతారాముల కల్యాణం

**రామయ్య వేడుకలో నవజీవన్ రెడ్డి దంపతులు**

**ధర్మ మార్గంలో నడవాలని పిలుపు.. భారీగా తరలివచ్చిన భక్తులు**



**ఎల్బీనగర్, మార్చి 27 (మనసులో మాట):** రామ నవమి సందర్భంగా హయత్ నగర్ పాత హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో స్థానిక మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కళ్లెం నవీన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ నవమి పర్వదినం మనకు ధర్మం, నీతి, సత్యం మార్గంలో నడిచేలా ప్రేరణనిస్తుందని తెలిపారు. రాముడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజంలో మంచి విలువలను పెంపొందించుకోవాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ సీతారాముల ఆశీస్సులతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# నాలుగు మండలాల్లో మిషన్ భగీరథ నీటి నిలిపివేత!

**పంపులు, మోటార్ల నిర్వహణ పనుల వల్ల అంతరాయం**

**కొడంగల్, బొంరాస్ పేట్, దుద్యాల్, దౌలతాబాద్ వాసులకు అలర్ట్**

**శని, ఆదివారాల్లో మంచినీటి సరఫరాకు బ్రేక్**

**కొడంగల్, మార్చి 27 (మనసులో మాట):** యేల్లూరు పంపు స్టేషన్ లో పంపులు, మోటార్ల నిర్వహణ పనుల కారణంగా రాఘవాపూర్, కొడంగల్ డబ్ల్యూటీపీలకు రా వాటర్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. దీని ప్రభావంతో కొడంగల్ డబ్ల్యూటీపీ పరిధిలోని కొడంగల్, బొంరాస్ పేట్, దుద్యాల్, దౌలతాబాద్ మండలాలకు రెండు రోజుల పాటు మంచినీటి సరఫరా నిలిచిపోనుంది. ఈ నెల 28, 29 తేదీల్లో అంటే శనివారం, ఆదివారం మంచినీరు సరఫరా కాదని మిషన్ భగీరథ డీఈఈ, ఏఈఈ తెలిపారు. పంపుల మెయింటెనెన్స్ పనుల దృష్ట్యా ప్రజలంతా ఈ మార్పును గమనించి అధికారులకు సహకరించాలని కోరారు. ముందుగానే నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు.

# సాగునీటి కోసం నిజాం సాగర్ కాలువలు గలగల!

**ఐదో విడతలో 1200 క్యూసెక్స్ నీటి విడుదల**

**నేడు మధ్యాహ్నం 3 గంటలకు గేట్లు ఎత్తివేత**

**కాలువ పరిసర ప్రాంత ప్రజలకు హెచ్చరిక**

**నిజాం సాగర్, మార్చి 27 (మనసులో మాట):** నిజాం సాగర్ ప్రాజెక్టు నుంచి సాగునీటి అవసరాల కోసం ప్రధాన కాలువ ద్వారా ఐదో విడత నీటిని విడుదల చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు 1200 క్యూసెక్స్ నీటిని కాలువలోకి వదిలారు. దీనివల్ల కాలువ పరిసర ప్రాంతాల్లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు ముందుగానే హెచ్చరికలు జారీ చేశారు. కాలువల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు, రైతులు, పశుపాలకులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎవరూ కాలువలోకి దిగవద్దని, పశువులను కాలువ ఒడ్డు సమీపానికి తీసుకెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా అందరూ సహకరించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని కోరారు.

# ఎల్ బీ స్టేడియంలో శాసనసభ్యుల క్రీడోత్సవాలు

**ఏర్పాట్లను పరిశీలించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**

**రేపటి నుంచే లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభం**

**అందరికీ ఉచిత ప్రవేశం.. ఘనంగా ఏర్పాట్లు**



**హైదరాబాద్, మార్చి 27 (మనసులో మాట):** ఎల్ బీ స్టేడియంలో ప్రారంభం కాబోతున్న శాసనసభ్యుల క్రీడోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. మార్చి 28వ తేదీ నుంచి ఎల్ బీ స్టేడియంలో ప్రారంభం కానున్న ఫస్ట్ ఎడిషన్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 ఏర్పాట్లను ఆయన స్పోర్ట్స్ అథారిటీ ఏమ్ డీ డాక్టర్ సోనీ బాలాదేవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల్లో క్రీడల పట్ల అవగాహన తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తద్వారా రాష్ట్రంలో క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగించబోతున్నామని చెప్పారు. దాదాపు 14 సంవత్సరాల తర్వాత, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో పార్టీల భేద భావాలు లేకుండా అన్ని పక్షాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భాగస్వామ్యం కావడం సంతోషకరమని అన్నారు. ఈ క్రీడోత్సవాల్లో టగ్ ఆఫ్ వార్, ఫుట్ బాల్, క్రికెట్, అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ తో పాటు కొన్ని వినోదాత్మక క్రీడలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ పోటీలను వీక్షించడానికి ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పించామని, అందరికీ అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూర్చామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృతిని కాపాడుకుందాం.. మన బాధ్యత!

- మేడిపల్లిలో వైభవంగా సీతారాముల కల్యాణం
- హాజరైన మహిళా కాంగ్రెస్ నేత పరమేశ్వరి గౌడ్
- రామ నామంతో మార్మోగిన ధరణి కాలనీ
- ధర్మ మార్గంలో నడవాలని పిలుపు



**మేడ్చల్, మార్చి 27 (మనసులో మాట):** మేడ్చల్ జిల్లా మేడిపల్లి డివిజన్ లోని ధరణి కాలనీలో పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మేడిపల్లి రెండవ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తండా పరమేశ్వరి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## ధర్మ మార్గంలో నడవాలి

ఈ సందర్భంగా పరమేశ్వరి గౌడ్ మాట్లాడుతూ రామ నవమి పర్వదినం మనకు ధర్మం, నీతి, సత్యం మార్గంలో నడిచేలా ప్రేరణనిస్తుందని తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, సౌభ్రాతృత్వాన్ని తీసుకువస్తాయని పేర్కొన్నారు. రాముడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజంలో మంచి విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సీతారాముల ఆశీస్సులతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.

## భక్తులకు అన్నదానం

ఈ వేడుకకు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో విచ్చేసి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అన్న ప్రసాదం, పానీయాలను అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు నిర్వహణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కల్యాణ మహోత్సవంలో ధరణి కాలనీ మాజీ జనరల్ సెక్రటరీ తండా శ్రీనివాస్ గౌడ్, ధరణి కాలనీ మాజీ ప్రెసిడెంట్ పురుషోత్తం, సుదర్శన్ నగర్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, బండారు శ్రీనివాస్, డాక్టర్ జ్యోతి, రామాంజనేయులు, హనుమంతరావుతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీ ముట్టడి వాయిదా

- సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన
- ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి హామీ
- టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ వెల్లడి
- 33 జిల్లాల కార్యకర్తలు గమనించాలని విజ్ఞప్తి



**హైదరాబాద్, మార్చి 27 (మనసులో మాట):** ఎల్ బీ నగర్ లోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యాలయంలో టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ గత వారం నుంచి చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని మార్చి 30వ తేదీన నిర్వహించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందేనన్నారు. ఇందులో భాగంగా మార్చి 26వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి విన్నవించామని తెలిపారు. తమ విన్నపంపై సీఎం సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వెల్లడించారు. ముఖ్యమంత్రి నుంచి స్పష్టమైన హామీ రావడంతో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల తెలంగాణ ఉద్యమకారులు ఈ మార్పును గమనించాలని కోరారు.

## నేతల సంఘీభావం

ఈ సమావేశంలో టీయూఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు కొంత యాదిరెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానకి రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆడాల యాదయ్య, జిల్లా సెక్రెటరీ నరేష్ పాల్గొన్నారు. వీరితో పాటు తెలంగాణ ఉద్యమకారులు డీ దశరథ, ఎల్ బీ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి మాల కృష్ణ, కిషోర్ లాల్, బలరాం, రాజు నాయక్ తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.

# కొత్తగూడెం రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

- మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీల వినతి
- బ్రిటిష్ కాలం నాటి చారిత్రక నేపథ్యం
- సింగరేణి బొగ్గు రవాణాలో కీలక పాత్ర
- నాలుగు రాష్ట్రాల అనుసంధాన కేంద్రంగా గుర్తింపు



**న్యూఢిల్లీ, మార్చి 27 (మనసులో మాట):** తెలంగాణలోని కొత్తగూడెం (భద్రాచలం రోడ్) రైల్వే స్టేషన్ చారిత్రక ప్రాముఖ్యత, నిరంతర సేవలను దృష్టిలో పెట్టుకుని డివిజన్ ఏర్పాటు చేసి మరింత అభివృద్ధి పర్చాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ ఎస్ విజ్ఞప్తి చేసింది. బీఆర్ ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కేఆర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం పార్లమెంట్ ప్రాంగణంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ స్టేషన్ కు ఉన్న శతాబ్ద కాలపు చరిత్రను, దేశ ఆర్థిక వ్యవస్థలో దాని పాత్రను వారు మంత్రికి వివరించారు. ఈ రైల్వే స్టేషన్ మూలాలు 1932లో బ్రిటిష్ కాలం నాటివని ఎంపీలు పేర్కొన్నారు. వేగంగా విస్తరిస్తున్న సింగరేణి బొగ్గు క్షేత్రాలకు సేవలు అందించడానికి దీనిని భద్రాచలం రోడ్ గా అభివృద్ధి చేశారని తెలిపారు. ఆ కాలం నాటి చారిత్రక పత్రాలు, అరుదైన ఛాయాచిత్రాలు, రైల్వే, మైనింగ్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న ఆధారాలు ఈ స్టేషన్ ఒక వ్యూహాత్మక బొగ్గు రవాణా కేంద్రంగా ఎలా రూపుదాల్చిందో స్పష్టం చేస్తున్నాయని రవిచంద్ర, సురేష్ రెడ్డి వివరించారు. శతాబ్ద కాలంగా కొత్తగూడెం దేశానికి విద్యుత్ సరఫరా చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని చెప్పారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు ఇది ప్రధాన కేంద్రంగా కొనసాగుతున్నదని, భారతీయ రైల్వేలో సరుకు రవాణా ఆదాయానికి కొత్తగూడెం అత్యంత కీలకమైనదని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఇంత గొప్ప వారసత్వం ఉన్నా భారతీయ రైల్వే చరిత్రలో కొత్తగూడెం స్టేషన్ కు తగిన గుర్తింపు లభించలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం కొత్తగూడెం-కిరండల్, మల్కన్ గిరి-భద్రాచలం వంటి అనేక ప్రధాన రైల్వే ప్రాజెక్టులు ఇక్కడ కేంద్రీకృతమవుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతం తెలంగాణ, ఛత్తీస్ గఢ్, ఒడిషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే ఒక ప్రధాన రైల్వే కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నదని వివరించారు. 2032 నాటికి కొత్తగూడెం రైల్వే స్టేషన్ 100 ఏళ్ల మైలురాయిని చేరుకోనున్న తరుణంలో దీనికి తగిన గుర్తింపు లభించాలనేది ప్రజల ఆకాంక్ష అని ఎంపీలు పేర్కొన్నారు. ఇక్కడ రైల్వే డివిజన్ ఏర్పాటు కేవలం అభివృద్ధి డిమాండ్ మాత్రమే కాదని, 1932 నుంచి దాని చారిత్రక సహకారం దృష్ట్యా ఇది అత్యవసరమని వివరించారు. దీనివల్ల మౌలిక సదుపాయాల నిర్వహణ బలోపేతం అవుతుందని తెలిపారు. వందేళ్ల మైలురాయి దృష్ట్యా వెంటనే సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని మొదలుపెట్టి కొత్తగూడెంను డివిజన్ గా ప్రకటించాలని ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి కోరారు.

# వైద్యునిపై దాడి.. కలెక్టర్ సీరియస్!

**నిందితులపై కఠిన చర్యలు తప్పవు**

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదు**

**నిర్మల్, మార్చి 27 (మనసులో మాట):** జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యునిపై గురువారం చోటుచేసుకున్న దాడి ఘటనను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తీవ్రంగా ఖండించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేస్తూ ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదని హెచ్చరించారు. అరాచకానికి పాల్పడే వారిపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోందని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో జిల్లాలో వైద్య సేవలకు



ఎటువంటి అంతరాయం కలగలేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు యథావిధిగా పనిచేస్తున్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సాధారణ ఓపీ సేవలతో పాటు అత్యవసర వైద్య సేవలు కూడా నిరంతరాయంగా కొనసాగుతున్నాయని వివరించారు. ప్రజారోగ్యానికి భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, వైద్యులకు రక్షణ కల్పించడంతో పాటు శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# స్టాక్ మార్కెట్లలో భారీ పతనం

## పెట్టుబడిదారులకు తీవ్ర నష్టం!

## నేలచూపులు చూసిన సూచీలు

- కుప్పకూలిన సెన్సెక్స్, నిఫ్టీ
- అంతర్జాతీయ పరిణామాలే ప్రధాన కారణం
- పతనమైన రూపాయి మారకం విలువ
- లక్షల కోట్లు ఆవిరైన సంపద

బిజినెస్ డెస్క్ - మనసులో మాట

అంతర్జాతీయ ప్రతికూల పరిణామాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నాడు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం నుంచే అమ్మకాల ఒత్తిడి కనిపించడంతో సూచీలు ఏ దశలోనూ కోలుకోలేకపోయాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1,690 పాయింట్లు పతనమై 73,583 వద్ద స్థిరపడగా, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ కూడా 487 పాయింట్లు కోల్పోయి 22,819 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో ఒక దశలో సెన్సెక్స్ 1,739 పాయింట్లు పడిపోగా, నిఫ్టీ 500 పాయింట్లకు పైగా నష్టపోయింది. దీనివల్ల మదుపరుల సంపద లక్షల కోట్ల మేర ఆవిరైపోయింది.

### పతనానికి ప్రధాన కారణాలివే..

మార్కెట్ల పతనానికి ప్రధానంగా అంతర్జాతీయ పరిణామాలు కారణమయ్యాయి. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రం కావడంతో ఆ ప్రభావం ప్రపంచ మార్కెట్లపై పడింది. పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ పరిస్థితులు దిగజారుతుండటంతో ముడి చమురు ధరలు అమాంతం పెరిగాయి. దీనికి తోడు డాలర్ తో రూపాయి మారకం విలువ రికార్డు స్థాయికి పడిపోయి 94 రూపాయల 15 పైసల వద్దకు చేరడం మార్కెట్ల సెంటిమెంట్ ను తీవ్రంగా దెబ్బతీసింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను వెనక్కి తీసుకోవడం కూడా మార్కెట్ల పతనానికి ఆజ్యం పోసింది.

### రంగాల వారీగా తీవ్ర ప్రభావం

అన్ని రంగాలకు చెందిన షేర్లలోనూ తీవ్రమైన అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు, వాహన తయారీ సంస్థలు, రియల్ ఎస్టేట్, సమాచార సాంకేతిక రంగాల షేర్లు భారీగా నష్టపోయిన వాటిలో ముందున్నాయి. మందుల తయారీ, నిత్యావసర వస్తువుల తయారీ రంగాలు సైతం నష్టాల బాట పట్టాయి. టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐ సీ ఐ సీ ఐ బ్యాంక్ తదితర కీలక కంపెనీల షేర్లు భారీగా పడిపోయాయి. మార్కెట్లో భయాందోళనలు నెలకొనడంతో చిన్న తరహా, మధ్య తరహా కంపెనీల షేర్లు కూడా ఏమాత్రం నిలదొక్కుకోలేకపోయాయి.

> "దలాల్ స్ట్రీట్ లో 'బ్లాక్ ఫ్రైడే'.. దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా కుప్పకూలాయి. అంతర్జాతీయ ప్రతికూల పరిణామాలతో పెట్టుబడిదారులు తీవ్ర ఆందోళనకు గురవడంతో అమ్మకాల వెల్లువ కొనసాగింది. సెన్సెక్స్ ఏకంగా 1,690 పాయింట్లు పతనం కాగా, నిఫ్టీ 487 పాయింట్లు నష్టపోయింది. కేవలం ఈ ఒక్క రోజులోనే మదుపరుల సంపద లక్షల కోట్ల రూపాయల మేర ఆవిరైపోయింది."




### పెట్టుబడిదారుల్లో ఆందోళన

వరుస లాభాలతో ఉత్సాహంగా ఉన్న స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలడంతో మదుపరుల్లో ఆందోళన మొదలైంది. రాబోయే రోజుల్లోనూ ఈ అంతర్జాతీయ ఉద్రిక్తతలు కొనసాగితే మార్కెట్లు మరింత పతనం అయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముడి చమురు ధరలు మరింత పెరిగితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెరిగే ముప్పు ఉంటుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి కొత్తగా పెట్టుబడులు పెట్టే వారు అప్రమత్తంగా ఉండాలని, మార్కెట్ల సరళిని గమనించిన తర్వాతే నిర్ణయాలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# పాతాళానికి రూపాయి

## చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పతనం.. సామాన్యుడికి ద్రవ్యోల్బణపు సెగ

## డాలర్ తో పోలిస్తే 94కు చేరిన మారకం విలువ

- ముడి చమురు ధరల పెరుగుదలే ప్రధాన కారణం
- దిగుమతులు ప్రియం.. పెరగనున్న నిత్యావసరాల ధరలు
- విదేశీ విద్య, ప్రయాణాలపైనా తీవ్ర ప్రభావం
- సామాన్యుడి బతుకు మరింత భారం




బిజినెస్ డెస్క్ - మనసులో మాట

భారత ఆర్థిక వ్యవస్థకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా డాలర్ తో పోలిస్తే మన రూపాయి మారకం విలువ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయింది. దేశీయ కరెన్సీ ఏకంగా 94 రూపాయల మార్కును దాటి పాతాళానికి పడిపోవడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, విపరీతంగా పెరుగుతున్న ముడి చమురు ధరలు, దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడులు భారీగా తరలిపోవడం లాంటి పరిణామాలు రూపాయి కొంపముంచాయి. దీని ప్రభావం కేవలం స్టాక్ మార్కెట్లకే పరిమితం కాకుండా నేరుగా సామాన్యుడి జేబుకు చిల్లులు పడే ప్రమాదాన్ని తెచ్చిపెట్టింది.

### సామాన్యుడిపై ధరల పిడుగు

రూపాయి విలువ పడిపోవడం వల్ల ప్రధానంగా దేశంలో ద్రవ్యోల్బణం తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. మనం చాలా వరకు వస్తువులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటాం. డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ తగ్గడంతో ఈ దిగుమతులకు మనం వదిలించుకోవాల్సిన డబ్బు ఎన్నో రెట్లు పెరుగుతుంది. దీని ఫలితంగా వంట నూనెలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు, లాప్ టాప్ లు, సౌందర్య సాధనాలు, యంత్ర పరికరాల ధరలు అమాంతం ఆకాశాన్ని తాకుతాయి. వ్యాపారులు ఈ అదనపు భారాన్ని అంతిమంగా వినియోగదారుల పైనే మోపుతారు కాబట్టి సామాన్యుల బతుకు మరింత కష్టంగా మారుతుంది.

### భగ్గుమంటున్న ఇంధన ధరలు

మనం వాడే చమురులో దాదాపు ఎనభై ఐదు శాతం ఇతర దేశాల నుంచే వస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మండిపోతున్న ఈ తరుణంలో బలహీనపడిన రూపాయి పెట్రోల్, డీజిల్ ధరలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. చమురు కంపెనీలు డాలర్లలో చెల్లింపులు చేయాల్సి రావడంతో ఆ భారాన్ని సర్దుబాటు చేసేందుకు దేశీయంగా ఇంధన ధరలను పెంచక తప్పని పరిస్థితి వస్తుంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే ఆటోమేటిక్ గా రవాణా ఛార్జీలు తడిసిమోపెడవుతాయి. ఫలితంగా కూరగాయలు, పాలు, ఇతర నిత్యావసర సరుకుల ధరలు మండిపోయి సామాన్యుడి ఇంటి బడ్జెట్ పూర్తిగా తలకిందులవుతుంది.




### విదేశీ విద్య.. ప్రయాణాలు భారం

రూపాయి పతనం వల్ల చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులపై కోలుకోలేని భారం పడుతుంది. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా లాంటి దేశాలకు వెళ్లే వారు ఫీజుల కోసమే కాకుండా అక్కడ వసతి, భోజనం కోసం గతంతో పోలిస్తే చాలా ఎక్కువ డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఎడ్యుకేషన్ లోన్లు తీసుకున్న వారిపై ఈ అదనపు భారం మరింత ఒత్తిడి పెంచుతుంది. అలాగే వ్యాపార పనుల మీద, పర్యాటకం కోసం విదేశాలకు వెళ్లే వారికి విమాన టిక్కెట్లు, హోటల్ గదుల అద్దెలు తడిసిమోపెడవుతాయి. ఇలా ప్రతి ఒక్కరి జీవితం మీద పరోక్షంగా రూపాయి పతనం చెడు ప్రభావాన్ని చూపుతుంది.

### ముందున్నది సవాల్

ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే రాబోయే రోజుల్లో ఆర్థిక వ్యవస్థకు పెను సవాళ్లు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశీయ కేంద్ర బ్యాంకు ఆర్ బీ ఐ రంగంలోకి దిగి తన దగ్గరున్న డాలర్ల నిల్వలను అమ్మి రూపాయి పతనాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పరిస్థితి అదుపులోకి రావడం లేదు. ఉద్రిక్తతలు సద్దుమణిగి అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు శాంతిస్తే తప్ప రూపాయి కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు. రాబోయే పండుగ సీజన్ లో కొనుగోళ్లు పెరిగే అవకాశం ఉన్నందున అప్పటికైనా ధరలు దిగిరాకపోతే సామాన్యుల కష్టాలు వర్ణనాతీతంగా మారతాయి.




# మండుతున్న పసిడి.. వెండి

- ఆకాశమే హద్దుగా పెరుగుతున్న రేట్లు
- తులం బంగారం లక్షా నలభై ఆరు వేలు పైనే..
- కిలో వెండి ఏకంగా రెండు లక్షల అరవై వేలు
- రూపాయి పతనం, స్టాక్ మార్కెట్ క్రాష్ ప్రధాన కారణాలు
- సురక్షిత పెట్టుబడుల వైపు మదుపుదారుల మొగ్గు

బిజినెస్ డెస్క్ - మనసులో మాట

అంతర్జాతీయ పరిణామాలు, దేశీయ మార్కెట్ల పతనంతో అటు బంగారం, ఇటు వెండి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. శుక్రవారం నాటి భారీ స్టాక్ మార్కెట్ పతనం నేపథ్యంలో మార్చి 28వ తేదీన బులియన్ మార్కెట్లో పసిడి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. సామాన్యులు బంగారం కొనే పరిస్థితి లేకుండా రోజురోజుకూ ధరలు మండిపోతున్నాయి. హైదరాబాద్ మార్కెట్లో 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర ఏకంగా రూ. 1,34,650 కి చేరగా, స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం రూ. 1,46,890 వద్ద స్థిరపడింది. మరోవైపు వెండి ధరలు సైతం ఊహించని విధంగా పెరిగి కిలో వెండి రూ. 2,60,000 మార్కును తాకింది. తులం బంగారంపై భారీ పెరుగుదల నమోదు కావడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

### పెట్టుబడిదారుల సురక్షిత ఆశ్రయం

నిన్న దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీ ఎస్ ఈ, ఎన్ ఎస్ ఈ కుప్పకూలడంతో లక్షల కోట్ల సంపద ఆవిరైపోయిన విషయం తెలిసిందే. ఈ పరిణామంతో తీవ్ర ఆందోళనకు గురైన పెట్టుబడిదారులు తమ నిధులను షేర్ల నుంచి వెనక్కి తీసుకుంటున్నారు. ఆర్థిక మాంద్యం, మార్కెట్ ఒడిదుడుకుల సమయంలో సంపదను కాపాడుకోవడానికి పసిడిని మించిన సురక్షితమైన పెట్టుబడి మరొకటి ఉండదని నిపుణులు భావిస్తారు. అందుకే మదుపరులంతా ఒక్కసారిగా బంగారం, వెండి కొనుగోళ్ల వైపు మొగ్గు చూపారు. దీనివల్ల మార్కెట్లో డిమాండ్ విపరీతంగా పెరిగిపోయి ధరలు ఆకాశానికి ఎగబాకాయి.

### రూపాయి పతనం తీవ్ర ప్రభావం

బంగారం ధరల పెరుగుదలకు ప్రధానంగా మరో ముఖ్య కారణం డాలర్ తో పోలిస్తే మన రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో పడిపోవడమే. అమెరికా కరెన్సీతో పోలిస్తే రూపాయి విలువ 94 రూపాయలకు చేరడంతో దిగుమతుల భారం విపరీతంగా పెరిగింది. మన దేశానికి సొంతంగా తగినన్ని బంగారు గనులు లేకపోవడం వల్ల మనం పూర్తిగా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే పసిడి పైనే ఆధారపడాల్సి వస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో లావాదేవీలన్నీ డాలర్లలోనే జరుగుతాయి కాబట్టి, రూపాయి పతనం వల్ల మనం ఎక్కువ డబ్బు చెల్లించి బంగారాన్ని కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఆ అదనపు భారం నేరుగా దేశీయ వినియోగదారులపై పడుతుండటంతో ధరలు భగ్గుమంటున్నాయి.

### భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు

అమెరికా, ఇరాన్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం కూడా పసిడి ధరల పెరుగుదలకు పరోక్షంగా కారణమవుతోంది. పశ్చిమాసియాలో పరిస్థితులు దిగజారుతుండటంతో ముడి చమురు ధరలు మండిపోతున్నాయి. దీని ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై పడుతుందనే భయంతో గ్లోబల్ మార్కెట్లలో కూడా బంగారంపై పెట్టుబడులు భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్స్ నేరుగా స్థానిక మార్కెట్లపై ప్రభావం చూపుతాయి కాబట్టి స్థానికంగా కూడా డిమాండ్ ఎక్కడా తగ్గడం లేదు. రాబోయే రోజుల్లో పెళ్లిళ్ల సీజన్ కూడా ఉండటంతో పాటు, పండుగలు వస్తుండటంతో వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే సామాన్య ప్రజలు బంగారాన్ని కొనుగోలు చేయలేని స్థాయికి చేరుకుంటారని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# భూమాతకు మనమిచ్చే బహుమతి..

రాత్రి ఎనిమిదిన్నర నుంచి చీకట్లోకి..

# ఎర్త్ అవర్!

## నేడు గంట పాటు కరెంటు బంద్



### సిడ్నీలో పుట్టి విశ్వవ్యాప్తమైన ఉద్యమం.. భూతాపంపై పోరుకు మహా సంకల్పం

ఫీచర్స్ డెస్క్ - మనసులో మాట:

మారుతున్న కాలం, పెరుగుతున్న కాలుష్యం మూలంగా భూమండలం రోజురోజుకూ వేడెక్కుతోంది. ఈ విపత్కర పరిస్థితుల నుంచి మన భూమిని కాపాడుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా చేపట్టిన అద్భుతమైన కార్యక్రమమే ఎర్త్ అవర్. ప్రతి ఏడాదీ మార్చి నెల చివరి శనివారం నాడు రాత్రి ఎనిమిది గంటల ముప్పై నిమిషాల నుంచి తొమ్మిది గంటల ముప్పై నిమిషాల వరకు దీన్ని నిర్వహిస్తారు. ఈ సంవత్సరం మార్చి ఇరవై ఎనిమిదో తేదీన ఎర్త్ అవర్ జరుపుకునేందుకు ప్రపంచ దేశాలు సిద్ధమయ్యాయి. భూమిపై ఉన్న ప్రాణకోటి మనుగడకు అత్యంత కీలకమైన పర్యావరణ వ్యవస్థను కాపాడుకోవాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏటా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పాటిస్తున్నారు.

**ఆస్ట్రేలియాలో అంకురార్పణ**

ఈ అద్భుతమైన ఆలోచనకు రెండు వేల ఏడులో బీజం పడింది. ప్రకృతి పరిరక్షణ కోసం పని చేసే అంతర్జాతీయ సంస్థ వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో తొలిసారిగా ఈ ఎర్త్ అవర్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆ సమయంలో వాతావరణ మార్పులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గంట పాటు విద్యుత్ దీపాలను ఆర్పేయాలని పిలుపునిచ్చారు. అప్పట్లో కేవలం ఒక నగరానికి మాత్రమే పరిమితమైన ఈ కార్యక్రమం ఆ తర్వాతి కాలంలో ప్రపంచమంతటా విస్తరించింది. ఇప్పుడు సుమారు నూటా తొంభైకి పైగా దేశాలు, వందలాది నగరాలు ఈ ఎర్త్ అవర్ లో స్వచ్ఛందంగా పాల్గొంటున్నాయి.

**మేల్కోవాల్సిన సమయం**

ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం కేవలం గంట పాటు కరెంటు ఆదా చేయడం మాత్రమే కాదు. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులు, ప్రకృతి వనరుల విచక్షణా రహిత వినియోగం వల్ల భవిష్యత్తు తరాలకు ఎదురుకాబోయే ముప్పును ప్రజలకు తెలియజెప్పడమే దీని అసలు లక్ష్యం. వాతావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల అకాల వర్షాలు, వరదలు, కరువులు లాంటి ప్రకృతి విపత్తులు ఏటేటా పెరుగుతూ వస్తున్నాయి. అడవులు అంతరించిపోతుండటం, వన్యప్రాణులు ఉనికిని కోల్పోతుండటం ఆందోళన కలిగించే విషయాలు. ఇలాంటి తరుణంలో మానవాళి మేల్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎర్త్ అవర్ అనేది కేవలం చీకట్లో కూర్చోవడం కాదని, భవిష్యత్ తరాలకు సురక్షితమైన రేపటిని అందించేందుకు మనం చేయాల్సిన ప్రయత్నాలకు ఒక ప్రతీక అని నిపుణులు చెబుతున్నారు. పెట్రోల్, బొగ్గు లాంటి శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడం, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు మళ్లడం లాంటి విషయాలపై ఈ ఎర్త్ అవర్ ద్వారా గట్టి సందేశాన్ని ఇస్తున్నారు. ప్రకృతితో మనం మమేకమై బతకాల్సిన అవసరాన్ని ఈ ఒక్క గంట సమయం మనకు గుర్తు చేస్తుంది.

> భూమాత రక్షణ కోసం యావత్ ప్రపంచం ఒక్కటయ్యే సమయం ఆసన్నమైంది. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులపై పోరాటానికి ప్రతీకగా నిలిచే ఎర్త్ అవర్ కు సర్వం సిద్ధమైంది. పెరుగుతున్న కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న భూగోళానికి కాస్త ఉపశమనం కలిగించేలా ప్రతి ఏడాదీ మార్చి చివరి శనివారం నిర్వహించే ఈ బృహత్తర కార్యక్రమానికి సన్నాహాలు పూర్తయ్యాయి. రేపు రాత్రి ఎనిమిది గంటల ముప్పై నిమిషాల నుంచి తొమ్మిది గంటల ముప్పై నిమిషాల వరకు గంట పాటు విద్యుత్ దీపాలను ఆర్పేసి, ప్రకృతితో మనకున్న బంధాన్ని చాటుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన ఆవశ్యకతను ఈ ఎర్త్ అవర్ గుర్తుచేస్తోంది.

**మనం చేయాల్సిందిదే..**

ఈ ఎర్త్ అవర్ సందర్భంగా ప్రజలు చేయాల్సిన పని చాలా చిన్నదే అయినా అది సృష్టించే ప్రభావం మాత్రం చాలా పెద్దది. శనివారం రాత్రి ఎనిమిదిన్నర నుంచి తొమ్మిదిన్నర వరకు ఇళ్లలో, కార్యాలయాల్లో అత్యవసరం కాని విద్యుత్ దీపాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను ఆపివేయాలి. టీవీలు, కంప్యూటర్లు, అలంకరణ కోసం వేసే లైట్లను ఆపేసి చీకటిని ఆస్వాదించాలి. కుటుంబ సభ్యులతో కలిసి ఆరుబయట కూర్చోవడం, కొవ్వొత్తుల వెలుతురులో కబుర్లు చెప్పుకోవడం లాంటివి చేయొచ్చు. దీనివల్ల మనసుకు ప్రశాంతత దొరకడమే కాకుండా పర్యావరణానికి మన వంతు మేలు చేసిన సంతృప్తి మిగులుతుంది. పౌరులంతా తమ వంతు సామాజిక బాధ్యతగా ఈ ఎర్త్ అవర్ లో పాల్గొని భూమాతపై తమకున్న ప్రేమను చాటుకోవాలి.

# పిల్లుల పట్ల గౌరవం.. ప్రేమకు ప్రతీక!

## నేడే రెస్పెక్ట్ యువర్ క్యాట్ డే.. మార్చి 28న ప్రత్యేక దినోత్సవం



### మూగ జీవాల పట్ల కరుణ చూపాలంటున్న జంతు ప్రేమికులు

- వాటి స్వేచ్ఛను గౌరవించడమే అసలైన ప్రేమ
- పిల్లుల సంరక్షణపై అవగాహన పెంచేందుకే ఈ వేడుక

ఫీచర్స్ డెస్క్ - మనసులో మాట:

మానవులకు అత్యంత ఇష్టమైన పెంపుడు జంతువుల్లో పిల్లులు ఎప్పుడూ ముందు వరసలో ఉంటాయి. ఇళ్లలో ఎంతో అల్లరి చేస్తూ అందరికీ వినోదాన్ని పంచే ఈ మూగ జీవాల పట్ల ప్రత్యేకంగా గౌరవాన్ని, ప్రేమను చాటుకునేందుకు ఒక రోజంటూ ఉంది. అదే రెస్పెక్ట్ యువర్ క్యాట్ డే. ప్రతి ఏడాదీ మార్చి 28వ తేదీన ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇంట్లో ఉండే పిల్లుల పట్ల ఎలా మెలగాలి, వాటి అవసరాలు ఏమిటి, వాటికి ఎలాంటి గౌరవం ఇవ్వాలి అనే విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం.

**చరిత్రలోనూ ప్రత్యేక స్థానం**

పిల్లులకు మానవ చరిత్రలో ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. ప్రాచీన ఈజిప్టు కాలం నుంచి పిల్లులను పవిత్రంగా భావించి పూజించే ఆచారం ఉండేది. వ్యవసాయం ప్రారంభమైన తొలినాళ్లలో పంటలను ఎలుకల బారి నుంచి రక్షించడంలో ఇవి ఎంతో కీలకంగా వ్యవహరించేవి. అలా మనుషులకు దగ్గరైన ఈ జీవాలు కాలక్రమంలో ఇళ్లలో సభ్యులుగా మారిపోయాయి. కుక్కలతో పోలిస్తే పిల్లుల స్వభావం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఇవి చాలా స్వతంత్రంగా జీవించడానికి ఇష్టపడతాయి. తమకంటూ ఒక ప్రత్యేకమైన స్థలాన్ని కోరుకుంటాయి. ఈ దినోత్సవం ద్వారా వాటి ఈ ప్రత్యేక లక్షణాలను గుర్తించి గౌరవించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తారు.

**వాటి స్వేచ్ఛను కాపాడాలి**

మనం పెంపుడు జంతువులను ప్రేమించడం అంటే వాటికి బలవంతంగా ముద్దులు పెట్టడం, పదే పదే ఎత్తుకోవడం కాదని జంతు ప్రేమికులు చెబుతున్నారు. పిల్లులకు ఎప్పుడు నిద్రపోవాలి, ఎప్పుడు ఆడుకోవాలి అనే దానిపై స్పష్టమైన అభిప్రాయాలు ఉంటాయి. వాటికి ఇష్టం లేనప్పుడు బలవంతంగా దగ్గరకు తీసుకోవడం వల్ల అవి ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి వాటి స్వేచ్ఛను గౌరవించడం చాలా ముఖ్యం. వాటి భాషను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. అవి తోక ఊపే విధానం, చేసే శబ్దాల ద్వారా వాటి భావాలను పసిగట్టవచ్చు. ఇలా చేయడం వల్ల యజమానులకు, పిల్లులకు మధ్య మంచి అనుబంధం ఏర్పడుతుంది.

**ఈ రోజు ఇలా చేద్దాం**

ఈ రెస్పెక్ట్ యువర్ క్యాట్ డే రోజున పిల్లుల యజమానులు కొన్ని ప్రత్యేకమైన పనులు చేయవచ్చు. వాటికి ఇష్టమైన ఆహారం పెట్టడం, కొత్త ఆటబొమ్మలు కొనివ్వడం, వాటితో కాసేపు సమయం గడపడం లాంటివి చేస్తే అవి ఎంతో సంతోషిస్తాయి. వీధి పిల్లులకు ఆహారం, నీళ్ల ఏర్పాటు చేయడం ద్వారా కూడా ఈ దినోత్సవానికి అర్థం తీసుకురావచ్చు. పిల్లుల ఆరోగ్యానికి సంబంధించి పశువుల డాక్టరు దగ్గరకు తీసుకెళ్లి సాధారణ పరీక్షలు చేయించడం ఎంతో ముఖ్యం. మొత్తంగా పిల్లులు మనకు ఇచ్చే ఆనందానికి ప్రతిఫలంగా వాటికి ఎంతో కొంత గౌరవాన్ని, ప్రేమను తిరిగి ఇవ్వడమే ఈ దినోత్సవం అసలైన లక్ష్యం.




# నోరూరించే రుచుల రారాజు.. బ్లాక్ ఫారెస్ట్ కేక్!

## నేడే నేషనల్ బ్లాక్ ఫారెస్ట్ కేక్ డే.. మార్చి 28న తీపి పండుగ

- జర్మనీలో పుట్టి ప్రపంచాన్ని మెప్పించిన రుచి
- చాక్లెట్, క్రీమ్, చెర్రీల అద్భుత కలయిక
- కేక్ ప్రియులకు ఇదొక మధురమైన దినం

ఫీచర్స్ డెస్క్ - మనసులో మాట:

నోట్లో వేసుకోగానే ఇట్టే కరిగిపోయే అద్భుతమైన రుచి బ్లాక్ ఫారెస్ట్ కేక్ సొంతం. ఏదైనా పుట్టినరోజు వేడుక జరిగినా, పెళ్లిరోజు ఉత్సవం వచ్చినా అందరి చూపు ముందుగా ఈ కేక్ పైనే పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా అంతటి ఆదరణ పొందిన ఈ నోరూరించే కేక్ కోసం ఒక ప్రత్యేకమైన రోజు ఉంది. అదే నేషనల్ బ్లాక్ ఫారెస్ట్ కేక్ డే. ప్రతి ఏడాదీ మార్చి 28వ తేదీన కేక్ ప్రియులంతా ఈ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకుంటారు. తీపి పదార్థాలను ఇష్టపడే వారికి ఈ రోజు ఒక పండుగ లాంటిది.

**జర్మనీ అడవుల్లో పుట్టి..**

ఈ బ్లాక్ ఫారెస్ట్ కేక్ వెనుక ఆసక్తికరమైన చరిత్ర దాగి ఉంది. జర్మనీ దేశంలోని నైరుతి ప్రాంతంలో ఉన్న దట్టమైన పర్వత ప్రాంతాన్ని బ్లాక్ ఫారెస్ట్ అని పిలుస్తారు. అక్కడి ప్రజలు చెర్రీ పండ్లతో ఒక ప్రత్యేకమైన పానీయాన్ని తయారు చేసేవారు. చాక్లెట్ స్పాంజ్ కేక్ తయారీలో ఆ పానీయాన్ని, చెర్రీ పండ్లను, క్రీమ్ ను కలిపి ఒక కొత్త రుచిని సృష్టించారు. అలా ఆ ప్రాంతం పేరు మీదుగానే దీనికి బ్లాక్ ఫారెస్ట్ కేక్ అనే పేరు స్థిరపడిపోయింది. పాత రోజుల్లోనే దీని తయారీ మొదలైనా ఇరవయ్యో శతాబ్దం నాటికి ఇది ప్రపంచమంతటా ఎంతో ప్రజాదరణ పొందింది.

**తయారీలో ఎంతో ప్రత్యేకం**

మిగతా కేక్ లతో పోలిస్తే దీని తయారీ విధానం చాలా భిన్నంగా ఉంటుంది. ఇందులో ప్రధానంగా చాక్లెట్, క్రీమ్, చెర్రీ పండ్ల పొరలు ఉంటాయి. ప్రతి పొరలో పండ్ల ద్రావణాన్ని కలపడం వల్ల కేక్ కు ఒక ప్రత్యేకమైన వాసన, రుచి వస్తాయి. పైన తెల్లటి క్రీమ్ పూసి, దానిపై చాక్లెట్ ముక్కలు, ఎర్రటి చెర్రీ పండ్లతో అలంకరిస్తారు. చూడటానికి ఎంతో ఆకర్షణీయంగా ఉండే ఈ కేక్ ను తినేందుకు ఎవరైనా ఆసక్తి చూపిస్తారు. ఆధునిక కాలంలో దీని తయారీలో అనేక మార్పులు వచ్చినప్పటికీ అసలైన జర్మన్ పద్ధతిలో చేసిన బ్లాక్ ఫారెస్ట్ కేక్ రుచి మాత్రం అద్వితీయం.

**వేడుకలకు అసలైన చిరునామా**

నేషనల్ బ్లాక్ ఫారెస్ట్ కేక్ డే రోజున బేకరీలన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడుతాయి. ఈ ప్రత్యేకమైన రోజున స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి ఈ కేక్ ను కట్ చేసి వేడుక చేసుకుంటారు. ఇంట్లో బేకింగ్ వస్తువులు ఉన్నవారు స్వయంగా ఈ కేక్ ను తయారు చేయడానికి ఆసక్తి చూపిస్తారు. వంటల వీడియోలు చూసి కొత్తగా బేకింగ్ నేర్చుకునే వారు సైతం ఈ రోజున ప్రయోగాలు చేస్తుంటారు. మీకు కూడా తీపి పదార్థాలు తినే అలవాటు ఉంటే, ఈ రోజు కచ్చితంగా ఒక బ్లాక్ ఫారెస్ట్ కేక్ ముక్కను రుచి చూసి ఈ దినోత్సవంలో భాగస్వాములు కండి.



# హై వోల్టేజ్ ఫైట్

## ఆర్సీబీ వర్సెస్‌సన్‌రైజర్స్ ప్లేయింగ్ 11 ఇదే!

### పటిష్టంగా ఆర్‌సీబీ, బలహీనంగా సన్‌రైజర్స్ బౌలింగ్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) డిఫెండింగ్ ఛాంపియన్స్‌గా ఈ సీజన్‌ను ఆరంభించబోతోంది. తొలి మ్యాచ్‌లోనే పటిష్ట టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)తో తలపడనుంది. ఈ మ్యాచ్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా శనివారం రాత్రి జరగనుంది. ఎన్నో ఏళ్ల తర్వాత తొలి టైటిల్ గెలిచిన ఆర్‌సీబీ.. అదే జోష్‌ను ఈ సీజన్‌లో కొనసాగించాలని చూస్తోంది. 2016లో చివరగా టైటిల్ గెలిచిన ఎస్ఆర్‌హెచ్.. ఈసారైనా కప్ ముద్దాడాలని భావిస్తోంది. ఐపీఎల్ 2026 మొదటి మ్యాచ్ కాబట్టి ఫాన్స్ అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**పటిష్టంగా ఆర్‌సీబీ:**

ఆర్‌సీబీ బ్యాటింగ్ లైనప్ బలంగా కనిపిస్తోంది. ఓపెనర్లుగా విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ జట్టుకు మంచి ఆరంభం ఇవ్వాలని భావిస్తున్నారు. ఆపై కెప్టెన్ రాజత్ పాటిదార్, దేవదత్ పడిక్కల్, జితేష్ శర్మ కీలక పాత్ర పోషించనున్నారు. టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్ ఫినిషింగ్ బాధ్యతలు తీసుకోనున్నారు. బౌలింగ్‌లో జోష్ హేజిల్‌వుడ్ అందుబాటులో లేకపోవడంతో.. భువనేశ్వర్, కృనాల్ పాండ్యపై కీలక బాధ్యతలు ఉన్నాయి. జాకబ్ డఫీ, సుయాష్ శర్మలపై కూడా అంచనాలు ఉన్నాయి.

**బలహీనంగా సన్‌రైజర్స్ బౌలింగ్:**

సన్‌రైజర్స్ హైదరాబాద్ గత సీజన్‌లో ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. ఈసారి మంచి ఆరంభం కోసం ఎదురుచూస్తోంది. ఓపెనర్లుగా ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ దూకుడుగా ఆడనున్నారు. ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ రెడ్డి జట్టును నిలబెట్టేందుకు ఉన్నారు. చివర్లో లియామ్ లివింగ్‌స్టోన్ పవర్ హిట్టింగ్‌తో మ్యాచ్‌ను మలుపుతిప్పగలడు. సన్‌రైజర్స్ బౌలింగ్ వీక్ అనే చెప్పాలి. హర్షల్ పటేల్, జయదేవ్ ఉనాద్కట్, బ్రైడన్ కార్స్, శివమ్ మావిలు ఇటీవల పెద్దగా ఆడిన దాఖలు లేవు. బెంగళూరు బ్యాటర్లను వీరు ఎలా కట్టడి చేస్తారో చూడాలి.

**పిచ్ రిపోర్ట్:**

ఎం. చిన్నస్వామి స్టేడియం బ్యాట్స్‌మెన్‌కు అనుకూలంగా ఉంటుంది. చిన్న బౌండరీలు, ఫ్లాట్ పిచ్ కారణంగా బ్యాటర్లు ఈజీగా షాట్లు ఆడగలరు. ఫాస్ట్ బౌలర్లు తెలివిగా బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. స్పిన్నర్లు బంతిని నెమ్మదిగా వేస్తూ టర్న్ సాధిస్తేనే విజయవంతమవుతారు. భారీ స్కోర్ నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. రెండు జట్లు బలంగా ఉండటంతో ఈ మ్యాచ్ క్రికెట్ అభిమానులకు ఉత్కంఠభరితమైన పోరుగా మారనుంది.

**ప్రాబబుల్ ప్లేయింగ్ XI:**

**బెంగళూరు:** ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రాజత్ పాటిదార్ (కెప్టెన్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్య, రొమారియో షెపర్డ్, భువనేశ్వర్ కుమార్, సుయాష్ శర్మ, జాకబ్ డఫీ.

**హైదరాబాద్:** హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, అన్మోల్ వర్మ, నితీష్ రెడ్డి, లియామ్ లివింగ్‌స్టోన్, హర్షల్ పటేల్, జయదేవ్ ఉనాద్కట్, బ్రైడన్ కార్స్, శివమ్ మావి.

# మైదానంలోనే కాదు..

## భారీ పారితోషకాలు అందుకోవడంలోనూ స్టార్ల పోటీ.!

### టాప్ 5 హైయెస్ట్ పెయిడ్ స్టార్స్ వీరే..



**ఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 19వ సీజన్ మార్చి 28న ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య బెంగళూరులో జరిగే మ్యాచ్ తో టోర్నీకి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఈ సీజన్‌లో అత్యధిక జీతాలు అందుకుంటున్న టాప్-5 జీతగాళ్లు ఎవరో చూద్దామా..

**రిషబ్ పంత్ (ఎల్ఎస్జీ):**

లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్జీ) కెప్టెన్ రిషభ్ పంత్ ను ఐపీఎల్ 2025 ముందు రూ. 27 కోట్లకు కొనుగోలు చేశారు. గత సీజన్‌లో 14 మ్యాచ్‌లలో 269 పరుగులు చేసి, ఆర్సీబీపై శతకం నమోదు చేశాడు. ఈ ఏడాది కూడా అదే జట్టుకు నాయకత్వం వహిస్తూ అత్యధిక జీతం అందుకోనున్నాడు.

**శ్రేయస్ అయ్యర్ (పీబీకేఎస్):**

పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ను రూ. 26.75 కోట్లకు కొనుగోలు అయ్యాడు. గత సీజన్‌లో 17 ఇన్నింగ్స్ లలో 604 పరుగులు చేసి జట్టును ఫైనల్‌కి తీసుకెళ్లాడు. ఈసారి కూడా అతడి నుండి భారీ ప్రదర్శన ఆశిస్తున్నారు.

**కామెరాన్ గ్రీన్ (కేకేఆర్):**

కోల్కతా నైట్ రైడర్స్ ఆల్‌రౌండర్ కెమెరాన్ గ్రీన్ ను ఐపీఎల్2026 మినీ వేలంలో రూ. 25.20 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే బీసీసీఐ 'మ్యాక్సిమమ్ ఫీ రూల్' కారణంగా అతను రూ. 18 కోట్ల వరకు మాత్రమే ఆడనున్నాడు.

**హేన్రిచ్ క్లాసెన్ (ఎస్ఆర్ హెచ్):**

సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్ హెచ్) వికెట్‌కీపర్ కమ్ బ్యాటర్ క్లాసెన్ ఈ సీజన్‌లో రూ. 23 కోట్ల జీతం అందుకోనున్నాడు. గత రెండు సీజన్‌ల్లో వరుసగా మంచి ప్రదర్శన చేస్తూ జట్టుకు కీలక ఆటగాడిగా మారాడు.

**విరాట్ కోహ్లీ (ఆర్సీబీ):**

టీమిండియా లెజండరీ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఈ సీజన్‌లో రూ. 21 కోట్ల జీతం అందుకోనున్నాడు. =జదీ తరఫున అన్ని సీజన్‌ల్లో ఆడిన కోహ్లీ.. గత ఏడాది జట్టుకు తొలి టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించాడు.

# అస్త్రశస్త్రాలతో సిద్ధమైన రాజస్థాన్ రాయల్స్..

# 17 ఏళ్ల నిరీక్షణకు తెరపడేనా?

**ఢిల్లీ:** ఐపీఎల్ 19వ సీజన్‌లో 'రాయల్' విజయం కోసం రాజస్థాన్ రాయల్స్ సిద్ధమైంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించి, రెండోసారి ట్రోఫీని ముద్దాడాలనే కసితో ఉన్న ఆర్ఆర్‌జట్టు .. మార్చి 30న తన తొలి మ్యాచ్ ఆడనుంది. గౌహతి వేదికగా జరగనున్న ఈ హై-వోల్టేజ్ పోరులో చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. ఈసారి రాజస్థాన్ రాయల్స్ అభిమానులకు డబుల్ ధమాకా కలగనుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో షెడ్యూల్‌లో కొన్ని మార్పులు చేసిన బీసీసీఐ.. రాయల్స్ హోమ్ మ్యాచ్‌లను రెండు నగరాలకు పంచుతూ నిర్ణయం తీసుకుంది.

**మళ్లీ 2008 సీన్ రిపీట్ అవుతుందా..**

తొలి ఐపీఎల్ సీజన్ (2008)లో షేన్ వార్న్ కెప్టెన్సీలో రాజస్థాన్ రాయల్స్ అద్భుతం చేసింది. ఆనాడు ఫైనల్‌లో చెన్నైని ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. సరిగ్గా 17 ఏళ్ల తర్వాత మళ్లీ జట్టులో ఇప్పుడు అదే జోష్ కనిపిస్తోంది. ఈసారి జట్టులో రవీంద్ర జడేజా, శివం దూబే, సామ్ కర్రాన్ వంటి వరల్డ్ క్లాస్ ఆల్‌రౌండర్లు ఉండటం విశేషం. ముఖ్యంగా లోకల్ బాయ్ రియాన్ పరాగ్ తన సొంత గడ్డ గౌహతిలో చెలరేగిపోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ సీజన్‌లో యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, జోఫ్రా ఆర్చర్, ఆడమ్ జంపా, షిమ్రోన్ హెట్మేయర్, తుషార్ దేశ్‌పాండే, కుల్దీప్ సేన్ వంటి స్టార్ ప్లేయర్లతో రాజస్థాన్ జట్టు చాలా బలంగా కనిపిస్తోంది. చూడాలి మరి ఈ సారి రాయల్ విక్టరీతో రాజస్థాన్ రాయల్స్ 17 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ కప్‌ను ముద్దాడుతారా లేదా అనేది.



**గౌహతి (అస్సాం): ఇక్కడ 3 కీలక మ్యాచ్‌లు (సీఎస్‌కే, ముంబై, ఆర్సీబీలతో) జరగనున్నాయి.**
**జైపూర్ (రాజస్థాన్): మిగిలిన 4 హోమ్ మ్యాచ్‌లు పింక్ సిటీలో జరగనున్నాయి.**

**రాజస్థాన్ రాయల్స్ కీలక మ్యాచ్‌ల షెడ్యూల్ ఇదే..**

**మార్చి 30:** రాజస్థాన్ రాయల్స్ vs చెన్నై సూపర్ కింగ్స్ (గౌహతి, 7:30 PM)
**ఏప్రిల్ 7:** రాజస్థాన్ రాయల్స్ vs ముంబై ఇండియన్స్ (గౌహతి, 7:30 PM)
**ఏప్రిల్ 10:** రాజస్థాన్ రాయల్స్ vs రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (గౌహతి, 7:30 PM)
**ఏప్రిల్ 13:** రాజస్థాన్ రాయల్స్ vs సన్‌రైజర్స్ హైదరాబాద్ (హైదరాబాద్, 7:30 PM)
**ఏప్రిల్ 25:** రాజస్థాన్ రాయల్స్ vs సన్‌రైజర్స్ హైదరాబాద్ (జైపూర్, 7:30 PM)
**మే 24:** రాజస్థాన్ రాయల్స్ vs ముంబై ఇండియన్స్ (ముంబై, 3:30 PM)

# "ఓరి దేవుడా.. రోహిత్, గుర్తుపట్టలేకపోయాను"..

## హిట్‌మ్యాన్‌ను చూసి అందరూ షాక్



**ముంబై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ కు రెండే రోజులు మిగిలి ఉంది. ఈ సీజన్‌లో టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్ మార్పుతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆటగాళ్లను కలిసేందుకు ముంబై ఇండియన్స్ శిబిరాన్ని సందర్శించిన నీతా అంబానీ సైతం రోహిత్‌ను చూసి ఆశ్చర్యపోయారు. ముంబై ఇండియన్స్ యజమాని నీతా అంబానీ మాట్లాడుతూ.. "ఓరి దేవుడా, రోహిత్, నేను నిన్ను గుర్తుపట్టలేకపోయాను. నువ్వు ఒక చిన్న పిల్లాడిలా కనిపిస్తున్నావు." అని అన్నారు. ఈ వీడియోను ముంబై ఇండియన్స్ అధికారిక సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేశారు. ఇందులో రోహిత్ శర్మ తన బరువును తగ్గి, ఫిట్‌నెస్‌పై ఎంతంగా దృష్టిపెట్టాడో కనిపిస్తోంది. రోహిత్ మునుపెన్నడూ లేనంత ఫిట్‌గా, సన్నగా, చురుకుగా కనిపిస్తున్నాడు. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత.. 2027 వన్డే ప్రపంచ కప్ గెలవాలనే తపనతో ఉన్నాడు హిట్ మ్యాన్. ఈ ఉన్నత లక్ష్యాన్ని సాధించడానికి రోహిత్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాడు. నిజానికి, 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో హృదయవిదారక ఓటమి తర్వాత, రోహిత్ శర్మ తనను తాను పూర్తిగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నాడట. ఈ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా తన ఫిట్‌నెస్, ఆట రెండింటిపైనా తీవ్రంగా కృషి చేశాడు. ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక ప్రస్తుతం వన్డే క్రికెట్‌లో రోహిత్ శర్మ అద్భుతంగా రాణిస్తున్నాడు. గత సంవత్సరం ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో సహా 202 పరుగులు సాధించాడు. తన ఈ అద్భుత ప్రదర్శనకు గాను, రోహిత్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును గెలుచుకున్నాడు. అయితే, ఐపీఎల్‌లో గత కొన్ని సంవత్సరాలుగా రోహిత్ శర్మకు కలిసి రావడం లేదు. లీగ్‌లో అత్యధిక పరుగులు జాబితాలో రెండో స్థానంలో కొనసాగుతున్నప్పటికీ.. ఇటీవలి సీజన్‌లలో తన మార్క్ ప్లేయర్ స్థాయికి తగ్గట్టుగా రాణించలేకపోయాడు. రోహిత్ శర్మ చివరిసారిగా 2016 ఐపీఎల్ సీజన్‌లో 450కి పైగా పరుగులు సాధించాడు. అత్యుత్తమ ఐపీఎల్ సీజన్ 2013, ఆ సీజన్‌లో ఏకంగా 538 పరుగులు సాధించాడు. 2016 తర్వాత నుంచి ఫర్ఫామెన్స్ నెమ్మదిగా తగ్గుతోంది. ఈ ఏడాది మాత్రం అదరగొట్టడానికి సిద్ధంగా ఉన్నాడు.

# బాప్ బాప్ హోతాహై..

## పాక్ లీగ్ మొత్తం కలిపినా ఆర్సీబీ విలువకు సరిపోదు..

### లెక్కలు చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే!

**ముంబై:** పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రారంభమైంది. మొదటి రోజే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇజ్జత్ మొత్తం తీసుకుంది. తొలి రోజు పలు కారణాల వల్ల వైట్ బాల్ కాస్త పింక్ బాల్‌గా మారిపోయింది. ఈ అంశంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇక లాహోర్‌లోని గద్దాఫీ స్టేడియంలో ప్రేక్షకులు లేకుండానే మ్యాచ్ ప్రారంభమైంది. షహీన్ అఫ్రిది సారథ్యంలోని లాహోర్ ఖలందర్స్ జట్టు, మార్నస్ లాబుషేన్ సారథ్యంలోని హైదరాబాద్ కింగ్స్‌మెన్‌ను 69 పరుగుల తేడాతో ఓడించింది. మరోవైపు.. రేపు ఐపీఎల్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ వర్సెస్‌పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రస్తావన వచ్చింది. ఈ రెండింటీ నెటిజన్లు పోలుస్తున్నాయి. ఈ అంశంపై ఇప్పుడు చర్చిద్దాం.. సింపుల్‌గా చెప్పాలంటే మ్యాచ్‌లు విజయవంతంగా పూర్తి చేయడానికి డబ్బుల ప్రాధాన్యత గురించి తెలిసిందే. బీబీసీ ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు డబ్బుల విషయంలో చాలా వెనుకబడి ఉంది. ఇక ప్లేయర్స్ విషయంలోనూ భారత్ ముందుంది. ఇక ఐపీఎల్ విషయానికి వస్తే ఒక్క రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ. 16,700 కోట్లు ($1.78 బిలియన్). పాకిస్థాన్ సూపర్ లీగ్‌లోని మొత్తం





8 జట్లు ఫ్రాంచైజీల విలువ కేవలం పీకేఆర్882 కోట్ల పాకిస్థాన్ రూపాయలు. ఇక ఐపీఎల్ విషయానికి వస్తే.. ఐపీఎల్ మొత్తం 10 ఫ్రాంచైజీల ఉమ్మడి విలువ సుమారు వి11.5 బిలియన్ల (దాదాపు ₹96,000 కోట్లు) పైమాటే ఉంటుంది. ఈ లెక్కలు విన్నాక "బాప్ బాప్ హోతాహై.. బేటా బేటా హోతాహై" అనే డైలాగ్ గుర్తుకు వస్తుంది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




# పెద్ది టీజర్ విడుదల

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'పెద్ది'. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'పెద్ది అంటే బంతితో బ్యాటుకు ఎదురెళ్లే ఆట కాదురా.. పాణంతో సావుకు ఎదురెళ్లే ఆట' అనే డైలాగు.. 'ఆటే నా పొగరు' అని హీరో చెప్పడం ఆకట్టుకుంటోంది . చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు 'పెద్ది' టీమ్ స్పెషల్ ట్రీట్ అందించింది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ భారీ రూరల్ స్పోర్ట్స్ డ్రామా నుంచి మార్చి 27న సరికొత్త టీజర్ విడుదలై సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన మొదటి టీజర్‌లో చరణ్ క్రికెట్ ప్లేయర్‌గా కనిపించి ఆకట్టుకోగా, తాజా టీజర్‌లో మాత్రం పూర్తిగా భిన్నమైన మాస్ అవతార్‌లో దర్శనమిచ్చాడు. కుస్తీ పోటీలలో పాల్గొనే శక్తివంతమైన యోధుడిగా ఆయన కనిపించిన తీరు అభిమానులను ఉ ర్రూతలూగిస్తోంది. భారీ దేహదారుఢ్యం, కఠినమైన చూపులు, రఫ్ లుక్ అన్నీ చరణ్ పాత్రను మరింత పవర్‌ఫుల్‌గా చూపిస్తున్నాయి. ఈ టీజర్ ద్వారా సినిమా నేపథ్యం, కథా గురించి కొంత క్లారిటీ వచ్చింది. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో స్థానిక క్రీడలు, ముఖ్యంగా కుస్తీ పోటీలు కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తోంది. చరణ్ ఫిజిక్, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో ఆమె పాత్ర కూడా ఆసక్తికరంగా ఉండబోతుందని సమాచారం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'పెద్ది' సినిమా భారీ స్థాయిలో రూపొందుతోంది. కథ, టేకింగ్, మ్యూజిక్, యాక్షన్ అన్ని విభాగాల్లో ఈ చిత్రం కొత్త ప్రమాణాలు సృష్టించే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే టీజర్‌తోనే భారీ బజ్ క్రియేట్ చేసిన 'పెద్ది', విడుదల తర్వాత బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాల్సి ఉంది.



# ఇప్పట్లో పెళ్లి ఆలోచన లేదు

## నిర్మొహమాటంగా చెప్పి సాయిపల్లవి

దక్షిణాది సినీ పరిశ్రమలో సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచారు. డ్యాన్స్ షోల నుంచి సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన టాలెంట్‌తో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. చిన్నప్పటి నుంచే నాట్యం, నటనపై ఆసక్తి ఉన్నప్పటికీ చదువును ప్రాధాన్యంగా తీసుకుని మెడికల్ డిగ్రీ పూర్తి చేసిన సాయి పల్లవి, ప్రేమమ్ సినిమాలో 'మలర్ టీచర్' పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరై, తన సహజ నటన, తెలంగాణ యాసతో కుర్రకారును మెస్మరైజ్ చేసింది. దీంతో ఆమెకు 'లేడీ పవర్ స్టార్' అనే ట్యాగ్ కూడా వచ్చింది. ప్రస్తుతం ఆమె కెరీర్ పీక్‌లో ఉంది. బాలీవుడ్‌లో జునైద్ ఖాన్ తో కలిసి ఓ సినిమాతో ఎంట్రీ ఇస్తుండగా, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రామాయణం లో సీత పాత్ర పోషించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే తమిళంలో ధనుష్ సరసన కూడా ఓ భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదిలా ఉంటే, ఇటీవల ఆమె పెళ్లిపై వస్తున్న రూమర్లకు తానే స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఒక కార్యక్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ సాయి పల్లవి స్పష్టంగా తన అభిప్రాయం వెల్లడించింది. 'ప్రస్తుతం నా పూర్తి దృష్టి కెరీర్‌పైనే ఉంది. పెళ్లి గురించి ఇప్పట్లో ఎలాంటి ఆలోచన లేదు. నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను అని చెప్పి అందరికీ క్లారిటీ ఇచ్చింది. ఆమె పెళ్లి విషయంపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె పెళ్లి వార్త కోసం ఎదురుచూస్తున్నారు.



# రామ్‌చరణ్.. నీ వ్యక్తిత్వమే శ్రీరామరక్ష

## తనయుడికి చిరంజీవి విషెష్

రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. 'పెద్ది' గ్లింప్స్‌తో అభిమానుల్లో జోష్ పెంచారు. కుమారుడికి శుభాకాంక్షలు చెబుతూ చిరంజీవి అరుదైన ఫొటోలను పంచుకున్నారు. 'చరణ్ బాబు.. చిన్నప్పుడు నా వేలు పట్టుకొని నడిచిన స్థాయి నుంచి.. ఈరోజు ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచే స్థాయికి ఎదగడం చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. సినిమా, వ్యక్తిగత జీవితాన్ని నువ్వు బ్యాలెన్స్ చేసే విధానం, కుటుంబంపై నీకున్న బాధ్యత, దేవుడిపై భక్తి, క్రమశిక్షణ, నీ విలువలు.. వీటిని చూసిన ప్రతిసారీ నీపై నా ప్రేమ, గౌరవం మరింత పెరుగుతూనే ఉన్నాయి. ఆ దేవుడి ఆశీస్సులు, అభిమానుల ప్రేమాభిమానాలు నిన్ను ఉన్నత శిఖరాలకు నడిపించాలని కోరుకుంటున్నాను' అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 'పుట్టినరోజు శుభాకాంక్షలు మై స్వీటెస్ట్ కజిన్. ఈ ఇయర్ 'పెద్ది' మూవీ పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అంటూ అల్లు అర్జున్ తెలిపారు. 'హ్యాపీ బర్త్‌డే అన్నయ్య! నువ్వు చిన్నప్పుడు ఎంత అల్లరి చేసేవాడివో నాకు ఇప్పటికీ గుర్తుంది. కానీ ఇప్పుడు నిన్ను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. ఇంతటి విజయాన్ని అందుకున్నా కూడా నువ్వు ఎంతో వినయంగా ఉంటావు. నీలో ఆ లక్షణం నాకు ఎంతో ఇష్టం. జీవితాన్ని నువ్వు డీల్ చేసే విధానం నన్ను ఎప్పుడూ ఆశ్చర్యపరుస్తుంది. అనవసరమైన హడావుడి, డ్రామాలు లేకుండా సైలెంట్‌గా ఉంటూనే నీలోని ప్రేమను, బలాన్ని చూపిస్తావు. నువ్వే నా ధైర్యం. ఐ లవ్ యూ అని వరుణ్ తేజ్ పోస్ట్ పెట్టాడు. 'హ్యాపీ బర్త్‌డే రామ్ చరణ్. పెద్ది గ్లింప్స్ అదిరిపోయింది. ఈ సినిమాతో నువ్వు మరో బ్లాక్‌బస్టర్ అందుకోవాలని కోరుకుంటున్నా అని నారా రోహిత్ విషెష్ చెప్పాడు.

# పవన్ తనయుడితో రామ్‌చరణ్

## బర్త్‌డే విషెస్ చెబుతూ అన్నాలెజ్నెవా పోస్ట్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నేడు తన పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా అభిమానులు, సినీ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తుండగా, సోషల్ మీడియా అంతా చరణ్ బర్త్‌డే పోస్టులతో నిండిపోయింది. ముఖ్యంగా మెగా ఫ్యామిలీ సభ్యులు షేర్ చేసిన ప్రత్యేక ఫోటోలు, సందేశాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇటీవల షూటింగ్ సమయంలో గాయపడినప్పటికీ, త్వరగా కోలుకుని మళ్లీ సెట్స్‌లోకి వచ్చి అభిమానులను కలవడం ఫ్యాన్స్‌కు రిలీఫ్ ఇచ్చింది. ఈ బర్త్‌డే సందర్భంగా ఒక అన్‌సీన్ ఫోటో సోషల్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజ్నెవా తన కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ తో కలిసి చరణ్ ఉన్న ఒక క్యూట్ ఫోటోను షేర్ చేస్తూ బర్త్‌డే విషెస్ తెలిపారు. 'మార్క్ మరియు మా కుటుంబం తరపున చరణ్ అన్నకు హ్యాపీ బర్త్‌డే' అంటూ ఆమె చేసిన పోస్ట్ అభిమానులను ఆకట్టుకుంది. ఆ ఫోటోలో చరణ్ పక్కన కూర్చుని మార్క్ ఫోన్ చూస్తుండగా, చరణ్ ఎంతో ప్రేమగా అతన్ని గమనిస్తున్న తీరు నెటిజన్లను ఫిదా చేసింది. సాధారణంగా పవన్ కళ్యాణ్ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు చాలా అరుదుగా బయటకు వస్తుంటాయి. అలాంటిది ఈ సందర్భంలో బయటకు రావడంతో మెగా ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# భక్తి, భావోద్వేగాల మేళవింపుగా ఇరుముడి



భక్తి, బంధాలు, భావోద్వేగాలతోపాటు... రవితేజ శైలి మాస్ అంశాల మేళవింపుతోనూ రూపొందుతున్న చిత్రమే 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియ భవానీ శంకర్ కథానాయిక. బేబి నక్షత్ర, సాయికుమార్ ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే యాభై శాతం చిత్రీకరణని పూర్తి చేసుకుందీ చిత్రం. ప్రస్తుతం హైదరాబాద్‌లో యాక్షన్ సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్లు అనల్ అరసు, రియల్ సతీశ్ నేతృత్వంలో విభిన్నమైన పోరాట ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని చిత్రబృందం ఓ ప్రత్యేకమైన పోస్టర్‌ని విడుదల చేసింది. తండ్రీకూతుళ్లుగా నటిస్తున్న రవితేజ, బేబి నక్షత్ర ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. అద్భుతమైన కథ, కాన్సెప్ట్‌తో కూడిన చిత్రమిది. అయ్యప్ప మాల నేపథ్యం, అందమైన కుటుంబం, భావోద్వేగాలతోపాటు యాక్షన్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తండ్రీ కూతుళ్ల బంధం ఈ సినిమాకి కీలకం. రవితేజ ఇప్పటివరకూ పోషించిన ప్రాతలతో పోలిస్తే ఇందులో మరింత ప్రత్యేకమైన పాత్రలో కనిపిస్తార'ని సినీ వర్గాలు చెప్పాయి. అజయ్ ఘోష్, రమేశ్ ఇందిర, శ్వాసిక, మీసాల లక్ష్మణ్, రాజ్‌కుమార్ సరిరెడ్డి, రమణ భార్గవ్, కిశోర్ కంచరపాలెం, కార్తీక్ అడుసుమిల్లి, మహేశ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: విష్ణు శర్మ, ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్, కూర్పు: ప్రవీణ్ పూడి.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861